సమావేశము - V
వాల్యూం - 1
నెం.2

వెల : రూ. 100-00
15 మార్చి, 2025
శనివారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

1. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదన ... 1
చర్చ.... కొనసాగును.
ముఖ్యమంత్రి గారిచే ప్రత్యుత్తరం

2. ప్రభుత్వ బిల్లు : ... 77
2025, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు.
ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి .. 2025, పొట్టి శ్రీరాములు తెలుగు
విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లును ప్రవేశపెట్టుటకు అనుమతి కోసం ప్రతిపాదిస్తారు.

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎన్.ప్రసన్నకుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎన్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్ శ్రీ సి.కె. వినోద్ కుమార్ శ్రీమతి బి. ప్రమీల శ్రీ ఆర్. రమణయ్య శ్రీ సిహెచ్. నాగరాజు శ్రీ పి. వెంకటేశం శ్రీ మహమ్మద్ హమీదుద్దీన్ శ్రీ పి. వి.సునీల్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వరరెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(ఐదవ సమావేశం – రెండవ రోజు)

శనివారం, మార్చి 15, 2025

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

*****

MR. SPEAKER:- Discussion on Motion of Thanks on Address by the Governor. Sri Jatoth Ram Chander Naik Garu, please speak.

(ఈ సందర్భంగా శ్రీ టి. హరీష్ రావు గారు ఒక్క నిమిషం మాట్లాడేందుకు అవకాశమివ్వాలని స్పీకర్ గారిని కోరగా, గౌరవ సభాపతి అనుమతించారు)

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, నిన్న శాసన సభలో బీఆర్ఎస్ పార్టీ శాసన సభ్యులు జగదీష్ రెడ్డి గారిని సస్పెండ్ చేసిన విషయం మనందరికీ తెలిసిందే. దాని విషయంలో మీరు దయచేసి పునఃపరిశీలించి జగదీష్ రెడ్డి గారిపైన పెట్టిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని అప్పీల్ చేస్తున్నాను. జగదీష్ రెడ్డి గారు మీ పట్ల ఎక్కడ కూడా అమర్యాదగా గాని, ఏకవచనంతోగాని సంబోధించలేదు. మీరంటే మా అందరికీ కూడాఎంతో గౌరవం. మీ ఎన్నిక జరిగినప్పుడు ఏకగ్రీవంగా మీ ఎన్నికకు సహకరించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ. మా నాయకులు కేసీఆర్ గారు.. సభా సాంప్రదాయాలు పాటించాలని, మీ పట్ల గౌరవంగా ఉండాలని ఎప్పుడూ మాకు చెప్తుంటారు. కాబట్టి, బీఆర్ఎస్ పార్టీకి గాని, మా సభ్యులు జగదీష్ రెడ్డి గారికి గాని మీ పట్ల మంచి గౌరవం ఉంది తప్ప, మేము ఎక్కడ దురుద్దేశంగా గాని, ఏకవచనం గాని మీ పట్ల ప్రయోగించలేదు. నిన్న మీరు జగదీష్ రెడ్డి గారికి మైక్ ఇచ్చి ఉంటే, వారికి చెప్పుకునే అవకాశం ఉండేది. వారికి చెప్పుకునే అవకాశం లేకుండానే సస్పెన్షన్ జరిగింది కనుక, మీరు ఒకసారి పునఃపరిశీలించి వారిని సభలోకి వచ్చే విధంగా సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని మా తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం.

డాక్టర్ జాటోత్ రామ్‌చందర్ నాయక్ (గవర్నమెంట్ విప్):- ధన్యవాదాలు అధ్యక్షా, ముందుగా గవర్నర్‌గారి ప్రసంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఒక ప్రజాస్వామిక ప్రభుత్వం రావాలి, ప్రజల మనోగతాన్ని ఆదరించే విధంగా, అభిమానించే విధంగ రాష్ట్రంలో పరిపాలన సాగించాలని 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇచ్చారు. ఇచ్చిన అనతి కాలంలోనే రాష్ట్రాభివృద్ధి వడివడిగా ముందుకుసాగుతోంది. అందులో భాగంగా ముఖ్యంగా విద్యార్థులు గత 10 సంవత్సరాలు వారి పాలనలో, అంతకుముందు ఉద్యమ సమయంలో విద్యార్థులు కేవలం తెలంగాణ ఉద్యమం కోసమే వారి చదువును ప్రక్కకు పెట్టి పాలమూరు, గాంధీ, కాకతీయ, ఉస్మానియా వంటి అన్ని

యూనివర్సిటీలలో విద్యార్థులు ముఖ్యంగా గిరిజన విద్యార్థులు వారి ఆర్థిక స్థితిగతులు అంతంత మాత్రమే ఉన్నప్పటికీ, వారు తెలంగాణ రాష్ట్రం వస్తే మా బ్రతుకులు మారుతాయి, మా జీవితాలు మారుతాయనే ఉద్దేశంతోనే ప్రాణాలు కూడా కోల్పోయిన పరిస్థితిని చూశాం అధ్యక్షా. అలాంటి ప్రాణత్యాగాల మీద చలించి సోనియా గాంధీ గారు తెలంగాణ ఇస్తే, ఆ తెలంగాణలో 10 సంవత్సరాలు ప్రజల గుండెల్లో గాయాలను మిగిల్చారు. అదే విధంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా ప్రజల మనోగతాన్ని విస్మరించే విధంగా 10 సంవత్సరాల్లో ప్రజా గొంతుకలను నొక్కేసి ప్రశ్నించే వారిని తొక్కిపెట్టే పరిపాలన మన రాష్ట్రంలో చూశాము. ఒక నమ్మక ద్రోహానికి చిరునామా గత 10 సంవత్సరాల పాలన అధ్యక్షా. ఏకోఉపాధ్యాయ పాఠశాలలు..

(అంతరాయం)

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను విస్మరించి, విద్యార్థుల్ని విస్మరించి, ఉపాధి ఉద్యోగ అవకాశాలు కూడా పక్కన పెట్టి పరీక్షల పేరు మీద పేపర్ లీకేజీలు.., అదేవిధంగా నోటిఫికేషన్లు వేసినట్టే వేసి కోర్టులలో వివాదాలు.., ఆ విధంగా 10 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రంలో నిరుద్యోగ యువత నిర్వీర్యం అయిపోయింది. ఈ రోజు తెలంగాణ ప్రజాపాలనలో రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో విద్యార్థులు మళ్ళీ ఉద్యోగాలవైపు మళ్ళీ పరీక్షలవైపు దారి చూపించే విధంగా అనతీ కాలంలోనే 56 వేల ఉద్యోగాలు ఈ రాష్ట్రం తెలంగాణ యువతకు కల్పించడం జరిగింది. అదేవిధంగా యువతకు మెరుగైన విద్యావకాశాలు కల్పించాలని ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అన్ని కులాల, మతాల విద్యార్థులు దాదాపు 3 వేల విద్యార్థులకు ఒకే ఐడియాలజీతో, కాంపిటేటివ్ స్పిరిట్‌తో, తెలంగాణ పోరాట స్ఫూర్తితో వారికి విద్యను అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు అందించడం జరిగింది.

అదేవిధంగా గతంలో ఐటీఐలు మూతపడ్డాయి. టెక్నికల్ ఎడ్యుకేషన్ నైపుణ్యత కేంద్రాలు మూతపడ్డాయి. వాటిని ఆధునీకరించి Advanced Technology Centres గా తెలంగాణలో ప్రతి నియోజకవర్గంలో ప్రారంభించాలనే ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు ముందుకు సాగుతున్నారు.

గతంలో తెలంగాణ రాష్ట్రంలో రైతుల కొరకు రైతుబంధు పేరు చెప్పి మిగతా పనిముట్ల సబ్సిడీలు గాని, డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీలు గాని, వివిధ రకాల సబ్సిడీలను తొలగించి, కేవలం ప్రచార ఆర్భాటం కోసం రైతుబంధు అనే పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేస్తామని గత పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం ఇచ్చింది కేవలం రూ.17వేల కోట్లు మాత్రమే అధ్యక్షా. కానీ, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే సుమారు రూ.22 వేల కోట్లు 25 లక్షల మందికి రైతు రుణమాఫీ నుండి విముక్తి చేసినప్పటికీ, ప్రతిపక్షాల వారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని, ఏమి చేయట్లేదని హామీలను విస్మరిస్తోందని మాట్లాడుతున్నారు. వారి పది సంవత్సరాల ప్రభుత్వ హయాంలో రైతాంగానికి రూ.17వేల కోట్లు ఇస్తే, మేము అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే రూ.22 వేల కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ వ్యత్యాసం వారికి కనపడట్లేదా అని తమ ద్వారా అడుగుతున్నాను.

అదేవిధంగా గత 75 సంవత్సరాల క్రితం కట్టిన ప్రాజెక్టులు ఏవి చెక్కుచెదరలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం 10 సంవత్సరాలలోనే కాలగర్భంలో కలిసిపోయే విధంగా.., ఈ రోజు రైతాంగం ఇబ్బంది పడుతున్నారంటే, నీళ్ళు అందక వ్యవసాయానికి ఇబ్బంది కరంగా మారిందంటే, ఆ పాపం గత ప్రభుత్వానికి కాదా అని ప్రశ్నిస్తున్నాను.

10.10 ఉ. ఆరోజు కాళేశ్వరం నాణ్యతలో లోపం లేకుండా ఉండి ఉంటే ఈరోజు దక్షిణ తెలంగాణ మొత్తం సస్యశ్యామలమై ఉండేది. గతంలో వారు శ్రీరామ్‌సాగర్, మిడ్‌మానేర్, లోయర్‌మిడ్ మానేర్‌ల నుండే నీటిని ఇవ్వడం జరిగింది. కాళేశ్వరం నుండి కేవలం 160 టియంసీలను మాత్రమే మేడిగడ్డలో లిఫ్ట్ చేయడం జరిగింది. అందులో నుండి 30.1/2 నుండి 40 టియంసీల నీళ్లను వరదలు వచ్చినప్పుడు క్రిందికి వదులుకుంటూ వెళ్లారు. వర్షాలు వచ్చి చెరువులు నిండిన నీళ్లను కూడా కాళేశ్వరం ద్వారా ఇవ్వడం జరిగిందని వారు చెప్పారు. కానీ ఇప్పుడు మన ప్రభుత్వం 'నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ' వారి పర్యవేక్షణలో వారు రెండు ఫీట్లు కుంగిపోయిన ప్రాజెక్టును మళ్లీ కట్టాలన్న పరిస్థితి ఉంది. దీని వల్ల తెలంగాణలో కొంత త్రాగునీటికి,

వ్యవసాయానికి ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఏదేమైనా దానిని అధిగమించడం కోసం ఇరిగేషన్ శాఖామాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు అహర్నిశలు శ్రమిస్తున్నారు. సాగు, త్రాగు నీటిని అన్ని జిల్లాలకు అందించే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నాము.

అదే విధంగా, గతంలో నీళ్ల కోసం ఉద్యమాలు చేస్తే ఈనాడు తెలంగాణ ప్రజలకు కన్నీళ్లు మిగిల్చారు. ఇది గత ప్రభుత్వం చేసిన పాపమే, శాపమని తెలియజేస్తున్నాను. బంగారు తెలంగాణ, బంగారు తెలంగాణ అనే మంచి టైటిల్‌ను వాడడం వల్ల ప్రజలు నిజంగానే బంగారు తెలంగాణ అంటే మురిసిపోయారు. ఆ బంగారు తెలంగాణలో ఒక అప్పుల తెలంగాణగా, మళ్లీ ఆత్మహత్యల తెలంగాణగా, నేరాల, ఘోరాలు గల తెలంగాణగా మార్చిన పరిస్థితిని మనం చూసాము. ఈరోజు ప్రజా ప్రభుత్వం తెలంగాణలో ప్రజల కష్టాలకు తోడుగా, ప్రభుత్వం ముఖ్యంగా మహిళలను బలోపేతం చేసే విధంగా రాష్ట్రంలో పాలన సాగుతోంది. మహిళలకు ఆరోజు డ్వాక్రా గ్రూపులకు, మహిళా సాధికారతకు ఎలాంటి ప్రోత్సాహం అందించలేదు. కానీ మన ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యంగా రేవంత్‌రెడ్డి గారు మహిళలను బలోపేతం చేస్తేనే తెలంగాణ బలంగా మారుతుందని ఆర్థికంగా స్థిరత్వం సాధించవచ్చని మహిళలకు దాదాపు రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను వారికి కల్పించడం జరిగింది.

అదే విధంగా మహిళలతో ఇందిరా శక్తి క్యాంటీన్లు, స్కూల్స్‌లో యూనిఫామ్స్ కుట్టించే కార్యక్రమాలు, సోలార్ ప్లాంట్‌లు, పవర్ ప్లాంట్‌లు, ఆర్టీసి బస్సులు నిర్వహించే విధంగా కూడా ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా ముందుకు తీసుకుపోతున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో మనం చూశాం అధ్యక్షా. హాస్టల్, డార్మెట్రీ, విద్యాభ్యాసం, పాఠశాల నిర్వహణ, మెస్, కూర్చొని తినడం వంటివన్నీ ఒకే దగ్గర ఉండే విద్యాసంస్థలను కనీసం పది సంవత్సరాల్లో పట్టించుకోకుండా, విద్యార్థులను కూడా పట్టించుకోని పరిస్థితి గతంలో చూశాము. మా ప్రభుత్వం వచ్చిన తరువాత 40% మెస్ ఛార్జీలు, 200% విద్యార్థులకు వాడే సరకులను కొనుక్కునే విధంగా రేట్లు పెంచి వారికి అవకాశమిచ్చి విద్యార్థులకు ఒక మనో ధైర్యాన్ని కలిగించి వారిలో ఒక పోటి తత్వాన్ని విద్యలో పెంపొందించే విధంగా రాష్ట్రప్రభుత్వం ముందుకుపోతుంది. ఆ రోజు తెలంగాణ కోసం పోరాడిన వారు, తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం సాధించాలనుకున్న వారిని గత పది సంవత్సరాల్లో విస్మరించినందుకు ఎంతోమంది మనోవేదనకు గురైన వారు అటు ఆర్థికంగా ఇటు సామాజికంగా వెనకబడిపోయిన పరిస్థితి చూశాము అధ్యక్షా.

మా గిరిజన నాయకులు ఏమి తప్పు చేశారు అధ్యక్షా? అందులో ముఖ్యంగా మా గిరిజన నాయకుడు రవీంద్ర నాయక్ గారు కావచ్చు, సీతారాం నాయక్ గారు కావచ్చు, ఇలా చెప్పుకుంటూ పోతే దాదాపు 150 మంది వరకు వస్తారు. మరి మాకు ఉన్న పరిస్థితుల్లో, వాస్తవంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో ఇందిరా గాంధీ గారు 1976లో రిజర్వేషన్ ఇచ్చిన తరువాత గిరిజనులంతా కాంగ్రెస్ ప్రభుత్వంతో, కాంగ్రెస్ పార్టీతో ప్రయాణం చేశారు. అలాంటిది వారు దాన్ని కూడా పక్కన పెట్టి కొత్తగా ఉద్యమ పార్టీకీ అవకాశమిస్తే మా జీవితాలు, మా గిరిజనుల జీవితాలు, రూపురేఖలు మారుతాయని చెప్పి వారితో ప్రయాణం చేస్తే చివరికి వారికి అవమానాలే, కన్నీళ్లే మిగిలాయి. గిరిజన విద్యార్థులు ఎలాంటి ఉపాధి ఉద్యోగావకాశాలు లేక రాష్ట్రంలో డిగ్రీలు, పిజీ, పిహెచ్‌డిలు, ఇంజనీరింగ్, ఎంటెక్ చదివిన విద్యార్థులు హమాలి పనులు చేసుకుంటూ, ఫంక్షన్లలో క్యాటరింగ్ పనులు చేసుకుంటూ వారి జీవనోపాధి గడుపుతున్నారు. ఆరోజే గనక ఒక విద్య పాలసీ, ఒక ఎంప్లాయిమెంట్ పాలసీ ఏదైనా ఒక విధివిధానాలు పాటించి ఉంటే మా విద్యార్థులు ఈ రోజు వారి కుటుంబాలని బలోపేతం చేసుకునే అవకాశముండేది.

అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణ ఆర్థికాభివృద్ధి కోసం టూరిజాన్ని కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరముండేది. కేవలం కులాల వారీగా, మతాల వారీగా విడగొట్టి ఏదో పథకాలు ఇవ్వబోతున్నాము, అవి చేరబోతున్నాయనే ఆశల్ని కల్పిస్తూ పది సంవత్సరాలు కాలం గడిపారు అధ్యక్షా. కానీ కేవలం రాష్ట్ర బడ్జెట్ కావచ్చు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మొత్తం మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరానికే కేటాయించి ప్రజా ధనాన్ని మొత్తం కొల్లగొట్టిన పరిస్థితి ఈ రాష్ట్రంలో చూశాము అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రంలో

మొదటి మూడు సంవత్సరాల్లోనే వారి ఆర్థిక వ్యవస్థ దారి తప్పడం వల్ల ఏ ఒక్క సంక్షేమ పథకం ..., రాష్ట్రంలో కనీసం రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదు. కొత్తగా వితంతువులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు అదే విధంగా, వృద్ధులకు కొత్తగా పింఛన్ చేర్చిన పరిస్థితి కనబడలేదు. రైతులందరిని మభ్య పెట్టడం కోసం ధరణి అనే ఒక కొత్త యాప్‌ని తెచ్చి ధరణిలో అవకతవకలు సృష్టించి రైతులందరిని జిరాక్స్ సెంటర్ల చుట్టూ, మీ సేవా కేంద్రాల చుట్టూ, ఎమార్వో ఆఫీసుల చుట్టూ పది సంవత్సరాలు తిప్పుకున్నారు.

అదే విధంగా, పేద బడుగు బలహీనవర్గాలని ఇంకా పేద వారిగా మార్చే విధంగా కుట్రలు తెలంగాణ రాష్ట్రంలో సాగాయి అధ్యక్షా. పేద వారు వారి వారి కులవృత్తులకే పరిమితం కావాలి, వారు విద్య, ఉపాధి వైపు ముందుకు నడవకూడదనే కుట్ర గత నాయకుడు అవలంబించిన విధానాలు చెబుతున్నాయి. ఆ రోజు ప్రజల నమ్మకాన్ని విస్మరించి, ప్రజల్ని వంచించి వారి ఆర్థిక వ్యవస్థని దెబ్బతీసి ఈ రోజు మీ ప్రభుత్వం చేయలేకపోతుంది, మీ ప్రభుత్వం చేయలేకపోతుందని చెప్పి మా ప్రభుత్వాన్ని.., మేము ఇవ్వని హామీలు చాలా నెరవేర్చాము. విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచుతామని మ్యానిఫెస్టోలో ఎక్కడా పెట్టలేదు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ కాలేజీలు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెడ్తామని చెప్పి హామీలు ఏ రోజు ఇవ్వలేదు. కానీ ఇవ్వని హామీలను కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, అన్ని సామాజికవర్గాలకు అందించాము. గతంలో చేపట్టిన ప్రాజెక్టులు కొనసాగిస్తూనే కొత్తగా ప్రజల మీద ఎలాంటి ఆర్థిక భారమేయ్యకుండా, ప్రజల్లో మనో ధైర్యాన్ని నింపుతూనే మరి ప్రజలకిచ్చిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు రెండు సమానంగా ముందుకు తీసుకువెళ్తున్న ఘనత మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిదే అధ్యక్షా.

అధ్యక్షా, గత ఎన్నికల్లో వారిచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చని వారే ఈ రోజు మనల్ని ప్రశ్నించే పరిస్థితుల్లో చాలా అత్యుత్సాహం కనబరుస్తున్నారు. ప్రభుత్వానికి సలహా సూచనలు ఇవ్వకపోవడం కాకుండా ప్రభుత్వాన్ని నిందించి, ప్రభుత్వాన్ని అస్థిరపరచి వాళ్ళు వెంటనే గద్దె నెక్కాలనే స్వార్థం తప్ప, పది సంవత్సరాల్లో వారు ఏమి చేశారో ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి.

10.20 ఉ. విద్యావ్యవస్థలో కావచ్చు, ఇంకా ఏవ్యవస్థలోనైనా ఒక లిక్కర్ పాలసీ, తప్ప ఇంకా ఏదైనా పాలసీ తీసుకువచ్చారా ? ఒకసారి దేని గురించైనా మాట్లాడగలరా అని అడుగుతున్నాను. అదేవిధంగా పోలీసుల పిల్లలకు మంచి విద్య, నాణ్యమైన విద్యను అందించాలని, వారి కోసం కూడా రాష్ట్రంలో ఒక విద్యాసంస్థను నెలకొల్పే కార్యక్రమం చేపట్టాము. విద్యార్థులలో కేవలం విద్య ఒక్కటే కాదు క్రీడలు, అన్ని రంగాలలో విద్యార్థులు, యువత ముందుకుపోవాలని ప్రపంచ దేశాలతో పోటి పడాలని ఒక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ స్కూల్ గచ్చిబౌలిలో ప్రారంభించాలనే మంచి ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రిగారు ముందుకు పోతున్నారు.

అదేవిధంగా వారి హావభావాలు చూస్తుంటే వారు గతంలో అవినీతి చేసి ఆ అవినీతిని కప్పిపుచ్చుకోవడం కోసం ఒక అహంకారపూరితమైన భాష వారి ప్రవర్తన చూస్తుంటే తెలంగాణ ప్రజలు కోరుకున్న తెలంగాణ ఇదేనా అని తెలంగాణ ప్రజానీకం ప్రశ్నించే విధంగా రాష్ట్రంలో కనిపిస్తుంది. ఏది ఏమైనా గానీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసే కార్యక్రమాలు మన తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నాయి.

బీఆర్ఎస్ నాయకుడు గతంలో ఒక చిన్న కథ చెప్పడం జరిగింది. రామాయణంలో రామబాణం వదిలిన తరువాత అటు పక్క అర్ధ ఆయుష్షు రాక్షసులు మిగిలిపోయారని, ఆ అర్ధ ఆయుష్షు రాక్షసులే మళ్లీ ప్రజలను పీడించే కార్యక్రమాలు, ప్రభుత్వాలను నిందించే కార్యక్రమాలు చేపడుతున్నాయని ఆ అర్ధ ఆయుష్షు కథను చెప్పింది గత బీఆర్ఎస్ నేతలే. అదే ఆ స్టోరీని సారాంశాన్ని వారు ఒకసారి పునర్ సమీక్షించుకోవాలి. ప్రజలు మనందరిని కోరుకొని మెచ్చి వారి పక్షాన మనం నిలబడాలని, వారి పక్షాన మనం ప్రశ్నించాలని, వారి పక్షాన మనం పాలసీలు తేవాలని, ప్రజలను సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా,ఉపాధిపరంగా మనం వారిని బలోపేతం చేయాలనే సంకల్పంతో మనలను చట్ట

సభలకు పంపిస్తుంటే చట్ట సభలలో చర్చలను కూడా సజావుగా నడవనీయకుండా ప్రతిదానిని రాజకీయంగా, వారి వారి స్వార్థాల కోసం రాజకీయాలను వాడుకోవడం సబబు కాదు.

అదేవిధంగా గతంలో గవర్నర్ గారిని, మొన్న గవర్నర్ గారు ఉపన్యాసం చేస్తున్నప్పుడు ఏ మాత్రం సహనం లేకుండా సహనాన్ని కోల్పోయి వారు ప్రవర్తించిన తీరు ఇది తెలంగాణ యావత్తు ప్రజానీకం అసహ్యించుకుంటుంది. చేసిన తప్పును అంగీకరిస్తే తెలంగాణ ప్రజలు క్షమిస్తారు చేసిన తప్పులను గతంలో మావల్ల ఈ విధంగా నష్టం జరిగింది, ఆ నష్టాలను మీరు ఏవిధంగా పూరించుకుంటారని మీరు మాకు సలహాలు ఇచ్చి ఉంటే అది స్వాగతించే విధంగా ఉండేది. బీఆర్ఎస్ నాయకులు సహకరించకపోగా కావాలని ప్రతి విషయంలో అడ్డంకిగా, ప్రతి విషయాన్ని రాద్ధాంతంగా ఈ విధంగా ముందుకు తీసుకుపోతే ప్రజల అభివృద్ధిని వారి మనోభావాలను అవమానించినట్లుగా ఉంటుంది. వారు ఇచ్చిన ఇంటికొక ఉద్యోగం, డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు, మూడెకరాల భూమి , మా గిరిజన సోదరులకు 12శాతం రిజర్వేషన్, ముస్లిం సోదరులకు ఇస్తామని చెప్పిన 12శాతం రిజర్వేషన్, అన్ని అటక ఎక్కిచ్చి వారు ఏమి చేయకుండా పది సంవత్సరాలు ప్రజలను మసిపూసి మారేడు కాయలు చేసి ప్రజలను పాలించి ఈ రోజు అన్ని చేస్తున్న , అన్ని సామాజికి వర్గాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రభుత్వాన్ని నిందించడం వారి అవివేకానికి, వారి రాజకీయ పరిణతికి ఇది నిదర్శనమని తెలియజేస్తున్నాను.

ఏదైనా పాలన విషయంలోగానీ, ఎవరి పదవి శాశ్వతం కాదు. ప్రభుత్వం చేసిన అభివృద్ధిని బట్టి ప్రజలు నిర్ణయం తీసుకుంటారు. సంవత్సర కాలంలో ఇన్ని అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాలు చేసుకుంటూ ముందుకుపోతుంటే ఇంకా నాలుగు సంవత్సరాల సమయం ఉంది, నాలుగు సంవత్సరాల తరువాత ఏదైనా ప్రజలు నిర్ణయిస్తారు. న్యాయనిర్ణేతలు అల్టిమేట్‌గా ప్రజలు. మనం ఇక్కడ రాద్ధాతం చేస్తే పరిగెడితే పాద్దుగూకదు, మీరు గగ్గోలు పెడితే దాన్ని ప్రజలు స్వాగతిస్తారని అనుకోకుండా ప్రజల మనోగతాలను మనం అర్థం చేసుకొని పరిపాలనా సజావుగా సాగే విధంగా బీఆర్ఎస్ నేతలు సహకరించకపోయినా పరువాలేదు కానీ అవమానించే విధంగా, వ్యక్తులను టార్గెట్ చేస్తూ ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రిగారిని, మా మంత్రి వర్గాన్ని విమర్శిసే మా తెలంగాణ ప్రజానీకం ఒప్పుకోదని తెలియజేస్తూ నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (జనగాం):- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై భారత రాష్ట్ర సమితి పక్షాన మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మొదటగా మీకు ధన్యవాదాలు అధ్యక్షా. అదేవిధంగా మా భారత రాష్ట్ర సమితి నాయకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తూ.. గవర్నర్ ప్రసంగం చూస్తే ఎప్పుడూ కూడ ఒక ప్రభుత్వ డాక్యుమెంట్‌గా, ఒక పాలసీగా ఉంటుంది. ప్రభుత్వం చేసిన పనులు, చేయబోయే పనులు మొత్తం కూడా కూలంకషంగా ఒక పాలసీ రూపంలో తీసుకురావడమే. అది మా అందరికి తెలుసు. కాబట్టి అందులో ఏమైనా ఉంటుందా అని ఆ 28 పేజీలు చూస్తే ఆయొక్కమొత్తం గవర్నర్ ప్రసంగాన్ని చదివితే ఆ ప్రసంగానికి ఒక దశ లేదు, దిశ లేదు, అందులో పస లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది గోరంత, చెప్పుకున్నది కొండంత. చాలా విషయాలు చెప్పారు మంచి ప్రోగ్రెస్ ఉంది, మొత్తం ట్రాన్స్‌ఫార్మింగ్ చేస్తున్నామని చెప్పారు. ఖచ్చితంగా ట్రాన్స్‌ఫార్మింగ్ చేస్తున్నారు కానీ నెగిటివ్ డెరెక్షన్‌లో చేస్తున్నారు తప్ప పాజిటివ్ డైరెక్షన్‌లో కాదు.

ప్రభుత్వం ఏర్పడక ముందు పార్టీలు హామీలు ఇస్తాయి. కానీ ఆ హామీలు ప్రజలు అడిగినా అడగకపోయినా ప్రజా అవసరాల కోసం ఇస్తుంటాయి. మీరు ఇచ్చిన హామీలకు నిజంగానే కొంత సమయం పడుతుంది కాబట్టి మేము ఒక సంవత్సర కాలం పాటు పెద్దగా మాట్లాడలేదు. మీరు ప్రజలు అడుగకపోయినా బాండ్ పేపర్‌లు ఇచ్చారు నమ్మకం కలిగించడానికి. డేట్స్ ఇచ్చారు, డెడ్‌లైన్‌లు ఇచ్చారు, కానీ అన్ని అంశాల మీద పదే పదే తప్పారు. దరిదాపుగా మీరు ఇచ్చిన హమీలలో 10శాతం మొదలు పెట్టారు కానీ ఆ పది శాతంలో కూడా అరకొరగా చేశారు గానీ పూర్తిగా చేయలేదు. ప్రజలందరికీ విశ్వాసం కల్పించే విధంగా, వారికి ఉపయోగపడే

విధంగా పూర్తిగా ఏ ఒక్క పథకం కూడా ఇప్పటివరకు ఖచ్చితంగా పూర్తి చేయలేదు. మిగతా 90శాతం హా మీలు పూర్తి చేయలేదు.

ఒక విధంగా చెప్పాలంటే ఈ ప్రాంతంలో మేము చదువుకోవడం కానీ, స్వయంగా చూడడం కానీ చూస్తే 19 ప్రజాస్వామిక ప్రభుత్వాలు 1951 నుండి తెలంగాణ ప్రాంతంలో వచ్చాయి. 1951 తరువాత తెలంగాణ ఏర్పడిన తరువాత మూడు ప్రభుత్వాలు వస్తే ఏ ప్రభుత్వంలో కూడా ఇంత అప్రజాస్వామికంగా, ఇంత అహంకారిత పూరితమైన ప్రభుత్వం ఎక్కడాలేదు. అంతేకాకుండా అనుభవ లేమితో అత్యంత తక్కువ సమయంలో అప్రతిష్ట మూట కట్టుకున్న ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలు భావిస్తున్నారు. అంతేకాదు ఈ రోజు అనేక హక్కులను ఎవరైనా ఇక్కడ ఈ పని చేయలేదని అడిగితే గ్రామాలలో కరెంటు రాలేదనో, పంట ఎండిపోతుందనో జర్నలిస్టులు పోయి అడిగితే ఆ జర్నలిస్టుల మీద, మహిళా జర్నలిస్టుల మీద కేసులు పెట్టే దుస్థితి మాత్రం ఏనాడు ఏ ప్రభుత్వంలో రాలేదు. ఇవాళ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వమని అడిగితే కొట్లాట, సర్పంచ్‌లు పెండింగ్ బిల్లులు ఇవ్వమని అడిగితే ఇబ్బందే.....

శ్రీ పొన్నం ప్రభాకర్ (గౌరవ రవాణా మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామాత్యులు):- అధ్యక్షా, లేని ఆరోపణలు చేస్తూ, ఆ మహిళా జర్నలిస్టు పెట్టిన వీడియోను సభ ముందు ఒకసారి మీరు చూసి అది పనిష్‌మెంట్‌గా ఫీల్ అయితే, ఒకవేళ పల్లారాజేశ్వర్ రెడ్డి గారిమీద కూడా అటువంటి మాటలు మాట్లాడితే వారికి శిక్ష అవసరం లేదంటే , రేపు అటువంటి వీడియోలు తయారు చేయడం పెద్ద ఇష్యూ కాదు కాంగ్రెస్ పార్టీ వారికి. అటువంటి వీడియోలను కూడా వీరు సమర్థిస్తే అంతకంటే ఇంకేమి లేదు. బీఆర్ఎస్ నేతలు ఎంత విచక్షణ కోల్పోయారో, ఎంత ఫ్రస్టేషన్‌లో ఉన్నారో అర్థం అవుతుంది. అనుభవం గురించి మాట్లాడుతున్నారు. ఎవరికి అనుభవం కావాలి అధ్యక్షా కాంగ్రెస్ పార్టీకి అనుభవం కావాలా? అనుభవరాహిత్యంగా పని జరుగుతుందని అంటున్నారు. పద్నాలుగు నెలలు మొత్తం అణచివేతకు గురైనమని అంటున్నారు, ఎక్కడ అణిచివేతకు గురైనారు? అసలు 14 సంవత్సరాలు ప్రజాస్వామ్యమే లేదని అంటున్నారు. ఇటువంటి పద్ధతిలో మాట్లాడితే.... దయచేసి సభకు సంబంధించి గవర్నర్ గారి ప్రసంగం మీద మాట్లాడండి.

10.30 ఉ. అవన్నీ మాట్లాడుకోండి. కానీ, మహిళా జర్నలిస్ట్ అంటున్నారు. మాకు జర్నలిస్ట్‌లు అంటే గౌరవముంది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ఎన్నడూ కూడా స్వంత పత్రికలు, స్వంత టివిలు పెట్టుకోవాలనే ప్రయత్నం చేయలేదు. జర్నలిస్ట్‌లకు విశ్వాసం ఉండాలి, మంచికి మంచి రాయాలి, చెడుకు చెడు రాయాలని. అందరు ఒకసారి వీడియో చూస్తే, ఆ భాషను మీరు సమర్థిస్తే, జర్నలిస్ట్‌కు మద్దతుగా మాట్లాడితే, ఆ మాటను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి :- మంత్రివర్యులకు ధన్యవాదాలు. వారిపై మీకు సింపతి ఉన్నందుకు. నేను అడిగేది ఏమంటే, వారు మాట్లాడింది కాదు. వాళ్లు ఎక్కడైతే కొన్ని రికార్డ్ చేశారో, అవన్నీ ప్రజల యొక్క భావాలుగా వచ్చాయి. నా రెక్వెస్ట్ ఏమిటంటే, ఇద్దరు మహిళా జర్నలిస్ట్‌లని టెర్రరిస్ట్‌లని చేసినట్లుగా చేశారు. కాబట్టి, ఆ రేవతి మరియు తన్వీ యాదవ్ అనే మహిళల మీద దయచేసి కొద్దిగంత సానుకూలంగా ఆలోచించి వారిని విడుదల చేయాలని కోరుతున్నాం. అదేవిధంగా, ఇదొక పాలసీ ఉందని చెప్పి అనుకుంటే... మీరు చూడండి అధ్యక్షా(ఫొటోలు చూపిస్తూ) ఎట్లా ఉన్నాయో, వారి ఫొటోలు.

తెలంగాణ అస్తిత్వం మీద ఇక్కడ మీరు చాలా అంశాలు ఇందులోనే వ్రాశారు. ఒకటి ఏమిటంటే, మొత్తం కూడా ఆనవాళ్లన్నింటినీ కూడా ఉండకుండా చేస్తామని తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చారు. తెలంగాణ స్టేట్ టిఎస్ అని ఉంటే, టిజి అని మార్చారు. లేటెస్ట్‌గా గవర్నర్ గారి ప్రసంగం చేసిన రోజునే ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఒక లోగోను విడుదల చేసింది. ఇంతకుముందు ఉన్న కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్‌ను తీసేస్తామంటే ఆనాడు ప్రజలందరు, మేధావులందరు కూడా చెబితే దానిమీద వెనక్కి తగ్గినట్లు తగ్గింది ప్రభుత్వం. కానీ, ఈరోజు మరల దానినే, తెలుగులో గానీ, ఇంగ్లీష్‌లో గానీ విడుదల చేసిన దాంట్లో. ఆ రెండు లేకుండానే ఇచ్చారు. అంటే ఇది కావాలని చేశారా? లేకపోతే మొత్తం మార్చాలని చెప్పి అనుకున్నారో దయచేసి మీరు ఆలోచించాలి.

కాకతీయ కళాతోరణం గానీ, చార్మినార్ గానీ రాజముద్ర నుండి తొలగించామంటే ఖచ్చితంగా చారిత్రక ద్రోహం తప్ప, మరొక్కటి కాదు. చేస్తే లోపాయికారిగా, గోప్యంగా చేయాల్సిన అవసరం లేదు. ఆనాడు కాకతీయుల మీద గొసొద్దిన్ తుగ్లక్ అని దాడి చేశారు, ఈయాళ కాంగ్రెస్ ప్రభుత్వం దాడి చేస్తా ఉన్నది. నీటి పారుదల విప్లవాన్ని తెలంగాణలో తీసుకువచ్చింది కాకతీయులు. వారు 46వేల చెరువులని గొలుసుకట్టు చెరువులుగా నిర్మించారు. అలాగే అనేక గ్రామాలున్నాయి. గణపతి దేవుని పేరుమీద గణపురం లాంటివి ఉంటాయి. అలా పెట్టారని చెప్పి వాటన్నింటినీ మార్చేస్తారా అధ్యక్షా? అదేవిధంగా వాటన్నింటికీ కూడా ఏ పేర్లు పెడతారో ఆలోచించండి. ఒక్క కుటుంబం, ఇవాళ్ల దేశంలో ఉండే వాళ్ల కుటుంబాల పేర్లు పెట్టకుండా, స్వాతంత్ర సమర యోధుల పేర్లు ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీ పెట్టిందా అధ్యక్షా సుభాష్ చంద్రబోస్ గారిదో, భగత్‌సింగ్‌దో, లాలా లజపతి రాయ్‌దో, బాల గంగాధర్ తిలక్‌ది ఎప్పుడైనా పెట్టారా అధ్యక్షా ఇవాళ్ల, కాకతీయుల యొక్క గొప్పతనం మీరు చూసినట్లయితే, మా వరంగల్ జిల్లా ప్రాంతం నుండి ఇద్దరు మహిళా సోదరీమణులు మంత్రులయ్యారు.

ఆనాడు రాచరిక పాలనా యుగంలో స్త్రీని రాజుగా చేసిన గొప్ప చరిత్ర కాకతీయులది. "అబలగని దేశమును కబలింప తలబడిన పర రాజులకు స్త్రీల బలశక్తినే చూపి రాచతంత్రం నడిపెరా తెలంగాణ రాణి రుద్రమదేవిరా" అని చెప్పి, ఆనాటి రుద్రమదేవి గొప్పతనాన్ని మనం చాటుకున్నాం. అంతే కాదు, అందెశ్రీ గారు వ్రాసిన రాష్ట్రగీతంలో కూడా అనేక మార్పులు చేయాల్సి వస్తుంది ఒకవేళ ఇదే అనుకుంటే. అందెశ్రీ గారు మా జనగామ నియోజకవర్గం రేపర్తి గ్రామ వాసి. వారి యొక్క పాట అనేది తెలంగాణ ఉద్యమంలో ప్రతి నోట, ప్రతి నాలుక మీద కూడా నాట్యమాడింది. ఆయన కూడా వ్రాశారు. "పోతనదీ పురిటి గడ్డ, రుద్రమదేవిదీ వీరగడ్డ – గండర గండడు కొమురం భీముడే నీ బిడ్డ". కాకతీయ కళా ప్రభల కాంతి రేఖరా పబ్బా - గోలుకొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్". చార్మినార్ గొప్పతనం గురించి మరి ఆయన కూడా వ్రాశారు. ఆయన వ్రాసినందుకు, అందెశ్రీ పాటలను కూడా మొత్తం తీసేస్తారా అధ్యక్షా? పాలసీ ఉంటే అక్కడా ఉండాలి, ఇక్కడా ఉండాలి. అదేవిధంగా చెరువులను నింపకపోతే చెరువులను నిర్మించిన దానికే బర్కత్ ఉండదనీ ఆనాడు కెసిఆర్ గారు మిషన్ కాకతీయ అని పెట్టి వాటిని మళ్లీ పునః నిర్మాణం చేసింది కెసిఆర్ గారు.

అంతే కాదు. మేము ఆధ్యాత్మిక టూరిజం చేస్తాం, దేవాలయాన్ని కూడా తీసుకుపోతామని చెప్పి గవర్నర్ గారి ప్రసంగంలో ప్రభుత్వం చెప్పింది. వరంగల్ జిల్లాలో ఆనాడు రామప్ప దేవాలయాన్ని రుద్రమదేవి కూడా కట్టించింది. యునెస్కో యొక్క గుర్తింపును కూడా తీసుకువచ్చాం. కాకతీయులు కట్టించారని టూరిజం ప్యాకేజీ నుండి దానిని తీసివేస్తారా? అదేవిధంగా వేయి స్థంభాల గుడి కూడా నిర్మించబడ్డది. మరి దానిని కూడా తీసివేస్తారా? కాబట్టి, దయచేసి మీరు ఆలోచించాలని కోరుతున్నాను. వరంగల్ జిల్లా నాయకులే కాదు, వరంగల్ జిల్లా మంత్రులే కాదు మొత్తం యావత్తు కూడా ఖచ్చితంగా.....

శ్రీ డి. శ్రీధర్ బాబు (గౌరవ సాంకేతిక సమాచార, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు & వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు):- చాలా సంతోషం సార్. మేము వింటా ఉన్నాం. కానీ, దగ్గరలో ఉన్న చరిత్ర గురించి కూడా మనం ఆలోచన చేయాలి. కాకతీయులకు సంబంధించి, వారి చరిత్ర గుంచి మాట్లాడుతున్నారు వారు. ఆనాడు మా ప్రభుత్వ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో కాకతీయుల ఉత్సవాల గురించి రెండు కోట్ల రూపాయలు కేటాయింపు చేయడం జరిగింది. రెండు కోట్లు కాదు. నాలుగు కోట్లు, ఆరుకోట్లు, ఎనిమిది కోట్లు కేటాయించాలని చాలా సందర్భాల్లో వాళ్లు డిమాండ్ చేశారు. కానీ, 2014 నుండి 2023 వరకు ఒక్కసారి కూడా కాకతీయుల ఉత్సవాలు చేయలేదు టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఏమి కోరుతున్నారు. సామాన్య ప్రజానీకానికి ప్రతిరూపంగా నిలిచే స్ఫూర్తిని కలిగించాలని. ఆ క్రమంలో మేము తీసుకున్న ప్రతి నిర్ణయం ఉంటుందని. ఈరోజు మన చరిత్ర చెబుతున్న అనేక ప్రధాన అంశాలను ముడిపెట్టే అస్తిత్వాన్ని కాపాడే ప్రయత్నం చేస్తాం.

అధ్యక్షా, సభ్యులు శ్రీ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు విద్యాధికుడు. బిఆర్ఎస్ పార్టీ పరంగానే పోకుండా, ఒక ప్రొడక్టీవ్ ఆలోచనలని, పాజిటీవ్ ఆలోచనలని ఇస్తారని,

ప్రభుత్వం ఇది చేస్తే బాగుంటుందనే అభిప్రాయాలు తెలియజేస్తారని ఆశిస్తున్నాను.

డా. వల్లా రాజేశ్వర్ రెడ్డి :- ధన్యవాదాలు శ్రీధరన్నా. ఖచ్చితంగా కాకతీయుల యొక్క ఘనకీర్తి కోసమే మేము చెప్పడం లేదు. కాకతీయులు మనకు బ్రతుకును, చెరువులిచ్చారు కాబట్టి, వారి పేరు పెట్టుకుంటే మనకు బర్కత్ ఉంటుందనే ఉద్దేశంతోనే చెప్పాను తప్ప, మరొకటి కాదు.

అలాగే మరోమాట అతి సామాన్యంగా ఉండాలని తెలంగాణ తల్లిని మార్చామని ధన్యవాద ప్రసంగంలో చెప్పారు. నగలు ఉండవద్దు, ఒడ్డాణం ఉండవద్దు అని చెప్పారు. అలా చెప్పేవారు మాత్రం వారూ, వారి కుటుంబ సభ్యులు మాత్రం నగలు వేసుకుంటారు, ఒడ్డాణం పెట్టుకుంటారు, కోట్ల రూపాయల వాచీలు పెట్టుకుంటారు. కానీ, వారు మాత్రం తెలంగాణ తల్లి అతి సామాన్యంగా ఉండాలని కోరుకుంటున్నారు. అంతేకాకుండా, తెలంగాణ తల్లి నుండి బతుకమ్మను వేరు చేయడమంటే, తెలంగాణ బతుకును అవమానించడం తప్ప, మరొక్కటి కాదు. తెలంగాణ తల్లి ఉద్యమాగ్నిలో పుట్టింది. ఎవరి కుట్రల నుండో, కువారం నుండో, ఓర్వలేని తనం నుండో పుట్టలేదు. మేము అడిగేది ఒకటే, రాహుల్ గాంధీ గారు కూడా చెప్పారు. ఇవాళ్లపథకాలకు పేర్లు మార్చడమో, ఇంకోటి చేస్తే... చేయలేనప్పుడు అది చేస్తామని రాహుల్ గాంధీ గారు చెప్పారు. ఇవాళ్ల మేము దానినే విశ్వసిస్తున్నాము. పేర్లు మార్చడం కాదు, నెంబర్లు మార్చడం కాదు, ప్రజల యొక్కబ్రతుకులు మార్చండి. ప్రజల యొక్క బ్రతుకులు మార్చేదాంట్లో ఖచ్చితంగా సమాజం గమనిస్తున్నది. మేమందరం కూడా ఇవాళ్ల తెలంగాణ కళా తోరణాన్ని, చార్మినార్ రాజముద్రను మార్చదలచుకుంటే వరంగల్ జిల్లా వాసులే కాదు, యావత్తు తెలంగాణ వాసులం అన్నం ఉన్నా, లేకున్నా ఆత్మ గౌరవంతో బతికే వాళ్లం. వరంగల్ మహనీయురాలైన రాణి రుద్రమ దేవి సాక్షిగా, సర్దార్ సర్వాయి పాపన్న సాక్షిగా, తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య సాక్షిగా, మా అక్క చాకలి ఐలమ్మ సాక్షిగా, సమక్క-సారక్క సాక్షిగా మా ఆత్మ గౌరవం నిలబెట్టుకోవడానికి ఖచ్చితంగా పోరాడుతాము. దయచేసి మార్చవద్దు. మారుస్తే మళ్లీ మేము వచ్చిన తరువాత ఖచ్చితంగా తెచ్చుకుంటామని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, వ్యవసాయ రంగం గురించి అందులో చాలా చెప్పారు. వ్యవసాయ రంగంలో 2014లో ఉన్న పరిస్థితి ఏమిటో? ఈరోజు పరిస్థితి ఏమిటనేది దయచేసి ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. బ్రహ్మాండంగా దేశంలో నెంబర్ వన్‌గా చేశామని అందులో చెప్పడం జరిగింది. దేశంలో నెంబర్ వన్‌గా చేసి మీకు అందించాము. 2014లో 15వ స్థానంలో ఉండేది. వరి విస్తీర్ణంలో గానీ, ఉత్పత్తి గానీ, ఉత్పాదకతలో నెంబర్ వన్ చేసి మీకు అందించాము, 2024 లెక్కలు తీయండి. ఆనాడు 24లక్షల మెట్రిక్ టన్నులు వస్తే, 141లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని మొత్తంగా ఎఫ్‌సిఐకి అందించింది కూడా గత ప్రభుత్వం. దానిని ఇంకా మంచిగా చేయండి ఖచ్చితంగా మేము ఆహ్వానిస్తాము, మీకు మద్దతునిస్తాము.

10.40 ఉ. అంతేకాదు అధ్యక్షా, ఇక్కడ పవర్ మినిస్టర్ గారు కూడా ఉన్నారు. ఇవాళ లో ఓల్టేజ్‌తో అనేక కరెంటు మోటార్లు కాలిపోతున్నాయి. విషయమేమంటే, ఇంతకుముందు 24 గంటల కరెంటు మేమిచ్చినప్పుడు, మీయొక్కరికార్డులు కూడా చూసినప్పుడు..

(ట్రైజరీ బెంచెస్‌చే అభ్యంతరం)

సరే, మీరు చూడండి. పవర్ మినిస్టర్ గారు కూడా ఉన్నారు. భూగర్భంలో నీళ్ళు తగ్గిపోయినప్పుడు, మొత్తంమీద చెరువుల్లో నీళ్ళు లేనప్పుడు, రిజర్వాయర్లలో నీళ్ళు లేనప్పుడు, ఒక్కటేసారి కరెంటు ఇవ్వడం వల్ల మొత్తం కూడా లో-ఓల్టేజ్ వచ్చేసి ఇవాళ అనేకమోటార్లు కాలుతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్లు కాలుతున్నాయి. దీపావళి టపాసుల్లా పేలిపోతున్నాయి. కాబట్టి, 50 శాతం ఎండిపోతున్న వాటికి ఇప్పటికైనా కరెంటు పూర్తిగా ఇవ్వాలని మీద్వారా మన యొక్క ఆర్థికశాఖామంత్రి, పవర్ మినిస్టర్ గారిని కోరుతున్నాను.

అంతేకాదు అధ్యక్షా, నాయొక్కనియోజకవర్గం మొత్తం కూడా దేవాదుల ఆయకట్టులో ఉంటుంది. దేవాదుల ఆయకట్టు గురించి నిజంగా చెప్పాలంటే, రాస్తే రామాయణమంత, చెప్తే భారతమంత అధ్యక్షా. ఎందుకంటే, మా ప్రక్కనే ఇవాళ దరిదాపుగా 1 లక్ష 50 వేల ఆయకట్టు ఉన్నది. ఈ ప్రభుత్వం యొక్క నేరపూరిత నిర్లక్ష్యం వల్ల.., ఆర్థికశాఖామంత్రి గారు, అదేవిధంగా ఎల్ఏ మినిస్టరు గారు

కూడా చూస్తున్నారు, వినాలి దయచేసి..., ఇవాళ ఈ ప్రభుత్వం యొక్కనేరపూరిత నిర్లక్ష్యం వల్ల గత 60 రోజుల్లో, 40 రోజులు మాత్రమే పంపులు నడిపారు. దరిదాపుగా 5 లక్షల 14 వేల ఎకరాల ఆయకట్టుకు ఇవ్వాల్సి ఉంటే, కనీసం 3 లక్షలకు ఇస్తామని చెప్పారు. ఆ 3 లక్షలకు కూడా ఇవాళ ఏమి చేశారంటే అధ్యక్షా, 34 రోజులు ఒక 6 కోట్లు, 7 కోట్ల రూపాయలు పేమెంట్ చేయలేక, ఓ అండ్ ఎమ్ స్టాఫ్ మొత్తం స్ట్రైక్ చేస్తే, ఎస్ఈ గానీ, ఈఈ గానీ, డీఈ గానీ, ఈఎస్సీ గానీ, చివరికి రాహుల్ బొజ్జా గారికి కూడా ఫోన్ చేసినం. ఇరిగేషన్ మినిస్టర్ గారికి కూడా ఫోన్ చేస్తే, లాస్ట్‌కి 30 రోజుల తరువాత రూ.6 కోట్లిచ్చారు అధ్యక్షా. ఎంత నేరపూరిత నిర్లక్ష్యం? అధ్యక్షా. రూ. 6 కోట్లు ఇవ్వనందువల్ల ఇవాళ దేవాదుల ఆయకట్టుకి రూ. 600 కోట్లు నష్టం జరుగుతుంది.

నేను చెప్పింది తప్పయినట్లయితే..., ఆ 34 రోజులు కాకుండా ఆ తరువాత మరలా 3 రోజులు బంద్ అయ్యింది. మళ్ళా ఆ తరువాత 3 రోజులు బంద్ అయ్యింది. నా ప్రాంతంలో ఉన్నటువంటి తపాసుపల్లి పదేళ్ళలో రెండు పంటలిచ్చిన నేల, ఇవాళ మొట్టమొదటిసారిగా ఎండిపోయింది. ఒకటి, తపాసుపల్లికి నీళ్ళు రావడానికే..., రావు. మా నియోజకవర్గం పక్కన బీర్ల అయిలయ్య గారి నియోజకవర్గం వస్తుంది. బీర్ల అయిలయ్య గారు వచ్చేసి, వారికి దానికింద ఆయకట్టు ఉండదు, కాల్వలుండవు. కానీ, వాళ్ళ మొత్తం నాయకులని తీసుకొచ్చి, అన్నా తపాసుపల్లి మొత్తం మాకే రావాలి, ఇటు కేసీఆర్ గారు తీసుకుపోతున్రు, హరీష్‌గారు తీసుకుపోతున్నారంటారు. అసలక్కడ నీళ్ళే లేవు. రాకపోవడంతోనే కదా అక్కడ ఓ అండ్ ఎమ్ వాళ్ళు 34 రోజులు స్ట్రైక్ చేసింది. అదేవిధంగా కింద గండిరామారం కాడికి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే వస్తారు, అక్కడ ప్రతిపాదిత ఆయకట్టు లేదు, ఏమీ లేదు, మేము తీసుకపోతామంటారు.

అసలు నీళ్ళు, మోటార్లు బంద్ అయితే, ఓ అండ్ ఎమ్ స్టాఫ్ స్ట్రైక్ చేస్తే, ఇయాల అధికారులేమి చేస్తున్నారు? ప్రభుత్వం ఏమి చేస్తోంది? చీమ కుట్టినట్టు లేకుండా..., ఇయాల రూ. 600 కోట్ల నష్టం జరిగినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా ఉందా అనడుగుతున్నాను. నేను చెప్పేది అబద్ధమైతే, ఇయాల మీ అందరి సాక్షిగా నా ముక్కు నేలకు రాస్తా. 34 రోజులు రూ.6 కోట్లు ఇవ్వలేక ఇవాళ వదిలేసిన్రంటే, మీ చేతకాని ప్రభుత్వమనాలా? ఏమనాలో చెప్పాలి? అధ్యక్షా. చాలా బాధ అధ్యక్షా.

అంతేకాదు అధ్యక్షా, ఇవాళ ఇదే పరిస్థితి రాష్ట్రం మొత్తం మీద కూడా ఉంది. వాళ్ళు చెప్తారు, వ్యవసాయరంగంలో మేము బాగా చేశామని, ఇంతకుముందే మా రామచంద్రన్న మాట్లాడుతూ చెప్తున్నాడు. అధ్యక్షా, భారతదేశంలో గానీ, ప్రపంచంలో గానీ..., ఎప్పుడూ, ఎవ్వరూ వ్యవసాయానికి పెట్టుబడి ఇవ్వాలని ఆలోచించలేదు. ఒక్క కేసీఆర్ గారే ఆలోచించి, 72 లక్షల మంది రైతులకి 80 వేల కోట్ల రూపాయలని 12 విడతల్లో ఇచ్చిన్రు అధ్యక్షా. మీరు కూడా చెప్పారు. మీరప్పుడేమన్నారు? మేమేమైనా పిచ్చోళ్ళమా, ఎడ్డోళ్ళమా? మేమియ్యమా? మేము కూడా ఖచ్చితంగా ఇస్తామని చెప్పారు. మేము సంతోషం అనుకున్నాం. అర్రాస్ పెట్టినట్లే పెట్టిన్రు. 10 వేలు కాదు మేము 15 వేలిస్తామని చెప్పిన్రు. ఏమైంది? అధ్యక్షా. పోయిన వానాకాలమియ్యలే, ఈ యాసంగి ఇవ్వలే. ఆ వానాకాలంది ఇప్పుడే మొదలుపెట్టిన్రు. ఇంతవరకివ్వలేదు అధ్యక్షా. రూ.7500 ఎకరానికి రావలసి ఉంది. ఈ 7500, గత 7500, అంతకుముందిస్తామన్నది కూడా ఇవ్వలే. తప్పనిసరిగా ఇవ్వాలని మీద్వారా ఈ ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

అదేవిధంగా, గతంలో నీటితీరువా రద్దు చేసి, ప్రతి రిజర్వాయరుని నింపి, ప్రతి చెరువుని కూడా నింపాం అధ్యక్షా. ఇవాళ మా జనగామలో ఉండే అన్ని రిజర్వాయర్లు, తపాసుపల్లి గానీ, గండిరామారం గానీ, బొమ్మకూరు గానీ, కన్నెబోయినగూడెం గానీ, లక్నారు గానీ... మొత్తం రిజర్వాయర్లన్నీ ఎండిపోయినయి అధ్యక్షా. మేమడిగినం, దేవాదులలో నీళ్ళొస్తున్నాయి కదా! ఫస్ట్ ఫేజ్, సెకండ్ ఫేజ్ అయిపోయింది, మరి ఇప్పుడు థర్డ్ ఫేజ్ కూడా మొత్తం నిర్మాణం అయిపోయింది, ఏమి చేస్తారు? అనంటే, ముఖ్యమంత్రి గారొస్తున్నారు, ముఖ్యమంత్రి గారు రాగానే మొత్తం థర్డ్‌ఫేజ్ కూడా బటన్ ఆన్ చేస్తాం, అప్పుడు మీకు ఇదే కాదు, ఈయొక్క ఫస్ట్ ఫేజ్, సెకండ్ ఫేజ్ ద్వారా 350 క్యూసెక్కులు, 500 క్యూసెక్కులు వస్తున్నాయి. 1800 క్యూసెక్కులను మొత్తం ముఖ్యమంత్రి గారొచ్చి ఇమ్మీడియట్‌గా

బటన్ ఆన్ చేస్తారని చెప్పేసి, మిగతా పంపులకు కూడా ఆన్ చేయలేదు అధ్యక్షా. సంతోషం. ముఖ్యమంత్రి గారు రేపు స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి వస్తున్నారు. అది మొత్తం కూడా దేవాదుల ప్రాంతం. ఆ దేవాదుల ప్రాంతానికి ఇమ్మీడియట్‌గా వారు ఆన్ చేసి.., ఇమ్మీడియట్‌గా ఆన్ చేసి ఇప్పటికే 50 శాతం ఎండిపోయిన పంటలకి నీళ్ళివ్వాలని కోరుతున్నాం. ఆ పంటలు నష్టపోతున్నవారున్నట్లైతే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతకుముందే చెప్పింది. ఏమని చెప్పిన్రు? మేము ఖచ్చితంగా... పి.ఎం. గారు తెచ్చిన పంటల బీమా పథకం సరిగ్గాలేదు, ఇంతకుముందున్న ప్రభుత్వం పట్టించుకోలేదు, మేమైతే తీసుకొస్తామని మొత్తం చెప్పిన్రు. 15 నెలల నుంచి దానికి ఆలూ లేదు, చూలూ లేదు అధ్యక్షా. పంటల బీమా లేదు. రేపు ముఖ్యమంత్రి గారు ఆన్ చేసిన తరువాత కూడా ఎండిపోయిన పంటలేమైనా ఉన్నట్లయితే, వాటికి దయచేసి ఎకరానికి 20 వేల రూపాయలు, మన నేరపూరిత నిర్లక్ష్యంతో, 34 రోజులు స్ట్రైక్ చేస్తే, ఆ పంటలు ఎండిపోయినయి కాబట్టి, దానికి ఇవ్వాల్సిందిగా మేము ముఖ్యమంత్రిగారిని ఇవాళ కోరుతున్నాం.

అదేవిధంగా, కౌలు రైతులకు కూడా ఇస్తామని చెప్పారు. వ్యవసాయ శాఖామంత్రి సాక్షిగా, కూనంనేని సాంబశివరావు గారి సాక్షిగా, ఆనాడు భట్టి విక్రమార్క గారి నియోజకవర్గంలో పంటలు మొత్తం కూడా, ఆరోజు అకాల వర్షాలు వస్తే.., వారు ఆరోజున ఆదిలాబాద్‌లో ప్రయాణంలో ఉన్నారు. ముఖ్యమంత్రి ఆఫీసు వాళ్ళు చెప్తే..., నేను రాలేనని చెప్తే.., ఆనాడు కౌలు రైతులకు చెప్పకుండానే, వాళ్ళందరికీ ఇవ్వాల్సిన అవసరం లేకుండానే, అందరికీ ఎకరానికి 10 వేల రూపాయలిచ్చారు. మీరు కౌలు రైతులకు ఇస్తామని చెప్పారు. మీరు హామీ ఇచ్చి ఇంతవరకు ఇవ్వట్లే. హామీ ఇవ్వకుండా ఆరోజు గత ప్రభుత్వం ఇచ్చింది. కాబట్టే, మీరు ఏదైతే రైతు భరోసా ఇస్తామంటున్నారో, అది మీరు చెప్పిన విధంగా కౌలు రైతులకు ఇవ్వాలనిచెప్పి కూడా కోరుతున్నాను.

ఇక రుణమాఫీ గురించి మేమేమైనా మాట్లాడితే, రోజూ మామీద తిట్ల పురాణం ఎత్తుకుంటున్నారు అధ్యక్షా. మీరు దయచేసి, శాంతంగా ఆలోచించండి. గత ప్రభుత్వం 30 వేల కోట్ల రూపాయలిచ్చింది. సరే, ఇచ్చింది ఎవరికొచ్చింది, ఎవరికి రాలేదని మీకు తెలుస్తది. మీరు 20 కోట్లు ఇచ్చినమంటున్నరు. ఆనాడు 2 లక్షల రూపాయలిస్తామని పి.సి.సి. అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతుంటే, ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ గారు అధికారులందరినీ పిలిచిన్రు. ఎంతవుద్దయా? వీళ్ళంతా 2 లక్షలిస్తామంటున్నరు, మనం ఇవ్వగలుగతామా? అని. అక్కడున్న అధికారులందరూ చెప్పిన్రు, రూ. 49,600 కోట్లు అవుతయి సార్, ఇది ఇవ్వలేము అని చెప్పినప్పుడు, మేము లక్ష రూపాయలిస్తమనే చెప్పినం. మీరు 2 లక్షలిస్తామని చెప్పిన్రు. 49 లక్షలు 37 లక్షలకొచ్చింది, 27 లక్షలకొచ్చింది, తరువాత 20 లక్షలకొచ్చింది. ఇవ్వాల్టికి కూడా 50 శాతం కంటే తక్కువనే రుణమాఫీ అయ్యింది కాబట్టి, రైతులందరూ ప్రతిరోజూ తిరుగుతున్రు కాబట్టి, మిగతా రైతులందరికీ కూడా మీరు హామీ ఇచ్చినట్లుగా రుణమాఫీ ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాము అధ్యక్షా.

అదేవిధంగా, మీరేం చెప్పిన్రు? ఈ ప్రభుత్వం ఎం.ఎస్.పి. ఇయ్యట్లేదు, మేమైతే వచ్చిన తరువాత ప్రతి గింజా కూడా కొంటాం, ఎంఎస్‌పి కూడా ఇస్తామని చెప్పిన్రు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో గానీ, మీ మ్యానిఫెస్టోలో గానీ క్లియర్‌గా చెప్పారు. ఏం చెప్పిన్రు? అధ్యక్షా. ఇక్కడ పండిన ప్రతి గింజకు కూడా బోనస్ ఇస్తామని చెప్పిన్రు. అందులో వరి ధాన్యంకి ఇస్తామని చెప్పిన్రు. రూ. 2183లు ఉంటే రూ. 2683 లు చేస్తామన్నారు. రూ. 2183లు ఎంఎస్‌పి దేనికుంది? అధ్యక్షా. దొడ్డు ధాన్యానికుంది. మరి ఇచ్చిన్రా? దొడ్డు ధాన్యానికియ్యలే. సన్న ధాన్యానికిస్తామని చెప్పి, ఇప్పటికీ 500 కోట్ల రూపాయలు బకాయిలున్నారు. అదేవిధంగా, మిగతావి అనేకమున్నయి. మొక్కజొన్న గానీ, కందులు గానీ, ఎర్రజొన్న గానీ, జొన్నలు గానీ... దేనికీ ఇయ్యలే. ఇవాళ జుక్కల్ నియోజకవర్గం కాలే, నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గంలో డాక్టర్ సంజీవరెడ్డి గారుంటారు.

(బెల్)

అధ్యక్షా, ఇంకా రెండో సబ్జెక్ట్ కూడా కాలేదు అధ్యక్షా. రెండు సబ్జెక్టులు కూడా కాలేదు అధ్యక్షా. కాబట్టి, ఇవాళ బోనస్ అనేది బోగస్ అయ్యింది. 25 శాతం మాత్రమే ఇచ్చిన్రు. మేము ఖచ్చితంగా లెక్కలతోని చూపిస్తాం. మీరు వ్యవసాయ కమిషన్ కూడా ఒకటిచ్చారు.

(ట్రెజరీ బెంచెస్‌చే అభ్యంతరాలు)

వ్యవసాయ కమిషన్ కూడా ఒకటి వేశారు. అదొక పునరావాస కేంద్రం తప్ప, దానివల్ల ఏం జరుగుతలేదు అధ్యక్షా. మేమివాళ చెప్తున్నాం. 2014లో 14 వందల ఆత్మహత్యలు జరిగితే, దాన్ని క్రమక్రమేణా, క్రమక్రమేణా తగ్గించుకుంటూ 134 ఆత్మహత్యలకు తగ్గింది 2022-23 సంవత్సరంలో. ఇవాళ మళ్ళా 564 ఆత్మహత్యలయినయి. ఆ లిస్ట్ అంతా కూడా ఇప్పుడే మీకు పంపిస్తాను, అధ్యక్షా. 564 ఆత్మహత్యలయిన ఆ రైతుల లిస్ట్ మొత్తం కూడా మీకు పంపిస్తా. దయచేసి, ప్రభుత్వం శాంతంగా ఆలోచించి, నిజంగానే అయినయా లేదా, అయితే ఏమి చేయాలని... ఇయాల రైతుబీమా కూడా ఇవ్వట్లేదు కాబట్టి, దాన్ని ఇవ్వాలని కూడా మేము కోరుతున్నాం, అధ్యక్షా.

అధ్యక్షా, ఇవన్నీ ఈ పేపర్‌లో (ఒక పేపర్ ప్రతిని గౌరవ సభాపతి గారికి చూపిస్తూ) వచ్చినయి. ఇవన్నీ కూడా మా పేపర్లు కాదు అధ్యక్షా. ఇవాళ, కరెంటు గానీ, బోనస్ గానీ మిగతా అన్ని అంశాలు దీనిలో వచ్చాయని మీకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, విద్యారంగం. ఇవాళ విద్యారంగం గురించి...,

(గౌరవ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు తమకు మైకివ్వవలసిందిగా గౌరవ సభాపతి గారిని కోరారు)

ముఖ్యమంత్రి గారు విద్యాశాఖామంత్రిగా ఉన్నారు. (మైకు కట్ చేయబడింది)

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి (గౌరవ రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు):- అధ్యక్షా, గౌరవ సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు ఇప్పుడే ఒక...

(తమ సభ్యుడికి మైకును ఇవ్వవలసిందిగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు కోరసాగారు)

అంటే, హౌస్‌ని మిస్‌గైడ్ చేస్తున్నారు కాబట్టి, నేను ఇంటర్‌ఫియరవుతున్నాను. బోనస్‌కు సంబంధించి రూ.250 కోట్ల చిల్లర బకాయిలున్నాయి, త్వరలో చెల్లిస్తాము. దాంతోబాటు ఒక్క మా నల్గొండ జిల్లాలోనే అధ్యక్షా, ఈ 2 లక్షల రుణమాఫీ కింద రూ. 6746 కోట్ల రూపాయలు ఉమ్మడి నల్గొండ జిల్లాలో రెండు లక్షల లోపు రుణమాఫీ అయ్యింది.

(ట్రైజరీ బెంచెస్‌చే హర్షధ్వానాలు)

54,145 మంది రైతులకు, ఉమ్మడి నల్గొండ జిల్లా 12 కాన్‌స్టిట్యుయన్సీలకు సంబంధించి చెప్తున్నాను, దాంతోబాటు 95 కోట్ల రూపాయలు మా జిల్లాలో బోనస్‌కు సంబంధించి 80 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగింది, 16 కోట్ల రూపాయలు డ్యూస్ ఉన్నాయి.

10.50 ఉ. దానితోబాటు 21 వేల కోట్ల రూపాయలు 25 లక్షల మందికి ఒకటే దఫా భారత దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఋణ మాఫీ చేయడం జరిగింది. వీళ్ళు లక్ష రూపాయలని చెప్పి 4,5,6 instalmentలు ఇస్తే బ్యాంకు వాడి వడ్డీలకే సరిపోయేది. అందుకే దయచేసి మీరు మాట్లాడినప్పుడు ప్రభుత్వం చేసిన రెండు లక్షల ఋణమాఫీ.. ఏ రాష్ట్రప్రభుత్వం చేయలేదు. అలాంటి విషయాలు చెబుతూ, ఇంకేమైనా మీ డిమాండ్స్ ఉంటే తెలుపాలి తప్ప, 600 కోట్ల రూపాయలు బకాయిలున్నాయని చెప్పి...చూపీయండి ఏ జిల్లాలో ఎంత ఉన్నాయో? మా దగ్గర లెక్కలున్నాయి. మీ దగ్గరకు పంపిస్తాం చూడండి. ఎందుకు తప్పులు మాట్లాడుతారు?

(అంతరాయం)

ఎందుకు ఓర్వలేకపోతున్నారు? రైతులకు రెండు లక్షల ఋణమాఫీ ఒకేసారి చేసి ఇవాళ దేశ చరిత్రలో ఎవరూ చేయని పని చేస్తే, మా ముఖ్యమంత్రిగారు, ఫైనాన్స్ మినిస్టర్‌గారు ఎన్ని ఇబ్బందులున్నా, రెండు లక్షల ఋణమాఫీ చేశారు. దానిని హర్షించేది పోయి, ప్రతీది రాజకీయం చేయడం.

జనగామలో వారి నియోజకవర్గంలో 28,500 రైతులకు 263 కోట్ల రూపాయలు, మీ జనగామ నియోజకవర్గంలో రెండు లక్షల రూపాయల ఋణ మాఫీ అయిందని మీకు తెలుసా అసలు? రైతుల లిస్ట్ తీసుకున్నారా? అందుకనే మీరన్న 600 కోట్ల బోనస్ పైసలు పెండింగ్ లేవు, తక్కువనే ఉన్నాయి. అన్నీ చెల్లించడం జరిగింది. చాలా హ్యాపీగా ఉన్నారు రైతులు. దయచేసి ఉన్న ఫ్యాక్ట్స్, గవర్నర్ ప్రసంగంపై మాట్లాడవలసిందిగా సభ్యులకు రిక్వెస్ట్ చేస్తున్నాను.

డా. వల్లా రాజేశ్వర్ రెడ్డి:- మంత్రిగారు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిగారు ఒకటి చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- వల్లా రాజేశ్వర్ రెడ్డిగారూ..ఒక్కనిమిషం, డెప్యూటీ సీ.యం.గారు మాట్లాడుతారు.

శ్రీ వుల్లు భట్టి విక్రమార్క (గౌరవ ఉప ముఖ్యమంత్రి – ఆర్థిక మరియు ప్రణాళిక, ఇంధన శాఖామాత్యులు):- గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఋణ మాఫీ రెండు లక్షల రూపాయల వరకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు ఆనాడు పి.సి.సి. ప్రెసిడెంటుగా ఈ రాష్ట్ర ప్రజలకిచ్చిన హామీని, వారు వేరే రకంగా వక్రీకరించి చెబుతా ఉన్నారు. రెండు లక్షల వరకు ఋణం ఉన్నవారికి మాఫీ చేస్తామని చెప్పిన మాట వాస్తవం. ఆ ఇచ్చిన మాట ప్రకారం..

(అంతరాయం)

మేము 5,6 సంవత్సరాలు పెండింగ్ పెట్టకుండా, ఇచ్చిన మాట ప్రకారం, మాట తప్పకూడదని ఈ రాష్ట్ర ప్రజలకు వారు మాటిచ్చి తప్పనిసరిగా అమలు చేస్తామని చెప్పి పెద్దయెత్తున కేవలం, కేవలం 3-4 మాసాలలోనే రాష్ట్ర వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ఋణ మాఫీని చేసినటువంటి సమాచారంపై సభ్యులు మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

వారు మాట్లాడిన నియోజకవర్గానికి సంబంధించి.. జనగాం నియోజకవర్గంలో 2018లో మీరు లక్ష రూపాయలు ఋణ మాఫీ చేస్తే...

(అంతరాయం)

వినాలి హరీష్‌రావుగారూ.. మీరు గౌరవ సభ్యులు, పది సంవత్సరాలు మంత్రిగా చేసిన సీనియర్ మీరు. మేము లెక్కలే చెబుతున్నాం, ఎక్కడా తప్పులు లేవు.. జనగాం నియోజకవర్గంలో వారు number of loan accounts అధ్యక్షా, 2018లో 19,306 ఉంటే, వారు 5 సంవత్సరాలలో రూ.124 కోట్లు చేస్తే, మేము 2 లక్షల రూపాయల ఋణం ఉన్న వారికి మాఫీ చేస్తామని చెప్పిన మాట ప్రకారం 263.34 కోట్ల రూపాయలు కేవలం వాళ్ళ ఒక్క నియోజకవర్గంలోనే 28,590 అకౌంట్లకి వేశాం. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం వారి నియోజకవర్గాలలో, అన్ని గ్రామాల్లో డిస్‌ప్లే చేయాలని కూడా చెప్పనాం. ఎందుకంటే, మాట్లాడితే తప్పుడు సమాచారం ఇస్తా ఉన్నారు. నేనింకొకటి ఇక్కడున్నటువంటి పెద్దలకు చెబుతున్నాను. బాల్కొండ నియోజకవర్గం, ఆర్మూరు నియోజకవర్గం, దుబ్బాక నియోజకవర్గం, గజ్వేల్ నియోజకవర్గం.. గజ్వేల్ నియోజకవర్గంలో 2018లో కేవలం 104.3 కోట్ల రూపాయలు మాత్రమే మీరు లక్ష రూపాయల ఋణమాఫీ పేరు మీద 5 సంవత్సరాలలో, అనేక instalments లో మీరు చేస్తే, మేము 30,572 అకౌంట్లకి 233.33 కోట్ల రూపాయలు.. గజ్వేల్ నియోజకవర్గంలో, కావాలంటే ఊరూరి అకౌంట్స్‌తో సహా, గ్రామాలలో అకౌంట్లతో సహా మేము సమాచారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం.

వారి(సభ్యులు శ్రీ టి.హరీష్‌రావుగారు) నియోజకవర్గం సిద్దిపేటకు సంబంధించి కూడా నేను సంపూర్ణమైన సమాచారం ఇస్తున్నాను.

(అంతరాయం)

వారు కేవలం 2018లో రూ.96.62 కోట్లు చేస్తే, మేము 20,496 అకౌంట్స్‌కి 179.91 కోట్ల రూపాయలు.. ఇది సిద్దిపేట.. సిద్దిపేట నియోజకవర్గంలో, ఊరూరు, కావాలంటే హరీష్‌రావుగారికి లిస్ట్‌తో సహా గ్రామీణ ప్రాంతాల అకౌంట్లతో సహా వారికి పంపిస్తాను. వాళ్ళ గ్రామాలలో కూడా డిస్‌ప్లే చేయమని చెప్పాను.

(అంతరాయం)

సిరిసిల్ల నియోజకవర్గానికి సంబంధించి మీ హయాంలో కేవలం..

(అంతరాయం)

ఒక్కనిమిషం.. చెప్పనివ్వండి అధ్యక్షా...

(అంతరాయం)

ఒక్కనిమిషం, చెప్తాను సమాచారం. కేవలం 2018లో 101.76 కోట్ల రూపాయలు మాత్రమే మీరు ఒకరోజు, రెండు రోజులు కాదు, 5 సంవత్సరాలలో మాఫీ చేస్తే, మేము కేవలం మూడు నెలల్లో రూ.175.84 కోట్ల రూపాయలు సిరిసిల్లలో ఇచ్చాం.

(హర్షధ్వానాలు)

ఇవ్వలేదంటారేంటి? నిర్మల్ నియోజకవర్గంలో.. అంటే ప్రతిపక్ష నాయకులకు సంబంధించిన నియోజకవర్గాలకు సంబంధించిన సమాచారాన్ని కేవలం ఈ కాగితం మీద చెప్పడం కాదు, అవసరమైతే శాసన సభ ప్రాంగణంలో మా ముఖ్యమంత్రిగారు చెప్పారు, శాసన సభ ప్రాంగణంలో ఋణమాఫీకి సంబంధించి, రైతు భరోసాకి సంబంధించి, అకౌంట్లతో సహా గ్రామాలతో సహా డిస్‌ప్లే చేయమని చెప్పారు. తప్పనిసరిగా అది కూడా చేసి చూపిస్తాం. నిర్మల్‌కు సంబంధించి 2018లో కేవలం రూ.110 కోట్లు మాత్రమే మీరిచ్చింది. కేవలం రూ.110 కోట్లు మాత్రమే.. అదే శాసన సభ నియోజకవర్గంలో కేవలం మూడు నెలల్లో రూ.202 కోట్లు.. 202 కోట్ల రూపాయలు నిర్మల్ నియోజకవర్గంలో ఇచ్చాం. నర్సాపూర్ నియోజకవర్గంలో 2018లో వీళ్ళు చేసింది కేవలం రూ.157 కోట్లుంటే, మేము రూ.252.64 కోట్ల రూపాయలు ఇచ్చాం. అట్లాగే నిజామాబాద్ అర్బన్, కేవలం రూ.66 కోట్లు చేస్తే, మేము రూ.99 కోట్లు ఇచ్చాం.

(హర్షధ్వానాలు)

ముథోల్ శాసన సభ నియోజకవర్గంలో 2018లో కేవలం రూ.173 కోట్లు మాత్రమే ఇస్తే, మేము ఈసారి రూ. 341.37కోట్లు ముథోల్ శాసన సభ నియోజకవర్గంలో ఇచ్చాం. ఇలా చెప్పుకుంటూపోతే ఆర్మూరు శాసన సభ నియోజకవర్గం.. మిత్రులు వారికి కూడా తెలియాలి..కేవలం 2018లో రూ.56.95 కోట్ల రూపాయలిస్తే, మేము ఈ సంవత్సరం కేవలం మూడు నెలల్లో రూ.129.05 కోట్ల రూపాయలు ఆర్మూరు నియోజకవర్గంలో ఇచ్చాం. అట్లాగే, బాల్కొండ కూడా చెబుతున్నాను. బాల్కొండ శాసన సభ నియోజకవర్గంలో 2018లో మీరు 5 సంవత్సరాలలో కేవలం రూ.82.12 కోట్లు ఇస్తే, మేము రూ.169.95 కోట్లు ఇచ్చాం.

(హర్షధ్వానాలు)

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఆదిలాబాద్ శాసన సభ నియోజకవర్గంలో2018లో రూ.90.29కోట్లు మాత్రమే ఇస్తే, మేము ఈసారి రూ.179.81 కోట్లు, ఏ శాసన సభ నియోజకవర్గం మీరు అడిగినా, చివరకు దుబ్బాక నియోజకవర్గంలో రూ.169 కోట్లు మాత్రమే 2018లో మీరిస్తే, మేము రూ.284.99 కోట్లు ఇచ్చాం. అంటే దాదాపు రూ.285 కోట్లు ఇచ్చాం.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

హుజూరాబాద్ కూడా చెబుతున్నాను. హుజూరాబాద్ శాసన సభ నియోజకవర్గంలో మీరు కేవలం రూ.112 కోట్లు ఇస్తే, మేము రూ.219 కోట్లు హుజూరాబాద్ నియోజకవర్గంలో ఇచ్చాం.

11.00 ఉ. ఈ లెక్కలు మొత్తం, ప్రతి శాసనసభ నియోజకవర్గానికి సంబంధించిన ప్రతి లెక్కని గ్రామాల వారీగా, రైతుల అకౌంట్ల వారీగా నేను తీసుకుని వచ్చాను. మీకు పంపిస్తాను, మీరు నిజంగా గ్రామాల్లో తిరుగుతున్నట్లయితే ప్రతి గ్రామాల్లో ఇవన్నీ డిజిటలైజ్ చేస్తున్నాము, పోయి చూసుకోమనండి అధ్యక్షా. గౌరవ సభ్యులు సభలో గౌరవంగా మాట్లాడాలి. రెండు లక్షలు ఇస్తామన్నారు, ఏమీ ఇవ్వలేదు అనే మాటలు మాట్లాడటం కరెక్టు కాదు.

బోనస్ ఇవ్వలేదు అంటే.. అధ్యక్షా బోనస్ ఒక్కటే కాదు ఈ రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం క్రింద మహిళలందరికీ నియోజకవర్గాల వారీగా, జిల్లాల వారీగా ఎంత ఇచ్చామో చెపుతాము. బోనస్ ఎంత ఇచ్చామో చెపుతాము. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటుని ఏఏ నియోజకవర్గాల్లో, ఎన్ని గ్రామాల్లో, ఎన్ని లక్షల మందికి ఎంత ఇచ్చామో అదీ లెక్కలు ఇస్తాము. ప్రతీ స్కీము లెక్కలతో సహా మీకు ఇస్తాము. మీరేమీ కంగారు పడమాకండి.

మేము చేసుకుంటూ వెళ్ళాము తప్ప మీలాగా ప్రచారం చేయలేదు. మీరు ఏమీ చేయకుండానే ప్రచారం చేసుకుంటూ ఏ విధంగా బ్రతికేశారో మేము బడ్జెట్‌లో అన్నీ చెపుతాను, ఇప్పుడు చెప్పమన్నా ఇప్పుడు కూడా చెపుతాను.

(ఇప్పుడే చెప్పండి సార్.. అని గౌరవ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు శ్రీమతి కొండా సురేఖ మరియు కొంతమంది బీఆర్ఎస్ సభ్యులు అన్నారు)

నా దగ్గర లెక్కలకు సంబంధించిన అన్నీ కాగితాలు ఉన్నాయి. శాంపిల్‌గా ఉదాహరణకి నేను ఒకటి చెప్పాను. అధ్యక్షా, గృహజ్యోతి స్కీం 200 యూనిట్లు ..

(బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

ఇప్పుడే చెప్పండి అని అడుగుతున్నారు కదా! మొత్తం 119 శాసనసభ నియోజకవర్గాల సమాచారం నా దగ్గర ఉంది. మేము ఏమి చేస్తున్నామనేది లబ్ధి పొందుతున్న లబ్ధిదారులందరికీ తెలుసు., కాకపోతే వాళ్ళెవరూ లబ్ధి పొందకుండా ఉంటే బాగుంటుందని మీరు ఆలోచన చేస్తున్నారేమో కానీ, మేము అట్లా ఉండము. ప్రజలకు మేము చెప్పిన స్కీములన్నీ తప్పకుండా అమలుచేస్తాము. లబ్ధిదారులందరికీ మేలు చేస్తాము. ఇది ప్రజలకోసమే తప్ప మీలాంటి రాజకీయ పార్టీల నాయకుల కోసం కాదు ఈ రాష్ట్ర ఖజానా ఉన్నది. ప్రజల కోసమే, మీరు కూడా అందరి ప్రజల్లాగా ఉంటే మీకు కూడా అన్నీ వస్తాయి.

గృహజ్యోతి స్కీం 200 యూనిట్లు.. అడిగారు కాబట్టి నేను చెపుతున్నాను. బాల్కొండ గురించి అడుగుతున్నారు కదా..

(అంతరాయం)

అధ్యక్షా, బాల్కొండ నియోజకవర్గంలో నెంబర్ ఆఫ్ ఎలిజిబుల్ హౌస్ హోల్డ్స్ దాదాపు 55,248, నెంబర్ ఆఫ్ జీరో పవర్ బిల్స్, దానికి ప్రభుత్వం కట్టిన డబ్బులు రూ. 22.67 కోట్లు ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే. అర్థమయిందా సార్. 55,248 మంది గృహాలు.. మీ నియోజకవర్గంలో ఎన్ని గృహాలు ఉంటాయి.. ఎన్ని ఉంటాయి. అధ్యక్షా, గజ్వేల్..(మైకు ఇవ్వండి సార్ అంటూ బిఆర్ఎస్ సభ్యుల అంతరాయం)

అధ్యక్షా, గజ్వేల్ శాసనసభ నియోజకవర్గంలో నెంబర్ ఆఫ్ ఎలిజిబుల్ హౌస్ హోల్డ్స్ దాదాపు 64,120, ఆ 200 యూనిట్ల ఉచిత కరెంటు పొందుతున్న ఇళ్ళకు రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు కట్టినది రూ. 25.41 కోట్ల రూపాయిలు., మేడ్చల్ శాసన సభ నియోజకవర్గంలో..

(అంతరాయం)

లెక్కలన్నీ చెపుతాము, ఇక్కడ ఎవ్వరూ ఖాళీగా కూర్చోలేదు. అన్నీ చెపుతాము. మేడ్చల్ శాసన సభ నియోజకవర్గంలో దాదాపు 81,150 హౌస్ హోల్డ్స్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు కట్టినది రూ. 41..19 కోట్ల రూపాయిలు., అట్లాగే కామారెడ్డి శాసన సభ నియోజకవర్గంలో దాదాపు 65,532 హౌస్ హోల్డ్స్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు కట్టినది రూ. 27.04 కోట్ల రూపాయిలు. కట్టలేదు, కట్టలేదు అంటున్నారు కదా! చేయలేదు, చేయలేదు అంటున్నారు కదా!

(అంతరాయం)

వినండి, వినండి.. నర్సాపూర్ నియోజకవర్గంలో 48,236 హౌస్ హోల్డ్స్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు కట్టినది రూ. 17.31 కోట్ల రూపాయిలు., నిర్మల్ నియోజకవర్గానికి సంబంధించి 56,756 హౌస్ హోల్డ్స్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు కట్టినది రూ. 22.55 కోట్ల రూపాయిలు.,

(బడ్జెట్‌లో చెపుతారు కదా సార్ ఇవన్నీ.. అంటూ బిఆర్ఎస్ సభ్యులు అన్నారు.)

మీరు అడిగారు కదా ఇప్పుడే చెప్పండి అని. గృహజ్యోతి ఒక్కటే కాదు, మిగతా స్కీముల గురించి కూడా చెప్పాలి కదా! బస్సుల గురించి చెప్పాలి, సంఘాల గురించి చెప్పాలి, ఆరోగ్య శ్రీ గురించి చెప్పాలి., వల్లా రాజేశ్వర రెడ్డిగారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏమీ చేయట్లేదు, ఏమీ చేయట్లేదు అని అన్నీ స్కీములు చదువుతా వుంటే, ఏం చేసిందో లెక్కలతో సహా నేను చెప్తున్నాను.

అధ్యక్షా, సిద్దిపేటలో.. సిద్దిపేటకు సంబంధించి 48,497 హౌస్ హోల్డ్స్ ఉంటే రాష్ట్రప్రభుత్వం ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు కట్టినది రూ. 20.37 కోట్ల రూపాయిలు., సిరిసిల్ల, సిరిసిల్లలో మీరు పది సంవత్సరాలలో ఏ ఒక్క ఇంటికీ కూడా 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వలేదు. పేదలకు ఈ రాష్ట్రంలో ఎక్కడా కూడా మీరు ఒక్క రూపాయి కూడా ఉచితంగా ఇవ్వలేదు. మేము చెప్పాము, లబ్ధిదారులందరికీ ఇస్తాం, మాట ఇచ్చినట్లు చేస్తామని చెప్పాము. మార్చి 30వ తారీఖు నుంచి దీనిని అమలు చేస్తున్నాము దీన్ని బ్రహ్మాండంగా అమలు చేస్తున్నాము.

సిరిసిల్ల నియోజకవర్గంలో 54,281 హౌస్‌హోల్డ్స్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు కట్టినది రూ. 24.85 కోట్ల రూపాయిలు., సిర్పూర్ శాసన సభ నియోజకవర్గంలో 42,367 హౌస్‌హోల్డ్స్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు కట్టినది రూ. 14.97

కోట్ల రూపాయిలు కట్టడం జరిగింది అధ్యక్షా. ఇంకా మొత్తం అన్ని శాసన సభ నియోజక వర్గాల వివరాలను చదివి వినిపించమంటే, నేను పూర్తిగా చదివి వినిపించడానికి సిద్ధంగా ఉన్నాను అధ్యక్షా. వీటితో పాటూ మిగతా స్కీముల గురించి చెప్పమంటే కూడా నేను సిద్ధంగా ఉన్నాను అధ్యక్షా.

దయచేసి ఇంకొకసారి మీరు ఈ స్కీములు ప్రకటించారు, మీరు డబ్బులు ఇవ్వడం లేదు చేయడం లేదు అంటే మాత్రం మళ్ళీ లేచి.. నా దగ్గర మొత్తం ప్రతీ స్కీముకు సంబంధించిన సమగ్రమైన సమాచారం ఉంది, తప్పనిసరిగా ఇవన్నీ .. పల్లా రాజేశ్వర రెడ్డి గారికి నేనొక రకంగా ధన్యవాదాలు కూడా చెపుతున్నాను. మీరు అవన్నీ అడగబట్టే మేము చేసింది చెప్పుగోగలుగుతున్నాము. లేకపోతే అసలు మేమన్నీ చేసుకుంటూ పోతూనే ఉన్నాము కానీ ప్రచారం చయడం లేదు. చాలా మంది పాపం కాంగ్రెసు వాళ్ళు సంవత్సరంగా విపరీతంగా పనులు చేసుకుంటూ పోతున్నారు, అన్నీ చేస్తావున్నారు కానీ సరిగా ప్రచారం చేసుకోవడం లేదు, అంతకు ముందున్న ప్రభుత్వం ఏమీ చేయకున్నా ప్రచారం చేసుకుని పదేళ్ళు బ్రతికింది. వీళ్ళు చేసిన స్కీములన్నీ కరెక్టుగా ప్రచారం చేసుకుంటూ పోతూ ఉంటే అసలు తిరుగే ఉండదని ప్రజలంతా అంటున్నారు. మీరు చెప్పినందుకు కనీసం ఇదైనా చెప్పే ప్రయత్నం చేశాము.

మళ్ళీ స్కీముల గురించి ఇంకా అడగండి, ఇంకా చెప్తాను. రైతు భరోసా గురించి, సంఘాల గురించి, ఆరోగ్య శ్రీ గురించి, ఇందిరమ్మ ఇళ్ళ గురించి, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి, పిల్లలకు పెంచిన 40 శాతం డైట్ చార్జీల గురించి, 200 శాతం కాస్మోటిక్ చార్జీల గురించి చెపుతాం, ఇంకా అమ్మ ఒడి గురించి చెపుతాం, ఇంకా అన్నీ చెపుతాం. మాకు ఎటువంటి ఇబ్బందీ లేదు. మీరు ప్రశాంతంగా ప్రశ్నించండి. చక్కగా మేము సమాధానాలు చెపుతాం. థాంక్యూ.

11.10 ఉ. శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, గౌరవ డెప్యూటీ సిఎం గారు శాసనసభ నియోజకవర్గాల వారీగా వివరాలు చెబుతూ, వారు హరీష్‌రావుగారు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ వివరాలు కూడా చెప్పడం జరిగింది. ఈ క్రమంలో వారు అందరి పేర్లు తీసుకున్నారు. అలాగని అందరికీ సమయం ఇస్తే ఎలా సార్? పార్టీ పరంగా మీరు ప్రశాంత్‌రెడ్డి గారు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు. పార్టీపరంగా ఉంటే చెప్పండి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, ఇంతకుముందు పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారు గవర్నర్‌గారి ప్రసంగం మీద మాట్లాడుతూ రుణ మాఫీ గురించి మాట్లాడారు. గవర్నర్‌గారి ప్రసంగం మీద రిప్లై ఏమో సిఎం గారు ఇచ్చేది ఉండె. పాపం డెప్యూటి సిఎంగారు లేచి, ఎందుకో తను క్రెడిట్ కొట్టాలనో లేక.. సరే అది వదిలేయండి. వాళ్లిద్దరి మధ్య పంచాయతీ నాకెందుకు సార్, గాని, అది వదిలేయండి ఇక.

సార్ వారు రుణ మాఫీ మీద మా బాల్కొండ నియోజక వర్గం గురించి చెప్పారు. బాల్కొండ నియోజకవర్గంలో రుణ మాఫీ కొరకు 51 వేల మంది రైతులుంటే, ఇప్పటికి 20 వేల మందికే అయింది. ఇంకా 31 వేల మందికి కావలసి ఉంది. చెక్ చేసుకుని, రిప్లైలో చెప్పమనండి. మేము టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు రెండు విడతలుగా మేము రుణ మాఫీ చేసిన ఎమౌంట్ కంటే, మొన్న మీరు చేసిన రుణ మాఫీ ఎమౌంటు తక్కువగా ఉంది అని చెప్పి నేను ఇక్కడ మాట్లాడతా ఉన్నాను. దాని గురించి కూడా వివరాలు తీసుకుని, రిప్లైలో చెప్పమనండి సార్. మేము రెండు విడతల్లో చేసిన మొత్తం కంటే మీరు ఒక విడతలో చేసిన ఎమౌంట్ తక్కువగా ఉందని చెబుతుంటే, వారు ఇంకేదో చెబుతూ, సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినని నేను మీకు మనవి చేస్తున్నాను.

అలాగే ఇంకా వేరే స్కీంల గురించి చెప్పారు. వారు ఇచ్చినవి చెబుతున్నారు. అసలు ఎంతమంది అప్లై చేశారు, ఎంతమందికి మీరు ఇచ్చారు, అది కూడా చెప్పాలి కదా? మేమిచ్చింది 2018లో ఎంతిచ్చింది చెబుతున్నారు. సార్ మాకు చేతనైంది, తోచింది ఇచ్చాము. దాంతో సంతృప్తి పడినవాళ్లు పడ్డారు, బాధ పడ్డవాళ్లు బాధ పడి ఉండొచ్చు. ఎలక్షన్లు అయిపోయినయి. మీరు ఎలక్షన్లప్పుడు ఏం చెప్పారు, ఇప్పుడం ఏం చేశారు అన్నదే పాయింట్ సార్. 15 నెలలు అయింది. ఇంకా మా మీద ఏడుపెందుకు సార్? మీరు ఏం చెప్పారో అది చేసి, చూపెట్టండి. ఎలక్షన్లప్పుడు మీరేం చెప్పారో అది చేసి, చూపెట్టండి. అది పాయింట్ సార్. మా మీద ఏడుపు పాయింట్ కాదు సార్. చాలు, 15 నెలలు అయింది, ఇంకెన్ని రోజులు ఏడుస్తారు సార్ మా మీద? కాబట్టి నేను ఇంకొక

సారి ఫైనాన్స్ మినిస్టర్‌గారికి మనవి చేస్తా ఉన్నా. మా బాల్కొండ నియోజకవర్గంలో 51 వేల మంది రైతులు సుమారుగా ఉంటే, రుణ మాఫీ 20 వేల మందికే అయింది. ఇంకా 31 వేల మందికికాలేదు. మేము టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు రెండు విడతల్లో ఇచ్చిన ఎమౌంటు కంటే, మొన్న మీరు చేసిన రుణ మాఫీ ఎమౌంటు తక్కువగా ఉంది. ఈ రెండు విషయాల్లో మీరు చెక్ చేసుకుని, రిప్లైలో మీరిస్తారా, సిఎంగారు ఇస్తారా అది మీరు తేల్చుకోండి.

అలాగే రైతులకిచ్చే బోనస్ అయిందా సార్? ఎంతమందికి ఇవ్వాల్సి ఉంటే, మీరు ఎంతమందికి ఇచ్చారు సార్? రూ.500 బోనస్ గురించి చెప్పండి. రైతు భరోసా ఎగ్గొట్టలేదా సార్? వానాకాలం ఎగ్గొట్టలేదా? ఎంతమందికి ఇవ్వాల్సి ఉంటే, మీరు ఎంతమందికి ఇచ్చారు? ఇచ్చిందే చెప్పుకుంటూ పోతే, ఎంతమందికి ఇవ్వాల్సిందో కూడా చెప్పాలి కదా సార్? అట్లా ప్రతిదీ అంతే సార్. మహాలక్ష్మిలో రెండువేల రూపాయలు, అలాగే నాలుగు వేల రూపాయలు పెన్షన్ వచ్చిందా సార్?

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టర్‌గారు, నేను విద్యాశాఖ గురించి మాట్లాడుతున్నప్పుడు కొన్ని అంశాల గురించి చెప్పారు. వారిని నేను ఒక్కటే రిక్వెస్ట్ చేస్తున్నాను. వారు ఈ మండలంలో రూ.20 వేలు చేశాము, రూ.21 వేలు చేశాము అని చెప్పి అన్నారు కదా? మా జనగాం నియోజకవర్గంలో 127 గ్రామాలున్నాయి. ఈ 127గ్రామాల్లో ఏ ఒక్క గ్రామానికైనా రండి. ఆ గ్రామంలో వందశాతం చేశారని చెబితే నేను అప్పుడే ముక్కు నేల మీద రాస్తా, నేను రిజైన్ కూడా చేస్తానని ఛాలెంజ్ చేస్తున్నాను. ఈ 127 గ్రామాల్లో ఏ ఒక్క గ్రామంలో నైనా రుణ మాఫీ అయిందని చెప్పమనండి. అందుకే ఉత్తగా వాదనల కోసం, నెంబర్లకోసం కాదు అధ్యక్షా. మీరు ప్రామిస్ చేశారు, అందులో 50 శాతం వరకు వచ్చింది, మిగతా వాళ్లకు కూడా ఇవ్వండి అని మేము చెబుతున్నాం. అందుకే మా జనగామ నియోజక వర్గమే కాదు, మీ మధిర నియోజక వర్గమైనా సరే, ఎక్కడికైనా సరే, మేం కూడా వస్తాము, మేము తప్పు మాట్లాడినట్లయితే ఆ రైతుల ముందే నేను ముక్కు నేలకు రాస్తా. దాన్ని నేను వదిలిపెడుతున్నా అధ్యక్షా. ఎందుకంటే నేను ఇది మాట్లాడగానే, వారు సెంట్రల్ యూనివర్శిటీలో చదువుకున్నారు. మేము ఉస్మానియా యూనివర్శిటీలో చదువుకున్నాము. గోబెల్స్ గురించి వారికి బాగా తెలుసు.

అధ్యక్షా, ఇవ్వాళ విద్యాశాఖకు మంత్రిగా ముఖ్యమంత్రిగారు ఉన్నారు. ముఖ్యమంత్రిగారి పనితీరు ఎట్లా ఉంటుంది, వారికి ఎంత టైం ఉంటుంది అనేది నేను సిఎంఓ ఆఫీసులో పనిచేశా కాబట్టి నాకు తెలుసు. కాబట్టి ముఖ్యమంత్రిగారు దానికి టైం ఇవ్వలేకపోతున్నారు. ఇప్పటి దాకా 4 సార్లు సెక్రటరీలను మార్చారు. ఆ విద్యా శాఖలో ఏదైతే ఈ 15 నెలల్లో జరిగిందో, భారతదేశంలో ఏనాడూ కూడా ఏ సంవత్సరంలో కూడా జరగనంతగా ఈ సంవత్సరంలో, విద్యాశాఖలో, స్కూల్ ఎడ్యుకేషన్‌లో, రెండు లక్షల మంది పిల్లలు డ్రాపౌట్ అయినారు. ఇది నేను రాసింది కాదు అధ్యక్షా, అనేక పేపర్లలో వచ్చింది. వారు కూడా ఒకటి, రెండు సభల్లో మాట్లాడిన్రు. రెండు లక్షల మంది జూనియర్ కాలేజీ మరియు డిగ్రీ కాలేజీల్లో మొత్తం తగ్గిపోయిన్రు. యూనివర్శిటీల గురించి చాలా ఎక్కువగా చెప్పారు, మేము పట్టించుకోలేదని. అదే మహిళా యూనివర్శిటీకి పేరు మార్చి, ఇవ్వాళ ఒక్క ఇటుక పెట్టలేదు, ఒక్క రూపాయి ఇవ్వలేదు, ఒక్క రిక్రూట్‌మెంటు చెయ్యలేదు. ఇవ్వాళ మొత్తం స్కూల్ ఎడ్యుకేషన్‌గాని, హయ్యర్ ఎడ్యుకేషన్ గాని, యూనివర్శిటీ ఎడ్యుకేషన్ గాని, మొత్తానికి పండబెట్టారు.

అంతేకాదు, ఆర్థిక శాఖామాత్యులు ఇంకొక మాట చెప్పారు. వారు ఇక్కడ ఎల్ఓపి గా ఉన్నప్పుడు యూనివర్శిటీ విద్యార్థులకు కేవలం రూ1500 మాత్రమే ఇస్తున్నారు, వాళ్లకి మూడు వేల రూపాయలిచ్చే పరిస్థితిలో మీ ప్రభుత్వం లేదా, వాళ్లందరినీ ఎందుకు వ్యయంగా భావిస్తున్నారు, ఇది మానవ వనరుల మీద పెడుతున్న ఖర్చు, కాబట్టి మీరు ఎందుకు ఇవ్వడం లేదని చెప్పి ఆనాడు ప్రశ్నించారు. మరి వారే ఇవ్వాళ ఆర్థిక శాఖా మంత్రి అయినారు. వారు యూనివర్శిటీ నుండి వచ్చిన వారు. ఇంకో మాట కూడా చెప్పారు. ఆ యూనివర్శిటీలో పేద పిల్లలున్నారు. పేదవాళ్లయినంత మాత్రాన వాళ్లకి సబ్జెక్టు లేకుండా కాదు. వారు నేడు చాలా ఇబ్బందిపడుతున్నారు అంటే, మేము ఇచ్చిన రూ.1500 ని రూ.1800 చేసి, మూడు నెలల నుండి ఒక్కరూపాయి రాలేదు

అధ్యక్షా. మీరొచ్చిన ఈ 15 నెలల్లో ఎవ్వరికీ కూడా ఒక్క రూపాయి రాలేదు, ఒక్క ఇటుక పెట్టలేదు, ఒక్క రిక్రూట్‌మెంట్ జరగలేదు. స్కూల్ ఎడ్యుకేషన్‌లో కొన్ని చేశారు, అంతే తప్ప ఎక్కడా చేయలేదు. దయచేసి విద్యాశాఖా మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రిగారికి నేను విజ్ఞప్తి చేస్తున్నా. మీరందరూ కూడా ఆలోచించి . ..

శ్రీ వంల్లు భట్టివిక్రమార్క (గౌరవ ఉప ముఖ్యమంత్రి – ఆర్థిక మరియు ప్రణాళిక, ఇంధన శాఖామాత్యులు):- అధ్యక్షా, పల్లా రాజేశ్వర్‌రెడ్డిగారు విద్యాసంస్థలు నడుపుతారు. చదువుకున్న వారు. వారు వాస్తవాలకి కొంచెం దగ్గరగా మాట్లాడతారని ఆశించాను. వారు అలా మాట్లాడాలని కూడా కోరుకుంటున్నాను ఎందుకంటే వారు లెఫ్ట్ ఆర్గనైజేషన్స్‌లో గతంలో పనిచేశారు. వాస్తవాలు చెబితే మేం కూడా పనికొచ్చేవి ఉంటే వాడుకుంటాం. కాని మరీ ఇంత బ్లేటెంట్‌గా ముఖ్యమంత్రిగారు విద్యాశాఖ చూస్తున్నారు, వారికి సమయం లేదు, ఏదీ పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఇది కరెక్ట్ కాదు. ఒకవేళ మీరు పనిచేసిన ముఖ్యమంత్రిగారు ఆ రకంగా ఉండి ఉంటారు కాబట్టి అందరూ అట్లాగే ఉంటారని మీరు భావిస్తే, అది కరెక్ట్ కాదు. మా ముఖ్యమంత్రిగారు విద్యాశాఖను చూస్తున్నారు. మేమందరం ఈరోజు గర్విస్తా ఉన్నాం, ఎడ్యుకేషన్ శాఖను వారు చూస్తూ, ఈరోజు 11 వేల మంది టీచర్స్ రిక్రూట్‌మెంట్, డిఎస్సీ, 10 సంవత్సరాలు, మీ సమయంలో రిక్రూట్‌మెంట్ చేయకపోతే, మేము ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని, మొదటి డిఎస్సీని ప్రకటించడమే కాదు, రిక్రూట్‌చేసి, అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇచ్చి, భవిష్యత్తులో వచ్చే ఐదారు వేల ఖాళీలను కూడా భర్తీ చేస్తామని ప్రకటించాము.

11.20 ఉ. This is what the Chief Minister's commitment towards education, welfare and well-being of the middle class and weaker sections. అధ్యక్షా, 10 సంవత్సరాలు విద్యాశాఖను నిర్వీర్యం చేసి ఉపాధ్యాయులను ఎవరూ పట్టించుకోకపోతే 22 వేల మందికి ప్రమోషన్స్‌ను ఇచ్చి వారందరికీ మోరల్ బూస్ట్ ఇచ్చి పేద పిల్లలందరికీ విద్యాబుద్ధులు నేర్పించమని ప్రోత్సహించారు. 10 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న వారిని పట్టించుకోకపోతే సీరియస్‌గా కసరత్తు చేసి అన్ని సంఘాలను పిలిచి 36 వేల మంది టీచర్లను ట్రాన్స్‌ఫర్స్ చేశారు అధ్యక్షా.

అదే విధంగా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి యూనివర్సిటీలను మీరు పూర్తిగా గాలికి వదిలేస్తే సామాజిక యాంగిల్‌లో ఆలోచన చేసి విద్యాబుద్ధులు నేర్పించే యూనివర్సిటీల్లో అందరికి సమాన సామాజిక న్యాయం చేయాలనే ఆలోచనతో సమాజంలో ఉన్న అత్యంత వెనుకబడిన వర్గాల వారి నుండి కూడా 12 మంది వీసీలను నియమించడమే కాకుండా, మనందరం గర్వకారణంగా చెప్పుకునేటటువంటి ఉస్మానియా యూనివర్సిటీకి మొట్టమొదటి ఒక దళిత వీసీని నియమించి ఈరోజు కమిట్‌మెంట్ అంటే ఏమిటో చూపించారు. 100 సంవత్సరాల చరిత్రలో ఇంతవరకు ఒక్కసారి కూడా యూనివర్సిటీకి దళిత వీసీ రాలేదు. This is what our commitment and the Chief Minister's commitment towards social justice.

అధ్యక్షా ఇంకా ఈ సమాజంలో ఉన్నటువంటి పేద, బడుగు, బలహీన, మధ్యతరగతి కుటుంబాలకు సంబంధించిన బిడ్డలు బాగా చదువుకోవాలనే ఆలోచనతో గత 10 సంవత్సరాల నుండి డైట్ ఛార్జీలను పట్టించుకోకపోతే 40 శాతం డైట్ ఛార్జీలను ఒక్కటేసారి పెంచాము. ఆడపిల్లలను దృష్టిలో పెట్టుకొని యుక్తవయసులోకి వస్తున్న ఆడపిల్లలకు చాలా అవసరాలు ఉంటాయని వారిని మనం ఇట్లా వదిలేస్తే మంచిది కాదని మేము At a time 200శాతం కాస్మెటిక్ ఛార్జీలను పెంచినట్లు బహుశా ఈ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు జరగలేదు.

అదే విధంగా నగరం నడిబొడ్డులో ఉన్న మహిళా యూనివర్సిటీని ఎవ్వరైనా ఒక్కసారన్నా వెళ్లి చూసి వచ్చారా? మనందరం మహిళలు ఎదగాలనే కోరికతో మహిళా యూనివర్సిటీకి మనందరం గర్వించే పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ పేరును పెట్టడమే కాకుండా, యూనివర్సిటీ ప్రాంగణం అంతా కలియతిరిగి ప్రపంచంలోనే

ఇది గొప్ప యూనివర్సిటీగా ఎదగాలని, మహిళలందరూ గొప్ప స్ఫూర్తిని పొందాలనే ఆలోచనతో అక్కడున్నటువంటి పాత బిల్డింగ్స్‌ను, హెరిటేజ్ బిల్డింగ్‌ను రెస్టోర్ చేయడానికి నిధులు కావాలని నాకు ప్రత్యేకంగా ఫోన్ చేస్తే దాదాపు రూ. 15 కోట్లు వెంటనే విడుదల చేయమని, ఇవేకాకుండా ఇంకొక రూ.540 కోట్లను అదనపు బిల్డింగ్ నిర్మాణాల కోసం వెంటనే శాంక్షన్ చేయడమే కాకుండా, మరొక రూ.100 కోట్లను విడుదల చేయమని ఆదేశాలివ్వడం జరిగింది. ఇది అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి, ఈ ముఖ్యమంత్రిగారికి విద్యా వ్యవస్థ మీద ఉన్నటువంటి బంధం, అనుబంధం గురించి చెప్పవచ్చు.

అదే విధంగా ఈ మధ్య మీరందరూ ఈ అంశం గురించి వినే ఉంటారు. ప్రతి శాసన సభ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను సభాతో, సభవిష్యత్తు అన్నట్లుగా..., స్వాతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇటువంటి ఆలోచన చేయలేదు. ఒకొక్క స్కూల్‌కు దాదాపు 25 ఎకరాలలో ఇంటర్నేషనల్ స్కూల్స్‌లో ఉండే సౌకర్యాలైన క్రీడా ప్రాంగణాలు, ఫుట్‌బాల్ కోర్టు, క్రికెట్ కోర్టు, యాంఫీ థియేటర్, లోపల ఇండోర్ స్టేడియమ్స్, ఇండోర్ గేమ్స్, చదువుకోవడానికి డిజిటల్ బోర్డుతో ఇంగ్లీష్ మీడియంతో అద్భుతంగా నిర్మించే విధంగా డిజైన్ చేయడమే కాకుండా చివరికి బోధన చేసే బోధనా సిబ్బందిని కూడా వారు బయట ఉంటే విద్యకు నష్టం జరుగుతుందని వారికి రెసిడెన్షియల్ క్వార్టర్స్‌ను వాటిలో పొందుపరిచి ఒకటే దఫాలో 58 స్కూల్స్‌ను, ఒక్కొక్క స్కూల్‌ను దాదాపు రూ. 200 కోట్లతో మంజూరు చేసిన ఘనమైన చరిత్ర ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. బహుశా నాకు తెలిసి ఈ విధంగా భారత ప్రభుత్వం కూడా చేయలేదనుకుంటా. This is what the Chief Minister's commitment towards education, welfare and well-being of the middle class and weaker sections. అన్ని వర్గాలు కూడా ప్రపంచంతో పోటి పడాలనే విధంగా ఆలోచన చేస్తున్నటువంటి ఈ కార్యక్రమాలెక్కడ, 10 సంవత్సరాలు విద్యా శాఖను గాలికి వదిలేసి పట్టించుకోకుండా యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్లను నియమించకుండా, డిఏస్సీని నిర్వహించకుండా, బదిలీలు చేయకుండా, ప్రమోషన్స్ ఇవ్వకుండా, డైట్ ఛార్జీలను పెంచకుండా, కాస్మాటిక్ ఛార్జీలు పెంచకుండా పూర్తిగా గాలికి వదిలేసిన మీ ముఖ్యమంత్రి ఎక్కడ? అక్కడ పని చేసి ఈ ముఖ్యమంత్రి కూడా అట్లాగే ఉంటారని మీరు ఊహించుకొని మీరు మాట్లాడుతుంటే నిజంగా మాకు బాధ అనిపిస్తుంది వల్లా రాజేశ్వర్ రెడ్డిగారు. దయచేసి వాస్తవాలు తెలుసుకొని మీరు వీటన్నింటిని ఉపయోగపడేటట్లుగా చేయాలని చెప్పాల్సింది పోయి వేరే మాట్లాడుతుఉన్నారు.

నేను ఇంకొక చిన్న మాట కూడా చెప్పదలుచుకున్నాను. ప్రపంచంతో మన విద్యార్థులు పోటీపడాలని ఒక్కసారి అన్నా ఆలోచించారా? ప్రపంచం అంతా గ్లోబలైజేషన్ జరిగి పెరుగుతున్న టెక్నాలజీకి సరిపోయేటట్లుగా మన విద్యార్థుల నైపుణ్యం పెంచాలనే విధంగా ఒక్కసారన్నా ఆలోచన చేశారా? గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు రాగానే మొదట యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని మొదలు పెట్టారు. ఫ్యూచర్ సిటీలో దీనిని అనౌన్స్ చేసి మొదలు పెట్టడమే కాకుండా దానికి సంబంధించి పెద్దమనుషులైన మహీంద్రా & మహీంద్రా కంపెనీల ఛైర్మన్లను, అనేక మంది పారిశ్రామిక వేత్తలను పిలిచి మా రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని, మా రాష్ట్రంలో అనేక కళాశాలల్లో విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి కావలసిన నైపుణ్యాలను మీ భాగస్వామ్యంతో, మీ మీ పరిశ్రమలకు కావలసిన విధంగా సిలబస్‌ను తయారు చేసి, వారిని నైపుణ్యవంతులుగా చేసి చదువుకున్న వెంటనే వారిని నియమించుకొనే విధంగా వారిని ఒప్పించి మొట్టమొదటిసారి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఈ రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీలో ప్రారంభించి భవనాలను త్వరితగతిన పూర్తవుతున్న వాటిని ఎవరన్నా కావాలంటే వెళ్లి చూసి రావొచ్చని తెలియజేస్తున్నాను.

అదే విధంగా వీటితోపాటు ఐటిఐ సెంటర్లను 10 సంవత్సరాలు గాలికి వదిలేసారు గానీ ఒక్కసారన్నా వాటిని పట్టించుకున్నారా? మేము అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రిగారు సమీక్ష చేసి ఈ రాష్ట్రంలో ఉన్న 65 ఐటిఐ సెంటర్లన్నంటిని కూడా పిలిచి ఇవన్ని కూడా ప్రపంచంతో పోటి పడేటట్లుగా ఉన్న పరిశ్రమలకు ఉపయోగపడే విధంగా స్కిల్స్ తయారు చేసే విధంగా సెంటర్లుగా తయారు కావాలని పారిశ్రామివేత్తలందరినీ ఇన్వాల్వ్ చేసి వారికి కావలసిన

సిలబస్‌ను తయారు చేపించి దానిని పొందుపరిచి ఈ 65 ఐటిఐ సెంటర్లన్నంటిని కూడా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ వాటికి కావలసిన మిషనరీలన్నింటిని కూడా శాంక్షన్ చేసి ముందుకు తీసుకొని పోతున్న విషయం మీకు తెలియనిది కాదు అధ్యక్షా. మీలాగా వీటన్నింటిని గాలికి వదిలేసి మీరొక యూనివర్సిటీ, వారొక యూనివర్సిటీ, ప్రైవేటు వ్యక్తులు వస్తే వారికి యూనివర్సిటీలు ధారాదత్తం చేసి విద్యను అమ్ముకునే పరిస్థితిని మేము చేయలేదు. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ రాష్ట్రప్రభుత్వం ద్వారా ప్రతి రూపాయిని పోగేసి వాటిని పిల్లల భవిష్యత్తే తెలంగాణ భవిష్యత్తుగా తీర్చిదిద్దే విధంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖను పర్యవేక్షిస్తున్నారు కాబట్టే ఈరోజు ఇవన్నీ చేయగలిగాము. చేస్తున్న విషయాలను వదిలేసి విద్యాశాఖను గాలికి వదిలేస్తున్నారు, మీకు సమయం లేదంటే అది కరెక్ట్ కాదని, పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు సబ్జెక్ట్ మాట్లాడేటప్పుడు దయచేసి కొంచెం దగ్గరలో ఉండేటట్లుగా మాట్లాడవలసిందిగా వారికి విజ్ఞప్తి చేస్తూ, ముగిస్తున్నాను.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, మేము మాట్లాడకముందే, ఒక్క లైన్ మాట్లాడగానే వారు గంట సేపు మాట్లాడితే నేను ఎక్కడ మాట్లాడుతాను అధ్యక్షా? నాకు కావలసిన యాంపిల్ టైమ్ ఇవ్వాలని కోరుతున్నాను. వారు మేము మాట్లాడిన దానిలో ఉస్మానియా యూనివర్సిటీలో వారందరూ వచ్చి రూ.3వేలు చేయమని డిమాండ్ చేస్తే చేసారా? లేదా అని తరువాత చెప్పమని అడిగితే అది తప్ప అన్ని విషయాలు చెప్పారు. అన్ని పచ్చి అబద్ధాలు, అవాస్తవాలు ఏం చెప్పారంటే ఈ రాష్ట్రంలో 2014 తరువాత ఏ వీసీలు అపాయింట్ కానట్లు, మీరు మాత్రమే 30 మంది వీసీలను గత 2014 నుండి 2023 వరకు వీసీలను అపాయింట్ చేశారు.మాదిగ కమ్యూనిటీకి చెందిన మొట్టమొదటి దళిత వీసీ సాంబయ్య గారు 5 సంవత్సరాలు తెలంగాణ యూనివర్సిటీలో చేశారు. రెండవ ఎస్సీ వీసీ మల్లేశం గారిని శాతవాహన యూనివర్సిటీకి వేశారు. అదే విధంగా రాథోడ్ అనే ఎస్టీని అక్కడ కూడా 10 సంవత్సరాలు లేకపోతే దానిని మొత్తం తీసుకొచ్చి మహబూబ్‌నగర్ పాలమూరు యూనివర్సిటీకి ఇచ్చారు. మీరు నిన్న వెళ్లి కలియతిరిగానని చెప్పిన యూనివర్సిటీకి సబితా ఇంద్రారెడ్డిగారు మంత్రిగా ఉండి మొత్తం ఉస్మానియా యూనివర్సిటీలో 4 అత్యంత పెద్ద బిల్డింగ్స్‌ను కట్టడమే కాకుండా అంతకు ముందు ఉన్న మెస్ ఛార్జీలను 100 శాతం పెంచి దానికి మొట్టమొదటిసారి ఆ మహిళా యూనివర్సిటీకి దళిత వీసీ ని వేసింది. 4 దళిత వీసీలను, బీసీలను, మైనారిటీలను గత ప్రభుత్వం వేసింది.

11.30 ఉ. మొత్తం 30 మంది వైస్ ఛాన్సిలర్లలను నియమిస్తే, అందులో నాలుగురు దళితులను చేసింది కూడా కేసీఆర్ గారి ప్రభుత్వమని తెలుపుతున్నాను. అంతేకాకుండా వారు ఇంకా ఏం మాట్లాడుతున్నారంటే, ఆనాడు 3 లక్షల మంది ఐటీ ఉద్యోగస్తులుంటే, ఈనాడు 10 లక్షల మంది ఐటీ ఉద్యోగులున్నారంటున్నారు. వారు ఎట్లా వచ్చారు అధ్యక్షా? హైదరాబాద్ నగరంలో స్కిల్ డెవలప్‌మెంట్ చేసి, టాస్క్‌ను ఓపెన్ చేసి, ఐటీ హబ్ తీసుకొచ్చి, ఆనాడు 58 వేల కోట్లకు ఐటీ పరిశ్రమంటే, భారతదేశంలోనే రెండున్నర లక్షల కోట్లకు పెంచింది గత ప్రభుత్వం కాదా అని ఈనాడు నేను అడుగుతున్నాను. అందుకే మేము ఇట్లా చేసామని చెప్తున్నారు. ఎందుకని మేము అడుగుతున్నాము?

ముఖ్యమంత్రి గారు విద్యాశాఖా మంత్రిగా ఉన్న తరువాత కూడా 1053 పాఠశాలలు ఎందుకు బంద్ అయ్యాయి? (ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అంటూ నినదించారు.) 2 లక్షల మంది విద్యార్థులు ఎందుకు డ్రాపౌట్ అయ్యారు? యూనివర్సిటీలో ఒక్క ఫ్యాకల్టీనైనా రిక్రూట్ చేశారా? మీరు చెప్పినట్లు రూ.3 వేలకు పెంచారా? చిన్న చిన్నవి చేసి అదే గొప్పగా చేశామని చెప్పుకుంటే కష్టం అధ్యక్షా. అదేకాకుండా జూనియర్, డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీలు, పాఠశాలల్లో ఉన్న డ్రాపౌట్స్ కాకుండా ఇవాళ న్యూ ఎకనామిక్ పాలసీ తీసుకొచ్చాము. పి.వి.నరసింహారావు గారికి అనుగుణంగా ఆ తరువాత టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను పెంచాలని రాజీవ్ గాంధీ యొక్క ఆశలకు అనుగుణంగా భారతదేశంలో 1989 తరువాత అనేక ప్రైవేట్ యూనివర్సిటీలు, ప్రైవేట్ విద్యా సంస్థలు వచ్చాయి. ఏం చేశారు అధ్యక్షా? ఆనాడు వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు పేద పిల్లలున్నారు ప్రభుత్వ పాఠశాలలు ఇవ్వలేకపోతున్నాము

ప్రైవేట్‌లో ఉన్న వాళ్ళకు మేము ఇవ్వాలని వాళ్ళు ఇస్తే, దానికి రూ.8 వేల కోట్ల బకాయిలున్నాయి. ఇవాళ స్కూల్స్‌లో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఈ 15 నెలల కాలంలో జూనియర్ కాలేజీ.., అధ్యక్షా మీ వికారాబాద్ జిల్లా నుండి వాళ్ళను పిలిపించండి. ఈనాడు డిగ్రీ, పీజీ పూర్తి చేసుకున్న అత్యంత పేదవారైన ఐదారుగురు కలిసి జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీలు పెట్టుకుంటే, 15 నెలల నుండి ఒక్క పైసా కూడా ఇవ్వకుంటే కరెంటు బిల్లు కట్టలేక ఇబ్బంది పడుతున్నారు అధ్యక్షా....,

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, వారు పదే పదే.., నేను సబ్జెక్ట్‌కు పోతలేను. దయచేసి వాస్తవాలు మాట్లాడాలని కోరుతున్నాను. బకాయిలు ఎప్పటివి అధ్యక్షా? వారి ప్రభుత్వ హయాంలో ఉన్న బకాయిలు అధ్యక్షా ఇవి. మేము అధికారంలో వచ్చిన తరువాత ఈ సంవత్సర కాలంలో ఉన్న బకాయిలు కావు. వారి ప్రభుత్వంలో 5 సంవత్సరాలపాటు బకాయిలు ఇవ్వకుండా పెట్టుకొని, పాపం అంతా మా పైన వేసి మాట్లాడతారేంటి అధ్యక్షా వారు? (ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అంటూ నినదించారు.) ఈ రోజు మేము చెబుతున్నాము. జూనియర్, డిగ్రీ కళాశాలలకు సంబంధించిన కోట్లాది రూపాయల బకాయిలు ఒక్కసంవత్సరంలో ఇవ్వడం కుదురుతుందా అధ్యక్షా? వారికి తెలిసిన విషయాలను ప్రక్కదారికి పట్టించకుండా ఏ సంవత్సరం నుండి బకాయిలున్నాయో చెప్పమనండి. ఈ ఒక్క సంవత్సరంలోనే ఇన్ని బకాయిలున్నాయా? బకాయిలకు సంబంధించిన అంశం విషయంలో ఈ రోజు ఏం అన్నారు. దళితులకు, బడుగు వర్గాలకు సంబంధించిన ఉస్మానియా విశ్వవిద్యాలయాలు.., వినకుండా ఉంటే ఎట్లా అధ్యక్షా. ఏదో తప్పుదారి పట్టించినట్లు మాట్లాడుతున్నారు. ఈరోజు మేము ప్రస్తావన చేసినప్పుడు ఎక్కడైనా రికార్డ్‌లు కరెక్ట్ లేకుంటే మేము కరెక్ట్ చేసుకోవడానికి ఖచ్చితంగా ముందుంటాము. కానీ, వాస్తవాలకు దూరంగా మాట్లాడే కర్మ చేయకుండా..,

శ్రీ చామకూర మల్లారెడ్డి :- (మైక్ లేకుండా) గుండె మీద చేయివేసుకొని మాట్లాడమనండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- గుండెమీద చేయి వేసుకొని చెబుతున్నాము. మీ ఇంజనీరింగ్ కాలేజీలు నడుస్తున్నాయి. ప్రభుత్వపరంగా నడిచే ఇంజనీరింగ్ కళాశాలలు, మీ ప్రైవేట్ కళాశాలలతోపాటు ఈక్వల్ స్టాండర్డ్స్‌తో నడపాలనే ఉద్దేశంతో నడుపుతున్నాము.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

మీకంటే మెరుగైన రీతిలో నైపుణ్యాన్ని పెంచి, మీ ఇంజనీరింగ్ కాలేజీ కంటే మెరుగ్గా నడిపించే కార్యక్రమం, కార్యాచరణ తీసుకుంటాము. We will take you as our competition. మీ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలను competitionగా తీసుకొని, మా ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులను సరిసమానంగా ముందుకు తీసుకెళ్ళే కార్యాచరణ తీసుకుంటాము. అది కాదు కానీ, మేము చేస్తున్న నైపుణ్యానికి సంబంధించి రెండు అంశాలు చెప్పండి. మీకున్న అనుభవంతో నైపుణ్యం అంటే ఇట్ల కాదు, ఈ విధంగా ముందుకు తీసుకెళ్ళే కార్యాచరణ తీసుకొమ్మని చెప్పండి. ఏ విధంగా కాకుండా ఒకటే తరుపున ప్రభుత్వంపై బురద జల్లొద్దని తమ ద్వారా చెబుతున్నాను. సలహాలు, సూచనలివ్వండి. అన్నింటికి సంబంధించి రికార్డ్స్ ఉన్నాయి. గానీ, వారు అనేక సందర్భాల్లో పెట్టిన బకాయిలను మేము 14 నెలల నుండి వీలున్నంత వరకు చెల్లిస్తున్నాము. ఈరోజు మా దామోదర రాజనరసింహా గారు చెప్పినట్లు ఆరోగ్య శ్రీ పథకానికి సంబంధించిన బకాయిలు కూడా పూర్తి స్థాయిలో.., బకాయిలు ఈ సంవత్సర కాలంలో వచ్చినవి కాదు. ఈ విధంగా ఇవన్నీ పేరుకుపోయాయి. ఒకదాని తరువాత ఒకటి ఒక ప్రణాళికాబద్ధమైన fiscal discipline ను తీసుకొచ్చి చేసే ప్రయత్నంలో ముందుకు సాగుతున్నాము. పది సంవత్సరాలపాటు ప్రభుత్వంలో ఉన్న వారికి గొప్ప అనుభవం ఉంది. మీరు ఇలా కాకుండా ఇట్లా చేయమని చెప్పండి. ఆ విధంగా చేయమని చెప్పండి సార్. మంచి పనులు చేయడానికి పెద్ద హృదయంతో ముందుకెళతామని తమ ద్వారా తెలుపుతున్నాను.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, శ్రీధర్ బాబు గారు ఏ సంవత్సరంలో ఎంత బకాయి ఉందని డీటైల్డ్‌గా అడిగినందుకు సంతోషం. 2014లో తెలంగాణ ఏర్పడిన నాడు దాదాపుగా రూ. 1,508 కోట్లు బకాయి ఉందని భట్టి

విక్రమార్క గారు గత అసెంబ్లీ సమావేశంలో చెప్పారు. ఆ తరువాత ఆనాడు దాదాపుగా రూ. 1,500 కోట్ల బకాయిలతోబాటు, గత ప్రభుత్వ ఆర్థికశాఖా మంత్రిగా హరీష్ రావు గారు, అంతకు ముందు రాజేందర్ గారు, కేసీఆర్ గారి నాయకత్వంలో గత 9 సంవత్సరాల్లో, ప్రతి సంవత్సరం రూ. 2,000 నుండి రూ. 2,200 కోట్లతో రూ. 18,500 కోట్లు పెండింగ్ బకాయిలు ఇవ్వడం జరిగింది. వారు అడిగారు. 2019-20లో రూ.40కోట్లు, 2020-21లో రూ.200 కోట్లు, 2021-22లో రూ. 379 కోట్లు, 2022-23లో రూ. 2,100 కోట్లు ఉన్నాయి. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 2,500, 2,500 కొప్పున రూ. 8 వేల కోట్లు బకాయిలున్నాయి. ఈ బకాయిలు ఉన్నవారిలో అనేక మంది స్టేక్ హోల్డర్స్, విద్యార్థులు, ఫ్యాకల్టీలు దాదాపు సంవత్సరం నుండి జీతాలు రాకుండా ఉన్నవారున్నారు. మొన్న అక్బరుద్దీన్ సాబ్ కూడా ఈ విషయం గురించి అడిగారు. వారి పరిస్థితి చూసినట్లైతే, బాహర్ షేర్వాని, అందర్ పరేషాని. సితార సినిమాలో శరత్‌బాబు కోటు వేసుకొని ఉంటాడు కాని, లోపల మొత్తం చినిగిపోయి ఉంటుంది. ఇవాళ మీరు ఈ విధంగానే ఉన్నట్లైతే, మొత్తం రూ.8 వేల కోట్ల బకాయిల్లో, ఈ 15 నెలల్లో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఎస్సీ, ఎస్టీకి సంబంధించి రూ. 30 లేదా రూ. 40 కోట్లు ఇచ్చారు తప్ప, రూ.8 వేల కోట్ల బకాయిలు ఇవ్వకపోతే, తెలంగాణ బిడ్డలు, తెలంగాణ నిరుద్యోగులు, తెలంగాణ డాక్టరేట్లు పెట్టుకున్న జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలన్నీ మూత పడతాయని మీకు విజ్ఞప్తి చేస్తున్నాము. భట్టి విక్రమార్క గారు దయచేసి దఫదఫాలుగా, విడతలువిడతలుగా ఇవ్వాలని కోరుతున్నాము. వారు చెప్పింది అవాస్తవం. ఒకవేళ విద్యా శాఖా మంత్రి గారు, విద్యా శాఖ బ్రహ్మాండంగా పనిచేసినట్లైతే, ఎందుకు రెండు లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతారు? ఎందుకు 1053 పాఠశాలలు బంద్ అవుతాయి? ఎందుకు ఒక్క రూపాయి కూడా బకాయి ఇవ్వరు? ఎందుకు ఇప్పటివరకు ఒక్కఫ్యాకల్టీని కూడా రిక్రూట్ చేయలేదు? డీఎస్సీ పేరు మీద మెగా డీఎస్సీ 25 వేల మందికి ఇస్తామని చెప్పారు. అంతకు ముందు 8 వేలు డీఎస్సీ కాకుండా పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఇంతకుముందు రిక్రూట్‌మెంట్ చేసి ఉన్నాము. మేము ఇచ్చిన 5 వేల పోస్టులకు ఇంకో 5 వేలు కలిపి, ఇవాళ డీఎస్సీ ఇచ్చేసి మొత్తం మేము చేశామని చెబితే ఎట్లా అధ్యక్షా? 55 వేల మందికి ఇచ్చామని అంటున్నారు కదా. మేము మీ అందరికీ వివరాలు పంపిస్తున్నాము. ఈ ప్రభుత్వం ప్రకటన చేసిన ఉద్యోగాలు 5,900 మొత్తం ఇప్పటిదాకా 55 వేలు అని మీరు చెప్పిన దానిలో 11 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. ఇది నిరంతర ప్రక్రియ. ఖచ్చితంగా అంతకుముందు నోటిఫికేషన్ ఇచ్చి ఎగ్జామ్స్ కండక్ట్ చేసి ఉండవచ్చు, రిజల్ట్స్ ప్రకటించవచ్చు, మీకు అదృష్టం వచ్చింది కాబట్టి చేస్తున్నామని ఒప్పుకుంటే ఏం ఉంటుంది అధ్యక్షా. మేమే ఇచ్చాము, మేమే ఇచ్చామని అంటున్నారు. ప్రభుత్వాలు నిరంతర ప్రక్రియలో ఆనాడు ఇచ్చిన నోటిఫికేషన్స్‌కు మేము ఇచ్చామని చెబితే బాగుంటుంది గాని, మేము ఏమి ఇవ్వలేదని అంటే ఎట్లా? అంతకు ముందు లక్షా అరవై ఒక్క వేల ఉద్యోగాలను ఇచ్చామని మేము చెప్పుకున్నాము. గత ప్రభుత్వంలో ఇవన్నీ కూడా మేము చెప్పుకోలేకపోయాం. మేము చెప్పుకున్నాము కాబట్టి ఆనాడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవడం జరిగిందని భట్టి విక్రమార్క గారు అన్నారు. ఖచ్చితంగా ఆనాడు నేను ఛాలెంజ్ చేశాను. ఈనాడు జనగాంలో నేను గెలిచినప్పుడు మా వాళ్ళు చెప్పుకోలేక విఫలం అయ్యారు. అందుకే చేసిన వాటికి చెప్పుకోలేక మేము ఓడిపోయాము. కానీ, మీరు చేయకుండానే లక్షలాది కోట్ల రూపాయలు చేశామని చెబుతున్నారు.

అదేవిధంగా మీరు బాగా చేసినట్లైతే, వెయ్యి గురుకులాలు అధ్వాన్నంగా ఎందుకు ఉన్నాయి? ఒక్కప్పుడు గురుకులాలకు బ్రహ్మాండంగా వచ్చేవాళ్ళు. ఇప్పుడు గురుకులాల్లో దాదాపు 83 మంది విద్యార్థులు చనిపోయారు. స్ట్రెస్‌కు లోనై రకరకాల కారణాలచేత 481 మంది విద్యార్థులు చనిపోయారు. ఈ 481 మంది విద్యార్థుల లిస్టు, 83 మంది గురుకులా విద్యార్థులు యొక్క లిస్టు, 491 మంది రైతుల ఆత్మహత్యల లిస్టు, 116 మంది ఆటో డ్రైవర్ల లిస్టు మొత్తం మీకు ఇస్తున్నాము. ఇందులో ఏ ఒక్కటి తప్పున్నా మమ్మల్ని క్వశ్చన్ చేయండి.

11.40 ఉ. దయచేసి విద్యా శాఖ గౌరవ ముఖ్యమంత్రి గారి దగ్గరే ఉన్నది కాబట్టి దీనికి ఏమి చేయాలని చెప్పి ఆలోచించండి. మీరు ఏదో ప్రైవేట్ యూనివర్శిటీని తీసుకువస్తున్నారని మమ్మల్ని కూడా అంటున్నారు. 25 సంవత్సరాల నుంచి మేము ఇన్‌స్టిట్యూషన్స్ పెట్టాము. మీరు అనేక ఎంక్వైరీలు వేశారు. విజిలెన్స్, పోలీస్, రెవెన్యూ, విద్య అన్నింటిలో 15 సంవత్సరాల్లో ఏమైనా తేలితే మీరు చర్యలు తీసుకోండి. అంతే గానీ మీరు మేము అని కాదు. ఈ రోజు ప్రైవేట్ ఎడ్యుకేషన్ అనేది దాదాపు 70 నుంచి 80 శాతమే ఉన్నది కాబట్టి దాన్ని కూడా ఖచ్చితంగా రక్షించుకుంటేనే హయర్ ఎడ్యుకేషన్‌తోబాటు మీరేదైతే టాస్క్‌కి భిన్నంగా ఏదైతే చేస్తున్నారో, వేమవు ఆహ్వానిస్తున్నామవు, ఐటిఐలని పునరుద్ధరిస్తామంటున్నారు, దాన్ని ఆహ్వానిస్తున్నాము, కానీ అవి చాలా చిన్నవి అధ్యక్షా.

ఈ రోజు టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో ఉండే లక్షలాది మంది విద్యార్థులకు ఏమి చేయాలో ఆలోచించండి. ఒక యూనివర్శిటీలో యాభై కోర్సులు పెట్టి ఒక 5,000 మందిని డెవలప్ చేస్తామంటే అది సరిపోదు. కాబట్టి ఖచ్చితంగా విద్యార్థి బాహుళ్యం మొత్తానికి ఏవిధంగా టెక్నాలజీ పెంచాలని ఆలోచించాలి తప్ప మేము ఒక కాలేజీ పెట్టాము, ఒక స్కూల్ పెట్టాము, దీంతోనే అండపిండ బ్రహ్మాండం అయింది అంటే ఎవరూ కూడా ఒప్పుకోరు. అది ఉపయోగపడదు. విద్యా శాఖ మొత్తం కూడా కుప్పకూలిపోయింది. ఈ వాస్తవాలని శాంతంగా గమనించమని ముఖ్యమంత్రి గారిని కూడా కోరుతున్నాము. తప్పు ఉంటే మాట్లాడే మీరు..., మిమ్మల్ని, మీ శాఖ వాళ్ళని కలుద్దామంటే ఎవరూ అందుబాటులో ఉండడం లేదు. ఎందుకంటే అంతకు ముందు ఉన్న సెక్రటరీకీ నాలుగైదు పోస్టులిచ్చారు. అందువల్ల అతను కూడా పోయి గవర్నరు ఆఫీస్‌లోనే కూర్చునే వాళ్ళు. కాబట్టి ఆ రోజు వీలు కాలేదు. దయచేసి మీరు విద్య శాఖ మీద దృష్టిసారించాలని చెప్పి నేను కోరుతున్నాను.

అదే విధంగా, కృష్ణా, గోదావరి నీళ్ళ గురించి నిన్న మొన్న ఇందులో కూడా మెన్షన్ చేశారు. కృష్ణాకు ఈ సంవత్సరం 1,010 టియంసీల నీళ్ళు వచ్చాయి. మీరు ఎప్పటికి కేఆర్ గారు కృష్ణా వాటర్ మీద పట్టించుకోవడం లేదని అంటున్నారు. మీరు ఏమి చేశారు అధ్యక్షా. ఓకే మేము పట్టించుకోలేదు. మీరు పట్టించుకున్నట్లైతే.., ఒక్కసంవత్సరానికే మేము ఒప్పుకున్నాం. ఆ ఒప్పుకున్న దాంట్లో ఈ రోజు 1,010 టియంసీల్లో వాళ్ళకు 666 టియంసీల నీళ్ళు పోవాలి. కానీ ఈ నాటికి 650 టియంసీలు నీళ్ళు వెళ్ళిపోయాయి. రోజు రెండు టియంసీలు లేపుతున్నారు. పోతిరెడ్డిపాడు కావచ్చు, ముచ్చుమర్రి కావచ్చు, ఇవాళ మీరు 2023 నాటి స్టేటస్ కో ఉండాలని ఇక్కడి చేసిన తీర్మానం ఎక్కడికి పోయింది. ఎందకు మీరు ఆధీనంలోకి తీసుకోలేకపోయారు. నాగార్జున సాగర్ రైట్ కెనాల్ నుంచి ఇప్పటికీ కూడా 10,000 క్యూసెక్కులు ఎందుకు పోతున్నాయి. లెఫ్ట్ కెనాల్‌కు ఎందుకు నీళ్ళు రావడం లేదు. ఇవాళ మనకు దాదాపు 102 టియంసీల నీళ్ళు రావాల్సి ఉన్నాయి. అక్కడ ఇవాళ ఎన్ని నీళ్ళు ఉన్నాయి అధ్యక్షా. ఇప్పటికీ మేము ఒప్పుకున్న ప్రకారం చేసినా కూడా 666 టియంసీలకు 657 టీయంసీల నీళ్ళు పోతే ఇంకా 9 టియంసీల నీళ్ళు మాత్రం వాళ్ళకు పోవాలి. మనకు 102 టియంసీల నీళ్ళు రావాలి. కానీ అందులో ఈ రోజు మొత్తం కూడా ఎంఎండిఎల్ (Minimum Drawdown Level) అయిపోయిన తరువాత 50 టీయంసీలు నాగార్జున సాగర్‌లో, 50 టియంసీలు శ్రీశైలంలో ఉన్నాయి. దీని గురించి ఈ ప్రభుత్వం ఏమి పట్టించుకోవడం లేదు. అవగాహనకు రావడం లేదు. వాళ్ళను నిరోధించడం లేదు. ఇవాళ కేఆర్ఎంబీ ఉన్నట్లైతే, ఈ రోజు కేంద్రం చెప్పినట్లు, చంద్రబాబునాయుడు చెప్పినట్లు నడుస్తున్నది తప్ప మన ప్రభుత్వం కానీ, మన ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు నడవడం లేదు. దయచేసి ఇప్పటికైన కళ్ళు తెరిచి మొత్తం నాగార్జునసాగర్‌ను ఆధీనంలోకి తీసుకువచ్చి ఖచ్చితంగా మనకు వచ్చే 102 టియంసీలు రావాలి కాబట్టి, ఉన్న వాటిలో తీసుకురావాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని, ఈ ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

అంతే కాదు అధ్యక్షా, వైద్య రంగం పరిస్థితి అయితే చాలా అధ్వానంగా ఉంది. మీరు అంతకు ముందు ఉన్న ఎంఎంఆర్ (Mother Mortality Rate) తీసుకోండి, ఐఎంఆర్ (Infant Mortality Rate) తీసుకోండి, 2014 కంటే ముందు ఎంఎంఆర్, ఐఎంఆర్ ఎంత ఉందో చూడండి. అప్పుడు ప్రజల్లో ఒక విశ్వాసం పెరిగింది. వరంగల్ జిల్లానే కాదు, మొత్తం

కూడా అదిలాబాద్ నుండి కొత్తగూడెం, భద్రాచలం వరకు సర్వ్ చేసే ఎంజీఎం పరిస్థితి ఏ విధంగా ఉందో దయచేసి మీరు రివీల్ చేసుకోండి.

అదే విధంగా మా జనగాంలో ఇవాళ హాస్పటల్‌కు పోతే అధ్యక్షా, సీటీ స్కాన్ లేదు. నేను ఇక్కడనే మంత్రి గారికి లెటర్ ఇచ్చాను. ఒక్కసీటీ స్కాన్ కోసం అదిలాబాద్ నుంచి ఒక వ్యక్తి 300 కిమీలు పోయిండు. ఇవాళ చిన్న సర్జరీ చేయడానికి, చిన్న సెక్షన్ చేయడానికి కూడా బయటకు రాస్తున్నారు.

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరం)

మందుల కోసం బయటకు రాస్తున్నారు. దయచేసి మీ ద్వారా నేను తప్పు పట్టడం లేదు. ఇవాళ పేద ప్రజలకు అందాల్సిన వైద్యం ప్రభుత్వం వల్లనే అందుతుంది. వాళ్ళకి ఏదైనా జబ్బు వచ్చినట్లైతే రెండు, మూడు సంవత్సరాలు పడ్డ కష్టమంతా కూడా పోతుంది. కాబట్టి దయచేసి ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వైద్య శాఖ మీద సరైన శ్రద్ధ లేకుండా, మందులకు పైసలు ఇవ్వడం లేదు, ఎక్కువ మంది పని చేయడం లేదు. పాడైన కళాశాలలను కూడా బాగు చేయడం లేదు. మీ ఆర్థిక పరిస్థితి గురించి చాలా మంది చెప్పారు. నిన్న ముఖ్యమంత్రి గారు కూడా మాట్లాడుతూ కూడా ఒక మాట చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- ముగించండి.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- మధ్యలో వారే మాట్లాడారు. ఆర్థిక పరిస్థితి మీకు తెలుసా అధ్యక్షా. ఆర్థిక పరిస్థితి దిగజారిపోతుందని ముఖ్యమంత్రి గారు అంటున్నారు.

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరం)

ఎట్లా అంటున్నారు? చాలా సార్లు కూడా .., ఎందుకంటే మొత్తం గ్రోత్ నెగెటివ్‌గానే ఉంది. గతంలో 10 నుండి 12వేల కోట్లు వచ్చిన దాని కంటే.., 2014 నుండి 2023 వరకు ఖచ్చితంగా ప్రతి సంవత్సరం 10 నుండి 15వేల కోట్ల వరకు గ్రోత్ వచ్చేది. ఈ సారి గ్రోత్ రాకుండా నెగెటివ్‌గా 12వేల కోట్లు ఫిబ్రవరికే వచ్చిందని రిపోర్టు అయింది. కాబట్టి ఇప్పుడే ఇన్ని అప్పులున్నాయి, మేము కూడా చేయకపోతే కష్టం, కాబట్టి ఇవాళ ఇబ్బందవుతుందని చెప్పారు.

గత ప్రభుత్వం 4లక్షల 17వేల కోట్ల అప్పు చేసిందని ఇంతకు ముందు ఇక్కడే నిర్ధారణ అయింది. ఆ 4లక్షల 17వేల కోట్లు కాకుండా మీరు ఈ యొక్క సంవత్సరంలోనే 1లక్ష 66వేల కోట్లు అప్పు అనేది ఇక్కడికి తీసుకొనివచ్చారు. కాబట్టి ఆదాయం లేకుండా నడపడం కష్టం అధ్యక్షా. కాబట్టి ఈ రోజు హైదరాబాద్ సిటీని చూసుకుంటే కూడా సిటీ యొక్క పరిస్థితి కూడా చాలా ఇబ్బందిగా ఉన్నది. అనేకం ఈ రోజు రద్దు చేశారు. ఫార్మా సిటీ రద్దు చేస్తామంటున్నారు. దయచేసి ఫార్మాసిటీని రద్దు చేయకండి. ఎందుకంటే ఈ రోజు ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ వచ్చిన తరువాత మన ఐ.టికి, మన యొక్క ఫార్మా ఇండస్ట్రీకి, మన వ్యాక్సీన్ ఇండస్ట్రీకి చాలా ఇబ్బంది కలగబోతున్నది. కాబట్టి మనం ముందుగానే మేలుకోవాలి. హైదరాబాద్ నగరమంటేనే ఫార్మా, ఐ.టి, వ్యాక్సీన్‌లకు క్యాపిటల్. దాన్ని రక్షించుకోవడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా శ్రీధర్ బాబు గారికి, ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మన హైదరాబాద్‌లో ఇవాళ వాటర్ ట్యాంకర్లు వస్తున్నాయి. రోజుకి వేల వాటర్ ట్యాంకర్లు రోడ్ల మీదకు వస్తున్నాయి. దయచేసి ఎందుకు వస్తున్నాయని ఆలోచించండి. అదే విధంగా, అనేక ప్రాజెక్టులు కూడా.., మొన్ననే ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ సామాజిక న్యాయం మీద కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, పల్లా రాజేశ్వర రెడ్డి ఎందుకు ఇన్ఫర్మేషన్ ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి గారు 2014లో కొడంగల్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, టిడిపి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇక్కడే ఉన్నారు. ఆ రోజు 'సమగ్ర కుటుంబ సర్వే' (ఎస్‌కేఎస్) చేస్తుంటే వారు ఏమన్నారు అధ్యక్షా? వారు ఇన్ఫర్మేషన్ మొత్తం అడుగుతున్నారు. ఆనాడు ముఖ్యమంత్రి ఇష్టమొచ్చిన ఇన్ఫర్మేషన్ అడుగుతున్నారు. మీరు ఇవ్వకూడదు. బ్యాంకు నెంబర్లు, మేకలు, మొత్తం మీద చెట్లు, చేమలు మొత్తం అన్ని అడుగుతున్నారు, ఒక వేళ ఇవి అడిగినట్లైతే మీరు ప్రైవసీ యాక్ట్ మీద కేసు పెట్టండి. (బెల్) ఐదు నిమిషాల్లో అయిపోతుంది అధ్యక్షా. ప్రైవసీ యాక్ట్ మీద కేసు పెట్టండి, వారు చెప్పిందే చెబుతున్నాము. తప్పైతే అడగండి.

మిస్టర్ స్పీకర్:- సబ్జెక్ట్ మీద మాట్లాడండి.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- సబ్జెక్టే కదా సార్. ఆనాడు ఎస్కేపిస్ మీద మాట్లాడుతూ, ప్రైవసీ యాక్ట్ మీద కేసు పెట్టమని అన్నారు. అదే విధంగా, ఇంకా ఉన్నట్లైతే ఆనాడు ఒక మాట చెప్పారు. వీళ్ళందరూ అడుగుతున్నారు. మెడకాయ మీద తలకాయ ఉన్న వాళ్ళు ఈ ఇన్ఫర్మేషన్ అడుగుతారా అని అన్నారు. మేమేమి అబ్జెక్ట్ చేయలేదు అధ్యక్షా. కుల గణన సర్వే చేస్తే మేము ఆహ్వానించాము. మీరు తీర్మానం పెడితే మేము సపోర్టు చేశాము. మీ కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్టు ఆరు నెలల్లో చేస్తామన్నారు, చేయలేకపోయారు. ఏ కుల గణన సర్వే.., నేను హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఇంట్లో ఉంటాను. మా జనగాంలో ఉన్న ఇంటికి వచ్చి అడిగారంటా. నాకు సొంత ఇల్లు ఇక్కడ ఉంది నేను రాలేదు అని నేన్నప్పుడే చెప్పాను. అయినా నా పేరు తీసుకొని ముఖ్యమంత్రి గారు ఏకంగా మిగతావన్నీ బయట పడతాయెమోనని.., నావి బయటపడేది ఏముంది అధ్యక్షా. ఎన్నికల పిటిషన్‌లో మేము చెప్పాము. మిగతావి ఉన్నట్లైతే అధికారం మీ దగ్గరే ఉంది. ఏమున్నది ఏమి లేనిది మీరు తెలుసుకోవచ్చు.

రెండో అంశం, మీరు చేయలేక, ఒక్క పార్టీని కూడా ఒప్పించలేక, ఒక్క సంఘాన్ని, ఒక వ్యక్తిని కూడా ఒప్పించలేక మీ కేబినెట్‌లో మళ్ళీ తీర్మానం చేసి మళ్ళీ ఈ రోజు కులగణన కోసం పోతున్నారు సంతోషం. మీరు చేసే కార్యక్రమంలో మీరందరిని ఒప్పించండి. మా పార్టీనే కాదు, మిగతా పార్టీలన్నీ కూడా మేము ఖచ్చితంగా సపోర్టు చేస్తాం. మీ యొక్క ఎమ్మెల్యేలని ఒప్పించండి, ఎందుకంటే ఇవాళ ఎవరు మాట్లాడినా అరెస్టు చేయడం, అదే విధంగా సస్పెండ్ చేయడం, మీ యొక్క సొంత ఎమ్మెల్సీనే ఇది కరెక్ట్ కాదని చెప్పి అన్నారు. అందుకే మీ ఎమ్మెల్సీ గారు.., ఒక్క పార్టీ కూడా దాన్ని సపోర్టు చేయలేదు. కాబట్టి మీరు కూడా ఒప్పుకొని ఇవాళ పెట్టారు. కాబట్టి, మేము ఒక్కరిమో, ఇద్దరిమో సపోర్టు చేసామని కాకుండా లక్షలాది మంది కులగణన సర్వేలో ఇంక్లూడ్ కాలేదు. మీరు మళ్ళీ చేస్తున్నారు సంతోషం. 56% ఉంటే ఆనాడు మీరు చేసే కార్యక్రమానికి 42%నికి బీసీ యొక్క జనభా తగ్గిందని జనం అంటున్నారు. కాబట్టి దాన్ని మీరు సరిదిద్దుకోండి, మళ్ళీ తీర్మానం రూపంలో రండి, మీతో పాటు ఎక్కడికైనా రమ్మంటే వస్తాము. ఖచ్చితంగా బీసీ కులగణన మంచిగా జరగాలని దాని కోసం మేము చేస్తామని చెప్తున్నాము.

మిస్టర్ స్పీకర్:- కంక్లూడ్ చేయండి. ప్లీజ్

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- చివరిగా, సామాజిక న్యాయం గురించి మాట్లాడుతే, అది ఏ,బి,సి,డి వర్గీకరణ కావచ్చు. మొట్టమొదటి సారి 2014లో ఈ సభ తీర్మానం చేసింది. ఈ సభలో తీసుకుపోయి ప్రధానమంత్రి గారికి ఇచ్చి చేశాము. కానీ మేము చెప్పుకోలేదు. పది సంవత్సరాలు, ఇవాళ మంద కృష్ణ గారు దేనికైతే న్యాయకత్వం వహించారో మేమెప్పుడన్న వ్యతిరేకమున్నామా, ఒక్కరోజు చెప్పండి. కాబట్టి మీరు చేయడం కాదు, మేము ఖచ్చితంగా చేశాము.

చివరిగా మేము ఒక్కటే చెబుతున్నాము, ఇవాళ సామాజిక న్యాయమంటే బ్రహ్మాండంగా 165 అడుగుల ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని కనీసం ఓపెన్ చేయండి. ముఖ్యమంత్రి గారు, మిగతా వాళ్ళు అప్పుడప్పుడు పోయి దండ వేయండి. అది కేసీఆర్ గారు పెట్టినంత మాత్రాన అది అంబేద్కర్ విగ్రహమే, కేసీఆర్ గారి విగ్రహం కాదు. దయచేసి మీరు ఆలోచించండి.

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరం)

చివరిగా అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించే వాళ్ళు సామాజిక న్యాయం గురించి మాట్లాడితే ఎట్లా అధ్యక్షా? అదే విధంగా చివరిగా నేను అడిగేది మహిళలకు మీరు ఏమి చెప్పారు అధ్యక్షా. మహిళలకు రూ.2,500 ఇస్తామన్నారు. మహిళలకు రూ.4,000 పింఛన్ ఇస్తామన్నారు. అదే విధంగా మహిళా సంఘాలను కోటీశ్వరులను చేస్తామన్నారు.

11.50 ఉ. మహిళా సంఘాలను కోటీశ్వరులను చేస్తామన్నారు. కోటిశ్వరులను చేయడం తరువాత ముందు 5లక్షల వరకు .. నేను ఒక్కటే మాటతో కాళోజి గారి మాటలలో చెబుతున్నాను మీకు నమ్మి మీ మీద విశ్వాసంతో మీ హామీల యొక్క లిస్టు చూసి ఈ యొక్క తెలంగాణ ప్రజానీకం ఓటు వేసింది. ఆఓట్లన్నింటిని మీరందరూ తీసుకున్న తరువాత .. ఆనాడు కాళోజీ గారు ఒక్కటే మాటన్నారు. నమ్ముకొని అధికారం ఇస్తే నమ్మకమును పోగొట్టుకుంటిరి.. పదవీ,

అధికారం ఇస్తే పదిలంగా కలగోడు చేస్తిరి, టోపి పెడితిరి, లాలూ పడితిరి.. జై తెలంగాణ!

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి (గౌరవ నీటిపారుదల వరియు ఆయకట్టు అభివృద్ధి, ఆహార వరియు పౌరసరఫరాల శాఖామాత్యులు):- గౌరవ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు నాకు రాజకీయాల్లోకి రాకముందు కూడా చాలా పాత మిత్రుడు. కానీ వారు ఈరోజు వారి ప్రసంగంలో చాలా అవాస్తవాలు, అదేవిధంగా ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడిన విషయాన్ని నేను ఖండిస్తున్నాను. ముందుగా మీరు చివరగా ప్రసంగించిన విషయంలో బీసి కుల గణన విషయంలో, ఎస్సీ కులగణన విషయంలో, ఎన్నో దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ శాసనసభ పాస్ చేసిన తీర్మానం గానీ, ప్రత్యేక తెలంగాణలో శాసనసభ పాస్ చేసిన తీర్మానం గానీ ఎస్సీ క్యాటగిరైజేషన్ ఈ రోజు అమలు చేస్తుంది మా కాంగ్రెస్ ప్రభుత్వమని నేను వినవి చేస్తున్నాను. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా జస్టీస్ షమీమ్ అక్తర్ కమిటీ వేసి ఎస్సీ క్యాటగిరైజేషన్ ఇంప్లిమెంట్ చేస్తున్న విషయం ఈ ఘనత మా ముఖ్యమంత్రిగారికి, మా ప్రభుత్వానికి చెందుతుందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా బీసీ కులగణన అంకెలపై కొన్ని అనుమానాలు వ్యక్తం చేశారు. ఆ క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్‌గా నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను తెలంగాణ చరిత్రలోగానీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోగానీ ఇంత సైంటిఫిక్‌గా, లాజికల్‌గా, రేషనల్‌గా ఏ కుల గణన జరుగలేదని మనవి చేస్తున్నాను. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు 1931లో జరిగిన కులగణన తరువాత, తిరిగి కులగణన చేసి ప్రకటించిన ఘనత మా కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని తెలియజేస్తున్నాను. దాని ఆధారంగా శాసనసభలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కేంద్రప్రభుత్వానికి పంపించేది మా కాంగ్రెస్ ప్రభుత్వమే. లెక్కల విషయం చెప్పాలంటే దీన్ని రిపీటెడ్‌గా గోబెల్స్ ప్రచారంగా..

(మంది బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, ఈ బీసీ కులగణనపై ఒక గోబెల్స్ ప్రచారం చేస్తూ రిపీటెడ్‌గా ఒక అవాస్తవాన్ని ప్రజల మధ్యకు తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు. స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఎక్కుడా కూడా జరుగని విధంగా ఏ రాష్ట్రప్రభుత్వం, ఏ కేంద్ర ప్రభుత్వం చేయని విధంగా మేము లక్షా నాలుగువేల మంది ప్రభుత్వ ఉద్యోగస్తులను 50రోజులపాటు డెడికేటెడ్‌గా ఈ పని మీద పెట్టి చాలా చాలా సిన్సియర్‌గా కమిటెడ్‌గా ఈ ప్రభుత్వం బీసీ కులగణన, బీసీసి సోషియో ఎకనమిక్ సర్వే చేసిన విషయం తెలంగాణ ప్రజానీకానికి తెలియజేస్తున్నాము. మీరు సమగ్ర కుటుంబ సర్వే అని చేసి దాన్ని ఏనాడు శాసనసభలో పెట్టిన ధైర్యం లేకుండే, ఏనాడు కూడా , ఆ అంకెను పబ్లిక్ డొమైన్‌లో పెట్టలేదు. Speaker Sir, with great responsibility I am saying .... నేను ఆరోజు శాసనసభ్యుడిని ఆ తరువాత పార్లమెంటు సభ్యుడిని, ఏనాడు కూడా మీరు మీ అంకెల మీద నమ్మకం లేదో, లేకపోతే ఏమైనా అనుమానాలున్నాయో, లేకపోతే మీరు బీసీలకు వ్యతిరేకమో తెలియదు కానీ మీరు చేసిన సమగ్ర కుటుంబ సర్వే కాబినెట్‌లో గానీ , శాసనసభలో గానీ పెట్టలేదు.

(శ్రీ టి. హరీష్ రావు.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టాము అని అన్నారు.)

ఇది అబద్దం, పెట్టలేదు, పెట్టలేదు. నేను ఎన్నడూ కూడా చూడలేదు. అధ్యక్షా, అదేవిధంగా ఇంకొక తప్పుడు ప్రచారం, సమగ్ర కుటుంబ సర్వే ఉన్నదనే విషయం ఎవరికి తెలియదు. అయినా సరే ఆ డేటా తీసుకున్నా ఆరోజు వారు ఇచ్చిన అంకెలకు, మేము ఇచ్చిన అంకెలకు బీసీల సంఖ్య 6 శాతం పెరిగిందని నేను మరొకసారి మనవి చేస్తున్నాను. మీరు చేసిన తప్పుడు ప్రచారం ఖండిస్తూ ఓసీల సంఖ్య పర్సంటేజ్ ప్రకారం 6శాతం తగ్గిందని తెలియజేస్తున్నాను. లక్షా నాలుగువేల మంది ప్రభుత్వ ఉద్యోగులు చాలా సీరియస్ గా తీసుకొని , భట్టి విక్రమార్క గారి ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ కింద 50 రోజులు డెడికేటెడ్‌గా 160 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి ఈ రకమైన సోషియో ఎకనమిక్ సర్వే భారతదేశంలో మరే ప్రభుత్వం కూడా చేయలేదు. అదేవిధంగా ఇది చాలా దురదృష్టకరం ప్రతిపక్షంలో ఉన్న పెద్ద మనుషులు వారు ఎందుకు చేయలేదో గానీ ... మీరు సోషియో ఎకనమిక్ సర్వేలో ఎందుకు పార్టిసిపేట్ చేయలేదు. మీరు విమర్శించిన కులగణన సర్వేలో మీరెందుకు పాల్గొనలేదు మేము ఎంత ట్రాన్స్‌పరెంట్‌గా ఉన్నామంటే..

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

కులగణన సర్వే అయిపోయిన తరువాత ఎంత జవాబుదారీతనంగా ఉన్నామంటే, ఎంత అకౌంట్‌బుల్‌గా ఉన్నామంటే.. ఇంకేవరైనా మిగిలిపోయామనే భావన ఉంటే మళ్లీ నమోదు చేసుకోండని కూడా టైమ్ ఇవ్వడం జరిగింది. దయచేసి మీరు విమర్శ కోసం విమర్శ చేయకండి. ఈ రెండు విషయాలలో రాహుల్‌గాంధీ గారి నాయకత్వంలో కాంగ్రెస్‌పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది. ఎస్సీ వర్గీకరణ, బీసీ వర్గీకరణ వా కాంగ్రెస్‌పార్టీ హాయాంలో జరిగిందని తెలియజేస్తున్నాను. వల్లా రాజేశ్వర్ రెడ్డి గారు కృష్ణానది జలాలపై మాట్లాడారు.

(సిఎం గారి సమాధానం ఉంది కదా సార్.. అని సభ్యులు వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు)

నా శాఖకు సంబంధించిన విషయం కాబట్టి నేను మాట్లాడుతున్నాను. కృష్ణానదీజలాలపై It is also something very close to my heart i.e. Krishna River... కృష్ణా నదీ జలాల విషయం.

(పులిచింతల, పులిచింతల కట్టారు .. అని సభ్యులు శ్రీ టి హరీష్‌రావు అన్నారు.)

పులి చింతల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు అన్యాయం జరుగలేదని ఆన్‌రికార్డ్ చెబుతున్నాను. మీరు అక్కడకు రండి, మీకు పులిచింతల ప్రాజెక్టు గురించి మీకేం తెలుసు, తెలియకుండ మాట్లాడుతున్నారు. కృష్ణా నదీజలాల విషయంలో It is also something close ... నేను ఒక ఐదు నిమిషాలు క్లారిఫికేషన్ ఇస్తాను, ఆ తరువాత మీరు మాట్లాడండి. కృష్ణా నదీ జలాలపై It is also something close to my heart i.e. Krishna River .. నేను శాసనసభకు 6 సార్లు, పార్లమెంటుకు ఒకసారి ఎన్నికైనది కృష్ణా బేసిన్ నుంచి , కృష్ణా ఆయకట్టు నుంచి. మరి నేను ఆ కృతజ్ఞతతో ఉంటూ ఆన్‌రికార్డ్ చెబుతున్నాను. కృష్ణా నదీ జలాల విషయంలో హరీష్‌రావు గారు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు, కేసిఆర్ గారు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు 811టీఎంసీలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తే వాళ్లు ఆంధ్రప్రదేశ్‌కు 512టీఎంసీలు ఇచ్చేయండి.

12.00 మ. అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌కి 512 ఇచ్చేయండి. మాకు 299 సరిపోతుందని వాళ్లు పదేండ్ల పాటు సంతకం పెట్టారు, సంతకం పెట్టించిండ్రు. మేము వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారు, నేను ఢిల్లీకి పదే, పదే రిప్రజెంట్ చేసి ఆ సబ్జెక్ట్‌ను రీఓపెన్ చేసి, వాళ్లు ఒప్పుకున్న 811 టిఎంసిని రీఓపెన్ చేసి, ఇది తెలంగాణకి అన్యాయం, దీనిని మేము ఒప్పుకోము అని ఆ సబ్జెక్ట్‌ను రీఓపెన్ చేసిన విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను.

అదేవిధంగా కృష్ణా నదీ జలాల్లో అన్యాయం జరుగుతుంటే, వాళ్లు ప్రభుత్వంలో ఉన్నప్పుడు టెలీమెట్రీ ఇన్‌స్ట్రుమెంట్ పెట్టాలంటే వాళ్లు పెట్టించలేకపోయారు. ముఖ్యమంత్రి గారు మరియు నేను కేంద్ర జల వనరుల మంత్రి శ్రీ సి.ఆర్. పాటిల్ గారిని కలసి ఆ టెలీమెట్రీ ఇన్‌స్ట్రుమెంట్ పెట్టడానికి ఎంత ఖర్చు అయినా సరే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వకున్నా సరే తెలంగాణ ప్రభుత్వంతో పెట్టిస్తుందని పని మొదలు పెట్టిన విషయాన్ని కూడా నేను మనవి చేస్తున్నాను. అదేవిధంగా పోతిరెడ్డిపాడు కెపాసిటీ ఎప్పుడు పెరిగిందండీ? వారి హయాంలో పెరిగింది. 44,000 క్యూసెక్కుల నుండి 88,000 క్యూసెక్కులు పెంచిన పాపం వాళ్లదని నేను మనవి చేస్తున్నాను. ముచ్చుమర్రిలో, మల్యాలలో కెపాసిటీ డబుల్ ఎప్పడయిందండీ? వారి హయాంలో జరిగింది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకి పనులు మొదలు పెట్టి వేగవంతంగా ముందుకు పోయామని జగన్‌మోహన్ రెడ్డిగారు ప్రగతిభవన్‌లో విందులు-విలాసాలు, అలాయ్-బలాయ్ చేసుకుంటే ఆ పని మొదలు పెట్టారు వాళ్లు. అధ్యక్షా, this is a matter of serious concern for Telangana and for Krishna Basin farmers.

గత ప్రభుత్వ పదేండ్ల నిర్లక్ష్యం వల్ల కృష్ణా నది నుండి, శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి అక్రమంగా ఆంధ్రప్రదేశ్ నీళ్లు తీసుకుపోవడానికి వీళ్లు సహకరించారని చెప్పడం నిస్సందేహం. అదేవిధంగా వల్లా రాజేశ్వర్ రెడ్డి గారికి తెలియకపోయి ఉండవచ్చు. మేము కెఆర్‌ఎంబితో కొట్లాడి రైట్ కెనాల్‌లో పదివేల క్యూసెక్కుల నుండి ఐదు వేల క్యూసెక్కులకి తగ్గించాము. కృష్ణా నదీ జలాలపై వీళ్లు ఉన్నప్పుడు ఎప్పుడూ రిఫర్ కాలేదు. నేను పదే, పదే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం interfere అయి, KRMB interfere అయి, written order pass చేసి తెలంగాణ రైతంగానికి మేలు చేసేవిధంగా మేము చర్యలు తీసుకున్నాము.

(బిఆర్ఎస్ సభ్యులు శ్రీ వల్లా రాజేశ్వర్ రెడ్డి గారి నుండి అంతరాయం)

పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు నేను మాట్లాడినాకా మీరు మాట్లాడండి. అధ్యక్షా, కృష్ణా నదీ జలాల్లో అన్యాయం జరిగిందంటే వాళ్ల వల్ల. కృష్ణా నదీ జలాల్లో న్యాయం జరగడానికి అన్ని విధాలుగా మా ప్రభుత్వం పోరాటం చేస్తుంది, దానికి మేము కట్టుబడి ఉన్నాం. We are committed and sincere about Krishna river water. నాగార్జున సాగర్ ఆయకట్టు కింద అక్కడక్కడా కొంత crop distress జరిగితే అది మీ పాపాల వల్ల. మీ హయాంలో కృష్ణా నదీ జలాలు అక్రమంగా తరలించడానికి, మరి మీ కోఆపరేషనో, మీ అసమర్థతనో, లేకపోతే మీ చాతగాని తనమో గానీ, మీరు responsible అయి, ఈరోజు కృష్ణా నదీ జలాల విషయం మాట్లాడటం చాలా అన్యాయం. Entire state knows that.. ఈ ప్రభుత్వం కృష్ణా నదీ జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ రైతంగానికి సరియైన వాటా రావడానికి మేము నిరంతరం పోరాటం చేస్తున్నామని నేను మనవి చేస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

(Point of Order Sir, Point of Order Sir..... అంటూ బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి):- అధ్యక్షా, ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన గౌరవనీయులైన గవర్నర్ గారికి ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గౌరవనీయులైన గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని తెలంగాణ శాసనసభ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ గారు ప్రతిపాదించగా, శ్రీ వేముల వీరేశం గారు మద్దతుగా ప్రసంగించారు. బీఆర్ఎస్ పార్టీ నుండి శాసనసభ్యులు శ్రీ జి. జగదీష్ రెడ్డి గారు, బిజెపి సభాపక్ష నాయకుడు శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు, ఎంఐఎం పార్టీ సభాపక్ష నాయకుడు శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ గారు, సిపిఐ పార్టీ నుండి పెద్దలు శ్రీ కూనంనేని సాంబశివ రావు గారు, కాంగ్రెస్ పార్టీ పక్షాన శ్రీ కె. మదన్ మోహన్ రావు గారు, శ్రీ జాటోతు రామచంద్ర నాయక్ గారు, బిఆర్ఎస్ నుండి శ్రీ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో పాల్గొని వారి, వారి అభిప్రాయాలను తెలియజేయడం జరిగింది. ఈ చర్చలో పాల్గొన్న వారందరికీ నా హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యులు సభ నుండి నిష్క్రమించడం జరిగింది)

భారత రాజ్యాంగం మనకు అందించిన స్ఫూర్తి, ఆదర్శాలు, ప్రజాస్వామ్య సాంప్రదాయాలకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ ఈ శాసనసభ సమావేశాలను నిర్వహిస్తున్నది. అధ్యక్షా, ఒకసారి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత గత ప్రభుత్వాల యొక్క వ్యవహారశైలిని ప్రజాస్వామ్యం పట్ల, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారు అందించిన మన భారత రాజ్యాంగాన్ని మనందరం బైబిల్‌గా, ఖురాన్‌గా, భగవద్గీతగా భావిస్తాం. ప్రపంచ దేశాలతో పోటీ పడి ముందుకు నడిపించే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లడానికి భారత రాజ్యాంగం ఉపయోగపడ్డది.

ఈ భారత రాజ్యాంగ స్ఫూర్తితోనే మన వ్యవస్థలన్నీ కూడా ఏర్పడ్డవి. అలాంటి వ్యవస్థలని గౌరవించాల్సిన బాధ్యత ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధులది, ప్రభుత్వాలది. కానీ, గత ప్రభుత్వం. ఈ సందర్భంగా మీద్వారా తెలంగాణ ప్రజలకు నేను గుర్తు చేయదలచుకున్నాను. 2022 బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ గారి ప్రసంగం లేకుండానే బడ్జెట్ సమావేశాలను ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా 2023 బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ గారి ప్రసంగం లేకుండానే సమావేశాలను నిర్వహించాలనే ఆలోచన చేస్తే ఆరోజు కోర్టు కొంత కఠినంగా సూచన చేయడంతోటి విధిలేని పరిస్థితుల్లో గవర్నర్ గారి ప్రసంగాన్ని ఈ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించడానికి గత ప్రభుత్వం అనుమతించింది. ఇది దురదృష్టకరం అధ్యక్షా.

ప్రజాస్వామ్యం, ఈ ప్రభుత్వాలు ఏ ఒక్క వ్యక్తి స్వంత ఆస్తి కాదు. ఇది మన పెద్దలు, మన పూర్వీకులు మనకు వారసత్వ సంపదగా ఇచ్చి ఈ సాంప్రదాయాలను ఇంకా బలపరచి, బలోపేతం చేసి ప్రజాస్వామ్యం వేళ్లూనుకునే విధంగా ముందుకు తీసుకువెళ్లాలని ఎంతో విశ్వాసంతోని ప్రజలు మనకు ఈ అవకాశం ఇచ్చారు. కానీ, ఒక మహిళ, ముఖ్యంగా బలహీనవర్గాలకు సంబంధించిన మహిళ ఈ రాష్ట్ర గవర్నర్‌గా ఉంటే ఆ మహిళను ఎన్నోసార్లు, గవర్నర్ హోదాను, వ్యక్తిగా మహిళను అగౌరవపరచి, కించపరచేవిధంగా మాటలు, నూటిపోటి మాటలతో ఆనాటి గవర్నర్‌గారిని గత ప్రభుత్వం

అవహేళన చేసింది. కానీ, మా ప్రభుత్వం వ్యక్తిగతంగా ఈ వ్యవస్థలని, ఈ వ్యవస్థల యొక్క విలువలని తగ్గించడానికి ప్రయత్నం చేయదలచుకోలేదు.

అందుకే మా ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత రాజ్యాంగబద్ధ సంస్థలైన కేంద్ర ప్రభుత్వం కావచ్చు, లేకపోతే గవర్నర్, అదేవిధంగా న్యాయ వ్యవస్థలు కావచ్చు, ఎన్నికల వ్యవస్థలు కావచ్చు వీటన్నింటితో సత్సంబంధాలను ఏర్పాటు చేసుకొని ఆ వ్యవస్థలని, సంస్థలని గౌరవించుకుంటూనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ముందుకు నడిపించే ప్రయత్నం చేస్తున్నాము. అందులో భాగంగానే నిన్న ప్రజాస్వామ్య స్ఫూర్తిని ఈ దేశ ప్రజలకు గుర్తు చేయడంలో భాగంగానే మన గవర్నర్ గారు వారి ప్రసంగంలో ప్రస్తావించడం జరిగింది.

అదేవిధంగా మిత్రులు సీనియర్ శాసనసభ్యులు మేము ఆరుసార్లు, ఏడుసార్లు ఎన్నికయ్యామని, పదేండ్లు మంత్రులుగా చేశామని, పదేండ్లు తెలంగాణ ఉద్యమం చేశామని గొప్పలు చెప్పుకునే వారు అక్కడ మీడియా సెంటర్‌లో మాట్లాడుతూ, ఇది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లాగానే ఉంది. గాంధీభవన్‌లో తయారు చేసిన ప్రసంగం లాగానే ఉంది. ఇది కాంగ్రెస్ పార్టీ ఆలోచన విధానంలాగా ఉంది. మేము తప్పు పడుతున్నామని వాళ్లు మాట్లాడారు.

12.10 ము. నిజంగా నాకు ఆశ్చర్యం కలిగించింది అధ్యక్షా. పది సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపి, పది సంవత్సరాలు కేంద్రంలో, రాష్ట్రంలో, అదేవిధంగా ఉమ్మడి రాష్ట్రంలో మంత్రులుగా చేసిన నాయకుడి అధ్యక్షతన నడుస్తున్న పార్టీ, ఆయన మంత్రివర్గంలో పనిచేసిన శాసనసభ్యులు ఈరకంగా మాట్లాడడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ఎందుకంటే, అజ్ఞానమే గొప్ప విజ్ఞానమనుకుంటున్నట్టుంది. తెలివితక్కువతనమే తన గొప్పతనముగా అనుకుటున్నట్టుంది.

అధ్యక్షా, ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజల దగ్గరకు ఎన్నికల ముందు మమ్మల్ని సమర్థించమని అడగడానికి వెళ్ళినప్పుడు, ఆయా రాజకీయ పార్టీలు రేపు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తే, ఎలాంటి కార్యాచరణతో ముందుకు వస్తాయో, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత ఆ ప్రభుత్వంలో ఆ పార్టీ తీసుకోబోయే నిర్ణయాలనే ఎలక్షన్ మ్యానిఫెస్టో అంటాం అధ్యక్షా. ఆ ఎన్నికల మ్యానిఫెస్టోని ప్రజలకు వివరించి, ప్రజల యొక్క మన్ననలు పొంది, ప్రజా తీర్పును తమకు అనుకూలంగా, చట్టసభలలో ప్రజాప్రతినిధులను ఎన్నుకునే విధంగా ప్రభావితం చేసి, వాళ్ళచేత ఎన్నికైన పార్టీ మెజారిటీ సభ్యులతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి, మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసుకుని, ఆ మంత్రివర్గం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రాతిపదికన ప్రభుత్వపరమైన పాలనా నిర్ణయాలను తీసుకుని ఆ పాలనా నిర్ణయాలనే మంత్రివర్గంతో ఆమోదం చేయించి, మంత్రివర్గం ఆమోదం పొందిన అంశాలనే గవర్నరు గారు ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు అధ్యక్షా.

ఇది ఇక్కడనే కాదు. కేంద్ర ప్రభుత్వంలో కూడా, లోక్‌సభ రాజ్యసభలను ఉద్దేశించి రాష్ట్రపతి గారు చేసే ప్రసంగం కూడా కేంద్ర మంత్రివర్గ ఆమోదం, ప్రధానమంత్రిగారి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గంలో ఆ ప్రభుత్వం యొక్క విధానాలను ఆమోదించిన తరువాతనే ఆ అంశాలను రాష్ట్రపతి గారు ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు అధ్యక్షా. రాష్ట్రపతి ప్రతినిధిగా గవర్నరు గారు రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన మంత్రివర్గం ఆమోదించిన అంశాలను మాత్రమే గవర్నరు గారు ఈ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

ఇప్పుడు నేను వాళ్ళకు గుర్తుచేయదలచు కుందేందంటే, ఎన్నికల సందర్భంగా మా ఎలక్షన్ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా సహచర మంత్రివర్గ సభ్యులు శ్రీధర్‌బాబు గారి నేతృత్వంలో, తెలంగాణ ప్రజలకు మేము ఇచ్చిన మాట ప్రకారం, ఆ ఎలక్షన్ మ్యానిఫెస్టోనే ఒక ప్రాతిపదికగా, దాన్నే ఒక బైబిల్‌గా, దాన్నే ఒక ఖురాన్‌గా, దాన్నే ఒక భగవద్గీతగా భావించి, చిత్తశుద్ధితోని అందులో ఉన్న అంశాలను మా ప్రభుత్వం 15 నెలలుగా అమలు చేసుకుంటూ, అమలు చేసిన అంశాలనే మంత్రివర్గంలో ఆమోదించి, మంత్రివర్గంలో ఆమోదించిన అంశాలనే గవర్నరుగారి ప్రసంగం ద్వారా ఉభయ సభలనుద్దేశించి 4 కోట్ల తెలంగాణ ప్రజలకు వివరించడం జరిగింది.

ఇప్పుడు నేను తమరి ద్వారా వాళ్ళను అడగదలచు కున్నాను, ఇదొక ప్రాతిపదిక. దీనికొక చట్టబద్ధత ఉంది. మరి మేము, మా పార్టీ ప్రజల దగ్గరకు వెళ్ళి, ప్రజల యొక్క మన్ననలు

పొంది, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, ఏర్పాటు చేసిన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను గవర్నరు ప్రసంగంలో మేము పొందుపరిస్తే, దాన్ని తప్పుబట్టి, అవహేళన చేసి, ఇది కాంగ్రెస్ పార్టీ విధానంలాగానే ఉన్నది, అట్లెట్లుంటది అంటారేంది? అధ్యక్షా. గవర్నరు గారి ప్రసంగం కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఉండదు అధ్యక్షా. ఈ ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం. ఇది ప్రజా ప్రభుత్వం. ప్రజా పాలన అధ్యక్షా.

(ట్రెజరీ బెంచెస్‌చే హర్షధ్వానాలు)

మా విధానము, మా ఆలోచనను, మేము ప్రజలకు చేసిన పనులను మాత్రమే గవర్నరు గారి ప్రసంగంలో పొందుపరుస్తాము. ఈమాత్రం అవగాహన లేనివాళ్ళు పది సంవత్సరాలు మేము మంత్రులుగా పనిచేసినమని చెప్పుకోవడానికి వాళ్ళకు అర్హత ఉందా అని నేనడుగుతున్నాను. పది సంవత్సరాలు వాళ్ళు ప్రభుత్వం నడిపినప్పుడు ఆనాటి గవర్నరు ప్రసంగాలు, ఆనాటి మంత్రివర్గ ఆమోదం లేకుండానే గవర్నరు గారు స్వంతంగా ప్రసంగించిన్రా?

అధ్యక్షా. వాళ్ళకు గవర్నరు వ్యవస్థ మీద నమ్మకం లేకపోవచ్చు, మహిళల పట్ల గౌరవం లేకపోవచ్చు. ఆనాటి గవర్నరు గారిని వారు కించపరిచిన్రు, అవమానపరిచిన్రు, అసహ్యకరమైన భాషలో తిట్టిన్రు. ఇట్లాంటి సాంప్రదాయాలకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం, మా ప్రభుత్వం వ్యతిరేకం అధ్యక్షా. మేము ఇట్లాంటి తప్పులు చెయ్యం. గవర్నరు వ్యవస్థను గౌరవించే బాధ్యత మాది. మనం రాసుకున్న రాజ్యాంగం అధ్యక్షా, ఇది. మనం తెచ్చుకున్న రాజ్యాంగం. అందుకే, గవర్నరు గారిని గౌరవించి, గవర్నరు గారి ప్రసంగాన్ని..., గవర్నరు గారి ప్రసంగంలో ఏమైనా ప్రజలకు ఇంకా మేలు చేయడానికి ఏవైనా మీరు సూచనలు చేయగలుగుతా అని మీరనుకుంటే, వాటికి సూచనలు చేయగలుగుతే, తప్పకుండా ఈ ప్రభుత్వం రేపు ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో ఉప ముఖ్యమంత్రిగారు ఆ అంశాలను కూడా చర్చకు తీసుకొని, వాటిని అందులో పొందుపరచి ముందుకు వెళ్తాం, అధ్యక్షా.

కానీ, ఈరోజు వాళ్ళిట్లా మాట్లాడాల్సిందంతా మాట్లాడతాం, ఎవరు మాట్లాడినా అడ్డుకుంటాం. ఆ తరువాత మేం వెళ్ళిపోతాం..., (ప్రతిపక్ష బీఆర్ఎస్ స్థానాలవైపు చూస్తూ) ఖాళీ ఉన్నది కదా! అధ్యక్షా.

(ట్రెజరీ బెంచెస్ నుండి షేమ్, షేమ్ అని వినిపించింది)

మొన్న పార్లమెంటు ఎలక్షన్లలో ఇదే జరిగింది కదా! అధ్యక్షా, నేనేమి చెప్పినా, సున్నయితది, గుండు సున్నయితది అని చెప్పిన కదా! అధ్యక్షా. ఇట్లనే వ్యవహరిస్తే, రేపు శాసనసభలో కూడా గుండు సున్నయితది.

అదేవిధంగా, ప్రజల సంక్షేమం, ప్రజా శ్రేయస్సు కోసం మేము పరితపిస్తూ, ఉన్నది ఉన్నట్లుగా కళ్ళకు కట్టినట్లుగా చెప్పాలనేదే మా తాపత్రయం అధ్యక్షా. అబద్ధాల ప్రాతిపదికన ప్రజలను మభ్యపెట్టి, ప్రతిపక్షాలను, లేకపోతే వాళ్ళ మీద ఆధిపత్యం చెలాయించి, వాళ్ళ గొంతు నొక్కి ప్రభుత్వాన్ని మేము నడపాలని అనుకుంటలేము, అధ్యక్షా. అందుకే, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే సమున్నతంగా అన్ని రంగాలలో నిలబెట్టాలనే తాపత్రయంలో, మా మంత్రివర్గ సహచరులు, తమరు, ఈ వ్యవస్థలన్నీ కూడా, మా ప్రభుత్వ అధికారులు కూడా సంపూర్ణంగా సహకరించబట్టే చాలా విజయాలు సాధించినం. ఇంకా సాధించాల్సినవి చాలా ఉన్నయి. ఈ అంశాలకు సంబంధించే ఈరోజు మనం చర్చించుకుంటున్నాం.

గవర్నరు గారు లేవనెత్తిన అంశాలతోపాటు, అదేవిధంగా ప్రభుత్వంలో జరిగిన ఈ 15 నెలల పరిపాలన మీద ప్రతిపక్ష సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు కావచ్చు, జగదీష్ రెడ్డిగారు కావచ్చు, మహేశ్వర్ రెడ్డిగారు కావచ్చు, లేకపోతే కూనంనేని సాంబశివరావు గారు కావచ్చు, అక్బరుద్దీన్ ఓవైసీ గారు కావచ్చు, మిత్రులు రామచందర్ నాయక్, ఆది శ్రీనివాస్ గారు, వేముల వీరేశం గారు కావచ్చు.., ప్రస్తావించిన అంశాలనన్నింటినీ దృష్టిలో పెట్టుకుంటాం. ఎందుకంటే, ప్రజల శ్రేయస్సు కోసం, ప్రజలకు మేలు జరగాలన్నదే మా ఆలోచన కాబట్టి, ఎవరు ఏ మాత్రం తెలంగాణ సమాజానికి ఉపయోగపడే సూచనలు చేసినా వాటన్నింటినీ తీసుకోవడానికి మాకెలాంటి అభ్యంతరం లేదు, అధ్యక్షా.

ఈ తెలంగాణ..., ఏళ్ళకేళ్ళకు పోరాడిన తెలంగాణ చరిత్ర, అధ్యక్షా. అణచివేతను, అహంకారాన్ని ధిక్కరించి, ఎదిరించే

ఉద్యమ పునాదులున్న ప్రాంతం, తెలంగాణ ప్రాంతం అధ్యక్షా. పదేళ్ళ విధ్వంసం, నియతృత్వ పోకడల నుంచి తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలు మార్పును కోరుకుని, ఈరోజు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, అధ్యక్షా. అందుకే, ఈరోజు మేమిక్కడున్నాం, అధ్యక్షా. ప్రజలు మార్పు కోరుకున్నారు. ప్రజాస్వామిక విలువలను పెంపొందించాలని ప్రజలు ఆశించిన్రు. అందుకే, ఈరోజు మేము ఇక్కడ నుంచొని ఈ ప్రభుత్వాన్ని ప్రజలకోసం నడిపిస్తున్నాం, అధ్యక్షా.

అందుకే అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో మా ప్రభుత్వం ఏర్పడిన తరువాత, ముఖ్యంగా రైతుల కోసం, మహిళల కోసం, యువత కోసం, విద్యార్థుల కోసం, నిరుద్యోగయువకుల కోసం, వీళ్ళందరి కోసం తెలంగాణ రాష్ట్రం యొక్క అభివృద్ధి, తెలంగాణ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలతోనే పోటీపడే విధంగా ఈరోజు పెట్టుబడులను తేవడమే కాకుండా, ఈరోజు సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పరిపాలనను తీసుకురావాలన్న తాపత్రయం, ఆలోచన, కృషి... ఈ 15 నెలల్లో మేము ఏదైతే చేసినమో, వాటికి సంబంధించిన వివరాలను గవర్నరుగారి ప్రసంగంలో మేము పెట్టినం. దానికి సంబంధించిన కొన్ని విషయాలను కూడా తమరి ద్వారా ఈరోజు తెలంగాణ ప్రజలకు నేను వివరించదలచుకున్నాను.

అధ్యక్షా, ముఖ్యంగా, వ్యవసాయం. తెలంగాణ ప్రజలు 70 శాతంపైగా వ్యవసాయం మీద ఆధారపడ్డ కుటుంబాలు. తెలంగాణ ప్రాంతానికి ఒక గొప్ప చరిత్ర ఉన్నది. పెద్దలు దామోదర రాజనరసింహగారో, లేదంటే భట్టి విక్రమార్కగారో వివిధ సందర్భాలలో చెప్పారు. తెలంగాణ ప్రజలకు భూమితో ఉన్న బంధం, భూమితో ఉన్న అనుబంధం, ఈ భూమే సర్వం, తెలంగాణ సమాజంలో పోరాటాలు, నేలకొరిగిన వీరులు, చిందించిన రక్తం, ఈ భూమి కోసము, భుక్తి కోసము, విముక్తి కోసము పోరాటాలు జరిగినయి. అది ఆనాటి సాయుధ రైతాంగ పోరాటం కావచ్చు, తొలి-మలి తెలంగాణ ఉద్యమాలు కావచ్చు, ఈనాడు ప్రజలు ఆశిస్తున్నది కావచ్చు. భూమే మన ఆత్మగౌరవం, అమ్మ ఎంతో భూమాతా అంతనే. గ్రామంలో మనయొక్కగౌరవం, మన గుర్తింపు మన భూమి. ఆ భూమినే నమ్ముకొని వ్యవసాయంలోనే పుట్టి, వ్యవసాయంలోనే పెరిగి, వ్యవసాయంలోనే చనిపోతున్న మన కుటుంబాలను ఆదుకోవలన్న బాధ్యత మా ప్రభుత్వం మొట్టమొదటగా తీసుకున్నది, అధ్యక్షా.

అందుకే, ఎన్నికల సమయంలో రూ. 2 లక్షల రూపాయల వరకు రైతులను రుణవిముక్తులను చేసి.., మీరు ఎక్కడైనా చూడండి అధ్యక్షా, ఆత్మహత్యల్ని. కార్పొరేట్ కంపెనీలు లక్షల కోట్లు అప్పులు చేసినా వ్యాపారస్థులు ఎవ్వరూ ఆత్మహత్యలు చేసుకోలేదు, ఈ దేశంలో. కానీ, రైతులు 20 వేలో, 50 వేలో, లక్షో, 2 లక్షలో అప్పు చేస్తే, అప్పులవాడు ఇంటి ముందుకు వచ్చి నిలబడితే, ఆ ఆత్మగౌరవాన్ని చంపుకోలేక, అప్పులవాడు ఇంటి ముందు నిలబడితే తలెత్తుకొని అబద్ధాలు చెప్పలేక ఈనాడు నా రైతాంగం ఆత్మహత్యలకు పాల్పడుతున్నది.

12.20 మ. అత్యధికంగా ఆత్మహత్యలు జరగడానికి కారణం రైతులు తెచ్చుకుంటున్న అప్పులు. అందుకే ఏ కార్పొరేట్ కంపెనీ వాడు, దాదాపు 16 లక్షల కోట్ల రూపాయలు కార్పొరేటు కంపెనీలు బ్యాంకులకు ఎగవేత వేసి, నీరవ్ మోడీలు, లలిత్ మోడీలు, విజయ్ మాల్యాలు వేల, లక్షల కోట్లు అప్పులు జేసి, దేశం విడిచి పారిపోయి ఇతర దేశాలలో విలాసవంతమైన జీవితాలు గడుపుతున్నారు తప్ప, ఎవరూ బ్యాంకులకు, అప్పు ఇచ్చిన వాడికి అప్పు ఎగవేసి, ఎవరూ ఆత్మహత్యలు చేసుకోలేదు. కానీ, నా గ్రామీణ ప్రాంతాలలో, తండాలలో, గూడేలలో, మారుమూల పల్లెల్లో ఉన్న రైతాంగం వేల రూపాయలల్లో అప్పులు చేస్తే కూడా అప్పులవాడు ఇంటిముందుకు వస్తే కుటుంబ సభ్యుల ముందు, కట్టుకున్న భార్య ముందు, తమ పిల్లల ముందు అవమానాన్ని భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కాబట్టి, మొట్టమొదట మా ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతులకు ఋణమాఫీ చేయాలి, ఋణ విముక్తులను చేయాలి, ఆత్మగౌరవంతో మా రైతాంగం బ్రతకాలి అన్న ఆలోచనతోటి, రూ. 2 లక్షల వరకు ఋణ మాఫీ చేస్తామని ఏ ఎన్నికల మ్యానిఫెస్టోలో మాట ఇచ్చినామో, మాట ప్రకారం, 25 లక్షల 35 వేల మంది రైతులకు రూ. 20,616 కోట్ల 89 లక్షలు, దాదాపు రూ. 20,617 కోట్లు రైతు ఋణ మాఫీ చేసిన చరిత్ర మా ప్రభుత్వానిది, ఈ మంత్రివర్గానిదని నేనీ సందర్భంగా చెప్పదలచుకున్నాను.

(హర్షధ్వానాలు)

ఈ దేశ చరిత్రలోనే ఏ ప్రభుత్వం కూడా మొదటి సంవత్సరంలో ఉన్న అన్ని రాష్ట్రాలు కావచ్చు, కేంద్ర ప్రభుత్వం కావచ్చు, కేంద్ర ప్రభుత్వం కూడా ఏ ఒక్క రాష్ట్రానికి రూ. 20,617 కోట్లు మొదటి పది నెలల్లో చేసిన చరిత్ర లేదు, ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే ఒక గొప్ప సందర్భం. 25 లక్షల 35 వేల మంది రైతులకు రూ. 20,617 కోట్లు ఋణ మాఫీ చేసి, రైతులను ఋణ విముక్తులను చేసి, ఆత్మగౌరవంతోని తలెత్తుకొని బ్రతికే విధంగా ఈరోజు రైతులకు స్వేచ్ఛనిచ్చిన ప్రభుత్వం మాది. ఈరోజు ఆ రైతులను ఆదుకోవాలనే ఆలోచనతోని ఈ ప్రయత్నం చేశాం. అదే విధంగా గతంలో రైతు బంధు అన్నారు, ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ఖాతాలల్లో పడేది, కానీ, ఈసారి 2023 ఎన్నికల సందర్భంగా ఆనాటి ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డును అమ్మేసి, కోకాపేటలో భూములను అమ్మేసి, ఉన్నయన్నీ ఊడ్చుకొని తీసుకొనిబోయి రైతులకు రైతు బంధు పథకాన్ని అమలు చేయకుండా, ఎన్నికల కోడ్‌ను అడ్డం పెట్టుకొని తప్పించుకుంటే మా ప్రభుత్వం వచ్చిన మొదటి మూడు నెలల్లోనే, తమరికి తెలుసు, రూ.7,625 కోట్లు రైతు భరోసా పథకం క్రింద ఆ ప్రభుత్వం ఎగవేసిన రైతు భరోసా పథకాన్ని మన ప్రభుత్వం ఈరోజు అమలు చేసి, మొదటి మూడు నెలల్లోనే వాళ్ళ ఖాతాలో వేసింది.

(హర్షధ్వానాలు)

ఆదే కాదు, ఆనాటి ప్రభుత్వం రైతుబంధు కింద సంవత్సరానికి రూ.10 వేలు ఇస్తే పదివేల రూపాయలు సరిపోదు, దీనిని రూ.12 వేలకు పెంచాలి అని రైతు భరోసా పథకాన్ని సంవత్సరానికి రూ.12 వేలు చొప్పున పథకాన్ని ప్రారంభించి, ఈరోజు వాళ్ళ ఖాతాలో నగదు వడుతా ఉన్నది. మార్చి 31లోపల మొత్తానికి మొత్తంగా వాళ్ళ ఖాతాలోకి వేయాలనుకున్నాం.

(హర్షధ్వానాలు)

ఇదే కాదు, గ్రామాలలో మీకు తెలుసు దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీన వర్గాలకు సంబంధించిన వాళ్ళకందరికీ భూములు లేవు, వాళ్ళకు భూమి లేకపోవడం వల్ల రైతు భరోసా పథకంలో వాళ్ళకు భరోసా ఇవ్వలేకపోవడం వల్ల ప్రభుత్వం ఆనాటి నా పాదయాత్రలో కావచ్చు, మిత్రులు భట్టి విక్రమార్కగారి పాదయాత్రలో భూమిలేని నిర్వాసితులు, భూమి లేని నిరుపేదలు వచ్చి, అయ్యా మాకు భూమి లేదు, భూమి ఉన్న వారికే ప్రభుత్వ సహాయం అందుతుంది, భూమి లేని మా గురించి ప్రభుత్వం పట్టించుకోవాలి కదా? మీకు బాధ్యత లేదా అని వాళ్ళు అడిగితే ఆలోచన చేసి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద ప్రతి కుటుంబానికి రూ.12 వేలు ఇవ్వడానికి నిర్ణయం తీసుకొని, ఈనాడు ఉపాధి హామీ కూలీ కార్డు ఎవరికైతే ఉందో, ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో రూ.12 వేలు భూమి లేని నిరుపేదలకి ఈరోజు మన ప్రభుత్వంలో పథకాన్ని అమలు చేస్తున్నాం, భూమి లేని నిరుపేదల యొక్క ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి ఈరోజు నా ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

అదే విధంగా, ఒకనాడు మీకు తెలుసు, ఆనాడు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో గిల్లికజ్జాలు పెట్టుకొని Food Corporation of India సేకరించే వడ్లను సేకరించకపోవడం, ఇవ్వాల్సిన బియ్యం ఇవ్వకపోవడం, మిల్లర్లతో కుమ్మక్కై, ఆనాడు సివిల్ సప్లైస్ మినిస్టర్ నుండి ముఖ్యమంత్రి వరకు మిల్లర్ల వత్తిడీకి లొంగి మిల్లర్లతో కుమ్మక్కై ఆనాడు వడ్లు కొనకపోవడం, కేంద్రం కొంటలేదు కాబట్టి మేము కొనం, రాష్ట్ర ప్రభుత్వం వ్యాపార సంస్థ కాదు, మాకు నష్టాలు వచ్చినాయని, వందల కోట్ల రూపాయలు నష్టాలను చూపించి వడ్లు కొనడమే ఆపేసి, చివరికి ఆనాటి ముఖ్యమంత్రిగారు ఏమన్నారు, వరి వేసుకుంటే, ఉరి వేసుకున్నట్లే అన్నాడు. ఎవరైనా ఒక బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి గారు రైతులకు కష్టం వచ్చినప్పుడు ఆదుకోవాలి, అండగా నిలబడాలి ఒకవేళ రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే మీరు చేసుకోవద్దు, మేము అండగా నిలబడుతాం, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతోని కొట్లాడుతాం, మేము వడ్లను కొనుగోలు చేస్తామని చెప్పకుండా, మీరు వరి వేసుకుంటే, ఉరి వేసుకున్నట్లే అని బరితెగించి మాట్లాడితే, మేము ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత సివిల్ సప్లైస్ మినిస్టర్‌గా ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు మీరు వరి పండించండి, ప్రతి చివరి గింజ వరకు కొంటాం, అందులో సన్న వడ్లు పండిస్తే, రూ. 500/- బోనస్ ఇచ్చి కొంటామని చెప్పి రూ. 12 వందల కోట్లకు పైగా, 12 వందల

6 కోట్ల రూపాయలు సన్న వడ్లకు బోనస్ ఇచ్చి, ఈసారి పంట అత్యధికంగా పండించి రైతులు ఈరోజు రాష్ట్ర ప్రభుత్వానికి వడ్లు 1 కోటి 56 లక్షల మెట్రిక్ టన్నులు అమ్మి మనకు పంట పండించారు. ఒక్క సంవత్సరంలో 260 లక్షల మెట్రిక్ టన్నులు సంవత్సరంలో వడ్లని దేశంలోనే అత్యధికంగా ఉత్పత్తి చేసిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం మిగిలింది. ఆనాడు ఎవరు కష్టపడి ఏ రైతు రాత్రింబవళ్లు కష్టపడి పండించిన వడ్లను చూపించి, ఏడ పండినా అది సూర్యాపేటలో పండినా, అది నిజామాబాదులో పండినా, కరీంనగర్‌లో పండినా, మెదక్‌లో పండినా, ఈ కాళేశ్వరం నీళ్ళతోనే ఈ పంట పండిందని ఆనాడు కథలు కథలుగా మనకు చెప్పారు. కానీ, కాళేశ్వరం కట్టడం, కూలడం మూడేండ్లల్లో అయిపోయింది, లక్ష కోట్ల రూపాయలు ఆవిరైపోయినాయి. ఆ తరువాత కాళేశ్వరం కూలిన తరువాత, ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు సివిల్ సప్లైస్ మినిస్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత, రైతులకు మేమొక భరోసా ఇచ్చి, మీరు పండించిన వడ్లను చివరి గింజ వరకు మేము కొంటాం, మీరు సన్న వడ్లు పండిస్తే రూ.500/- బోనస్ ఇస్తామంటే, 260 లక్షల మెట్రిక్ టన్నులు పండించి ఈరోజు రైతులకిచ్చారు. కాళేశ్వరం లేకుండానే ఈ దేశంలో అత్యధికంగా ఒక్క సీజన్‌లో 1 కోటి 56 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను పండించి, ఈ దేశానికే ఆదర్శంగా మన రైతులు నిలబడ్డారు, వాటన్నింటినీ కొనుగోలు చేసి 3 రోజుల్లోనే రైతులకు ఈరోజు మేము నగదు వాళ్ళ ఖాతాల్లోకి బదిలీ చేశాం. ఆనాడు క్వింటాలుకు పది కిలోలు తుట్టి మీద, తాలు మీద, తడి మీద కొల్లగొట్టి, మాఫియా..., క్వింటాలుకు పది కిలోలని అంటే దాదాపుగా రూ.250/-, కోటి మెట్రిక్ టన్నులంటే దాదాపుగా ఎన్ని వేల కోట్ల రూపాయలు ఆనాడు కమీషన్ల కింద మిల్లర్లు, ఆనాటి ప్రభుత్వం, మంత్రులు కలిసి కొల్లగొట్టినో మీరు చూడండి, లెక్క వేయండి. కానీ, మేమొచ్చిన తరువాత ఒక్క కిలో కూడా తుట్టి, తాలు, తౌడు పేరు మీద తీయనీయలేదు.

(హర్షధ్వానాలు)

తోలు తీస్తామని చెప్పినాం. మిల్లర్లు ఎవరైనా తాలు పేరు మీదనో, తడి పేరు మీదనో, తుట్టి పేరు మీదనో ఒక్క కిలో తీస్తే కూడా మీ తోలు తీస్తామని చెప్పి విజిలెన్స్ యండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేసి, నిరంతరం మా మంత్రిగారు పర్యవేక్షణ చేసుకుంటూ రైతుకు ఒక కిలో కూడా తగ్గకుండా, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇచ్చి కొనుగోలు చేసిన చరిత్ర, రైతులను ఆదుకున్న చరిత్ర మాది.

ఇదే కాదు, రైతుల సమస్యలు పరిష్కరించడానికి శాశ్వతమైన ఒక వ్యవస్థ ఉండాలని, గతంలో రైతుల సమస్యలు పట్టించుకున్నవారు లేకపోవడం వల్ల రైతు కమిషన్ ఏర్పాటు చేసి, వ్యవసాయం పట్ల చిత్తశుద్ధి, నమ్మకం ఉన్న కోదండరెడ్డి గారిని మొట్టమొదటిసారి తెలంగాణ రాష్ట్రంలో విధానపరమైన నిర్ణయం తీసుకొని, రైతు కమిషన్ వేసి, దానికి వ్యవసాయం, రైతుల పట్ల సానుభూతి, రైతులను ఆదుకోవాలన్న ఆలోచన ఉన్నవాళ్ళను ఈరోజు కమిషన్ ఛైర్మన్‌గా, మెంబర్స్‌గా వేసి ఈరోజు రైతుల సమస్యలను స్టడీ చేసి ప్రభుత్వం నిరంతరం ఒక ప్రక్రియ క్రింద మేము తీసుకొని ముందుకు వెళుతున్నాం. ఇట్లా రైతులు పండించిన పంట, రైతులకు నీళ్ళు, రైతులకు 24 గంటలు ఉచిత కరెంటు ఇవ్వాలని, చివరి ఆయకట్టు వరకు నీరు ఇవ్వాలని, అన్ని రకాల కార్యక్రమాలను, కార్యాచరణను తీసుకొని, ఇటు గల్లీ నుంచి ఢిల్లీ వరకూ రైతులకు రావలసిన నీళ్ళ మీద కొట్లాడుకుంటూ ఈరోజు ముందుకు వెళుతున్నాం.

ఇంతకు ముందే పెద్దలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గారు సమాధానం చెప్పారు. ఇక్కడ నేను ప్రస్తావించదలచుకున్నాను, నీటి గురించి. ఉమ్మడి రాష్ట్రంలో 811 టిఎంసీల కేటాయింపులు ఉమ్మడి రాష్ట్రానికి ఉంటే, ఘనత వహించిన, అనుభవం కలిగిన, పోరాటాలు చేసినామని గొప్పగా చెప్పుకునే ఆనాటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుగారు, సాగునీటి పారుదల శాఖామంత్రి హరీష్‌రావుగారు, ఢిల్లీకి వెళ్ళి ఉమా భారతిగారి సమక్షంలో వాళ్ళు నిత్యం తిట్టిపోసుకునే చంద్రబాబు నాయుడు ముందర మోకరిల్లి 512 టీయంసీలు ఆంధ్రప్రదేశ్‌లో వాడుకోండి, 299 టీయంసీలు మాకు తెలంగాణకు చాలు అని సంతకం పెట్టి శాశ్వతంగా తెలంగాణ రైతాంగానికి మరణశాసనం రాసింది వాళ్ళు కాదా?

('షేమ్ షేమ్' అంటూ అధికార పార్టీ శాసన సభ్యుల నినాదాలు)

2021లో ప్రతి సంవత్సరం రెన్యూవల్ చేసుకునేందుకు మాకు ఓపిక లేదు, తీరిక లేదు, ఫామ్ హౌజ్‌లో నుంచి మేము రాలేము, పర్మనెంటుగా ఈ ఒప్పందాన్ని వేయము ఒప్పుకుంటామని 2021-22లో శాశ్వత మరణ శాసనం రాసింది చంద్రశేఖర్ రావుగారు, హరీష్‌రావుగారు కాదా అని నేను అడుగుతున్నాను.

12.30 మ. ఈరోజు మేము అధికారంలోకి వచ్చిన తరువాత వీటిని పరిశీలించి, పరివాహక ప్రాంతాన్ని లెక్క గడితే 68 శాతం తెలంగాణకు రావాలి, 32 శాతం ఆంధ్రప్రదేశ్‌కు పోవాలి, మాకు 70 శాతం నీళ్ళని కేటాయించండని గతంలో చేసిన ఒప్పందాలన్నిటినీ తిరగరాయించండని పదే పదే ఢిల్లీకి వెళ్ళి ప్రధాన మంత్రిగారితో మొదలు పెడితే జల శక్తి మినిస్టరు వరకు గతంలో ఉన్న మంత్రిని, ఇప్పుడు అధికారంలో ఉన్న మంత్రిని పదే పదే ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు, నేను, ఉన్నతాధికారులు వెళ్ళి కలుస్తున్నాము.

ఢిల్లీకి వెళ్ళి వారిని కలిసి కృష్ణా పరివాహక ప్రాతంలో 70 శాతం మాది ఉంది, 30 శాతం ఆంధ్రప్రదేశ్ ఉంది, నీళ్ళు మాత్రం 66 శాతం ఆంధ్రప్రదేశ్ తీసుకుంటోంది, 34 శాతం మాకు ఇస్తోంది. చంద్రశేఖర రావు గారు మా రైతాంగం పట్ల మరణ శాసనం రాశారు, దీన్ని తిరగ రాయండి, తిరగ తోడండని కొట్లాడి దాన్ని కె.ఆర్.ఎం.బి నుంచే కాదు సుప్రీంకోర్టు వరకు కొట్లాడింది మేము కాదా అధ్యక్షా!

మేము కష్టపడి, కొట్లాడి నిరంతరం చేస్తుంటే మీ తప్పిదాలు ఎక్కడ బయట పడతాయో అని ముందుకు ముందే ఎగబడి అబద్ధాలు చెప్పి, ఎదురు దాడి చేసి ఎంతకాలం బ్రతుకుతారు అధ్యక్షా? ఈరోజు నేను గుర్తు చేయదలచుకున్నాను. అప్పుడు మీరు కూడా.. 2004వ సంవత్సరంలో డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కడప ఇన్‌చార్జ్ మినిస్టరుగా ఉన్నది కీర్తి శేషులు నాయని నర్సింహారెడ్డి గారు కాదా?

హరీష్‌రావు గారు ఎం.ఎల్.ఏ కాకున్నా రాజశేఖర రెడ్డిగారి మంత్రి వర్గంలో చేరిన మాట వాస్తవం కాదా? రాజశేఖర రెడ్డి గారు ఆశీర్వాదంతో కేంద్రంలో మంత్రి అయింది చంద్రశేఖరరావు గారు కాదా అధ్యక్షా? చంద్రశేఖరరావు గారు కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే నాలుగు వేల క్యూసెక్కులు ఉన్న పోతిరెడ్డిపాడు 44 వేల క్యూసెక్కులకు పెంచిన మాట వాస్తవం కాదా? పోతిరెడ్డి పాడు పొక్క పెద్దది చేస్తే, శాశ్వతంగా తెలంగాణ ఎడారిగా మారుతుంది, దాన్ని అడ్డుకోవాలని ఆనాడు మర్రి శశిధర్ రెడ్డి గారు, పి. జనార్ధన్ రెడ్డి గారు సొంత ప్రభుత్వంలో ఉండికూడా, ఇదే శాసనసభలో నిటారుగా నిలబడి కొట్లాడింది వాస్తవం కాదా? ఆనాడు రాజశేఖర రెడ్డి గారికి హారతులు ఇచ్చింది చంద్రశేఖర రావు గారు, హరీష్ రావు గారు కాదా అని నేను అడుగుతున్నాను.

ఆనాడు మంత్రివర్గంలో ఉన్న మీరు, ఆనాడు కడప జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా ఉన్న నాయిని నర్సింహారెడ్డి గారు, మీరు తెలంగాణ హక్కులను శాశ్వతంగా తాకట్టు పెట్టి, తెలంగాణను ఎడారిగా మార్చి నా పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాను వలసల జిల్లాలుగా, ఫ్లోరైడ్ జిల్లాలుగా మార్చి ఆ రైతులను పాట్టన పెట్టుకున్నది మీరు కాదా? మీ నీతి, మీ జాతి తెలంగాణ సమాజం వంచిపోయిందని మీరు అనుకుంటున్నారా? ఆనాడు మేము ఈ సభలల్లో లేమా? శాసన మండలిలో నేను లేనా? ఇక్కడున్న వారిలో చాలా మంది ఆనాడు శాసన సభ్యులు కాదా? శ్రీధర్ బాబు గారు, ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు ఆనాడు ఈ సభలో లేరా? వెంకట్‌రెడ్డి గారు లేరా? ఎవరిని మభ్య పెట్టాలని ఈరోజు మాట్లాడుతున్నారు అధ్యక్షా?

ఉమ్మడి రాష్ట్రంలోని రాజశేఖర రెడ్డిగారి మంత్రి వర్గంలో, రాజశేఖర రెడ్డి సహకారంతో కేంద్ర మంత్రి వర్గంలో ఉన్న చంద్రశేఖర రావు గారు, హరీష్ రావు గారు ఆనాడు దీన్ని అడ్డుకుని ఉంటే పోతిరెడ్డిపాడు పొక్క పెద్దదయ్యి ఉండేదా? తెలంగాణకు అన్యాయం జరిగి ఉండేదా అని నేను అడుగుతున్నాను అధ్యక్షా. అది పక్కన పెట్టండి అధ్యక్షా. శ్రీమతి సోనియా గాంధీ గారి సమక్షంలో ఆనాడు ఆల్ పార్టీ కమిటీలో అనాడు ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు రిప్రజెంట్ చేశారు, కేంద్ర హోంశాఖ అఖిల పక్ష మీటింగుకు పిలిచినపుడు. ప్రత్యేక తెలంగాణ రావాలి అని వారు వాదనలు వినిపించిన తరువాత జూన్ 2, 2014వ సంవత్సరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో 2011-12 సంవత్సరంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల కోసం, సర్వే

కోసం, నిధుల కోసం, ప్రాజెక్టుల కోసం కిరణ్‌కుమార్ రెడ్డి గారి మీద ఒత్తిడి తీసుకువచ్చి.. ఈరోజు డి.కె. అరుణ గారు బిజెపిలో ఉండొచ్చు గాక, డి.కె. అరుణ గారు, చిన్నారెడ్డి గారు, మల్లు రవి గారు కొట్లాడి ఆనాడు జి.ఓ తీయించి పాలమూరు – రంగారెడ్డికి జూరాల ప్రాజెక్టు నుంచి రోజుకు రెండు టి.ఎం.సిల నీళ్లు తరలించాలని ఆమోదింపచేసింది నిజం కాదా అధ్యక్షా? ఆరోజు తమరు కూడా ఉన్నారు కదా అధ్యక్షా?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జూరాల ప్రాజెక్టు నుంచి నీళ్ళు తీసుకునే విధానం మీద పెద్దలు చిన్నారెడ్డి గారు ఇదే సభలో మాట్లాడితే చిన్నారెడ్డి గారిని ఏ రకంగా దూషించారో దానికి ఈ సభనే సజీవ సాక్షి. చంద్రశేఖర రావు గారు ఇక్కడే నిలబడి చిన్నారెడ్డి గారిని అవమానించిన మాట వాస్తవం కాదా? కాంట్రాక్టర్ల కోసం, కమీషన్ల కోసం, లిఫ్టుల కోసం, పంపుల కోసం, మోటర్ల కోసం కక్కుర్తి పడి కాంట్రాక్టర్లు ఇచ్చిన కమీషన్ల కోసం జూరాల నుంచి తీసుకోవలసిన నీళ్లను శ్రీశైలం బ్యాక్ వాటర్‌కు తరలించడంతో ప్రాజెక్టు వ్యయం రూ. 16 వేల కోట్ల నుంచి 35 వేల కోట్లకు పెరగడమే కాకుండా మూడు కిలోమీటర్లు పారాల్సిన నీళ్ళకోసం 170 కిలోమీటర్ల కాలువలు త్రవ్వించి ఈరోజు 60 వేల కోట్లకు అంచనాలు పెరిగినాయి అధ్యక్షా. రెండు టి.ఎం.సి నీళ్లను ఒక్క టి.ఎం.సికి తగ్గించి శ్రీశైలంకు తరలించడం వల్ల ఈరోజు ప్రాజెక్టులు కట్టినా నీళ్ళు తీసుకోలేని పరిస్థితి మనకు దాపురించిన మాట వాస్తవం కాదా అధ్యక్షా.

తుంగభద్ర కానీ, కృష్ణానదీ జలాలు గానీ కర్ణాటక రాష్ట్రం నుంచి మొట్టమొదట మహబూబ్‌నగర్ జిల్లాలో అలంపూర్, గద్వాల్ ప్రాంతాలకు వస్తాయి జూరాల ప్రాజెక్టు దగ్గర. కర్ణాటక నుంచి వచ్చే ఏ నీళ్లయినా తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటగా జూరాల ప్రాజెక్టు నుంచి మహబూబ్‌నగర్‌కు వస్తే, నీళ్ళు వచ్చినవి వచ్చినట్లే ఒడిసిపట్టుకుని పాలమూరు జిల్లాకు, రంగారెడ్డి జిల్లాకు, నల్గొండ జిల్లాకు, ఖమ్మం జిల్లాకు తరలించుకుంటే ఈనాడు పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, మాల్యాల నుంచి రాయలసీమకు తరలించుకుని పోయే అవకాశమే లేకపోతుండేది.

కర్ణాటక నుంచి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎంటరైన నీళ్ళు ఈరోజు తిరిగి రాయలసీమకు వెనక్కొచ్చి మళ్ళీ శ్రీశైలంకి వచ్చినపుడు ఒకవైపు రాయలసీమ, ఒకవైపు మహబూబ్ నగర్ ఉంటే మొత్తం కల్వకుర్తి లేకపోతే పాలమూరు రంగారెడ్డి అన్ని ప్రాజెక్టులు కలిపితే కూడా రోజుకు రెండు టి.ఎం.సిలు తీసుకునే కెపాసిటీ మన ప్రాజెక్టులల్లో లేదు. ఈరోజు ఎస్.ఎల్.బి.సి.. ఆనాడు రాజశేఖర రెడ్డి గారు ఉన్నప్పుడు ఫ్లోరైడ్ జిల్లా అయిన నల్గొండ జిల్లాకు మూడు లక్షల అరవై వేల ఎకరాలకు గ్రావిటీతో నీళ్ళివ్వాలని ఎస్.ఎల్.బి.సిని ఆనాడు రెండు వేల కోట్లతోని ప్రారంభించి, దాదాపు 20 కిలోమీటర్లకు పైగా టన్నెల్ త్రవ్వితే, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత నాలుగేళ్లలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్టును పదేళ్లయినా పూర్తి చేయకుండా పది కిలోమీటర్లు ప్రక్కన పెట్టి ఈరోజు శాశ్వతంగా నల్గొండ జిల్లాను ఫ్లోరైడ్‌లో ముంచి అక్కడ రైతుల చావులకు కారణం నువ్వు అయ్యావు. ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తే ప్రతి రోజు నాలుగువేల క్యూసెక్కుల నీళ్ళు తీసుకుపోతే, గ్రావిటీల మీద లిఫ్టుల మీద రూపాయి కూడా ఖర్చు పెట్టే అవసరం లేకుండా ప్రాజెక్టు పూర్తి అయి ఉండేది అధ్యక్షా. ఈరోజు ఎస్.ఎల్.బి.సిలో జరిగిన ప్రమాదానికి ఆ ఎనిమిది మంది చావులకు కారణం నువ్వు కాదా? వాటి వివరాలు నేను మళ్ళీ చెపుతాను.

మీరు అధికారంలో పది సంవత్సరాలు ఉన్నా కానీ పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయలేదు. ఈనాడు చంద్రబాబునాయుడు గారయినా, ఆంధ్రప్రదేశ్ అయినా, కేంద్రమయినా ఈ ప్రాజెక్టులను అడ్డుకుంటోంది అంటే.. ఈరోజు కృష్ణానది ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించిన కల్వకుర్తి కావచ్చు, ఉమ్మడి రాష్ట్రంలో అనుమతులిచ్చిన పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల కావచ్చు, ఉమ్మడి రాష్ట్రంలో అనుమతులొచ్చిన మక్తల్, నారాయణపేట్, కొడంగల్ కావచ్చు, భీమా కావచ్చు, నెట్టంపాడు కావచ్చు, కోయిల్ సాగర్ కావచ్చు, శ్రీరాం సాగర్ కావచ్చు, ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్ కావచ్చు కృష్ణా నదిమీద పరివాహక ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు 60 సంవత్సరాలు పైగా ఉమ్మడి రాష్ట్రంలో పూర్తి కాని ప్రాజెక్టులు, పది సంవత్సరాలు చంద్రశేఖర రావు గారు ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు? దక్షిణ తెలంగాణ పట్ల కృష్ణానదీ

జలాలను మా ప్రాంతానికి ఇవ్వకుండా వివక్ష చూపించి శాశ్వతంగా మా రైతాంగం జీవితాల మీద మరణ శాసనం రాసింది చంద్రశేఖర రావు గరు కాదా? అని నేను ఇక్కడ నుంచి అడుగుతున్నాను అధ్యక్షా.

ఈరోజు ప్రతిపక్ష నాయకుడు వచ్చి ఇక్కడ కూర్చుని ఉంటే, నేను అడిగే దానికి ఈరోజు సమాధానం చెప్పాల్సి వస్తుందనే ఈరోజు వారు మొఖం చాటేశారు. అధ్యక్షా, ఇప్పుడే లెక్కలు ఇచ్చారు. చంద్రశేఖర రావు గారు ప్రతిపక్ష నాయకుడు. ప్రతిపక్ష నాయకుడిగా ఇప్పటివరకు వారు శాసనసభకు వచ్చింది రెండేసార్లు అధ్యక్షా. పోయిన డిసెంబరు 2023వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు వారికి ఇచ్చిన జీతం రూ. 57,84,124 రూపాయలు. శాసన సభ్యునిగా, ప్రతిపక్ష నాయకునిగా 2023వ సంవత్సర, డిసెంబరు 1వ తేదీ నుంచి 2025వ సంవత్సరం ఫిబ్రవరి 28వ తారీఖు వరకు దాదాపు ఈ పదిహేను నెలలలో వారు జీతభత్యాలు క్రింద తీసుకున్న ప్రభుత్వ సొమ్ము ఇది. శాసన సభ్యులు కూడా ప్రభుత్వ ఉద్యోగులే అధ్యక్షా. తమరికి తెలుసు కదా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. వారు రూ. 57,84,124 రూపాయలు జీతభత్యాలు తీసుకున్నారు అధ్యక్షా. రెండు సార్లు ఇక్కడకు వచ్చారు, ఇప్పటివరకు ఎక్కడికీ వెళ్ళలేదు. ప్రభుత్వ జీతభత్యాలు తీసుకుని, ప్రజలను గాలికి వదిలేసి, తెలంగాణ రాష్ట్రాన్ని ఖర్మకు వదిలేసిన ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, రేబిస్ వ్యాక్సిన్ రియాక్షన్ వచ్చినట్లుగా వాళ్లు వ్యవహరిస్తుంటే ఏమి చెప్పాలి అధ్యక్షా? ఇక సెక్యూరిటీల గురించి నేను సపరేట్‌గా చెప్తాను. ఇప్పుడు వాటి జోలికి నేను వెళ్లదలచుకోలేదు.

12.40 మ. అధ్యక్షా, ఇక సెక్యూరిటీ విషయం ఆయన భద్రత గురించి, నేను ఇక్కడ చెప్పదలచుకోలేదు, సరే కుటుంబ సభ్యుల వల్ల ఆయనకు ప్రమాదం ఉంది కాబట్టి ఆయన సెక్యూరిటీ పెట్టుకున్నాడు. సరే, అది సహజం, ఆయన వాళ్లకు దూరంగా ఉంటున్నాడు, చుట్టూ పోలీస్ పహారాల మధ్య. అది వారి సమస్య అనుకోండి, నేను దాని జోలికి వెళ్లదలచుకోలేదు.

ఈరోజు SLBC పూర్తి చేసి ఉంటే నల్లగొండ కష్టాలు తీరి ఉండేవి కదా. డిండీ ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే, నల్లగొండ కష్టాలు తీరి ఉండేవి కదా. మా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకి ఈరోజు జూరాల నుండి నీళ్లు తీసుకుని ఉంటే రాయలసీమ ఆ నీళ్లను దొంగిలించే అవకాశం ఉండకపోవును కదా? ఈరోజు కృష్ణానదిలో మొత్తం ప్రాజెక్టుల వివరాలు తియ్యండి అధ్యక్షా. ఎవరి హయాంలో ప్రారంభమయినాయి, ఎవరి హయాంలో పూర్తయినాయి, ఎవరి హయాంలో అన్యాయం చేశారు, పెద్దలు చంద్రశేఖరరావు గారిని రమ్మనండి అధ్యక్షా, తమరు వ్యక్తిగతంగా మాట్లాడండి. వారు ఏ రోజు వస్తారో, వారు ఈ సభలో ఉన్నప్పుడే కృష్ణానది జలాల మీద చర్చ పెడదాము. ఈ చర్చలో ఒకవేళ మా తప్పు ఏదైనా ఉందని నిరూపిస్తే సభా సాక్షిగా, చంద్రశేఖరరావు గారికి, టిఆర్ఎస్ నాయకులకి నేను క్షమాపణ చెప్తా అధ్యక్షా. ఇది నా సవాల్ అధ్యక్షా, చంద్రశేఖరరావు గారికి, సవినయంగా వారికి నేను సవాలు విసురుతున్నా. కృష్ణా పరివాహక ప్రాంతంలో, కృష్ణా నదీ జలాలలో ఈరోజు తెలంగాణాకు శాశ్వతంగా అన్యాయం జరిగింది చంద్రశేఖరరావు గారి హయాంలో లెక్కలతో సహా నిరూపించడానికి నేను, మా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిగారు సిద్ధంగా ఉన్నాం అధ్యక్షా. వాళ్లు సంతకాలు పెట్టొచ్చు, అఫిడవిట్లు వేసి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభించి 2020లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారిని ప్రగతిభవన్‌కి పిలిపించి, పంచభక్ష్య పరమాన్నాలు పెట్టి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ జీ.ఓ. మొత్తం రాయలసీమ ప్రాంతంలో పోతిరెడ్డిపాడు కావచ్చు, మల్యాల కావచ్చు, లేదా ముచ్చుమర్రి కావచ్చు ఇవన్నీ కలిసి శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి per day 10 TMC, ప్రతిరోజూ 10 టిఎంసీలు, అరవై రోజులు మనకు వర్షాలు వచ్చినప్పుడు ఉంటే, అంటే 600 టిఎంసీలు వెనుకనుండి వెనుకనే రాత్రికి రాత్రి తరలించుకుపోవడానికి ఇవ్వాళ ప్రాజెక్టులు పూర్తయినాయి. 2014 నుండి 2023 డిసెంబర్ వరకు చంద్రశేఖరరావు గారు ముఖ్యమంత్రిగా, సాగునీటి మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగింది అధ్యక్షా. నీటిని తరలించుకుపోయే ప్రాజెక్టులను వాళ్లు పెడితే, చంద్రశేఖరరావు గారు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటే, నారాయణపేట నియోజక వర్గంలో ఒక సామాన్యమైన రైతు గవినోళ్ల శ్రీనివాస్‌గారితో చెన్నై లోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో ఒక కేసు వేయించి, ప్రాజెక్టుల మీద స్టే తీసుకువచ్చి, ఈ ప్రాజెక్టులకి పర్యావరణ అనుమతులు లేకుండా ప్రాజెక్టులను నిర్మిస్తున్నారని చెప్పి

మేము స్టే తెచ్చిన తరువాత, మేము గగ్గోలు పెట్టి, లొల్లిపెట్టి, రాళ్లతో కొడతామని పాలమూరు జిల్లా రైతులు తిరగబడిన తరువాత, ఆ పిటిషన్‌లో రాష్ట్ర ప్రభుత్వం పోయి, ఇంప్లీడ్ అయింది. ఇదెక్కడి చోద్యం అధ్యక్షా? తెలంగాణ హక్కుల కోసం, శాశ్వతంగా మనకు అన్యాయం జరిగే నిర్ణయాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంటే ప్రభుత్వం కొట్లాడవలసింది పోయి, ఉద్దండులైన న్యాయ కోవిదులను పెట్టి అడ్డుకోవలసింది పోయి, వదిలేస్తే, ఒక సామాన్యమైన పాలమూరు రైతు NGT లో కేసు వేసి, స్టే తీసుకొస్తే, పర్యావరణ అనుమతులు లేవని, అప్పుడు వీళ్లు విధి లేని పరిస్థితుల్లో ఇంప్లీడ్ అయినారు అధ్యక్షా.

నేనొక మాట గుర్తు చేయదలచుకున్నా అధ్యక్షా. చాలా మాట్లాడిన్రు. వారు ఉండుంటే బాగుండేది. రోజాగారింటికి వెళ్లి, రొయ్యల పులుసు తిన్నది ఎవరు అధ్యక్షా? నేనా, ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారా అధ్యక్షా? రోజాగారు ఒక్కసారి రొయ్యల పులుసు పెడితేనే తిని, రాయలసీమను రతనాల సీమ చేస్తానని చెప్పి వచ్చిన మహానుభావుడు ఆయన. నిన్ను పుట్టినప్పటి నుండి 71 సంవత్సరముల వరకు పెంచి, పోషించి నీకు బుక్కెడు బువ్వ పెట్టి, గుండెల్లో పెట్టుకుని ఆదరించి, భుజాల మీద మోసిన తెలంగాణ రాష్ట్రాన్ని, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసి, 2009లో కరీంనగర్ జిల్లా నుండి వలస వచ్చి, పాలమూరు జిల్లాకు బతకడానికి వచ్చి ఒక్క ఓటు వెయ్యండి మహాప్రభో అంటే, నిన్ను ఎం.పి.గా గెలిపించి, మా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటే, నిన్ను పల్లకీలో మోసి పార్లమెంట్‌కి పంపిస్తే, మా గుండెల మీద తంతవా? ఇది నీ నీతి, నీ జాతి. నువ్వు ఇక్కడికొచ్చి మమ్మల్ని తప్పుపడతవా? ఒక్కసారి రొయ్యల పులుసు తిన్నందుకే అంత విశ్వాసం చూపిస్తావు, ఒక్కసారి రోజమ్మ పెట్టిన రొయ్యల పులుసుకి. నిన్ను మోసినందుకు, 2009లో నిన్ను పల్లకీలో మోసి, పార్లమెంటుకి పంపించినందుకు, మా పాలమూరు జిల్లాకు ఏం చేసినవ్? పార్లమెంట్‌కి నిన్ను సభ్యుడిగా మేము ఎన్నుకుని నీకు రాజకీయ భిక్ష పెడితే మా పాలమూరు ఎండబెడతావ్, మా కల్వకుర్తి ఎడారిగా మారతది, మా బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, మా నారాయణపేట, కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్లు ఎక్కడికక్కడ పడావ్ పెడతావు. ఇదా నీ నీతి, నీ జాతి అని వారిని నేను అడగదలచుకున్నాను. జూరాల నుండి నీళ్లు తీసుకుని ఉంటే, శ్రీశైలం వెనుక జలాలను మనం తీసుకోవాలన్నా కేవలం కాంట్రాక్టర్ల కమీషన్లకి కక్కుర్తిపడి, అమ్ముడుపోకపోయి ఉంటే ఇవ్వాళ బాజాప్తా రోజుకి ఐదారు టిఎంసీల నీళ్లు మనం తరలించుకుంటే, రాయలసీమ, ఆంధ్రప్రదేశ్‌లో ఎవరున్నా గిలగిలలాడి మన ముందు మోకరిల్లేవారు. ఇవ్వాళ ఆయనొచ్చి నిస్సిగ్గుగా శ్రీశైలం లెఫ్ట్‌బ్యాంకు నుండి నీళ్లుపోతున్నాయి, ఆంధ్రావాళ్లు తీసుకెళుతున్నారని అంటున్నారు. సిఆర్‌పిఎఫ్ బలగాలు ఏ రోజొచ్చినయి అధ్యక్షా? మీరున్నప్పుడు రాలేదా? మీరున్నప్పుడు ఆంధ్రప్రదేశ్ పోలీసులొచ్చి, తెలంగాణ పోలీసులని, అక్కడున్న సిబ్బందిని తన్ని పోలేదా? నీకసలు పౌరుషముందా? నీలో చీము, రక్తముందా? ఆంధ్రప్రదేశ్ నుండి పోలీస్ సిబ్బందొచ్చి, తెలంగాణ పోలీస్ సిబ్బందిని తంతే, కొంచెం కూడా సిగ్గు లేకుండా , ఫామ్‌హౌస్‌లో పండుకున్న మీరు, మీరు ముఖ్యమంత్రి అయినప్పుడు, మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు సిఆర్‌పిఎఫ్ బలగాలు తిష్ట వేస్తే, నాగార్జున సాగర్ ప్రాజెక్టు మీద, మన్ను తిన్న పాములాగా ఉన్న మీరు, ఈరోజు మమ్మల్ని తప్పుపట్టి, మీరు చేసిన పాపాలన్నిటినీ మా మీద నెట్టేసి, నోరుంది కదాని వాగి, మమ్మల్ని తప్పు పట్టాలనుకుంటున్నావా? ఇదేనా మీ పదేండ్ల అనుభవం? ఈ అనుభవంతోనేనా ప్రజలందరినీ మోసం చేసినట్లు సభను కూడా తప్పుదోవ పట్టించాలనే ఆలోచన చేసింది? అందుకే ఈ ప్రాజెక్టులన్నిటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మేము ముందుకు వెళుతున్నాము. మీరు అప్పులు, తప్పులు చేసి ఇక్కడ కొంప ముంచిపోతే కూడా, దాన్ని చక్కదిద్దుకుంటూ ఒకటొకటిగా వాటిని పరిష్కరించుకుంటూ ప్రాజెక్టులని ఎట్లయినా పూర్తి చేయాలని నిన్న, మొన్న సీతారామ సాగర్‌ను మా తుమ్మల నాగేశ్వరరావు గారు, మా ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు ఆ జిల్లా మంత్రులందరూ కష్టపడి అక్కడి ప్రాజెక్టులను ఒక కొలిక్కి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌ని వేమెచ్చిన తరువాత పనులు మొదలుపెట్టాము, పదేళ్లు మీరు పడావు పెడితే, మేము

ప్రారంభించాము. అనుకోకుండా ఒక ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగి, కార్మికులు చచ్చిపోతే, సానుభూతి చూపి, ఆ కుటుంబాలను పరామర్శించాలి. కాని పైశాచిక ఆనందం ఏంది అధ్యక్షా? ఎవరు చచ్చిపోయినా, తండ్రి, కొడుకు, మామ కలిసి డ్యాన్సులు చేస్తున్నారు అధ్యక్షా. పంట ఎండిపోతే ఖతం, వాళ్ల పైశాచిక ఆనందానికి పరాకాష్ట అయిపోయింది. ఎక్కడ, ఏ ప్రమాదం జరిగి, తెలంగాణ ప్రజలకు నష్టం జరిగినా, తెలంగాణ రైతుల పంటలు ఎండిపోయినా, తెలంగాణలో కార్మికులు చచ్చిపోయినా, తెలంగాణలో విద్యార్థులు చచ్చిపోయినా, తెలంగాణ పాఠశాలల్లో ఏ చిన్న సంఘటన జరిగినా వాళ్ల కళ్లలో మెరుపు చూడు అధ్యక్షా. దాచుకున్నా దాగడం లేదు వాళ్ల ఆనందం. అసలు మనుషులు చనిపోతే, పైశాచిక ఆనందం ముఖంలోనే ఇంత కొట్టొచ్చినట్లు కనిపించేటోళ్లను ఎప్పుడైనా మీరు చూశారా అధ్యక్షా? ఆఫ్రికా అడవుల్లో మనుషులను పీక్కుతినేటోళ్లని మనం విన్నాం. ఉగాండాలో, ఈది అమీన్ అని అధ్యక్షుడుండేవాడు. ఆయన మనుషుల్ని కోసి, ఫ్రిజ్‌లో పెట్టుకుని కొంచెం, కొంచెం తీసి ఫ్రై చేసి, తినేటోడని సినిమాల్లో చూస్తే, నాకు ఆశ్చర్యమనిపించింది, మనుషులు ఇట్ల కూడా ఉంటారాని. ఇప్పుడు నిజం చేస్తున్నారు అధ్యక్షా, ఇక్కడ వీళ్లు. ఈది అమీన్‌తో పోటీపడుతున్నారు వీళ్లు పైశాచిక ఆనందంలో. ఇది మంచిది కాదు అధ్యక్షా తెలంగాణాకు.

25 ఏళ్లు అయింది మీరు పార్టీ పెట్టి. ప్రజలు ప్రతి సారీ మిమ్మల్ని ఆదరించిన్రు, అవకాశమిచ్చిన్రు. ఆనాడు రాజశేఖర్‌రెడ్డిగారు, చంద్రబాబునాయుడు గారు కేంద్ర ప్రభుత్వాలు కూడా మిమ్మల్ని ఓడించాలని చూసినప్పుడు కూడా ప్రజలు మిమ్మల్ని గెలిపించారు. మరి ఈనాడు గుండుసున్నా ఇస్తే, కనీసం జ్ఞానోదయం కలగాలి కదా? 8 సీట్లలో డిపాజిట్లు పోవడం అనేది సామాన్యమైన విషయమా అధ్యక్షా? ఎందుకు ఆత్మపరిశీలన చేసుకోరు? ప్రజల్ని ఎందుకు తిడుతున్నారు? మీరు చేసిన తప్పులకు, మీరు చేసిన అప్పులకు ప్రజలు శిక్ష విధించిన్రు. దాన్ని వదిలేసి, ప్రజలే తప్పు చేసినట్లు, ప్రజలే క్షమాపణ చెప్పాలన్నట్లు, ప్రజల్నే ఉరి తీయాలన్నట్లు, ప్రజల్నే శిక్షించాలన్నట్లు వాళ్ల మాటలు చూడండి అధ్యక్షా. వాళ్లు ప్రజల్ని మోసం చేసింది మాట్లాడ్డం లేదు అధ్యక్షా. ప్రజల్ని నువ్వు తిట్టేది ఏంది? ప్రజలు విజ్ఞులు. ఎప్పుడు ఎవరికి, ఏ రకంగా చెప్పాలో, ఇండికేట్ చెయ్యాలో చేస్తారు. భూకంపం కూడా ఒకటే సారి రాదు అధ్యక్షా. ఫస్ట్ కొంచెం కదిలి, కొంచెం ఆగి, తరువాత భూకంపం వస్తుంది. తుఫాను ముందట కూడా కొంత ప్రశాంతత కనిపిస్తుంది. తెలంగాణ సమాజం కూడా తుఫాను ముందట ప్రశాంతత లాగా 2022 నుండి 2023 నుండి వరుసగా చూపిస్తూనే ఉన్నారు వాళ్ల గంభీరత్వాన్ని. ఇప్పటికైనా జరిగిన పరిణామాలని అంచనా వేసుకుని, బాధ్యత కలిగిన ఒక ప్రతిపక్షంగా ఇక్కడుండి, మంచిని మంచి, చెడుని చెడు అని మీ అనుభవాన్ని ఉపయోగించి, విశ్లేషించి, విడమరిచి మాట్లాడితే ప్రజలు ఆమోదించేటోళ్లు అధ్యక్షా.

మాటకు ముందు స్టేచర్ అంటారు అధ్యక్షా. మీ స్టేచర్ పట్ల ఉన్న మీ ఆలోచన, మీ పట్టింపు, ఈ స్టేట్ ఫ్యూచర్ పట్ల లేదా అధ్యక్షా? నేను అడుగుతున్నా. ఈ స్టేట్ ఫ్యూచర్ వద్దా? మీ స్టేచర్ గురించే మీ తాపత్రయమా? ఒకనాడు మీరు అధికారంలో ఉన్నారు. అధికార పార్టీ అనే స్టేచర్ ఉండేది మీకు. 2023, డిసెంబర్ 3వ తారీఖు నాడు అధికారం నుండి ప్రధాన ప్రతిపక్ష పార్టీ స్టేచర్ ఇచ్చారు ప్రజలు మీకు. 2024 మేలో పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. గుండు సున్నా ఇచ్చారు. మీ పార్టీని మార్చురీకి పంపించారు. నేనేం తప్పు మాట్లాడా అధ్యక్షా, ఏమన్నా నేను? ఆనాడు మీరు అధికారంలో ఉన్నారు, స్టేచర్ ఉండే, తరువాత ప్రతిపక్షంకి స్టేచర్ పడిపోయింది. తరువాత గుండుసున్నా వచ్చి, పార్టీ మార్చురీకి పోయింది అన్నాను. అందులో తప్పేం ఉంది అధ్యక్షా?

12.50 మ. బీఆర్ఎస్ పార్టీ ఈరోజు మార్చురీలో ఉందని చెప్పాను. దానిని ఒక వ్యక్తిని అన్నట్లుగానో, పెద్దాయన చంద్రశేఖర్ రావు గారిని నేను అన్నట్లుగా హరీష్‌రావుగారు, కేటీఆర్‌గారు చిత్రీకరిస్తున్నారు. అంత కుత్సిత స్వభావం నాకు లేదు. చంద్రశేఖర్ రావు గారి దగ్గర ఉన్న కుర్చీని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు గుంజుకొని నన్ను తెచ్చి ఇక్కడ కూర్చోబెట్టారు. ఇంకేముంది అధ్యక్షా, చంద్రశేఖర్ రావుగారి దగ్గర నేను తీసుకోవడానికి? వారి దగ్గర ఉన్నది ప్రతిపక్ష హోదా. ఆ ప్రధాన ప్రతిపక్ష హోదా ఎవరికి

కావాలి? కావాలంటే హరీష్ రావు గారికి లేదా కేటీఆర్‌కి కావాలి. అయితేగియితే, ఏదన్నా కోరుకుంటే జరగరానిది జరిగితే వాళ్లిద్దరూ ఆ కుర్చీ కోసం పోటీ పడతారు గానీ, నేను ఇక్కడ నుండి అక్కడికి పోను కదా, అధ్యక్షా. నేను ఎందుకు కోరుకుంటాను? ఇది సింపుల్ లాజిక్ కదా అధ్యక్షా. అలాంటి తప్పుడు మాటలన్నింటిని నాకెందుకు ఆపాదిస్తున్నారు? నేను ఆ విధంగా కోరుకోవడం లేదు. వంద సంవత్సరాలు ఆయురారోగ్యాలతో చంద్రశేఖర్ రావు గారు ప్రతిపక్షంలో అట్లనే ఉండాలని, నేను ఇట్లనే ఇక్కడే ఉండాలని, వారు సూచనలు చేస్తూనే ఉండాలని, నేను మంచి పరిపాలన అందిస్తూనే ఉండాలని, మా ఆర్థిక మంత్రిగారు మాకు నిధులు అందిస్తూనే ఉండాలనేది మా ఆలోచన. ఇది మా భవిష్యత్ కార్యాచరణ. నేను ఎందుకు కోరుకుంటాను? నాకెందుకు? వాళ్లు సరిపోరు అన్నట్లు మళ్లీ నేను కావాల్నా? ఎవరు అందులోకి రావాలని అనుకుంటారు. వాళ్ల ఇంట్లోనే నల్గురు నల్గురు పోటీలు పడుతున్నారు. మా మిత్రులు మహేశ్వర్ రెడ్డిగారు కూడా ఉన్నారు. మంచి మనసు ఉంటే మాతోపాటు ఇక్కడే కూర్చునేవారు. ఈరోజు కాకపోతే రేపైనా వారు నాకు మంచి మిత్రులే. నేనేం కాదనడం లేదు.

పది సంవత్సరాల వారి పరిపాలనలో తెలంగాణ రైతాంగానికి జరిగిన సంక్షేమం గురించి గానీ, అభివృద్ధి గురించి గానీ, చేసిన రుణమాఫీ గురించి గానీ, కొనుగోలు చేసిన వడ్లు, కందులు, పత్తి, మిర్చి, పసుపు, సోయాబీన్ వంటి పండించిన పంటల గురించి లేదా కొనుగోలు చేసిన పంటల గురించి, విధానపరమైన నిర్ణయాలు అగ్రికల్చర్ పాలసీ గురించి, ఎనర్జీ పాలసీ గురించి, రైతుల గురించి, ఇంకేదన్నా పాలసీ గురించైనా చర్చకు ఎప్పుడైనా సరే చంద్రశేఖర్ రావుగారు తేదీ చెబితే మేము మా సంబంధిత శాఖ మంత్రులను, తమరిని కూడా రిక్వెస్ట్ చేస్తూ, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ఒకవేళ ఏదన్నా సూచన చేస్తే Specific discussion on the subject.. మాకేం అభ్యంతరం లేదు. రైతులకు సంబంధించిన దాని మీద వారు ఎప్పుడు అడిగినా, మనం చర్చ చేపట్టాలని తమరిని కూడా రిక్వెస్ట్ చేస్తున్నాను.

అదే విధంగా మహిళల విషయానికి వస్తే, ఆడబిడ్డలు రేవంత్ అన్నా అని ఆశీర్వదించి, పెద్దోళ్లు మా పిల్లగాడు, మా బిడ్డ అని, ఇంట్లో పిల్లగాడు అని అనుకోవడం వల్లనే నేను ఈరోజు ఇక్కడికి వచ్చాను. ఆడబిడ్డల ఆశీర్వాదం లేకుండా నేను, మా ప్రభుత్వం ఇక్కడ లేదు. కాంగ్రెస్ పార్టీ గురించి మీకు తెలుసు. ఈ దేశంలో ఉక్కు మహిళ అయిన శ్రీమతి ఇందిరాగాంధీని ప్రధాన మంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీనే. ఈ దేశానికి రాష్ట్రపతిగా ప్రతిభాపాటిల్‌ను, బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మీరా కుమార్‌ని లోక్‌సభ మహిళా స్పీకర్‌గా కాంగ్రెస్ పార్టీ చేసింది. శ్రీమతి సోనియా గాంధీగారు యూపిఏ ఛైర్‌పర్సన్‌గా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. వారు సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా పని చేశారు. మహిళా నాయకత్వాన్ని ఆమోదిస్తూనే మహిళల సాధికారత కోసం మేము నిరంతరం ప్రయాణం చేస్తూనే ఉన్నాము.

మహిళల గురించి ఈరోజు కూడా మేము వాళ్లలాగా తక్కువగా అంచనా వేయలేదు. మొదటి ఐదు సంవత్సరాల్లో మంత్రివర్గంలో మంత్రి పదవి ఇవ్వలేకపోయిన విషయంలోనే మహిళల పట్ల వారికి ఉన్న గౌరవమే ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఆలస్యం చేయవద్దన్న ఆలోచనతో 7వ తేదీన మేము బాధ్యత తీసుకుంటే 9వ తేదీన ఇదే శాసన సభ ప్రాంగణంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో రాష్ట్ర నలుమూలల ఎక్కడికైనా మహిళలు పండగపూట అమ్మగారింటికి వెళ్లాలన్నా, ఇతర పండుగలకు అమ్మోరిని దర్శించుకోవాలన్నా ఇంటాయనో, కన్న కొడుకు ఛార్జీలు ఇస్తేనే వెళ్లినట్లు లేకపోతే దుఃఖాన్ని దిగమింగుకొని ఇంటిపట్టునే ఉన్న ఆడబిడ్డలకు స్వేచ్ఛను కల్పించాలన్న ఆలోచనతో ఉద్యోగాలకి, చదువుకోవడానికి వెళ్లే ఆడపిల్లలకు ఇబ్బంది జరగవద్దని మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రం మొత్తంలో ఆర్టీసీ ద్వారా నలుమూలలా ఉచిత బస్సు ప్రయాణాన్ని డిసెంబర్ 9, 2023న తమరి అనుమతితో ప్రారంభించుకోవడం జరిగింది. ఈ పథకం క్రింద దాదాపు 150 కోట్ల మహిళలు ఈ 15 నెలల్లో ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణం చేయడం వల్ల మా ఆర్థిక శాఖ దాదాపు రూ. 5500 కోట్లను ఆర్టీసీకి చెల్లించింది. రవాణా శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ గారు ఇక్కడే ఉన్నారు ఈ దేశంలోనే మహిళలకు రాష్ట్ర నలుమూలల

ఎక్కడ నుండి ఎక్కడికైనా అమ్మగారింటికైనా, అమ్మోరిని దర్శించుకోవాలన్నా ఎక్కడ చేయి చూపించినా బస్సు ఆపి బస్సులో ఆడబిడ్డను ఎక్కించుకొని వారు ఎక్కడ దిగాలో అక్కడ దించి మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రంలో మనము చేసాము. ఆడబిడ్డలకు ఉచితంగా ఆర్టీసీలో ప్రయాణం అందించడం ఒక గొప్ప అనుభూతినిస్తుంది. మహాలక్ష్మి పథకం ద్వారా రూ. 500లకు గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతోంది. ఆనాడు కట్టెల పొయ్యితో ఊదీ, ఊదీ పొగ కళ్లల్లోకి, ఊపిరితిత్తులల్లోకి వెళ్లి మహిళలు క్యాన్సర్ వచ్చి చనిపోతుంటే శ్రీమతి సోనియాగాంధీగారు మహిళలకు కట్టెల పొయ్యి నుండి విముక్తి కలిగించాలని దీపం పథకం ద్వారా గ్యాస్ పొయ్యి, సిలిండర్ అన్నింటిని ఆరోజు రూ. 400లకు సిలిండర్ అందిస్తే ధరలు పెరిగి రూ. 1200 అయ్యింది. మహిళలకు మళ్లీ కట్టెల పొయ్యి పరిస్థితి వస్తే వారికి మరలా విముక్తి కలిగించాలని రూ. 500 లకు సిలిండర్ ఇవ్వాలని ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మనది, ఆ శాఖను నిర్వహిస్తున్న గౌరవ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆర్థిక శాఖ నిర్వహిస్తున్న భట్టి విక్రమార్కగార్లని నేను చెప్పదలుచుకున్నాను.

ఇదే కాకుండా ఈరోజు పేదలకు వ్యవసాయానికి ఉచిత కరెంట్ విషయానికి వస్తే, పట్టణాలలో, గ్రామాలలోని పేదలకు ఉచిత కరెంట్ ప్రయోజనం మాకు అందడం లేదు, మీరు చూడాలని అంటే ప్రతి పేదవాడి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంట్ ఇవ్వాలని ఈరోజు దాదాపు 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్‌ను ఇవ్వడం ద్వారా ప్రతి పేదవాడి ఇంటిలో వెలుగులు అందిస్తూ, దాదాపు రూ. 17,075 కోట్లను గృహజ్యోతి పథకం ద్వారా కరెంట్‌ను పేదలకు అందుబాటులోకి తీసుకొచ్చి ఆడబిడ్డ కళ్లలో వెలుగులను చూస్తున్నాము. ఇది మా ప్రభుత్వం సాధించిన విజయం. అదే విధంగా 43 లక్షల సిలిండర్లను ఉపయోగించుకుంటున్నారు.

అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల విద్య గురించి మాట్లాడారు. వారు ఉన్నప్పుడు మాట్లాడుతాను. ఇంకో మాట చెప్పదలుచుకున్నాను. గ్రామీణ ప్రాంతాలలో, గూడెంలలో, మారుమూల ప్రాంతాలలో పల్లెల్లో డే స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ కలిపి దాదాపు 29 వేలకు పైగా ఉన్నాయి. దాదాపు 5 వేలకు పైగా సింగిల్ టీచర్స్ ఉన్న తండాలలో, గూడెంలలో ఉన్న పాఠశాలలను వారు మూసివేశారు. ఆ స్కూల్స్ మూసివేస్తే వాటిని ఎవరో కాంట్రాక్టర్లు పనులు చేయడం వల్ల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల మహిళా సంఘాలకు ఆడబిడ్డలకు అమ్మ ఆదర్శ పాఠశాలల పేరు మీద ఆ స్కూల్స్ రిపేర్లు, రెనోవేషన్లు, మెయింటనెన్స్‌ను ఆడబిడ్డలకు ఇచ్చి, స్కూల్స్‌లో ఊడ్చేందుకు అటెండర్లు లేకపోతే ఆ డబ్బులను కూడా ఆడబిడ్డలకే ఇచ్చి పాఠశాలల నిర్వహణను వారికి ఇవ్వడం జరిగింది. ఇదే కాకుండా రెసిడెన్షియల్ స్కూల్స్‌లోని 65 లక్షల మందికి ప్రభుత్వం ఇచ్చే రెండు జతల బట్టలు గతంలో కంపెనీలకు అమ్ముకొని కుట్టుకూలీలలో కూడా కమీషన్లను గత ప్రభుత్వం తీసుకుంటే, గతంలో ఒక డ్రస్ కుట్టడానికి రూ.25 కుట్టుకూలీ ఉండగా, దాన్ని రూ.75లకు పెంచి మొత్తం కాంట్రాక్ట్‌ను స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇచ్చి 1 కోటి 30 లక్షల డ్రస్సులను కుట్టే పనిని ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వారికి బదిలి చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అధ్యక్షా. కోటి మంది ఆడబిడ్డలను కోటిశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఈనాడు 65 లక్షల మంది మహిళా సంఘాలలోని సభ్యులకు పావలా వడ్డీ లేదా జీరో శాతం వడ్డీ ఇవ్వడానికి దీనికి సంబంధించిన లెక్కలు మరొక్కసారి మా భట్టిగారు చెబుతారు. దీని కోసం మా పొన్నం ప్రభాకర్ గారు ఆర్థిక మంత్రిగారితో మాట్లాడి ప్రైవేటు వారి నుండి బస్సులను రెంటుకు తీసుకోకుండా, వెయ్యి ఆర్టీసీ బస్సులను ఆడబిడ్డలకు కొనిచ్చి ఆర్టీసీకి కిరాయికి ఇచ్చి ప్రతి నెల దాదాపు రూ. 77 వేలు ఆడబిడ్డలకు వచ్చేటట్లు చేసి వారిని లక్షాధికారులను, కోటీశ్వరులను చేయడానికి వెయ్యి ఆర్టీసీ బస్సులను ఆడబిడ్డలకు ఇచ్చాము.

అదే విధంగా సోలార్ పవర్ విషయానికి వస్తే, సోలార్ పథకాల గురించి మనం టీవీలలో, వార్తా పత్రికల్లో చూడడం జరిగింది. వీటి ఉత్పత్తిని అదాని, అంబానీలు, టాటాలు, బిర్లాలు చేస్తారు. వీరు సోలార్ పవర్ ప్రాజెక్టులను కడుతుంటే మా ఆడబిడ్డలు ఎందుకు కట్టలేరని, వారితో ఎందుకు పోటీ పడలేరని మేము ఆలోచన చేసి, 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి చేసే ఒప్పందాలను వీరితో విద్యుత్తు శాఖ

చేసి1000 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్రాజెక్టులకి యజమానులను చేసి కోటీశ్వరులను చేసిన మాటా వాస్తవం కాదా అధ్యక్షా.

1.00 మ. ఇంతకుముందు మా మిత్రుడు బతుకమ్మ చీరల గురించి మాట్లాడాలని చిట్టీ అందిస్తున్నారు. ఆ చీరల గురించి నేను ఎక్కువ చెప్పదలచుకోలేదు. ఎక్కువగా చెప్పినా కూడా బాగుండదు. ఎందుకంటే ఆ చర్చ ఎక్కడికి వెళుతుందో కూడా నాకు తెలియదు. ఏ ఆడబిడ్డ అయినా పండగ పూట ఆ చీర కట్టుకుంటుందా అధ్యక్షా? వారు ఆ చీరలను ఇచ్చిన గంటకే, పిట్టలను బెదరగొట్టడానికి కట్టడం చాలా పొలాల్లో నేను చూశాను. ఆ చీరలను సూరత్ నుండి తూకానికి తెచ్చారు. ఆరున్నర మీటర్ల చీర ఉంటే, అర మీటరు గండిగొట్టి ఆరు మీటర్లు చేసి అందులో కూడా తూకంలో గండిగొట్టి కమీషన్లు మింగి బతుకమ్మ చీరల పేరు మీద దోపిడికి పాల్పడితే, మేము అధికారంలో వస్తూనే బతుకమ్మ చీరలను రద్దు చేసి, 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాలకు ఒక చీర కాదు, రెండు చీరలు, ఆ చీరలు మంచిగా కట్టుకునే విధంగా ఉండాలని, చేనేత కార్మికులకు కాంట్రాక్ట్ ఇచ్చి, పండగ పూట మన ఇంటికి ఆడబిడ్డ వస్తే చీర, సారె ఏ విధంగా పెడతామో, ఆ విధంగా అంత మంచి చీరలను ఈరోజు ఆడబిడ్డలకు ఇచ్చి, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీ సోదరుడు ఉన్నాడు, మీ ప్రభుత్వం ఉన్నది. ఇవి పండగ పూట కట్టుకునే చీరలని ప్రతి ఆడబిడ్డకు రెండు జతల బట్టలు ప్రతి సంవత్సరం ఇవ్వడానికి కోటి ముప్పై లక్షల చీరలు చేనేత కార్మికులకు ఆర్డర్ ఇచ్చి ఆడబిడ్డల గౌరవం మన ప్రభుత్వం నిలబెట్టింది అధ్యక్షా.

(ఈ సందర్భంగా అధికారపక్ష పార్టీ వారు బల్లలు చరిచారు.)

ఇది ఆడబిడ్డల పట్ల ఉన్న చిత్తశుద్ధి, నమ్మకమని తెలుపుతున్నాను. ఆడబిడ్డల పట్ల భావోద్వేగంతో కూడుకున్న బంధం మాది. ఆడబిడ్డలు ఆనాడు ఇందిరమ్మను అమ్మా అని, ఎన్టీఆర్‌ను అన్నా అని, ఈరోజు నన్ను రేవంతన్నా అని పిలుస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది.

(ఈ సందర్భంగా అధికారపక్ష పార్టీ వారు బల్లలు చరిచారు.)

ఒక ఆడబిడ్డ నేను వెళుతూ ఉంటే, మీరు చూసి ఉండవచ్చు, ఒక హాస్పిటల్‌కు వెళ్ళి ఎవరినో చూసి వస్తుంటే, ఎవరినో కాదు కేసీఆర్ గారినే పరామర్శించి పోతుంటే, వెనక నుండి రేవంతన్నా అని పిలిస్తే, వెనక్కి వెళ్ళి ఆడబిడ్డను ఆదుకున్నందుకు నాకు సంతోషంగా ఉంది. జీవితంలో ఏం కావాలి అధ్యక్షా. వేములవాడ టెంపుల్ గురించి శ్రీనివాస్ చెబుతున్నారు. అక్కడైనా ఈ రోజు ఒక అనుబంధంతో, ఒక బంధంతో, భావోద్వేగంతో తెలంగాణను అభివృద్ధి పథంవైపు నడిపించాలని మేము ప్రయత్నం చేస్తున్నాము. ఆ ప్రయత్నంలో భాగంగానే గవర్నర్ గారు నాలుగు మంచి మాటలు చెప్పారు. సాంప్రదాయాలను వారు గౌరవించినప్పుడు, ఆ సాంప్రదాయాన్ని నిలబెట్టుకునే సంస్కృతి తెలంగాణ ప్రతినిధులమని చెప్పుకునే.., ఆ పార్టీకి, ఆ నాయకత్వానికి లేదా అధ్యక్షా? ఈ రకంగా వ్యవహరిస్తే, తెలంగాణ మేలు చేస్తుందా, ఈ తెలంగాణ సమాజం వీటిని గమనించట్లేదని వీరందరూ అనుకుంటున్నారా అని నేను అడుగుతున్నాను. ఈనాడు ఈ తెలంగాణ ఉద్యమంలో మహిళలు లేరా అధ్యక్షా? వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తి లేదా? సమక్క, సారలమ్మ స్ఫూర్తి లేదా? రాణి రుద్రమ దేవి స్ఫూర్తి లేదా? ఈ తెలంగాణ ప్రాంతానికి ఆడబిడ్డలు నాయకత్వం వహించలేదా అని నేను అడుగుతున్నాను. ఉన్న ఒక్కమహిళా కళాశాలను గాలికి వదిలేస్తే, యూనివర్సిటీ స్టేటస్ ఇవ్వకుండా, పార్టీ సొంత నాయకులకు స్టేటస్ ఇచ్చుకున్నారు గాని, మహిళల యూనివర్సిటీ జీఓ ఇచ్చి దాని బిల్లు చేయకుండా, చట్టం చేయకుండా వదిలేస్తే, నా దగ్గర ఉన్న విద్యాశాఖ మిత్రులందరినీ అడిగి క్యాబినెట్‌లో ఆమోదించి యూనివర్సిటీ స్టేటస్ ఇవ్వడమే కాకుండా వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి, అవసరమైన రూ. 550 కోట్లు కేటాయించి మహిళా దినోత్సవం రోజు ఆడబిడ్డలకు అంకితం చేసిన మాట నిజం కాదా అధ్యక్షా? ఇది మా చిత్తశుద్ధికి మారుపేరు కాదా? ఆడబిడ్డలు చదువుకుంటే బాగుపడతారని, వారు చదువుకోవాలని, వారి చదువే మన కుటుంబాలలో వెలుగులు తీసుకొస్తాయని మేము సంపూర్ణంగా విశ్వసిస్తున్నాము కాబట్టి, ఆడబిడ్డలను చదివించాలి, వ్యాపారంలో రాణించాలి, వారి చేతిలో నాలుగు రూపాయలు ఉన్నప్పుడే వారి కుటుంబం బాగుంటుందన్న ఆలోచనతో ఆడబిడ్డల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం మాదేనని తెలుపుతున్నాను. ఆడబిడ్డల కోసం ఇంకా చాలా ప్రణాళికలున్నాయి. భవిష్యత్తులో మా ఆర్థిక మంత్రి గారి అనుమతితో చెప్తాము.

అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో ముందు భాగంలో నిలబడింది యువకులు కాదా అధ్యక్షా? తెలంగాణ ఉద్యమంలో లక్షలాది విద్యార్థులు, నిరుద్యోగ యువత పాల్గొనలేదా? 1969లో పాల్వంచలో ఒక బంట్రోతు ఉద్యోగం కోసం మొదటి తెలంగాణ ఉద్యమం మొదలై, ఈనాడు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కొరకు జరిగిన ఉద్యమం యువకుల ఉద్యమం, నిరుద్యోగుల ఉద్యమం, ఉద్యోగ సాధనలో జరిగిన పోరాటాలు, అమరులు అధ్యక్షా. ఉస్మానియా కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థులు ఆకాశంలో తారలై, వీరులై నేలకొరిగింది తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సమస్యల మీద కాదా అని నేను అడుగుతున్నాను. ఒక శ్రీకాంతాచారి, ఇషాన్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, కానిస్టేబుల్ కిష్టయ్య నేలకొరిగింది, రక్తం చిందించింది ఈ నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం కాదా అధ్యక్షా? ఈ సమస్యలను పరిష్కరించడం కోసమే కదా వాళ్ళు ప్రాణాలు అర్పించి మనకు ఆదర్శంగా నిలబడ్డారు. అలాంటి నిరుద్యోగ సమస్యను గాని, విద్యాలయాలను గాని, యూనివర్సిటీలను గాని ఏ రోజైనా వీరు పట్టించుకున్నారా అధ్యక్షా? మీరు చెప్పండి. పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, మహాత్మాగాంధీ యూనివర్సిటీలకు ఏనాడైనా వెళ్ళారా? వారు ఏ యూనివర్సిటీలకు వెళ్ళిండని నేను అడుగుతున్నాను. రిటైర్ అయిన వైస్ ఛాన్స్‌లర్లను ఎవరినో.., రిహాబిలిటేషన్ సెంటర్స్‌గా మార్చి, వాటిని నిర్వీర్యం చేసి, ఆ యూనివర్సిటీలను మొత్తం భూస్థాపితం చేసి, ప్రైవేట్ యూనివర్సిటీలను ప్రోత్సహించి ప్రైవేట్ వారికి యూనివర్సిటీలను ఇచ్చిన మాట వాస్తవం కాదా అధ్యక్షా? ఏ రోజైనా ఒక సామాజిక న్యాయంతో యూనివర్సిటీలోని వైస్ ఛాన్స్‌లర్లకు సమాన అవకాశాలు, యూనివర్సిటీల నిర్మాణం కోసం ఏమైనా చేయాలని చేసిండా అధ్యక్షా? వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీలో దళిత వర్గానికి చెందిన వైస్ ఛాన్స్‌లర్లను నియమించలేదు. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాదిగ సామాజిక వర్గానికి చెందిన మల్గారం కుమార్‌ను యూనివర్సిటీకి వైస్ ఛాన్స్‌లర్‌గా వేసిన మాట వాస్తవం కాదా అధ్యక్షా? నల్గొండలో ఉన్న మహాత్మా గాంధీ యూనివర్సిటీకి ఒకమైనారిటీకి చెందిన వారిని, అదేవిధంగా శాతవాహన యూనివర్సిటీకి ముదిరాజ్ అయిన ఉమేష్‌కుమార్‌ను, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి ఘంటా చక్రపాణిని నియమించడం వాస్తవం కాదా? ముదిరాజ్ సామాజికవర్గానికి సంబంధించిన జీఎన్. శ్రీనివాస్ (బీసీ-డి) అనే వ్యక్తిని, వ్యవసాయ యూనివర్సిటీకి వైస్ ఛాన్స్‌లర్‌గా అల్దాస్ జానయ్య బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని, వెటర్నరీ యూనివర్సిటీకివైస్ ఛాన్స్‌లర్‌గా అత్యంత వెనకబడిన బీసీ పూసల సామాజికవర్గానికి చెందిన జ్ఞాన ప్రకాశ్‌ను నియమించిన మాట వాస్తవం కాదా? చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి సూర్య ధనుంజయ్ ఒక లంబాడ వర్గానికి చెందిన ఎస్టీ బిడ్డను, బాసర ఐఐఐటికి ఎస్సీ మాదిగ వర్గానికి చెందిన ప్రొఫెసర్ గోవర్ధన్‌ను వేసిన మాట వాస్తవం కాదా? విద్యా కమిషన్‌కు ఆకునూరి మురళి అనే దళితున్ని ఛైర్మన్‌గా, ఉన్నత విద్యాశాఖలో ఒక మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్ పురుషోత్తమ్‌ను అధికారిగా నియమించిన మాటలు వాస్తవాలు కాదా అధ్యక్షా? మేము అధికారంలో వచ్చిన 10 నెలల కాలంలో గొప్ప, గొప్ప నిర్ణయాలు తీసుకొని విద్యను పునరుద్ధరించాలని, సామాజిక న్యాయం జరగాలని, ఈ యూనివర్సిటీలను నిలబెట్టాలనే ఆలోచన మేము చేయలేదా. తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి గారి పేరు పెట్టుకోలేదా. Indian Institute of Handloom Techonology కి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు, మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరును పెట్టుకోలేదా? ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయాలన్నీ మీకు కనిపించడం లేదా? మీరు ఆలోచన చేయడం లేదా అని తమ ద్వారా అడుగుతున్నాను.

(ఈ సందర్భంగా అధికారపక్ష పార్టీ వారు బల్లలు చరిచారు.)

ఏం తక్కువ చేశాము అధ్యక్షా? 14 యూనివర్సిటీల మొత్తం లిస్టు ఇస్తాను. చర్చ చేద్దాము. మేము చేసిన సామాజిక న్యాయం ఏమిటి? మేము ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను ఏ విధంగా సమన్వయం చేసుకొని సామాజిక న్యాయం చేస్తున్నామో నేను చెప్పదలచుకున్నాను. ఎందుకంటే, బాధ అవుతుంది. రోజుకు 18 గంటలు నిరంతరం పనిచేసినప్పుడు అభినందించే గొప్ప మనసు మీకు లేకపోయినా అడ్డగోలుగా, వెకిలిగా, వెటకారంగా, కించపరిచే

విధంగా.., నా పట్ల మీకు కోపం ఉండవచ్చు. ఎందుకంటే మీ విలాసవంతమైన జీవితాన్ని నేను గుంజుకున్నాననే బాధ మీకు ఉండవచ్చు.

కానీ, కుర్చీకి ఒక గౌరవం ఉంది. కులంతో గొప్పతనం రాదు. హోదా అనేది ఏంది అధ్యక్షా? స్టేచర్ అంటే ఏంటి? ఒక ప్రభుత్వ ఉద్యోగికి, వ్యవసాయం చేసుకునే రైతుకి, శాసన సభ్యుడికి, శాసన మండలి సభ్యుడికి, మంత్రి, ముఖ్యమంత్రికి, గవర్నర్‌కి, ప్రధానమంత్రికి, రాష్ట్రపతికి వీరందరికీ స్టేచర్ ఉంటుంది. కులానికి ఎక్కడైనా స్టేచర్ ఉంటుందా? మీ కులం గొప్పగా ఉందని మీరు అనుకోవచ్చు. మీకు మీరుగా స్టేచర్‌ను ఆపాదించుకోవచ్చు, అభ్యంతరం లేదు. అంతమాత్రాన మిగతావారిని తీసిపడేసినట్లు మాట్లాడటం మంచిదా అధ్యక్షా? ఎక్కడి సాంప్రదాయం, ఎక్కడి నుండి తెచ్చుకున్నారు, వీళ్ళకు ఎవరు నేర్పుతున్నారు? ఏ వ్యవస్థ నుండి నేర్చుకున్నారు. కుల వ్యవస్థను నిర్మూలించాలని మనం అనుకుంటుంటే, ఆ కుల దురహంకారం ఇంకా మా మీద ప్రదర్శించడం న్యాయమా అధ్యక్షా?

(ఈ సందర్భంగా అధికారపక్ష పార్టీ వారు బల్లలు చరిచారు.)

గవర్నర్‌ను గౌరవించరు, స్పీకర్ గారిని గౌరవించరు. ఏకవచనంతో మాట్లాడతారు. ఎట్లపడితే అట్ల దూషిస్తారు. మళ్ళీ దానిని సమర్థించుకుంటూ ధర్నాలు చేస్తామని అంటారు. ఎందుకు ఈ బరితెగింపు? ఇది ఎక్కడికి దారి తీస్తుంది? దీనిని ఎక్కడో ఒకచోట నిలవరించకపోతే ఎట్లా అని నేను అడుగుతున్నాను. సభ్యులందరినీ, ప్రతిపక్షాన్ని కూడా అడుగుతున్నాను. ఇది మా ఒక్కరి బాధ్యత కాదు. చట్ట సభలలో మనల్ని మనం గౌరవించుకోనప్పుడు సమాజం మనల్ని ఎందుకు గౌరవిస్తుంది? వారికి బాధ్యత లేదా పది సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపినం, 20 సంవత్సరాలు ఉద్యమాలు చేసినం కేంద్రంలో, రాష్ట్రంలో పని చేశామని ఎన్నో చెప్తారు అన్ని కరెక్టే.

1.10 మ. విచక్షణ ఎక్కడికి పోయింది. అజ్ఞానమే విజ్ఞానం అనుకున్న రోజులు వచ్చాయా? ఈ రాష్ట్రంలో అడ్డగోలు తనమే గొప్పతనం అనుకునే పరిస్థితులు వచ్చాయా అధ్యక్షా? అందుకే ఈ రోజు యువత నైపుణ్యం పెంచాలని.., మన భట్టి గారు ఇంతకు ముందు చెప్పారు. అయినా నేను చెప్పదలచుకున్నాను. ప్రతి సంవత్సరం 1,10,000 మంది విద్యార్థులు ఇంజనీరింగ్ సర్టిఫికెట్లు తీసుకొని బయటకు వస్తున్నారు. కానీ ఉద్యోగాలకు పోయేటప్పుడు సామాజిక నైపుణ్యం లేకపోవడంతో ఉద్యోగాలు రావడం లేదు. ఊళ్ళల్లో తల్లిదండ్రులు రూపాయి, రూపాయి కూడ బెట్టి చదివిస్తే ఇంజనీరింగ్ పట్టా పొందిన వాళ్ళు వ్యవసాయానికి పోలేకపోతున్నారు, చిన్న చిన్న ఉద్యోగాలు చేయలేకపోతున్నారు, ఇంజనీరింగ్‌లో వారికి ఉండాల్సిన నైపుణ్యం లేదు. అందుకే మిత్రులు శ్రీధర్ బాబు గారు మిగతా మంత్రులందరితో మాట్లాడి ఏం చేయాలి, ఇక్కడ ఎక్కడో గ్యాప్ ఉంది, రిక్వైర్‌మెంట్‌కి, సప్లై అండ్ డిమాండ్‌లో గ్యాప్ ఉంది, దీన్ని ఏమి చేయాలని మేథోమథనం చేసి అందరిని కూర్చోబెట్టి, కార్పొరేట్ కంపెనీలను కూర్చోబెట్టి, పదే పదే చర్చించిన తరువాత 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ' పెట్టి సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించాలని ఆలోచన చేసాము. ఇది ప్రభుత్వ పరంగా నిర్వహిస్తే, మన దగ్గర ఉన్న పది పదిహేను యూనివర్శిటీల్లాగా ఉంటే ప్రయోజనం లేదని కార్పొరేట్ కంపెనీలు, దిగ్గజాలు, ప్రపంచంలోనే రాణించిన కార్పొరేట్ కంపెనీలకు సంబంధించిన గొప్ప గొప్ప వ్యక్తులను పిలిచి కూర్చోబెట్టి 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ'కి మహీంద్రా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్‌పర్సన్ ఆనంద్ మహీంద్రని రిక్వెస్ట్ చేసి 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ'కి ఛైర్ పర్సన్‌గా పెట్టాము. అపోలో నుంచి మొదలు పెడితే రెడ్డి లాబ్స్ వరకు గొప్ప, గొప్ప కంపెనీల్లో సక్సెస్ స్టోరీలున్న వాళ్ళనే బోర్డు ఆఫ్ డైరక్టర్లుగా కాకుండా.., దేవయ్య అనే వ్యక్తి మీకు తెలుసు. వరంగల్ జిల్లా నుంచి ఒక దళిత బిడ్డ అమెరికాలో గొప్పగా రాణించి కొన్ని వేల కోట్ల రూపాయల డాలర్లు, ఆస్తులు సంపాదించిన డా.దేవయ్యను కూడా ఆ బోర్డులో పెట్టాము అధ్యక్షా. అతను ఇక్కడ నుంచి అమెరికా వెళ్ళి అమెరికా దేశాన్నే శాసించే అంత ఎత్తుకు ఎదిగారు. అతన్ని కూడా మనం ఈ బోర్డులో పెట్టాము. నేను పర్సనల్‌గా అమెరికాలో వారిని కలిసి మీరు ఈ బోర్డులో మెంబర్‌గా ఉండాలని రిక్వెస్టు చేసి తీసుకొచ్చి ఇక్కడ బోర్డులో డైరక్టర్‌గా పెట్టాము అధ్యక్షా.

భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడాలని చెప్పి ప్రతి పనిలో సూక్ష్మంగా ఆలోచన చేసి, ఈ రోజు మేము నిర్ణయాలు

చేస్తుంటే, రాబోయే రోజుల్లో ఆ స్కిల్స్ యూనివర్శిటీ ప్రపంచానికేనైపుణ్యంతో కూడుకున్న యువతను అందిస్తుంటే ఆ రోజు మాకు ఆనందంగా ఉంటుంది. నేను శ్రీధర్ బాబు గారు సింగపూర్ వెళ్ళి, టెక్నాలజీ సెంటర్-సింగపూర్ గవర్నమెంట్‌తో ఒక ఎంఓయూ (మెమోరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండిగ్) చేశాము. సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ ఇచ్చే వాళ్ళ ద్వారా ఇక్కడ ఉండే లెక్చరర్స్‌కు శిక్షణ ఇచ్చే విధంగా, శిక్షణ ఇచ్చే వాళ్ళకే శిక్షణ ఇవ్వడం ద్వారా దీన్ని పెంపొందించే విధంగా సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొన్నాము. అక్కడ మంత్రులతో, ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పందాల మీద సంతకాలు పెట్టి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ వైస్‌ఛాన్స్‌లర్ నుంచి స్పెషల్ చీఫ్ సెక్రటరీ మేమంతా వెళ్ళి ఒప్పందాలు చేసి ఈ రోజు మనకు వాళ్ళకు విద్యార్థులనే కాకుండా, శిక్షణ ఇచ్చే లెక్చరర్స్ కూడా అక్కడికి ఇక్కడికి పంపించాలని, విద్యార్థులను కూడా సింగపూర్ పంపించి సాంకేతిక నైపుణ్యం నేర్చుకునే విధంగా ఈ రోజు నిర్ణయాలు తీసుకొని ఒప్పందాలు చేసి వచ్చాము అధ్యక్షా.

అదే విధంగా, యూఎస్‌లోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీకి పోయి చూసి వచ్చాము. ప్రపంచంలో పేరెన్నికగన్న స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీని కూడా మన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీలో ఏదో ఒక రకంగా భాగస్వాములను చేయాలని ప్రపంచంలోని గొప్ప, గొప్ప యూనివర్శిటీలతో ఒప్పందానికి ఏదో ఒక రకంగా వారి సహకారం తీసుకొని ముందుకు తీసుకెళ్ళాలని మేము నిరంతరం పని చేస్తుంటే మా పర్యటనలను అపహాళన చేస్తారు. వెటకారంగా మాట్లాడతారు అధ్యక్షా.

అదే విధంగా, Industrial Training Institutes (ఐటిఐ)1956లో మొదలయ్యాయి. 1956లో మొదలైన ఐటిఐలు ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో 65 ఉన్నాయి. కానీ దాదాపు 40 సంవత్సరాల నుంచి ఉన్న సిలబస్‌తో ఎలక్ట్రికల్, ఫిట్టర్, ప్లంబర్ వంటి పనులను దాదాపు 30,40 సంవత్సరాల క్రింద ఉన్న సిలబస్‌తో నేర్చుకొని బయటకు వస్తే డీజిల్ మెకానిక్ నేర్చుకుంటున్నారు. వాడు ఏ కారు మీద నేర్చుకుంటున్నారు అధ్యక్షా. అంబాసిడర్, ఫియట్ కారు మీద నేర్చుకుంటున్నారు. వాడికి అంబాసిడర్, ఫియట్ కార్లు రిపేర్ చేయడానికి ఎక్కడ దొరకాలి? అట్లానే ఈ రోజున్న సాంకేతిక నైపుణ్యం మారి పోయింది. అందుకే టాటా కంపెనీతో మాట్లాడి 100 ఏటిసీలను (అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్), సాంకేతికంగా రోబోలతో సహా ఈ రోజు ప్రపంచం ఎంత అభివృద్ధి చెందిందో వాటి అప్ టూ డేట్ టెక్నాలజీని ఇక్కడ పెట్టడానికి టాటా కంపెనీతో ఒప్పందం చేసి ఈ అరవై ఐటిఐలతోబాటు అదనంగా 35 ఏటిసీలను (అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్) పెట్టడానికి ఒక్కొక్కదానికి దాదాపుగా ..., వాటిని అప్‌గ్రేడ్ చేయడానికి ఇప్పటికీ రూ.2,400 కోట్ల రూపాయలను ఖర్చు పెడితే, అందులో రూ.300 కోట్లు మనం ఖర్చు పెడితే రూ.2,100 కోట్లు వాళ్ళు ఇస్తున్నారు. ఇప్పుడు 35 పెరిగినవి కాబట్టి ఇంకొక రూ.1,000 కోట్లు పెరిగితే కూడా వాళ్ళు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు.

ప్రపంచంలోనే పేరెన్నికగన్న సంస్థ టాటా సంస్థ. ఒక కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ క్రింద వాళ్ళందరిని తీసుకొచ్చి, ఒప్పందం చేసి, తెలంగాణ రాష్ట్రంలో ఉండే సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించి, నిరుద్యోగ యువతకు శిక్షణనిచ్చి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి మిడిల్ ఈస్ట్ కంట్రీస్‌లో ఏమి కావాలన్న ఇక్కడ నుంచి మనం పంపించాలని ఈ రోజు వాటిని అభివృద్ధి చేసి ఒక వైపు నడిపిస్తున్నాము. యువత కోసం మేము ఈ రకంగా ఆలోచన చేస్తుంటే వాళ్ళేమి చేస్తున్నారు అధ్యక్షా. జన్వాడ ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ పార్టీలో ఎవరూ దొరికారు అధ్యక్షా. మొయినాబాద్‌లో మొన్న జరిగిన కోళ్ళ పందేలలో, క్యాసినోవాలో ఎవరూ దొరికారు అధ్యక్షా? దుబాయిలో డ్రగ్స్ తీసుకొని చనిపోయిన వ్యక్తి ఎవరికి మిత్రుడు అధ్యక్షా? మిత్రుడు చనిపోతే శవాన్ని కూడా ఇక్కడికి తేకుండా వెళ్ళి దుబాయిలో కూర్చొని పైరవీ చేసి శవాన్ని అక్కడనే దహనం చేయించిన చరిత్ర ఎవరిది అధ్యక్షా? వీళ్ళా యువత గురించి మాట్లాడేది అధ్యక్షా. ఫామ్ హౌస్‌ల్లో దీపావళి పండుగ రోజు.., మనం దీపావళి పండుగ రోజు చిచ్చుబుడ్లు కాల్చుకుంటాము. వాళ్ళు సారాబుడ్లు పెట్టుకొని, డ్రగ్స్ పెట్టుకొని, కొకెయిన్ పెట్టుకొని, దావత్‌లు చేసి మా బావమరిది ఇంటికి పోతవా అంటాడు. ఏంది అధ్యక్షా ఇది? నీకు బావమరిది ఉండవచ్చు. నీ బావమరిది కళ్ళల్లో ఆనందం చూడడం నీకు ఇష్టముండవచ్చు. కానీ ఇట్లాంటి వ్యవహారాల్లో

ఈ ప్రభుత్వం క్షమించదు. ఫామ్ హౌజ్‌ల్లో క్యాసినోవాలు నడిపినా, ఫామ్ హౌజ్‌ల్లో కోడి పందేలు చేసినా, ఫామ్ హౌజ్‌ల్లో డ్రగ్స్ పార్టీ చేసినా, దుబాయిలో డ్రగ్స్ పార్టీ చేసినా.., రావాలి సభలకు అప్పుడు చెబుతా, లేవనుకుంటడు, మొత్తం రికార్డులు దుబాయి నుంచి తెప్పించాను. ఎవరెవరికి ఎక్కెడెక్కడ ఉన్నాయి, అన్ని గుట్లు మట్లు అన్నీ ఉన్నాయి. సందర్భం వచ్చినప్పుడు, సమయం వచ్చినప్పుడు అన్ని తీసి ఒక్కొక్క గుట్టు ముందు పెడతా అధ్యక్షా. ఏదో తిట్టేసి, మాట్లాడేసి కప్పి పుచ్చుకొని పోదామనుకుంటున్నారేమో, అట్ల ఏమి కుదరదు అధ్యక్షా. ఇది యువత పట్ల వాళ్ళకున్న ఆలోచన, ఇది మాకున్న చిత్తశుద్ధి.

అదే విధంగా సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యే వాళ్ళు ఉన్నారు. ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లకు ప్రిపేర్ అయ్యే వాళ్ళు ఉన్నారు. ఆ పిల్లలు ఢిల్లీకి వెళ్ళి కోచింగ్ సెంటర్లలో చదువుకుంటున్నారు. వాళ్ళు పేదవాళ్ళ పిల్లలు. లంబాడా పిల్లలు, ఆదివాసి పిల్లలు కూడా ఉన్నారు. రూపాయి, రూపాయి కూడా తల్లిదండ్రులు ఇవ్వలేని పరిస్థితి ఉంది. వాళ్ళకి శిక్షణ ఇవ్వడానికి, సహాయం చేయాలని సింగరేణి నుంచి ప్రత్యేకంగా 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం' పథకం ప్రవేశపెట్టి ప్రిలిమ్స్ సెలెక్ట్ అయితే లక్ష రూపాయలు, మెయిన్స్‌కు సెలెక్ట్ అయితే లక్ష రూపాయలు, ప్రభుత్వం వైపు నుండి ఉండడానికి వసతులు అన్ని ఏర్పాటు చేసి తెలంగాణ నుంచి ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు, ఐఎఫ్ఎస్‌లుగా ఈ దళిత, గిరిజన, ఆదివాసీ, బలహీన, మైనర్టీ బిడ్డలు రావాలి. ఈ రాష్ట్రమే కాదు, ఈ దేశపు నిర్మాణంలో భాగస్వాములు కావాలి. వాళ్ళు ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు అయితే ఏ రాష్ట్రంలో ఉన్నా, కేంద్రంలో ఉన్నా తెలంగాణ అభివృద్ధికి పాటు పడతారని ఆ పిల్లలని భుజం తట్టి ప్రోత్సహించి, జ్యోతిరావ్ పూలే భవన్‌కు పిలిపించి ఒక్కొక్కరిని అభినందించి వారికి చెక్కులు ఇచ్చిన చరిత్ర మాది అధ్యక్షా. ఎన్నడన్నా సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యే వాళ్ళని కనీసం అభినందించారా, బుక్కెడు బువ్వైనా పెట్టారా అని నేను అడుగుతున్నాను అధ్యక్షా.

మీకు అమరవీరులు పట్టరు, ఉద్యమకారులు పట్టరు, నిరుద్యోగులు పట్టరు పోనీ కెరీర్‌ని ఎన్నుకొని కష్టపడి చదువుతున్న విద్యార్థులు మీకు పట్టరు. మీకు ఎవరు పడతరు? కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లు, దావత్‌లు ఇచ్చే దోస్తులు. వీళ్ళేనా అధ్యక్షా మీకు శాశ్వతంగా కావాల్సింది? అందుకే ఆ విధానాన్ని మార్చాలని ఈ పదిహేను నెలల్లో ప్రతి రోజు కృషి చేసుకుంటూ, ఆలోచన చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాము. ఇది యువత పట్ల మాకున్న చిత్తశుద్ధి.

అదే విధంగా ఉద్యోగాలు విషయానికి వస్తే, మేము నోటిఫికేషన్లు ఇచ్చామంటారు. ఏనుగు వెళ్ళింది కానీ తోక వెళ్ళలేదంటారు. తోక కూడా తీయని సన్నాసులు మీరెందుకని నేనంటా. పది సంవత్సరాల్లో వినోద్ రావు ఓడిపోతే ప్లానింగ్ కమిషన్ వైస్‌ఛైర్మన్ పదవి ఇచ్చారు. కవిత గారు ఓడిపోతే వెంటనే ఎమ్మెల్సీ ఇచ్చారు. ఖాళీగా ఉన్న సంతోష్ గారికి మీరు రాజ్యసభ ఇచ్చారు. మీ ఇంట్లో ఉన్న అందరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు. మరి తెలంగాణ తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం. తెలంగాణ కోసం కొట్లాడిందే ఉద్యోగాల కోసం, అమరులైందే ఉద్యోగాల కోసం, మరి ఆ పది సంవత్సరాలు ఉద్యోగ నోటిఫికేషన్లు ఎందుకు ఇవ్వలేదు? ఎందుకు నియామకాలు చేపట్టలేదు? ఈ రోజు గర్వంగా.., గత పది సంవత్సరాల్లో నోటిఫికేషన్లు ఇచ్చింది తక్కువ. ఇచ్చినా పరిక్షలు పెట్టింది తక్కువ. అందులో పెట్టిన పరీక్షల ప్రశ్నా పత్రాలు జిరాక్స్ సెంటర్లలో పల్లి బఠాన్నీల్లా అమ్మి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిష్ట దిగజార్చి సర్వనాశనం చేసి తెలంగాణను లోపభూయిష్టంగా, తెలంగాణ ప్రతిష్టను మంట గలిపితే, డిసెంబర్ 7, 2023 నాడు మొదలు పెట్టి ఈ తారీఖు వరకు ఈ దేశ చరిత్రలోనే 57,924 ప్రభుత్వ ఉద్యోగాలిచ్చిన ప్రభుత్వం నాది. ఈ దేశ చరిత్రలోనే రికార్డు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏ రాష్ట్రమైన .., ఈ సభ ద్వారా ప్రతిపక్ష పార్టీకి నేను సవాలు విసురుతున్న అధ్యక్షా. మొదటి సంవత్సరంలో 57,924 ఉద్యోగాలిచ్చిన రాష్ట్రప్రభుత్వం ఏదైనా ఉంటే, ఏ రాష్ట్రమైన సరే, ఇంక్లూడింగ్ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కూడా ఇవ్వలేకపోయాయి. మన రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7, 2023 తరువాత ఈనాటి వరకు ఇన్ని ప్రభుత్వ ఉద్యోగాలు అందించిన చరిత్ర మాది అధ్యక్షా, మనది అధ్యక్షా.

1.20 మ. ఇవన్నీ కూడా ప్రభుత్వ ఉద్యోగాలు. మీకు ఒక్కటి చెప్పాలి 2023 జులై నుండి సెప్టెంబర్ వరకు నిరుద్యోగ రేటు 22.9శాతం ఉంటే 2024 జులై నుండి

సెప్టెంబర్ వరకు 18.1శాతానికి తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తగ్గింది. 22.9శాతం నుండి 18.1శాతానికినిరుద్యోగ సమస్యను తగ్గించిన చరిత్ర మా ప్రభుత్వానిది ఇది నేను చెప్పడం లేదు కేంద్ర గణాంక శాఖ నిర్వహించిన లేబర్‌ఫోర్స్ సర్వే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అఫీషియల్‌గా ఇచ్చిన సర్వే రిపోర్టు. This is not Congress Party's survey or our own survey. మా సర్వే రిపోర్టు కాదు. ఒక నిరుద్యోగ సమస్యను తగ్గించిన రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ముందు భాగంలో నిలబడింది. ఇవన్నీ మా పోరాటానికి, మా కష్టానికి మేము చేసిన ప్రతిఫలాలు. అదేవిధంగా అంగన్‌వాడిలో మా సీతక్క 14,236 పోస్టులు, అదేవిధంగా గ్రామపాలన అధికారులున్న వివిధ డిపార్ట్‌మెంట్‌లలో సర్దుబాట్లు చేసి 10, 954పోస్టులు దీంట్లో శ్రీనివాస్‌రెడ్డి గారు, అదేవిధంగా 2011 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-1 నోటిఫికేషన్ వస్తే ఇప్పటి వరకు ఉమ్మడి రాష్ట్రంలో గానీ, తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదు ఫలితాలు ఇవ్వలేదు. వారందరు ముసలి వారు అయిపోయారు. ఆనాడు 23,24 ఏళ్ల వయస్సున్న వారందరూ 37 సంవత్సరాలకు వచ్చి పెండ్లిళ్లు, పిల్లలు అయ్యి ముసలివాళ్లయినారు. ఉమ్మడి రాష్ట్రంలోనే 563 గ్రూప్-1 పోస్టులు ఇవ్వలేదు మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఫిబ్రవరిలో 563 గ్రూప్-1పోస్టులకు నోటిఫికేషన్‌లు ఇచ్చి ప్రిలిమ్స్ చేసి, మెయిన్స్ చేసి ఈ రోజు రిజల్ట్స్ ఇచ్చి 563 గ్రూప్-1 అధికారులను నియమించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. రాబోయే 40రోజులలో తెలంగాణ రాష్ట్రానికి 563 గ్రూప్-1 అధికారులు రాబోతున్నారు. ఇదే కాదు గ్రూప్-2 లో కూడా లక్షలాది మంది సంవత్సరాల నుండి ఎదురు చూస్తుంటే 783 గ్రూప్-2 పోస్టులు ఇవ్వడానికి కూడా మా ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. అదేవిధంగా గ్రూప్-3 పోస్టులను 1365 అభ్యర్థులను త్వరలో నియామకాలు చేపట్టబోతున్నాము. 11వేల డిఎస్‌సి పోస్టులను ఇచ్చాము, గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పోస్టుల నియామకాలు చేపట్టబోతున్నాము. ఇది మా యువత పట్ల మాకున్న చిత్తశుద్ధి మా ఉద్యోగాల కోసం కాదు, మేము ఏ ఎల్బీసేడ్డియంలో నేను, మా సహచర మంత్రివర్గం ఏ ఉద్యోగప్రమాణం చేశామో అదే ఎల్బీ స్టేడియం సాక్షిగా తలలు లెక్కపెట్టి ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర మా కాంగ్రెస్ ప్రభుత్వానిది. మేము తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ఇదని చెప్పదల్చుకున్నాను. అందుకే ఈ రోజు ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ఉండి ఇంకా వారి అనుభవాలను రంగరించి 40 సంవత్సరాల కాలం ప్రజా జీవితంలో ఉన్న చంద్రశేఖర రావు గారు కొన్ని సూచనలు , తెలంగాణ ప్రజలకు వారి అనుభవాన్ని వినియోగించింటే నాకేమి అభ్యంతరం లేదు. ఎందుకంటే వారు నాకంటే వయస్సులో పెద్ద వారు, అనుభవజ్ఞులు, వారికున్న పరిణతి వేరు వారు కొన్ని సూచనలు ఇస్తే నేర్చుకోవడానికి నాకు అభ్యంతరం లేదు. ఎందుకంటే నేను ZPTC గా చేశాను, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా చేశాను, ఎం.పీగా చేశాను మంత్రిగా ఎప్పుడు పని చేయలేదు. డైరక్ట్‌గా ముఖ్యమంత్రిగా చేస్తున్నాను. నేను కూడా ఏదైనా సూచన ఇస్తే తీసుకుంటాను ఎన్టీరామారావు గారు కూడా డైరెక్ట్‌గా ముఖ్యమంత్రిగా చేశారు, నరేంద్రమోదీ గారు కూడా ముఖ్యమంత్రిగా చేశారు. వారందరు డైరెక్ట్‌గా ముఖ్యమంత్రులైనా గానీ మంచి పరిపాలనా అందించలేదా? నువ్వు అయినవు కాబట్టి ఏంది లేదు, నువ్వు కాబట్టి దిగు , నువ్వు మా సామాజిక వర్గం కాదు కాబట్టి నీకు తెలివి లేదు. ఏంది అధ్యక్షా ఇది?

ఇక విద్యా వ్యవస్థ గురించి మాట్లాడుకుందాం. ఈ విద్యావ్యవస్థలో 29వేల పైచిలుకు విద్యా సంస్థలుంటే 26లక్షల మంది విద్యార్థులే ఉన్నారు. విద్యాశాఖలో ప్రభుత్వ పాఠశాలలో 2014-15 సంవత్సరంలో 24 లక్షల 85వేల మంది విద్యార్థులున్నారు ఆనాడు. 2023-24 సంవత్సరానికి వచ్చేసరికి 18లక్షల 6వేల మంది అయ్యారు 27.30 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తగ్గిపోయారు. దాదాపుగా 7లక్షల మంది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, తెలంగాణ రాష్ట్రం వచ్చినరోజు 24 లక్షల 85వేల మంది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చదువుకుంటుంటే 2023-24 సంవత్సరానికిఘనత మాంచినకేసీఆర్ గారు ఇంతకుముందు విద్యాశాఖ పట్ల ముఖ్యమంత్రి గారికి సమయం లేదు, విద్యాశాఖను ముఖ్యమంత్రి గారు పట్టించుకోవడం లేదని దానికి వివరాలు మా భట్టి గారు చెప్పారు. అంత లోతుకు వెళ్ల దల్చుకోలేదు. నేను ఒక్క విషయం చెప్పదల్చుకున్నాను.

బీఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యత తీసుకున్న రోజు 24లక్షల 85వేల మంది విద్యార్థులుంటే వారు దిగిపోయేనాటికి అది 18లక్షల 6వేల మందికి పడిపోయింది, 27.30 శాతానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు పడిపోయారు. ఈరోజు ప్రైవేట్‌లో 11 వేల పైచిలుకు పాఠశాలలుంటే 36 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటుంటే 29 వేల పైచిలుకు పాఠశాలలు ప్రభుత్వంలో ఉంటే ప్రభుత్వంలో రెసిడెన్షియల్ అండ్ డే-స్కూల్స్ లెక్క కడితే కేవలం 24లక్షల మంది మాత్రమే లెక్క తేలుతున్నాయి. ఇంత నిర్వీర్యం చేసి మొత్తం ప్రైవేట్ కార్పోరేట్ కంపెనీలకు అప్పజెప్పాలని ఆంధ్ర నుండి వచ్చిన ఇన్‌స్టిట్యూట్‌లకు మొత్తం విద్యావ్యవస్థను అప్పచెప్పి మీరు మొత్తం వదిలేస్తే విద్యా కమిషన్ వేసి ఫీజుల దగ్గర నుండి స్ట్రక్చర్ చేయాలని,విద్యావ్యవస్థను ప్రక్షాళన చేయాలని సమూలమైన మార్పు తీసుకురావాలని అన్ని రకాలుగా తాపత్రయపడి, డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చి టెట్ పరీక్షలు 55రోజులలో నిర్వహించి 11వేల మంది టీచర్లను నియామకం చేశాను. వది సంవత్సరాలు ప్రమోషన్‌లు లేకుండా ఉన్నారు, 20 సంవత్సరాలు ప్రమోషన్‌లు లేకుండ, వది సంవత్సరాలు ట్రాన్స్‌ఫర్‌లు లేకుండ ఉన్నారు. 20 సంవత్సరాల ప్రమోషన్‌లను, లాంగ్వేజ్ పండిట్‌లతో సహా 22వేల మందికి ప్రమోషన్‌లు ఇచ్చాను, 36వేల మంది టీచర్లకు బదిలీలు చేశాను చిన్న వివాదం లేకుండా టీచర్ల బదిలీలు చేశాను. ఐఏఎస్‌లను బదిలీ చేయడం అల్కగాగానీ టీచర్లను బదిలీ చేయడం ఎంత కష్టమో మీకు తెలియదా అధ్యక్షా? ఎంత చైతన్యముంటది వారిలో అయినా చిన్న వివాదం లేకుండా టీచర్లను బదిలీ చేశాను. 11వేల మంది టీచర్ల నియామకాలను చేపట్టాము. 14 యూనివర్సిటీలకు వైస్ ఛైర్మన్‌లను నియమించాను నేను విద్యాశాఖ బాధ్యత తీసుకున్న తరువాత ఇది నా చిత్తశుద్ధి. 40 శాతం డైట్ చార్జీలు పెంచాను, 200 శాతం కాస్మెటిక్స్ చార్జీలు పెంచాను, ఎవరుంటారు డైట్ చార్జీలు కాస్మెటిక్స్ చార్జీలు ఎస్‌సి,ఎస్టీ మైనారిటీల పిల్లలు లేరా ఆ పిల్లలు మా పిల్లలేనని పాఠశాలకు పోయి వారితోబాటు కూర్చొని సహపంక్తి భోజనం చేసి నా ఐఏఎస్, ఐపిఎస్ అధికారులను ఖచ్చితంగా నెలకొకసారి పాఠశాలల్లో భోజనం చేయండని ఈరోజు పర్యవేక్షిస్తున్న మాట వాస్తవం కాదా ? ఈ రకంగా ప్రక్షాళన చేసి పేరుకుపోయిన చెత్తను తొలగించి మీరు చేసిన పాపాలను కడుక్కుంటూ ఈ రోజు మేము పూర్తి స్థాయిలో ప్రయత్నం చేస్తుంటే మమ్మల్ని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ 5811వేల కోట్ల రూపాయలతో 100 నియోజకవర్గాలకు వంద ఇవ్వాలని 20 నండి 25 ఎకరాల్లో ఒక్కొక్క పాఠశాలకు 200కోట్ల రూపాయలను ఇచ్చి ఒక యూనిట్ కాన్సెప్ట్ ఎస్సీ,ఎస్టీ, బీసి మైనారిటి పిల్లలు ఒక్కొక్కస్కూల్‌లో 2500 మంది మినిమం ఉండాలని, వారందరిని ఒక లైనప్ చేసి మేమందరం తాపత్రయ పడుతుంటే ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో మేము కడుతుంటే ఒక యూనిక్ కాన్సెప్ట్ మేము తీసుకువచ్చినప్పుడైనా అభినందించడానికి మనసు రావాలి కదా? ఇందులో మాస్వార్థం ఏమైనా ఉందా? ఏమైనా మాపార్టీ కార్యకర్తలకు కట్టించే రీహాబిలిటేషన్ సెంటర్ ఏమైనా, పేదలకోసమే కదా? అదేవిధంగా వారు ఏదైతే మాట్లాడదల్చుకున్నారో, ఏదైతే చెబుతున్నారో మా మీద బురద చల్లాలనే ఆలోచన తప్ప ఇంకేమి లేదు.

ఇదేకాదు అధ్యక్షా, లక్ష మంది పోలీసులు ఉన్నారు. మనం తెలంగాణ రాష్ట్రంలో ఇంత ప్రశాంతంగా నిద్రపోగల్గుతున్నాము, మనం మన కుటుంబాలతో ప్రశాంతంగా ఉండగల్గుతున్నామంటే పోలీసు రక్షణ శాఖ ఉండడం వల్లనే అలాంటి పోలీసులకు, వారి పిల్లల చదువులకు, సమయం లేకపోవడం 24గంటలు ప్రభుత్వ ఉద్యోగంలోనే పోలీసుల జీవితాలు కాలగర్భంలో కలిసిపోతున్నాయని పోలీసుల పట్ల ఒక ప్రత్యేకమైన సానుభూతి చూపించి, మంచిరేవులలో యాభై ఎకరాలలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ని స్థాపించడం జరిగింది.

1.30 మ. ఒక హోంగార్డు బిడ్డ అయినా, డిజిపి బిడ్డ అయినా ఆ యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో భారత దేశంలో సైనిక్ స్కూల్‌కి ఎంత ప్రతిష్ట ఉన్నదో నా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పోలీస్ పిల్లలకు కూడా అంత ప్రతిష్ట కలిగిన చదువే కాదు, స్పోర్ట్స్‌లో రాణించడానికి అన్ని ప్రణాళికలు చేసి మంచిరేవులలో 50 ఎకరాల స్థలాన్ని కేటాయించి రూ.50కోట్లు ఇచ్చి పోలీసుల పిల్లల కోసం ఒక అత్యున్నత ప్రమాణాలతో కూడుకున్న ఎడ్యుకేషన్ పోలీస్ పిల్లలకు ఇవ్వాలని అనుకున్నాం. ఈరోజు

వాళ్లు మన రక్షణ కోరుకుంటున్న వాళ్లు, మనల్ని కాపాడుతున్న వాళ్లు, ఈరోజు రాష్ట్రం ప్రశాంతంగా ఉందంటే, అది పోలీస్ శాఖ వల్ల కాదా అధ్యక్షా.

(శ్రీ కూనంనేని సాంబశివరావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఏముంటుందీ అధ్యక్షా వాళ్లకు? వాళ్ల పిల్లలు మంచి చదువులు చదువుకోవాలి. వాళ్ల పిల్లలు మంచిగా రాణించాలని అనుకుంటారు. మా జీవితం ఎట్లాగు ఇట్లా గడచిపోయింది, మా పిల్లలైనా బాగుండాలని కోరుకుంటారు. ఎక్కడ, ఎప్పుడు ఆలోచన చేశారు అధ్యక్షా. ఏరోజైనా రాష్ట్రంలో ఉన్న లక్ష మంది పోలీస్ సిబ్బంది గురించి ఎన్నడైనా ఆలోచన చేశారా? డిజిపి నుండి హోంగార్డు వరకు ఉన్న పోలీస్ సిబ్బందికి, ప్రత్యేకమైన వాళ్లకు ఒక వ్యవస్థ ఉండాలని ఈరోజు దానికి ఒక అడిషనల్ డిజిపి క్యాడర్ అధికారిని పెట్టి ఒక వ్యవస్థను బ్రహ్మాండంగా ఏర్పాటు చేసి, పోలీస్ స్కూల్‌ని ఏర్పాటు చేసినం కదా అధ్యక్షా.

ఇట్లా ఒక్కొక్కటిగా వారు పెండింగ్ పెట్టిపోయి మా నెత్తిమీద వెూపినా అన్ని రకాల సమస్యలను పరిష్కరించుకొంటూ మేము ముందుకు పోతుంటే, వారు మమ్మల్ని అవహేళన చేయడం, గవర్నర్ గారి ప్రసంగాన్నే తప్పుపట్టే విధంగా, గవర్నర్ గారిని కించపరచే విధంగా మాట్లాడటం సమంజసమా అని నేను అడుగుతున్నాను. గవర్నర్ గారి ప్రసంగం ప్రభుత్వం యొక్క ఆలోచనా విధానం. ప్రభుత్వం యొక్క భవిష్యత్ ప్రణాళిక. భవిష్యత్ ప్రణాళికనే గవర్నర్ గారు మాట్లాడుతారు తప్ప, గవర్నర్ గారు స్వంతంగా ఏమి ఆలోచన చేయరు. మంత్రివర్గ తీర్మానమే గవర్నర్ గారి ప్రసంగమని నేను చెప్పదలచుకున్నాను.

అదేవిధంగా ఆరోగ్యం విషయంలో, ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ ఒక డిజిటల్ హెల్త్ కార్డు ఇవ్వాలని అనుకుంటుంది. శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు.. by qualification he is an Engineer and by nature he is a Social Doctor.సామాజిక బాధ్యత, చైతన్యం కలిగిన వ్యక్తిగా, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ అయిన వారికి ఆ బాధ్యత ఇచ్చి ఈ రాష్ట్రంలో ఉన్న నాలుగు కోట్ల ప్రజలందరికీ ఒక హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేసి, హెల్త్ డిజిటల్ కార్డు క్రియేట్ చేయడమే కాకుండా, ఉస్మానియా యూనివర్సిటీ హాస్పిటల్ కుప్పకూలుతుంటే పట్టించుకోకుండా ఊరుకుంటే గోషావహల్ దగ్గర 30 ఎకరాల్లో దాదాపుగా రూ.3,000కోట్లతోని ఈరోజు ఉస్మానియా నూతన హాస్పిటల్‌ను నిర్మించడానికి శ్రీ దామోదర రాజనర్సింహా గారి నాయకత్వంలో ఈరోజు మా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ప్రజల వైద్యానికి సంబంధించింది కాదా అధ్యక్షా? వాళ్లు రాజీవ్ ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తే, ఆనాడు శ్రీ వై.ఎస్. రాజ శేఖర్ రెడ్డి గారు పేదవాడు కూడా అపోలో, యశోద లాంటి కార్పొరేట్ హాస్పిటల్‌లల్లోకి ఈ కార్డు తీసుకుపోతే బాజాప్తా వైద్యాన్ని అందించే విధంగా తేస్తే, దీనిని తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని దానిని నిర్వీర్యం చేసి, దానిని మూలకు పడేస్తే దానిని పది లక్షల రూపాయలకు పెంచి ప్రతి పేదవాడి ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత మా ప్రభుత్వానిది అని మేము తీసుకున్న నిర్ణయం మొదటి రెండు రోజుల్లోనే కాదా అని నేను అడుగుతున్నాను అధ్యక్షా. ఆ రాజీవ్ ఆరోగ్యశ్రీలో కూడా 163 మెడికల్ ప్రొసీజర్లను అదనంగా యాడ్ చేసి వివిధ రకాల డిసీజ్‌లు వస్తే కూడా వాళ్లందరికీ వైద్యాన్ని అందించాలని చెప్పి ఈరోజు మా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న మాట వాస్తవం కాదా అధ్యక్షా.

మెడికల్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు అని జి.ఓ.లు ఇచ్చి పోయిండు. ఎనిమిది మెడికల్ కాలేజీలకు అడ్మిషన్స్ కూడా ఇవ్వలేదు All India Medical Council. శ్రీ దామోదర్ రాజ నర్సింహ గారు, మా అధికారులు ఢిల్లీకి పోయి అక్కడ కూర్చొని ఆ ఎనిమిది మెడికల్ కాలేజీలకు అన్ని రకాలుగా రేషనలైజ్ చేసి కేంద్రం నుండి అనుమతులు తీసుకురావడం జరిగింది. ఎంతసేపున్నా, కేంద్రం మెడికల్ కాలేజీలు ఇవ్వలేదని అంటున్నారు. కానీ, నువ్వు అసలు లెటరే పెట్టలేదు. నువ్వు అడగనే లేదు. నీ తెలంగాణ రాష్ట్రానికి మెడికల్ కాలేజీలు కావాలని నువ్వు అడగనే లేదు. నువ్వు చేసిన తప్పిదాలను కప్పి పుచ్చుకోవడానికి మందిమీద నెట్టేసి ఒకటి కేంద్రం మీద, ఒకటి ప్రతిపక్షం మీద, ఒకటి కాంగ్రెస్ పార్టీ మీద, ఊరిమీద అందరిమీద నెట్టేసి నీ పాపాలన్ని కడుక్కోవాలని అనుకుంటే రికార్డులు అక్కడ ఉంటాయి కదా అధ్యక్షా.

ఉన్న వరంగల్ కానీ, అల్వాల్ గానీ, ఎల్.బి. నగర్ గానీ లేకపోతే నిమ్స్ గానీ మొదలు పెట్టించావు కాంట్రాక్టులకు ఇచ్చావు, కమీషన్లు తీసుకున్నావ్, పోయినవ్. ఈరోజు మేము వచ్చి నిరంతరం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారితో ప్రతినెలా పర్సనల్‌గా విజిట్ చేసి సమీక్షించుకొంటూ వాటిని వేగంగా పూర్తి చేసి జూన్ 2, 2025 లోపల ప్రారంభించాలని రాత్రి పగలు మా మంత్రిగారు వెంబడి పడి ఈరోజు వాటికి గ్రీన్ ఛానల్‌లో నిధులిచ్చి వాటిని పూర్తి చేసే ప్రయత్నం చేస్తున్నాం అధ్యక్షా. వైద్యం పట్ల మాకున్న చిత్తశుద్ధి వీటన్నింటి ద్వారా కనిపిస్తలేదా? ఎక్కడైనా చిన్న సంఘటన జరిగితే, దానిని తీసుకొని చిలువలు పలువలు చేసి, దానిని మొత్తం ప్రచారం చేసి మొత్తం వ్యవస్థ కుప్పకూలిందని అంటే, అందులో సమస్యలు లేవనెత్తుతున్నట్లు కనిపించడం లేదు అధ్యక్షా, వాళ్ల పైశాచిక ఆనందం కనిపిస్తోంది. సంతోషంతో గంతులేస్తున్నట్లు కనిపిస్తున్నారు అధ్యక్షా సమస్యను లేవనెత్తితే. ఇప్పుడు కమ్యూనిస్టు సోదరులున్నారు. ఎక్కడైనా ఏదైనా సమస్య జరిగితే, సమస్యను లేవనెత్తితే దానికోసం నిరసన వ్యక్తం చేస్తారు. దానికోసం వారు వీధుల్లోకి వస్తారు. వాళ్లు చెబితే, ఏదైనా ఉంటే సావధానంగా ఒక ఇష్యూని రెయిజ్ చేస్తున్నారు. దీనిమీద మనం అటెన్షన్‌తో ఉండాలని మనం అధికారులందరికీ సూచన చేస్తాం. వాళ్లు ఏమిటీ అధ్యక్షా, వాళ్లు అది వదిలేసి పైశాచిక ఆనందం ఏమిటీ అధ్యక్షా? తాండవం చేస్తుంటారు అధ్యక్షా. పొద్దున లేవంగానే టివి బ్రేకింగ్ చూసినా, పేపర్ చూసినా ఎవరైనా చచ్చిపోయారు అనంగానే కుటుంబం, కుటుంబమంతా తలుపులు మూసుకొని గంతులేస్తరు. ఇదెక్కడి పైశాచిక ఆనందం అధ్యక్షా?

అదేవిధంగా Infrastructure సంబంధించి – నూతనంగా తెలంగాణ రాష్ట్రానికి ఒక గొప్పగా మౌలిక వసతులు కల్పించాలి. హైదరాబాద్ నగరం అంతర్జాతీయ నగరం కావాలి. ప్రపంచ దేశాలతో పోటీపడాలి. పక్కనున్న బెంగుళూరో, ముంబాయో లేకపోతే చెన్నైయో, లేకపోతే ఢిల్లీ కాదు. న్యూయార్క్, టోక్యో, సియోల్ లాంటి నగరాలతో పోటీపడాలని, ఈరోజు మనవల్ల అయింది మనం చేసి కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకోవాలని మా ప్రభుత్వం చేస్తుంది. నిన్న, మొన్న ఆయన పదే, పదే ఢిల్లీ పోతున్నాడని ఏదో అన్నాడు. ఆ లిస్ట్ కూడా చెప్పదలచుకున్నాను ఈ సందర్భంగా. ఢిల్లీకి గోటీలాడుకోనీకి పోతున్నానా అధ్యక్షా నేనేమైనా? ఢిల్లీకి ఒక్కసారి కాదు, 32సార్లు పోయాను. భవిష్యత్తులో ఇంకా 300 సార్లు అయినా పోతాను. ఈ 15 నెలల్లో 32సార్లు ఢిల్లీ వెళ్లాను. 32సార్లల్లో 3సార్లు ప్రధానమంత్రిని కలిశాను. మిగతా కేంద్ర మంత్రులందరినీ కలిశాను. ఇన్‌క్లూడింగ్ కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో సహా ప్రతి ఒక్కరి కేంద్ర మంత్రులతో కలవడం జరిగింది. అసలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యొక్క సత్సంబంధాలను, రాజ్యాంగంలో పొందుపరచిన విధానాలను వీళ్లు మరిచిపోతే ఎట్లా అధ్యక్షా? కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల మధ్య ఉండాల్సిన, కొనసాగించాల్సిన సత్సంబంధాలు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉండే అంశాలు, రాష్ట్రప్రభుత్వ పరిధిలో ఉండే అంశాలు. కేంద్ర–రాష్ట్రపరిధిలో ఇద్దరిలో కలిసి ఉండే అంశాల ప్రాతిపదికన నిర్ణయాలు జరుగుతాయి. అనుమతులు ఇవ్వాలి, నిధులు ఇవ్వాలి. దానికి సంబంధించిన విషయాలను మనం విడమరచి చెప్పాలి. నేను ఢిల్లీకి పోయినప్పుడల్లా, ఢిల్లీకి పోయిండు, ఢిల్లీకి పోయిండు అంటరు. అవును ఢిల్లీకి పోయినా. దేశ ప్రధాన మంత్రిని కలిశాను. ఈదేశ ప్రధాన మంత్రిని గౌరవించే సంస్కృతి నాకు ఉంది. వారికి లేకపోవచ్చు. కేసుల కోసమే చీకట్లో కలుసుకుండవచ్చు వారు. మీ సంపాదన కాపాడుకోవడానికి మీరు ఎవరివైనా కాళ్లు పట్టుకోవచ్చు. నాకేముంది బాజాప్తా కలిశాను. బడేభాయి అన్నడు. Yes, on the floor, on record, నేను మళ్లీ ఒకసారి చెప్పదలచుకున్నాను. ఈ దేశ ప్రధానమంత్రి ఏ రాష్ట్రముఖ్యమంత్రికైనా పెద్దన్నలాంటి వాడే. రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాష్ట్రాల కూడికనే కేంద్రం. రాష్ట్రాలలో ఉండే ముఖ్యమంత్రులకు ప్రధాన మంత్రి పెద్దన్న లాంటి వాడు. ప్రధానమంత్రి తీసుకున్న నిర్ణయాలు, కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రాల అభివృద్ధి కోసం ఉపయోగపడుతాయి. ఇందులో రాజకీయం ఏముందీ అధ్యక్షా? రాజకీయాలు వచ్చినప్పుడు ఆయన భారతీయ జనతా పార్టీ నాయకుడు, నేను కాంగ్రెస్ పార్టీ నాయకుడిని. నా పార్టీ ప్లాట్‌ఫాంకు వచ్చినప్పుడు నా పార్టీ విధానం మాట్లాడుతాను. ప్రభుత్వం గురించి వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకోవాల్సిన సహకారం తీసుకుంటాను.

కొన్నిసార్లు వెళ్లినప్పుడు మిత్రుడు పాయల్ శంకర్ గారు వచ్చారు. రేపు వెళ్లాల్సి వస్తే మిత్రుడు మహేశ్వర్ రెడ్డి గారిని అయినా తీసుకొని వెళ్తాను. ఒకవేళ వాళ్లకు పరిచయాలు ఉన్నాయి, దానివల్ల తెలంగాణ రాష్ట్రానికి ఉపయోగం ఉందంటే. కిషన్ రెడ్డి గారిని నాలుగుసార్లు కలిశాను, మాట్లాడాము. నాకేముంది అధ్యక్షా? నిర్మలా సీతారాం గారిని, లేకపోతే అమిత్‌షా గారిని అందరినీ కలిశాను. నేను కలవని మంత్రి ఎవరైనా కేంద్రంలో ఉన్నరా? ఈ తెలంగాణ రాష్ట్రానికి సాధించుకోవాల్సిన అనుమతుల విషయంలో, నిధుల విషయంలో కేంద్రంలో ఉన్న ప్రతి ఒక్కరినీ కలిశాను. ప్రధానమంత్రి గారిని కలిసి నివేదిక ఇచ్చి. అక్కడినుండి మంత్రులకు పంపించి మంత్రులతోని follow up చేసి నేను ఒక ఐఏఎస్ అధికారి కంటే ఎక్కువ, ఒక క్లర్క్ కంటే ఎక్కువ ప్రతి టేబుల్ దగ్గరకు వెళ్లి తెలంగాణ రాష్ట్రానికి కావాల్సిన వాటి కొరకు నేను ప్రయత్నం చేశాను. అది తప్పా అధ్యక్షా?

నేను పోయి వచ్చినందుకు నేను సాధించింది.. వరంగల్ ఎయిర్‌పోర్ట్ నేను తెచ్చింది కాదా అధ్యక్షా. రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెండర్లకు వచ్చింది నావల్ల కాదా అధ్యక్షా? నాలుగు వేల కోట్ల ప్రపంచ బ్యాంక్ హెల్త్ ప్రాజెక్ట్ అప్రూవల్ తీసుకువచ్చింది నేను కాదా అధ్యక్షా? Defence Lands Exchange.. కంటోన్మెంట్‌లో రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పుడు, మన్మోహన్ సింగ్ గారు ఉన్నప్పటి నుండి ఇరవై ఏండ్ల నుండి మొదలుపెడితే ఈరోజు వరకు కంటోన్మెంట్‌లో Defence Lands రాలేదు అధ్యక్షా. వీళ్ల పదేండ్లలో కూడా తేలేకపోయారు. నేను ఢిల్లీకి పోయి నరేంద్ర మోడీ గారిని, రాజ్‌నాథ్ సింగ్ గారిని కలిసి ఉత్తర తెలంగాణ మొత్తం అక్కడికి రాగానే bottle neck అవుతోంది. రాజీవ్ రహదారి నుండి మొదలుపెడితే ట్రాఫిక్ అంతా అక్కడ జామ్ అవుతుంది. మీరు ఇవ్వాల్సిందే అనుమతులు అని వారిని అడిగితే, రాజ్‌నాథ్ సింగ్ గారు పెద్దమనసు చేసుకొని 160 ఎకరాల రక్షణ శాఖకు సంబంధించిన భూబదలాయింపు తెలంగాణ రాష్ట్రానికి చేశారు. చేసినప్పుడు నేను రాజ్‌నాథ్ సింగ్ గారిని అభినందించ వద్దా అధ్యక్షా? తప్పేముంది అధ్యక్షా? తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం, అభివృద్ధి కోసం ఒక మంత్రి సహకరించినప్పుడు ఎస్, ఆ మంత్రి నాకు సహకరించారని చెప్పడానికి భేషజాలు ఎందుకు అధ్యక్షా?

1.40 మ. | విధానపరమైన అంశాలలో మాకు వేరే అభిప్రాయము ఉండొచ్చు. కానీ, అభివృద్ధి విషయానికి వచ్చినప్పుడు తెలంగాణకు సహకరించిన వాళ్ళను మనమెందుకు అభినందించ వద్దు? ఈరోజు డిఫెన్స్ ల్యాండ్స్‌ను సాధిస్తే, ఆయనెప్పుడో 2015, 2016లో పోయి కాగితమిచ్చినని దాన్ని ట్విట్టర్‌లో పెడతాడు. అసలు కొంచెమన్నా...,

(ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ గారు 'సిగ్గుండాలి' అనడం వినిపించింది)

అదేదో మా ఆది శ్రీనివాస్ అన్నది ఉండాలి కదా అధ్యక్షా.

అరే, నేను పోయి కూర్చొని, మంత్రులని కలిసి, అధికారులని పిలిచి, పాపం, పెద్దమనిషి రాజ్‌నాథ్‌సింగ్ గారు అందరినీ పిలిచి, సమీక్ష చేసి, అరే యంగ్ చీఫ్ మినిస్టర్ వచ్చిండయ్యా, మనం చేయాలి, తెలంగాణకు మనం చేయాల్సిన అవసరం కూడా ఉందని ఆయన పిలిచి ఇస్తే, దాన్నీ తప్పుపడతారు, రాజ్‌నాథ్‌సింగ్ గారిని కలిసిండని.

అదేవిధంగా, Indian Institute of Handloom Technology..., పీయూష్ గోయల్‌ని కలిసి పదేళ్ళు మీరు తేలేనిది, ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు దగ్గరుంది అధ్యక్షా, Indian Institute of Handloom Technology. ఎవడన్నా అక్కడ చదువుకోవాలంటే నెల్లూరు పోవాలి. నేనెళ్ళి, పీయూష్ గోయల్‌ని కలిసి సాధించుకొని వచ్చాను. దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టిన. అదేవిధంగా పి.ఎం.మిత్రా పార్క్, వరంగల్ ఏదైతే టెక్స్‌టైల్ పార్క్ ఉందో, దానికి నిధులు పెండింగ్ ఉంటే, దాన్ని సాధించుకుని వచ్చిన. నిమ్జ్-జహీరాబాద్‌కి రూ. 1200 కోట్లు ప్రాజెక్టు అప్రూవల్ మాత్రమే కాదు, రూ. 1200 కోట్లు తీసుకొచ్చినా అధ్యక్షా.

అదేవిధంగా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ..., 2014 పునర్విభజన చట్టంలో పొందుపరచబడిన రైల్వేకోచ్ ఫ్యాక్టరీ పదేళ్ళుగా నువ్వు సాధించకపోతే, పళ్ళికలించుకుంటూ ఈడ కూర్చుంటే, ఢిల్లీకి వెళ్ళి అశ్వనీవైష్ణవ్‌తో నేను మాట్లాడి ఈరోజు రైల్వేకోచ్ ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం నుండి మనం సాధించుకున్నాం, అధ్యక్షా. ఇవాళ మెట్రోరైల్ ఎక్స్‌టెన్షన్ మీద మనం కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిస్తున్నాం. రీజినల్ రింగ్‌రోడ్డు సదరన్ పార్ట్‌కు మనం అడుగుతున్నాం. మూసీ నదీ పరీవాహక

ప్రాంతంలో నిధుల కోసం ఈరోజు కేంద్ర ప్రభుత్వాన్ని మనం పదేపదే సంప్రదిస్తున్నాం. రేపు ఏప్రిల్‌లో జరగబోయే భారత్ సమ్మిట్‌కు వంద ప్రపంచ దేశాల నుండి మేథావులందరూ తెలంగాణకు వచ్చి, తెలంగాణ రైజింగ్-2050 పాలసీ డాక్యుమెంట్‌లో పార్టిసిపేట్ చేయడానికి ప్రపంచంలో ఉన్న వంద దేశాలకు సంబంధించిన ప్రతినిధులు, పాలనలో ఉన్నవాళ్ళను తెలంగాణ రాష్ట్రానికి ఆహ్వానించినం, మీరు విదేశాంగ శాఖగా మాకు సహకరించాలని జయశంకర్‌ను కలిసి రిక్వెస్ట్ చేసినం. మే నెలలో మే-7 నుండి మే-31 వరకు మిస్ వరల్డ్, ప్రపంచ అందగత్తెల పోటీని మన హైదరాబాద్ నగరంలో నిర్వహించబోతున్నాం అధ్యక్షా. 72 సార్లు నిర్వహిస్తే, ఈ దేశంలో అమితాబ్‌బచ్చన్ ఒక్కసారి ముంబైలో చేసిండు. ప్రపంచ దేశాలలో జరిగింది అధ్యక్షా. ఇయాల, ఈ హైదరాబాద్ నగరం, మన టూరిజాన్ని ప్రపంచ దేశాలకు తెలియజెప్పడానికి టూరిజం డిపార్ట్‌మెంట్ నేతృత్వంలో ప్రపంచ దేశాల అందగత్తెల పోటీని ఇయాల హైదరాబాద్ నగరంలోకి మనం తీసుకొచ్చాం, అధ్యక్షా. మిస్ వరల్డ్, మే-7 నుండి మే-31 వరకు హైదరాబాద్ నగరంలో జరగబోతోంది. 140 దేశాలకు సంబంధించిన ప్రతినిధులు, 3 వేల టీవీ ఛానెల్స్, మీడియా ఛానెల్స్ వచ్చి నెల రోజులు తెలంగాణ రాష్ట్రంలో ఉండబోతున్నాయి. వాటికి సంబంధించిన క్లియరెన్సులు ఇవాళ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి తీసుకోవడానికి ఎక్కడా ఇబ్బంది జరగొద్దని చెప్పి జైశంకర్ గారిని కలిసినా.

స్టేట్ ఇంట్రెస్ట్‌తో నేను ఢిల్లీకి వెళ్తే, నేను ఇంకోసారి లెక్కలు చెప్తా, అధ్యక్షా. నేను ఎప్పుడు పోయినా కమర్షియల్ ఫ్లైట్‌లో పోయినా. ఛార్టర్డ్ ఫ్లైట్‌లో ఒకట్రెండుసార్లు పోయిన్నేమో, ఎప్పుడు పోయినా కమర్షియల్ ఫ్లైట్‌లో సామాన్యులతోపాటు మామూలు టికెట్ కొనుక్కొని పోయినా అధ్యక్షా, ఇన్నిసార్లు నేను. మీలాగా దుబారా చేయలె. ఏడికి పోయినా, దేవుడికి మొక్కుతా, గవర్నమెంటు పైసలిస్తా. మొక్కులేమో ఈయనవి, పైసలేమో గవర్నమెంటువి. కిలోల కొద్దీ బంగారము..., మొక్కు ఏదైనా ఉంటే, అది వ్యక్తిగతం అధ్యక్షా. ప్రభుత్వం సొమ్ముతో ఎవ్వరూ మొక్కుబడులు తీర్చుకోరు. ఏడికి పోయినా ఆయనకు ఛార్టర్డ్ ఫ్లైట్‌లలో పోయిండు. నేనేమన్నా దుబారా చేసిన్నా అధ్యక్షా. లెక్కలు తీద్దం. దానిక్కూడా లెక్క తీస్తం. మీరెన్నిసార్లు పోయిన్రు, ఎక్కడెక్కడికి పోయిన్రు, నేనెక్కడికి పోయిన, నేను పోయినప్పుడల్లా ఏం సాధించుకొని వచ్చిన, ఏం తెచ్చిన .. లెక్కలు తీస్తం. ఈ కడుపుమంటేందో నాకర్థం కావడం లేదు అధ్యక్షా. కేంద్ర ప్రభుత్వంతోని సత్సంబంధాలుండి, మోడీ గారితో నవ్వుకుంటా ఫోటో దిగితే..., చూసినవా, మోడీ గారితో ఫోటో దిగిండు. అంతే. ఆయన ప్రధానమంత్రి. సహకారం అడుగుతున్నం మనం, ముఖ్యమంత్రిగా. రాని విషయాలేమైనా ఉంటే, మనం పోరాడుతున్నము. పోరాటంలో ఏమైనా వెనకడుగు వేసినమా?

అదేవిధంగా పూడూరులో 'లో ఫ్రీక్వెన్సీ నేవీ రాడార్ స్టేషన్', పదేళ్ళు నువ్వు పక్కనబెడితే, మీకు తెలుసు, తమరి నియోజకవర్గానికి ప్రక్కన పూడూరు దగ్గర..., 3 వేల ఎకరాలు. దేశ భద్రతకు సంబంధించిన ఆ ప్రాజెక్టును పదేళ్ళు నువ్వు పక్కనబెట్టినవు. దేశ భద్రతకు సంబంధించి పదేళ్ళు నువ్వు అడ్డంబెట్టి, ఆ ప్రాజెక్టును నువ్వు పక్కనబెట్టినవు. ఆ ప్రాజెక్టు ఎంత కీలకమంటే, బే ఆఫ్ బెంగాల్‌లో ఎక్కడైనా శత్రు దేశాల నుండి ఏదైనా ప్రమాదం ఈ దేశానికి పొంచి ఉంటే, అక్కడ చిన్న కదలిక కదిలినా ఇక్కడి నుండి రీడ్ చేసి వెంబడే మన నిఘా వ్యవస్థల్ని అప్రమత్తం చేయడానికి అవసరమైన ప్రాజెక్టు అది. 3 వేల కోట్ల రూపాయలతో ఇక్కడ జరిగేదాన్ని నువ్వు పెండింగు పెడితే, తక్షణమే ఆ 3 వేల ఎకరాల భూమిని క్లియర్ చేసి ఆ ప్రాజెక్టుని తీసుకొచ్చి, ఈరోజు దేశ భద్రత విషయంలో రాజకీయాలకు అతీతంగా నేను వ్యవహరిస్తే, నువ్వు ధర్నాలు చేస్తవా? ఈ దేశమే భద్రంగా లేకపోతే దేశానికి రక్షణ లేకపోతే, ఈ దేశాన్ని రక్షించే సైనికులకు సహకరించకపోతే, నీకు దేశభక్తి ఉన్నట్టా! లేకపోతే నువ్వు దేశద్రోహివా అని అడుగుతున్నా అధ్యక్షా, ప్రతిపక్ష పార్టీని.

నాకేముంది అధ్యక్షా, అక్కడ 'లో ఫ్రీక్వెన్సీ నేవీ రాడార్ స్టేషన్' కడితే, నాకేమైనా కాంట్రాక్ట్ వస్తదా? ఈ దేశ భద్రత అధ్యక్షా. రాజ్‌నాథ్‌సింగ్ గారో, నరేంద్ర మోడీ గారో వాళ్ళింటి కోసం కట్టడం లేదు కదా! అధ్యక్షా, రాహుల్ గాంధీ గారో, లేకపోతే ఇంకొకరో వాళ్ళ కోసం కట్టడం లేదు కదా! అధ్యక్షా. దేశ భద్రత కోసం కట్టే దానిలో నీ కుత్సితమైన రాజకీయాలు, నీ కలుషితమైన ఆలోచనలు. నీకు 50 ఎకరాల భూమి ఇయ్యలేదని, నీ కొడుకు ఇంటికి వస్తలేడు, వాస్తు కోసం ఏదో

కట్టాలని డిఫెన్స్ భూములు అడిగితే ఇయ్యలేదని పగబట్టి, కేంద్ర ప్రభుత్వాన్ని, దేశ రక్షణని పణంగా పెడతవా? అట్లాంటిది నేను పరిష్కరించిన అధ్యక్షా, ఈరోజు నేను ఢిల్లీకి వెళ్ళడం వల్ల. నిన్నగాకమొన్న గచ్చిబౌలి స్టేడియంలో మొత్తం డిఫెన్స్ ఎక్విప్‌మెంట్‌కు సంబంధించిన ఎగ్జిబిషన్‌ను 3 రోజులు పెట్టిన. లక్షలాది మంది విద్యార్థులు అక్కడికొచ్చి చూసిపోయారు. డిఫెన్స్ మొత్తం వ్యవస్థల్నే అక్కడికి తీసుకొచ్చి ఎగ్జిబిషన్ పెట్టించిన అధ్యక్షా, నేను.

ట్రైనేషనల్ ఫుట్‌బాల్ ఈవెంట్స్ నేనిక్కడ ఆర్గనైజ్ చేసిన అధ్యక్షా, స్పోర్ట్స్ కోసం. ప్రధానమంత్రిని కలిసి లెటరిచ్చిన, అధ్యక్షా. 2036లో జరగబోయే ఒలంపిక్స్ గేమ్స్ మా హైదరాబాదు నగరంలో నిర్వహించాలి, క్రీడాకారులని మేము తయారు చేస్తాం, మేం యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీని స్టార్ట్ చేసినం. సౌత్‌కొరియాతో ఒప్పందం చేసినం. ఆస్ట్రేలియాతో ఒప్పందం చేసినం. క్రీడాకారులను ఉత్పత్తి చేసే రాష్ట్రంగా తెలంగాణ ఉంటుంది. దేశంలో ఉండే ఏ క్రీడాకారుడికైనా మేము శిక్షణనిచ్చే వ్యవస్థ, తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్నాం, మాకు అవకాశమివ్వండని కేంద్ర ప్రభుత్వాన్ని నేను అడిగొచ్చిన. స్పోర్ట్స్ మినిస్టర్ విజిట్‌కు వస్తున్నాడు. స్పోర్ట్స్ మినిస్టర్ మాండవీయ... మనకు కొన్ని ఫండ్స్ కూడా రిలీజ్ చేస్తావని ఒప్పుకున్నాడు. సో, మా రిలేషన్ రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడాలి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించాలని మేము ప్రయత్నం చేస్తుంటే, మీరు అందులో కూడా మీ వంకర ఆలోచనలనే పెట్టి, వంకరటింకరగా ఆలోచన చేసి, ఎంతకాలం ఈ వంకరటింకర రాజకీయాలతోటి బతుకుతారు, కాలం వెళ్ళదీస్తరని నేను అడగదలచుకున్నాను, అధ్యక్షా.

అదేవిధంగా అధ్యక్షా, పెట్టుబడులు. శ్రీధర్ బాబుగారూ, నేనూ, ముఖ్యమంత్రయిన ఒకటిన్నర నెలలో దావోస్ కెళ్ళాం. రూ. 40 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చినం. ఆ తరువాత మొన్న 2025 జనవరిలో వెళ్ళాం. లక్షా డెబ్భై ఎనిమిది వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొచ్చినం. ఈ 15 నెలల్లో 2 లక్షల 20 వేల కోట్ల రూపాయలు మేము ఈ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చినం.

(ట్రైజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అమెజాన్ లాంటి కంపెనీలు రూ. 60 వేల కోట్లు తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టినయి, because of our policies. పదేళ్ళు నువ్వు పాలసీ లేకుండా ప్రభుత్వాన్ని నడిపినవు. నచ్చితే నజరానా, లేకపోతే జుర్మానా విధానంతోటి తెలంగాణ రాష్ట్రాన్ని మొత్తం సర్వనాశనం చేసినవు. నచ్చితే నజరానా, లేకపోతే జుర్మానా విధానాన్ని రద్దుచేసి, Telangana State Government కు ఒకపాలసీ ఉన్నది, ఈ పాలసీ ఫ్రేమ్‌లో ఎవ్వరు వచ్చినా, వాళ్ళందరినీ మేము ఆదుకుంటాం, లేకపోతే, వారికి అవకాశాలిస్తమని చెప్పి, ఎన్ని పాలసీలు చేసినం అధ్యక్షా. ఎంఎస్ఎంఈ పాలసీ చేసినం, ఐటి అండ్ ఇండస్ట్రీస్ నుంచి, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ చేసినం ఎనర్జీ డిపార్ట్‌మెంట్ నుంచి, టూరిజం పాలసీ చేసినం, మైన్స్ పాలసీ చేసినం, భూభారతి పాలసీ,లా చేసినం... ఇట్ల ప్రతీదీ మేమొక పాలసీ తీసుకొని, విధానాలను తీసుకొని, ఈరోజు ఈ పాలసీలో ఎవ్వరు ఫిట్ ఇన్ అయితే, వాళ్ళందరికీ అవకాశాలిస్తమని మేము రాత్రింబవళ్ళు పనిచేసి, అధికారులను సమన్వయం చేసుకొని మేము ముందుకెళ్తుంటే, పరిపాలన మీద పట్టు రాలేదంటారు.

పట్టంటే ఏంది? అధ్యక్షా. ఉత్తగనే ముద్ర వేసి రాజయ్య గారిని ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించినట్టా? ఈటల రాజేందర్‌ని ఎత్తి బయట పడేసినట్టా? నువ్వు పెట్టిన దొంగ సంతకాలు పెట్టకపోతే, అధికారులను తీసేసినట్టా? ఏంది, పట్టంటే? పట్టంటే పాలసీలలో అధ్యక్షా. నిర్ణయాలు, విధానపరమైన నిర్ణయాలు చేస్తే పట్టు వచ్చినట్లు అధ్యక్షా. ఇద్దరు మంత్రులను తీసి బయటపడేస్తేనో, ఇద్దరు అధికారులను శిక్షిస్తేనో పట్టు వచ్చినట్టు కాదు అధ్యక్షా. అట్లాంటి పట్టు గురించి నేను ఆలోచన చేస్తలేను. అట్లాంటి పరిస్థితి వస్తే, మొదట మిమ్మల్ని తీసి లోపలేయాల్సి వస్తది, వాళ్ళను కాదు. పరిపాలన పారదర్శకంగా ఉండాలి, ప్రజలకు ఉపయోగపడాలి, ఆ విధానం మనం తీసుకురావాలని ఇవాళ పాలసీ మేకింగ్‌లో మా టైమ్ అంతా స్పెండ్ చేసి, మంత్రులందరినీ సమన్వయం చేసుకుంటున్నాం అధ్యక్షా.

సివిల్ సప్లైస్‌లో కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులు నువ్వు తెచ్చుకోకపోతే, ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు పోయి పది మీటింగులు చేసిండు, ఈరోజు దాదాపుగా రూ.2000

కోట్లు కేంద్రం నుంచి అదనంగా నిధులు నువ్వు వదిలేసిపోయినయి తెచ్చుకురావలసివస్తోంది. నువ్వారోజు సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌లో అప్పులు చేసి తెస్తే, రూ. 1450 కోట్లు వదిలేసి పోతే, రూ. 2000 కోట్లు మిత్తి అయ్యింది.

రోడ్లు, నేషనల్ హైవేస్ నువ్వు పెండింగు పెట్టిపోతే, వెంకటరెడ్డిగారు పోయి కూర్చొని, నితిన్ గడ్కరీతో వారికున్న పరిచయాన్ని పెట్టి, స్టేట్‌లో ఉండే నేషనల్ హైవేస్, శ్రీశైలం నేషనల్ హైవే గానీ, ఎలివేటెడ్ కారిడార్స్ గానీ, వాటన్నింటినీ ఈరోజు వెంబడపడి, పదే పదే ఫాలో అప్ చేసి తెచ్చుకుంటున్ను, అధ్యక్షా. ప్రభుత్వం తోటి నిరంతరం సంప్రదిస్తున్నాం అధ్యక్షా. నిరంతరం సంప్రదించుకుంటూ, ఈరోజు రోడ్లు వేయడానికి ప్రభుత్వం దగ్గరకి నిధులకు వెళ్తే, యాన్యుటీ బేసిస్ మీద ఈరోజు పంచాయతీ, ఆర్ అండ్ బి అన్నింటినీ కూడా ఒక పాలసీ కిందకు తీసుకొచ్చి, హ్యామ్ కింద ఈరోజు రోడ్లిచ్చి, ప్రతి గ్రామ పంచాయతీకి, 12 వేల పైచిలుకు గ్రామపంచాయతీలుంటే, నువ్వు నాలుగైదు వేలు తాండాలను, గూడెంలను గ్రామపంచాయతీలు చేసినవు. ఆ తాండాలు, గూడెంలకు ఒక్క రోడ్డైనా ఉందా? ఇయాల తాండాలను, గూడెంలను గ్రామపంచాయతీలు చేసి, గ్రామ కార్యాలయాలు లేవు, రోడ్లు లేవు, త్రాగడానికి నీళ్ళు లేవు, వాటిని గ్రామపంచాయతీలని బోర్డులు తగిలించి, వాళ్ళను తన్నుకునేటట్లు చేసి, ఈరోజు సర్వం దెబ్బతీస్తే, ప్రతి గ్రామపంచాయతీ నుండి కనీసం ఒక బి.టి. రోడ్డుండాలి మండల కేంద్రానికి అనే ఒక విధానాన్ని తీసుకొచ్చి ఈరోజు రాష్ట్రం మొత్తం ఎట్ ఏ టైమ్ హ్యామ్ విధానంలో, అదే విధంగా మండలం నుండి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డుండాలి, జిల్లా కేంద్రం నుండి రాష్ట్ర రాజధానికి ఫోర్‌లైన్ ఉండాలని ఈరోజు హ్యామ్‌లో పాలసీ తీసుకొచ్చి చేస్తున్నాం అధ్యక్షా.

1.50 మ. ఒక పాలసీ చేయాలంటే మీకు తెలువదా ఎంత సమయం పడుతుందో, ఎన్ని రకాలుగా మనం చూసుకోవాలో? ఇలాంటి కలుషితమైన మనషులు ఉండి ఏమైనా ఆరోపణ చేయాలని చేస్తుంటే, ఈరోజు మేము తీసుకువస్తున్న విధానాలు మీకు తెలియదా? హైదరాబాదు నగరంలో ఔటర్ రింగ్ రోడ్డులోపల గ్రామ పంచాయతీ ఉంది, మున్సిపాలిటీ ఉంది, మున్సిపల్ కార్పొరేషన్ ఉంది, GHMC ఉంది. నాలుగు రకాల పరిపాలన వ్యవస్థలు ఉంటే, ఎవరికి తోచినట్లు వాడు చేస్తుంటే, దేనికి, దేనికి పొంతన లేకపోతే, ఔటర్ రింగ్ రోడ్ మొత్తాన్ని inside of Outer Ring Road కి సంబంధించిన Core Urban Region అని తీసుకువచ్చి గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు అన్నింటినీ ఒక యూనిట్ క్రింద తీసుకొచ్చి కోర్ అర్బన్ రీజియన్ మొత్తం నెట్ జీరో సిటీ కింద కాలుష్యాన్ని నియంత్రించాలని 3000 ఆర్.టి.సి. ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావాలని, ఎలక్ట్రిక్ వెహికల్స్‌కి జీరో ట్యాక్స్, ఈ రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వెహికల్ ఎవరు కొన్నా పన్ను లేకుండా, జీరో ట్యాక్స్ వేసింది దేశంలో మన రాష్ట్రం. ఈరోజు ఎలక్ట్రిక్ ఆటోలు కొనుక్కుంటే పన్ను రద్దు చేసింది మనం.

ఈరోజు నాలాలు, రోడ్లను, చెరువులను, కుంటలను ఆక్రమించుకుంటుంటే, చెరువులను ఆక్రమించుకున్న వారి మీదకు పోయినప్పుడల్లా పెడబొబ్బలు పెడుతారు. ఎందుకంటే, వాళ్ళాల్లే కదా ఆక్రమించుకున్నది. చెరువులు మాయమైపోయినాయి. చెరువులను మింగేశారు. ఆ మింగేసిన చెరువులను పునరుద్ధరించాలని చేస్తే వీళ్ళు గగ్గోలు పెడుతున్నారు. మొత్తం రియల్ ఎస్టేట్ పడిపోయిందంటారు. చెరువులున్నవి ఎన్ని, చెరువుల దగ్గర ప్రాజెక్టులు కట్టినవెన్ని, కట్టినవాటిని కూలగొట్టినవెన్ని, లెక్క తీయండి. మీరు చేసిన దుర్మార్గం వల్ల, డిమాండ్ అండ్ సప్లైలో ఒక ఎకరానికి 5 లక్షల స్క్వేర్ ఫీట్ అనుమతివ్వడంతో ఒక 25 ఎకరాలలో 3,200 అపార్ట్‌మెంట్లు వచ్చినాయి. ప్రతి అపార్ట్‌మెంటుకు మూడు కార్లు వేస్తే, 10 వేల కార్లు 25 ఎకరాలలో ఉంటున్నాయి. పొద్దుగాల 09.30 గంటలకి ఆఫీసుకు వెళ్ళడానికి అందులో 1/3 ఒక 25 ఎకరాలలో ఉన్న కార్లు రోడ్డు ఎక్కితే మూడున్నర వేల కార్లు రోడ్డెక్కుతున్నాయి అరగంటలో. అట్లాంటిది 30 వెంచర్లు ఒక దగ్గరుంటే లక్ష కార్లు రోడ్డెక్కితే అసలు ట్రాఫిక్ ఉంటదా? ఈ అపార్ట్‌మెంట్స్‌కు తగ్గ డ్రైనేజ్ వ్యవస్థ ఉందా? ఈ 3,000 అపార్ట్‌మెంట్లలో ఒకొక్క అపార్ట్‌మెంట్‌లో 5 ACలు పెట్టుకుంటే, ఆ ACలతోని ఉత్పన్నమయ్యే కాలుష్యం ఎంత అని నేను అడుగుతున్నాను? ఎట్లా ఈ నగరాన్ని సర్వనాశనం చేసి, 10-20 శాతం కమీషన్లు తీసుకొని అనుమతులు ఇచ్చి, ఇవాళ... హైరైజ్‌లు కట్టద్దంటలేము. ఆకాశహర్మ్యాలు కట్టాలి,

గతంలో కాంగ్రెస్ పాలసీ తెచ్చింది. ఆకాశ హర్మ్యాలు కట్టాలంటే విడ్త్ తగ్గాలి, పొడువు పెరగాలి. ఓపెన్ ఏరియా ఎక్కువుండాలి. ప్రతి ఎకరాకు ఎంత స్క్వేర్ ఫీట్ అనుమతిస్తున్నావనేది లెక్క, ఎంత హైట్ పోతున్నావనేది కాదు. ఒకప్పుడు 1,25,000, 1,50,000 స్క్వేర్ ఫీట్ ఒక ఎకరానికి అనుమతుంటే, ఈ దుర్మార్గుడు, మున్సిపల్ శాఖ మంత్రి అయినాక 5 లక్షలకు పెంచి, లక్ష స్క్వేర్ ఫీట్ కమీషన్ల క్రింద కొట్టేసిన చరిత్రవాళ్ళది. ఎన్ని ఇచ్చారో అన్నింటి మీద .. చిత్తశుద్ధి ఉంటే రా, ఈ సభకు వచ్చి నువ్వు ఇచ్చిన అనుమతులేంటి, అనుమతుల వెనకాల జరిగిన కుంభకోణం ఏంది, విచారణకు వచ్చి నువ్వు డిమాండ్ చెయ్యి, అప్పుడు చెబుతా నీ సంగతి.

ఈ రకంగా ఈరోజు అందుకే Outer Ring Road inside Core Urban Region, Outer Ring Road outside up to Regional Ring Road వరకు semi-urban Region RRR నుంచి అవతల రూరల్, ఇక్కడున్న పరిశ్రమలన్నింటిని కూడా బయటకు తరలించాలి, పారిశ్రామిక వాడలను ఇవ్వాలి పెట్టుబడులు పెట్టాలి, ఉద్యోగాలు పెంచాలి, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఒక బృహత్ ప్రణాళిక తీసుకువస్తూ ఒక ఫ్యూచర్ సిటీని నిర్మించుకుంటున్నాం. దాని కోసం future City Development Authority ని క్రియేట్ చేసినాం. ఒక ప్రత్యేకమైన ప్రణాళిక ద్వారా నాగార్జున సాగర్ రోడ్డు నుంచి శ్రీశైలం రోడ్డు మధ్యలో 56 రెవెన్యూ విలేజీలు, 74 గ్రామాలను ఒక future City క్రింద లక్షాలైన ఎకరాలతోని ఒక అద్భుతమైన నగరాన్ని.. ఒకప్పుడు చంఢీఘర్‌ను ప్రణాళిక బద్దంగా నిర్మించారని చెప్పారు. ఈ దేశంలో మళ్ళీ ఆ తరువాత ఒక ప్రణాళిక బద్దమైన నగరం రాలేదు. అమరావతిలో వాళ్ళేదో ప్రయత్నం చేశారు, అది ఆగిపోయింది. ఈరోజు మనం ఒక future City Development Authority ని క్రియేట్ చేసి, ప్రపంచ దేశాలతో పోటీ పడే ఒక గొప్ప నగరంగా నెట్ జీరో సిటీ, కాలుష్యం లేని పర్యావరణ పరిరక్షణతోటి ఒక సిటీని నిర్మించాలని ప్రయత్నం చేస్తే దానికి కాళ్ళు అడ్డం పెడుతున్నారు. HMDA చేస్తే దానికి కాళ్ళు అడ్డం పెడుతారు. అసలు.. అంటే.. ఏదీ జరగొద్దు అంటారు, నేనొక్కటే అడగదలచుకున్నాను, పరిశ్రమలు రావద్దు, అభివృద్ధి జరగొద్దు, నగరాలు నిర్మించొద్దు, మూసీని ప్రక్షాళణ చేయద్దు, మెట్రో విస్తరించొద్దు, రీజనల్ రింగ్ రోడ్ ఇయద్దు, రీజనల్ రింగ్ రోడ్లు వద్దు, డ్రై పోర్టు వద్దు, ఆంధ్రప్రదేశ్‌లో ఉండే పోర్టుకు డెడికేట్ అయ్యే Greenfield National Highway వద్దు, రైల్వే లైన్ వద్దు. ఏదీ వద్దు అని అంటే తెలంగాణ రాష్ట్రం దివాలా తీయదా?

ప్రతిపక్షంగా వారు చెప్పాల్సిన లగచర్ల, తమరి అమ్మమ్మగారి ఊరు అధ్యక్షా, మీకు తెలుసు, పోలెపల్లి ఇవన్నీ, తమరు అక్కడ్నే పెరిగారు. 1300 ఎకరాలల్లో మనం ఒక పారిశ్రామిక వాడను తీసుకువచ్చి మనం వెనుకబడిన ప్రాంతంలో వేలాది మంది నిరుద్యోగ యువకులకు, ఆడబిడ్డలకు ఉద్యోగ అవకాశమివ్వాలని ముఖ్యమంత్రి అయిన నేను, తమరు స్పీకర్ అయ్యారు, మన ప్రాంతంలో ఒక ప్రాజెక్టు తీసుకుంటే, కలక్టర్లను, అధికార్లను బండ రాళ్ళతో కొట్టిస్తారా? ఇది మంచి పద్ధతా? కొట్టిన వాళ్ళ మీద కేసు పెడితే అది తప్పు, అత్యుత్సాహం అంటారు. పోలీసులు ఏం చేస్తారు? కలెక్టర్లను కొట్టొచ్చా, రాళ్ళతోని చంపవని వీళ్ళు ఆదేశాలివ్వచ్చా? వాళ్ళ మాజీ ఎమ్మెల్యే చంపు నేను వస్తా అని చెప్పింది నిజం కాదా? వాళ్ళ మీద కేసు పెడితే దానిని తప్పంటారా? అంటే, రేపు ఒకవేళ మీ మీద దాడి జరిగితే కేసులు కట్టొద్దా? మీరెక్కడైనా పర్యటనకు పోయారు, సేమ్ అట్లాగనే అక్కడ కొంత మంది ప్రజలు పరిశ్రమలు కావాలి, పరిశ్రమలు పెట్టాలి, అడ్డుకుంటున్నందుకు మిమ్మల్ని కూడా బండరాళ్ళతో కొడతామని మీ కార్ల మీద బండ రాళ్ళు ఎత్తేసి, మిమ్మల్ని చావు బ్రతుకుల మధ్యలో పరిగెత్తిచ్రినుకో ప్రజలు, అప్పుడు కూడా కేసు పెట్టొద్దా మరి చెప్పండి ఆ మాట? చెబితే ఆటవిక రాజ్యానికి పదిలేద్దాం, ఎవరిపై ఎవరైనా దాడులు చేసుకోవచ్చు, ఎట్లైనా పోదాం. మీకు రక్షణ కావాలి, రక్షణ వలయం ఉండాలి, మిమ్మల్ని ప్రభుత్వాలు కాపాడాలి, కానీ, ప్రభుత్వంలో 24 గంటలు పని చేసే అధికార్లను, రెవెన్యూ సిబ్బందిని కాపాడొద్దా? ఇతర శాఖ సిబ్బందిని మేము కాపాడొద్దా? దాడులు చేసిన దుర్మార్గుల మీద కేసులు కట్టొద్దా? ఎట్లా అధ్యక్షా? దాడి అనేది దాడే. నిరసన తెలుపడానికి, ధర్నా చేయడానికి ఇందిరా పార్కును ఓపెన్

చేశాం కదా? మీరు మూసేస్తే. ఇందిరా పార్కు దగ్గర ధర్నా చేయండి, కూర్చోండి, నిరసన తెలుపండి. ప్రతి దానికి ఒక పద్ధతి ఉంది. భౌతిక దాడులను మనం ప్రోత్సహిద్దామా? ఇదేనా వీళ్ళు నేర్పిన సంస్కృతి. ఇదేనా వీళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో పెంపొందించదలచుకున్నది? చేయెుద్దా తెలంగాణను అభివృద్ధి. పరిశ్రమలు రావద్దా, పెట్టుబడులు పెట్టోద్దా? నిరుద్యోగ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వద్దా? ఈ విద్యార్థులకు చదువు చెప్పొద్దా? Young India Skills University వద్దా, Young India Sports University వద్దా, Young India Integrated Residential Schools వద్దా? ఏం చేయాలో వారిని చెప్పమనండి వచ్చి? పెద్దలు చంద్రశేఖర్ రావుగారిని రమ్మనండి, నేను తమరి ద్వారా మాటిస్తున్నాను చంద్రశేఖర్ రావుగారికి నా సభ్యులందరికీ నేను చెబుతున్నా, వారొస్తే వారి గౌరవానికి భంగం కలిగించవము, హుందాగా వ్యవహరిస్తాము, వారి అనుభవాన్ని రంగరించి సలహాలు, సూచనలు ఇవ్వమనండి. నూటికి నూరు శాతం ఈ ప్రభుత్వానికి వారు సహేతుకమై సలహా సూచనలిస్తే పాటించడానికి సిద్ధంగా ఉన్నాం. అనుభవం కలిగిన వాడు కాబట్టి చెప్పమనండి. నేను ఏదీ చెప్పను, ఏది చేస్తే దాన్ని చేయనీ అని కాళ్ళల్లో కట్టె బెడుతాను, నిన్ను కింద పడేస్తానని అంటే ఎట్లా అధ్యక్షా? ఏం చేయాలి? నాకున్న పరిష్కారం ఏందో మీరు చెప్పండి? నాకు మీరన్నా దశా దిశ నిర్దేశం చేయండి అధ్యక్షా ఇట్లా చేసేటోల్లను ఏం చేయాలో ఒకసారి మీరు చూసి..

ఈరోజు మనకు అమెరికా, సౌత్ కొరియా పర్యటనల నుంచి తెచ్చిన పెట్టుబడులే కాదు, ఐ.టి. దిగ్గజాలైన Google, Microsoft ఈరోజు హైదరాబాదులో వ్యాపారాలను విస్తరించినాయి. AI ఆధారిత Accelerator Centre నెలకొల్పేందుకు గూగుల్ ఒప్పందం చేసుకుంది. మైక్రోసాఫ్ట్ కంపెనీ రూ.15 వేల కోట్ల పెట్టుబడితో Research and Development Hub నెలకొల్పింది. HCL, Infosys, Wipro companies తమ క్యాంపస్‌లను విస్తరించాయి. కాగ్నిజెంట్ సంస్థ 15000 అదనపు ఉద్యోగాలను ఈరోజు చేసింది. FedEx, ZF Lifetec, Marriott లాంటి పెద్ద కంపెనీలు Global capability centres ను ఏర్పాటు చేస్తున్నాయి. ఇటీవలనే బయోటెక్‌లో ప్రపంచంలో పేరెన్నికగన్న ఆంజెన్ ఈరోజు అమెరికా బయట మొట్టమొదటిసారు హైదరాబాదులో పెట్టుబడి పెట్టింది, 6000 మంది ఉద్యోగస్తులతోని ప్రారంభించారు, నేనే స్వయంగా వెళ్ళాను. Lenskartతో నిన్న మొన్ననే మా మిత్రుడు శ్రీధర్‌బాబు గారు 1500 కోట్ల రూపాయలతోని కండ్లద్దాల కంపెనీ ఈరోజు పెట్టుబడులు పెట్టిన్రు. ఇన్ని అద్భుతాలు సాధిస్తుంటే, ప్రపంచంలోనే first manufacturing unit హైదరాబాదులో తెస్తే అభినందించాల్సింది పోయి, మమల్ని తిట్టేదేంది అధ్యక్షా? నువ్వు అభినందించకు ఫర్వాలేదు. మేము కట్టిన శిల్పారామం దగ్గర నువు సెల్ఫీలు దిగు, సెల్ఫ్ డబ్బా కొట్టుకో మేమేమి వద్దంటలేము. శిల్పారామం కూడా మేము కట్టిందే, నువు కట్టినావా? హైటెక్ సిటీ నేదురుమల్లి జనార్దన్ రెడ్డిగారు పునాదిరాయి వేస్తే చంద్రబాబు నాయుడు గారు కట్టించారు. అక్కడ కూడా ఫోటో దిగి పెట్టుకో ఎవరొద్దంటున్నారు? నీకు కావాల్సింది అంతే కదా? రేపు కూడా మా శ్రీధర్‌బాబు గారు ప్రారంభించిన సంస్థలల్లో నువు సెల్ఫీలు దిగు, సెల్ఫ్ డబ్బా కొట్టుకో, మేమొద్దనలేదే? కానీ అడ్డుకోవడం ఎక్కడి సాంప్రదాయం? ఎక్కడి విధానం ఇది, ఎక్కడ నేర్చుకున్నారు ఈ విధానం? ఈ విధానం తెలంగాణకు మంచిదా అని నేను అడుగుతున్నాను. నాకర్థం కావట్లేదు ఈ 15 నెలల్లో వారి విచిత్రమైన పోకడలు, వికృతమైన చేష్టలు. ఎట్లా? ఆ పెద్దమనిషైనా చెప్పాలి కదా? ఈ పిల్లలకంటే తెలువదు, తాడు బొంగరం లేనోళ్ళు అనుకుందాం కాసేపు. పెద్దమనిషైనా చెప్పాలి కదా? ఇది పద్ధతి కాదు, ఇది తప్పు అని. మన ఇండ్లలో మన పెద్దలు మనకు చెప్పరా అధ్యక్షా?

2.00 మ. ఈ వయసులో కూడా నేను అప్పుడప్పుడు పెద్దలు జానారెడ్డి గారి దగ్గరకు, పార్టీ పెద్దల దగ్గరకు పోతుంటాను. ఎందుకు? మనకంటే అనుభవం ఉన్నవాళ్లు ఏదైనా చెపితే నేర్చుకుందామనే కదా? మీ ఇంట్లోనే అనుభవం ఉన్న వాళ్ళు ఉన్నప్పుడు మీరు కూర్చోపెట్టి చెప్పొచ్చుకదా చంద్రశేఖరరావుగారూ. మేమేమీ వద్దు అనడం లేదే. చేయమనే అడుగుతున్నాం కదా.

అప్పుల గురించి మాట్లాడుతున్నారు అధ్యక్షా. అప్పుల గురించి ఒక మాట చెప్పాలి. మా భట్టి విక్రమార్క గారు శ్వేతపత్ర విడుదల చేశారు. అందులో రూ.7 లక్షల 71 కోట్ల రూపాయల అప్పుల గురించి మాట్లాడారు. మీరు డిసంబరు తరువాత చేసిన అప్పులని ఆ ఏడు లక్షలల్లో కలిపారా అని అడిగారు. నేను మా రామకృష్ణారావు గారిని అడిగాను. వారు పూర్తి లెక్కలు తీసి నాకు ఇచ్చారు. This is an official information. On record I am telling, if they wanted to challenge, I am there. నేనున్నా. అవుట్‌స్టాండిగ్ డెట్స్ 01.12.2023 నాటికి అప్పులు రూ.6 లక్షల 69 వేల 257 కోట్లు. పెండింగ్ బిల్స్.. అంటే ఉద్యోగస్తులవి, క్యాపిటల్ వర్క్స్ అంటే ఇన్ఫ్రాస్ట్రక్చర్ చేసిన పనులవి, స్కీంలవి రూ. 40 వేల 154 కోట్లు. అదర్ పెండింగ్ బిల్స్ అంటే డిస్కంలకి, ఎనర్జీ డ్యూస్, సింగరేణి ఇలాంటి సంస్థలల్లో రాష్ట్ర ప్రభుత్వం వారి దగ్గర కొన్నవి, డిస్కంలు ప్రయివేటు సంస్థల లాంటివే, వాళ్ళు వాళ్ళు సెపరేట్ ఎంటిటీ కార్పోరేషన్లు. సింగరేణి ఒక కార్పోరేషన్, అది ప్రయివేటు ఎంటిటీనే. అలాగే ఎన్.సి., ఎస్.టి బ్యాక్‌ల్యాగ్ పేమెంట్లు రూ. 1 లక్షా 09 వేల 740 కోట్లు. ఇవి మొత్తం కలిపితే చంద్రశేఖర రావు గారు 2023వ సంవత్సరం డిసంబరు 7వ తేదీ నాడు అధికారాన్ని బదలాయించిన రోజు ఉన్నది రూ. 8 లక్షల 19 వేల 151 కోట్లు. ఇది నికరమైన లెక్క.

నేను ఆస్తులు సృష్టించానని ఆయన అంటుంటాడు. ఆస్తులతోపాటూ ఆ కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన పేమెంట్లు, కరెంటు బిల్లులు, మిగతా పెండింగు పెట్టినవి.. పెండింగు పెట్టినవి కూడా అప్పులే కదా. బ్యాంకులల్లో ష్యూరిటీతోని తెచ్చిన అప్పు కాదు. ప్రభుత్వం పెండింగు పెట్టి పారిపోయిన కట్టాల్సిన అప్పు అధ్యక్షా ఇది. ఇందులో కాంట్రాక్టర్ల బిల్లులు ఉన్నాయి. రిటైర్డ్ అయినోళ్లకు డబ్బులు వస్తలేవు అంటున్నారు. ఇవన్నీ వాళ్ళు పెట్టిపోయినవే అధ్యక్షా. ఎనిమిదివేల కోట్లు వాళ్ళవే ఉన్నాయి. రిటైర్డ్ ఉద్యోగస్తులకు ఉన్న పెన్షన్లో లేకపోతేఎనిమిదివేల కోట్లు వాళ్ళు ఇచ్చిపోయిన మోతనే కదా అధ్యక్షా ఇది. ఈ రూ.8 లక్షల 19 వేల 151 కోట్లు ఈరోజు చంద్రశేఖర రావు గారు నాకిచ్చి పోయారు రాష్ట్ర అప్పుగా. ఇంతకు ముందు ఆయన లక్ష అరవై వేల కోట్లో ఎంతో అన్నాడు. రూ. 1 లక్ష 53 వేల కోట్లు అప్పు తెచ్చారు అన్నారు కదా అధ్యక్షా. అది తప్పు. అసలు ఎంత అప్పు తెచ్చామో కూడా నేను చెపుతాను. ఎంత తెచ్చామంటే ది. 01.12.2023 నుంచి 28.02.2025., మీడియా మిత్రులు కూడా సావధానంగా వినాలి. మొన్న ఫిబ్రవరి 28వ తారీఖు వరకు ఉన్న లెక్క ఇప్పుడు నేను చెప్పేది. రూ. 1 లక్ష 58 వేల 41 కోట్లు అప్పు తెచ్చాము. నేను, మా ఉప ముఖ్యమంత్రి, మా మంత్రివర్గ సభ్యులం కలిసి మేము తెచ్చిన అప్పు ఇది. ఇందులో ప్రిన్సిపల్ అమౌంట్ పెయిడ్ .. అంటే చంద్రశేఖర రావు గారు చేసి పెట్టిన అప్పుకి మేము చెల్లించింది రూ. 88 వేల 591 కోట్లు. మళ్ళీ చెపుతున్నాను అధ్యక్షా. చంద్రశేఖర రావు గారు తెచ్చిన అప్పులకు అసలు రూ.88 వేల 591 కోట్లు మేము చెల్లించాము. అదేవిధంగా మిత్తి ది.01.12.2023 నుంచి ది. 28.02.2025 వరకు రూ. 64 వేల 768 కోట్ల రూపాయలు మిత్తి చెల్లించాము. అసలేమో రూ.88 వేల 591 కోట్లు మిత్తి రూ.64 వేల 768 కోట్లు మొత్తం కలిపి సరాసరి రూ.1 లక్ష 53 వేల 359 కోట్లు చంద్రశేఖర రావు గారు చేసిన అప్పుకు అసలు, మిత్తికి కలిపి ఈ పదిహేను నెలలల్లో మేము చెల్లించాము అధ్యక్షా. నికరంగా మేము చేసిన అప్పు రూ.4682 కోట్లు. వారు పెట్టిపోయిన లయబులిటీని, వారు మాకు అందించిన ఒక జాడ్యాన్ని అప్పులు చెల్లించడం కోసం, అసలు చెల్లించడం కోసం, మిత్తి చెల్లించడం కోసం మళ్ళీ అప్పులు చేసి ఆ అప్పులను చెల్లించాల్సిన పరిస్థితి. ఈరోజు మేము చెల్లించింది ప్రక్కన పెట్టి రూ. 1 లక్ష 52 వేల కోట్ల రూపాయలు అప్పు చేశారు, లేకపోతే రూ. 1 లక్ష 20 వేల కోట్ల రూపాయల అప్పు చేశారు.. మా మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. మీకు కన్ఫ్యూజన్ అక్కరలేదు హరీష్‌రావు గారూ. లెక్క పక్కాగా చెపుతున్నాను. రూ. 1 లక్ష 58 వేల 41 కోట్లు మేము అప్పు చేశాము. నువ్వు నీ మామ గారు చేసిన అప్పుకు అసలు రూ.88 వేల 591 కోట్లు, మిత్తి రూ.64 వేల 768 కోట్లు మొత్తం కలిపి రూ.1 లక్ష 53 వేల 359 కోట్లు మేము చెల్లించాము. ఈ రెండు కలిపితే.. ఒకవేళ మీ వాదననే కరెక్టు అయితే, హరీష్ రావు గారి వాదననే కరెక్టు అయితే ఈరోజు తెలంగాణ అప్పు ఎంత ఉండాలి అధ్యక్షా. అంటే వాళ్లు కాంట్రాక్టర్లకు పెండింగు

పెట్టిపోయింది, వాళ్లు డిస్కంలకు, సింగరేణికి పెండింగు పెట్టి పోయింది మొత్తం తీస్తే రూ. 6 లక్షల 69 వేల 259 కోట్లు ప్లస్ మేము చేసిన అప్పు రూ. 1 లక్ష 58 వేల 41 కోట్లు కలిపితే తెలంగాణ అప్పు ఈరోజు ఎంత ఉండాలి అంటే రూ. 8 లక్షల 27 వేల 208 కోట్లు ఉండాలి. కానీ ఈరోజు తెలంగాణ అప్పు ఎంత ఉంది? రూ. 7 లక్షల 38 వేల 707 కోట్లు ఉంది అధ్యక్షా. ఆయన చేసిన కాంట్రాక్టర్ల బిల్లులు లేకపోతే డిస్కంలు, లేకపోతే సింగరేణికి లక్షా ఏభై రెండు వేల కోట్లు కలపడం లేదు అధ్యక్షా. అప్పుడూ చేస్తలేము, ఇప్పుడున్న దాంట్లో చేస్తలేము. స్పష్టంగా ఈరోజు మేము చేసిన ప్రతి రూపాయి అప్పు చంద్రశేఖర రావు గారు చేసిన అప్పుకు, తప్పులకు.. ఆయన పరిపాలనలో తప్పులు చేసిండు, దీంట్లో అప్పులు చేసిండు. ఈ అప్పులను, తప్పులను సరిదిద్దడానికే పదిహేను నెలలు కాలగర్భంలో కలిసి పోయింది. మేము తెచ్చిన అప్పు మొత్తం ఆయన చేసిన అప్పులకు, మిత్తిలకు కట్టడానికి మేము చేశాము. మేము ఎక్కడా కూడా అటుగా, ఇటుగా వాడలేదు. వారు కూర్చుంటే మొత్తం వివరాలు, డీటేల్డ్‌గా ఒకరోజు అప్పుల మీదనే చర్చ చేద్దాము అధ్యక్షా. మీరు సమయం ఇవ్వండి. ఏ సబ్జెక్టుకు ఆ సబ్జెక్టు విడగొట్టి విడగొట్టి మాట్లాడదాము. వ్యవసాయం ఒకరోజు తీసుకుందాము, మహిళల సబ్జెక్టు ఒకరోజు, నిరుద్యోగ యువకుల గురించి ఒకరోజు తీసుకుందాము, ఒకరోజు అప్పుల మీద చర్చ తీసుకుందాము. అవసరమైతే రాత్రి ఒంటిగంట వరకు కాదు తెల్లవారు జాము నాలుగింటివరకు కూడా సభను నడుపుదాము అధ్యక్షా తమరు అనుమతిస్తే.

నేను అన్నీ వివరాలు చెపుతాను. నేను పారదర్శకంగా ఉండదలచుకున్నాను. అబద్ధాల పునాదుల మీద నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను నడపదలచుకోలేదు. మేము ఆకాశ సౌధలు నిర్మించ దలచుకోలేదు. వాస్తవాలను ప్రజలకు చెప్పదలచుకున్నాము, వాస్తవాలను ప్రజలకు వివరించదలచుకున్నాము. మేము చేసిందే చేశామని చెప్తాం, చెయ్యనిది ఏదైనా ఉంటే ఏ రకంగా వాటిని చేయడానికి ప్రయత్నం చేస్తామో ప్రజలకు వివరిస్తాము. మా బాస్‌లు ప్రజలే అధ్యక్షా. మా బాసులు ఫాంహౌసుల్లో ఉన్నోళ్ళు కాదు. దొరలమని విర్రవీగేటోళ్ళు మా బాసులు కాదు. దళితులు, గిరిజనులు, ఆదివాసులు, తండాలల్లో, గూడేలల్లో, మారుమూల పల్లెల్లో ఉన్న బలహీన వర్గాలు, మైనారిటీ వర్గాలు మా బాసులు. వాళ్లకి మేము జవాబుదారీ అధ్యక్షా. వాళ్ళు మా బాసులు, వాళ్లకి మేము సమాధానం చెప్తాము. చిన్న వయసులో నాకీ గొప్ప అవకాశాన్ని ఇచ్చి ఇక్కడ కూర్చోపెట్టిన ప్రజలకు నేను జవాబుదారీ అధ్యక్షా. కానీ అడ్డగోలుగా మాట్లాడుతున్నప్పుడు వాస్తవాలను నేను మీకు చెప్పకపోతే ఇది తెలంగాణ సమాజానికి మేలు కాదని ఈరోజు నేనీ నిర్ణయం తీసుకుని అన్ని వివరాలు బయటపెడుతున్నాను అధ్యక్షా.

నేను చర్చకు సిద్ధం అధ్యక్షా. చంద్రశేఖర రావు గారిని రమ్మనండి. వారంత అనుభవం నాకు లేదు, వారంత వయసూ లేదు. వాదనలో ఓడించమనండి. ఆయన ఎన్ని అబద్ధాలు చెపుతారు? ఆయన అనుభవాన్ని అంతా రంగరించి అబద్ధాలు చెప్పమనండి, నాకున్న పరిమితమైన జ్ఞానంతో నేను నిజాలు చెపుతా అధ్యక్షా. చూద్దాం నిజం గెలుస్తదో, అబద్ధం గెలుస్తదో. వారు అప్పుడప్పుడూ వచ్చేసిండు వచ్చేసిండు అంటారు. మహాభారతంలోని కురుక్షేత్ర సంగ్రామం గురించి తెలుసు కదా అధ్యక్షా. కురుక్షేత్ర యుద్ధంలో దుర్యోదనుడు మడుగులో దాక్కున్నాడు. యుద్ధంలో పరిస్థితులను చూసి మడుగులో దాక్కుంటే మడుగులో నుంచి కూడా శ్రీ కృష్ణుడు బయటకి రప్పించిండు. దుర్యోదనుడు కూడా అప్పుడు బయటకు వచ్చిండు. ఏమి జరిగింది? ఓటమి అవమానంతో ఫాంహౌస్‌లో పడుకున్నాయన్ను బయటకి రప్పించే శక్తి మాకు లేదనుకుంటున్నారా అధ్యక్షా? కావాలనుకుంటే ఎప్పుడైనా రప్పిస్తాము. అట్లనే మొన్న రప్పించి కూర్చోబెట్టాము.

అదే విధంగా ప్రజాస్వామ్యం గురించి మాకు చెప్పబోతున్నారు. ఈ దేశ ప్రజలకి స్వతంత్ర కావాలని, ప్రజలు అడగకుండా ముందే కాంగ్రెసు పార్టీ ఆ విధానాన్ని తీసుకుని దొరల మీద పోరాటం చేసి దేశానికి ప్రజాస్వామ్యం తెచ్చింది అధ్యక్షా.

2.10 మ. అధ్యక్షా, తెలంగాణ ప్రజలు తెలంగాణ రాష్ట్రం కోరుకుంటున్నారని సర్వం కోల్పోయి, తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఇనుప కంచెలతోటి ప్రగతి భవన్ చుట్టూతా

పహారాలుంటే, డిసెంబర్ 7,2023 నాడు మేము ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలోనే ముళ్ల కంచెల్ని బద్దలు కొట్టించి, దొరల గడికి జ్యోతిరావు పూలే భవన్‌గా పేరు మార్చి, పేదలు ప్రతి రోజూ అక్కడికి వచ్చేటట్లు, వందలాది మంది అక్కడికొచ్చి తమ విజ్ఞాపన పత్రాలు ఇచ్చేటట్టు, అత్యంత చిత్తశుద్ధి కలిగిన డా. చిన్నారెడ్డి గారిని ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్‌గా చేసి, వారంలో రెండు రోజులు అక్కడ కూర్చుని మొత్తం వ్యవస్థని ఏర్పాటు చేసి, ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఒక వేదికగా మార్చిన చరిత్ర మాది అధ్యక్షా.

అదే విధంగా ఈరోజు ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు కూడా చెప్పారు. కులగణన మీద మంత్రివర్గ ఉప సంఘాన్ని వేసింది మేము. మా ప్రభుత్వం. 1931లో చేసిన కుల గణన మళ్లీ ఎప్పుడూ జరగలేదు. మండల్ కమిషన్ 52 శాతం బీసీలను గుర్తించి, 27 శాతం రిజర్వేషన్ అని రికమెండ్ చేస్తే, ఆ 27 శాతం బలహీన వర్గాలకు వచ్చింది. మండల్ కమిషన్ కూడా నిర్ధారించింది 52 శాతం, బీసీల లెక్క. చంద్రశేఖరరావు గారు చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 51 శాతం బీసీలన్నారు, 18 శాతం ఎస్సీలన్నారు, 10 శాతం ఎస్టీలన్నారు, 12 శాతం మైనారిటీలన్నారు, ఇవన్నీ లెక్క కట్టి ఓసీలు 1,2 శాతం అని లెక్కలు వేసి, మొత్తం వంద శాతం అని చెప్పారు. మైనారిటీలకు సెపరేట్ లెక్క చూపించలేదు అధ్యక్షా.

ఈరోజు మేము మంత్రివర్గ ఉప సంఘాన్ని వేసి, చర్చించి ఆ తరువాత కమిషన్‌ని, అధికారులని అందరినీ నియమించి, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా 1 లక్ష 3 వేల మంది సిబ్బంది, అందులో 94 వేల మంది ఎన్యూమరేటర్లు, 10 వేల మంది సూపర్‌వైజర్లు, అదే విధంగా కలెక్టర్ల దగ్గర నుండి చీఫ్ సెక్రటరీ వరకు, ముఖ్యమంత్రి నుండి మంత్రుల వరకు, ఒక మంత్రి వర్గ ఉప సంఘాన్ని, ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి, 50 రోజులు నిరంతరాయంగా పనిచేసి, 3 కోట్ల, 54 లక్షల, 774 మందిని భాగస్వాములను చేశాము. ఇందులో 96.9 శాతం మంది ప్రజలు పాల్గొన్నారు. 3.1 శాతం మంది పాల్గొనలేదు. వాళ్లకి కూడా రెండవ అవకాశం ఇచ్చాము. ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి, స్టిక్కర్ వేశారు. 150 ఇళ్లకు ఒక ఎన్యూమరేటర్, రోజుకి 8 నుండి 10 ఇళ్ల కంటే ఎక్కువ చేయవద్దని చెప్పాం. పద్ధతి ప్రకారం చేసినం. అయినా కూడా కొంతమంది వివిధ కారణాల చేత పాల్గొనకపోతే, వారికి రెండవ అవకాశం ఇచ్చినాము. ఈ రెండవ అవకాశంలో సాంకేతిక నైపుణ్యాన్ని క్రోఢీకరించినాము. టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఇచ్చాము. ఆన్ లైన్ ఎన్‌రోల్‌మెంట్ చేసినం. ప్రభుత్వ కార్యాలయాల్లో కౌంటర్లు పెట్టాం. ఇలా అన్ని రకాలుగా చేసినం. దాని మీద మీరు డాక్యుమెంట్ పబ్లిక్ చేయలేదు అంటారు. పిచ్చిపట్టిందా అధ్యక్షా? మీ అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో 17వ తారీఖు నాడు కులగణన మీద సభలో చర్చ పెట్టాలని నిర్ణయం తీసుకోలేదా? 18వ తారీఖు నాడు A,B,C,D వర్గీకరణ మీద సభలో చర్చ చేయాలని నిర్ణయం తీసుకోలేదా? ఆల్‌రెడీ షెడ్యూల్ అయింది కదా? ఎంఐఎం నాయకుడు అక్బరుద్దీన్ ఓవైసీగారు వాటి వివరాలను సభలో పెట్టండని అంటే, ఎస్, డెఫినెట్‌గా ప్లేస్ చేస్తామని చెప్పాం. 17వ తారీఖు నాడు కులగణన మీద, 18వ తారీఖు నాడు మాదిగ, మాల ఉప కులాల వర్గీకరణ మీద సభలో చర్చ చేయాలని ఆల్‌రెడీ షెడ్యూల్ అయింది కదా అధ్యక్షా? మళ్లా పెట్టలేదని మాట్లాడతారేంటి అధ్యక్షా? నోరు తెరిస్తే అబద్దాలేనా? కుటుంబం కుటుంబం అంతా అబద్దాలు చెప్పి బతుకుతారా అధ్యక్షా? పొద్దున్నే అన్నం తింటారా, అబద్దాలు తింటారా అధ్యక్షా వీళ్లు? అంటే అబద్దాల మీద జీఎస్టీ లేదని ఎంతైనా మాట్లాడతారా అధ్యక్షా? మా మహేశ్వర్ రెడ్డిగారిని రిక్వెస్ట్ చేస్తున్నా, మోదీగారికి చెప్పి, అబద్దాల మీద కూడా జీఎస్టీ ట్యాక్స్ పెట్టమని, అప్పుడు గాని వీళ్లు అబద్దాలు మానేటట్లు లేరు అధ్యక్షా. లేకపోతే ఇంత అడ్డగోలు అబద్దాలేంటి అధ్యక్షా? ఎక్కడి విధానం ఇది? అందుకే కుల గణన మీద, మాదిగ, మాల ఉప కులాల వర్గీకరణ మీద ఉన్న సమస్యల శాశ్వత పరిష్కారానికి మా ప్రభుత్వం చూపించింది. అదే విషయాన్ని గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరిచాము అధ్యక్షా. ఆవిషయాలను అందుకే ప్రస్తావించారు. ఇదొక గొప్ప విజయము. ఇదొక సామాజిక పరివర్తన. ఇంత గొప్ప సామాజిక పరివర్తనను నిర్వహించే అవకాశం దేవుడు మాకు, మీకు మనందరికీ ఇచ్చినందుకు దేవుడికి కృతజ్ఞతతోని మనం ఉండాలి. తెలంగాణ ప్రజలకు మనం కృతజ్ఞతతో ఉండాలి. చిల్లర మల్లర రాజకీయాలు చెయ్యొద్దు. ఇవ్వాళ బలహీన వర్గాల లెక్క, ఈ కుల గణన, సామాజిక, రాజకీయ, ఆర్థిక గణన తాలూకు సర్వే

తప్పు అయితే, 42 శాతం బీసీల రిజర్వేషన్లు రావు, ఆ 42 శాతం బీసీల రిజర్వేషన్లను తిరస్కరించడానికే ఈ లెక్క తప్పు అంటున్నారు. తప్పుడు లెక్కలయితే రిజర్వేషన్లు రావు అధ్యక్షా. తప్పుడు లెక్క అని చెప్పడంలో కుట్రదాగి ఉన్నది. ఒకాయన ఏదో మాట్లాడితే, మీ ఎమ్మెల్సీ అంటున్నడు అని అంటున్నారు. ఆ ఎమ్మెల్సీ మీ గురించి కూడా చాలా మాట్లాడిండు. అవి అన్నీ నిజమయితే, ఇది కూడా నిజమని తీసుకుందాం. Same MLC మీ గురించి, మీ కుటుంబం గురించి, మీ వ్యవహారాల గురించి సంవత్సరాల నుండి మాట్లాడుతున్నాడు. అవన్నీ ఒకసారి లైన్ అప్ చెసి, ఇక్కడ పెట్టి వాటన్నిటిని మీరు ఏకగ్రీవంగా ఆమోదిస్తే, ఇప్పుడు ఆయన మాట్లాడింది కూడా ఆమోదిద్దాం. ఇక ఆయననే ప్రాతిపదికగా తీసుకుందాం.

పరిమితమైన సమాచారంతోని, పరిమితమైన అవగాహనతోని ఎవరన్నా మాట్లాడినా, పద్ధతి కలిగిన ప్రతిపక్ష నాయకుడిగా చంద్రశేఖరరావు గారు అది తప్పు, ప్రభుత్వం చిత్తశుద్ధితో చేసిందని చెప్పాలి కదా. సరే, మాకేదో భయం ఉండి, మేం పాల్గొనలేదు, మా వివరాలు మేం బయటకు చెప్పం, ఎందుకంటే లెక్క తెలిస్తే సమస్య వస్తుందని ఉండొచ్చు. ఆ రోజు నువ్వు ఎవరిని నియమించావో ఎవరికీ తెలియదు. ఇంటికి సర్వేకి వచ్చినోడు దొంగోడో, మంచోడో తెలవదు. ఎవరితో చేయించావో చెప్పు? ఇవ్వాళ మొత్తం ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లు, ప్రభుత్వ సిబ్బందితో చేయించారు మా భట్టి విక్రమార్కగారు. ప్లానింగ్ డిపార్టుమెంట్ చేయించింది. ఎవరిని పడితే వారిని ఇళ్లకి తోలలే. మేం చేసిన దానికి, మీరు చేసిన దానికి ఆకాశమంత అంతరం ఉంది. మేం పక్కాగా, పకడ్బందీగా, ప్రభుత్వ ఉద్యోగులతో చేయించాము. నువ్వు చేసిన వాళ్ల వివరాలేమిటో చెప్పు? 12 గంటల్లో, ఇన్ని కోట్ల మంది లెక్కలు రాసుకొచ్చిన వాళ్ల వివరాలు ఎక్కడున్నాయి? ఇవ్వాళ ప్రతి ఎన్యూమరేటర్ వివరాలు మా భట్టిగారి దగ్గర ఉన్నాయి. ప్రతి డేటా ఎంట్రీ ఆపరేటర్ వివరాలు వారి దగ్గర ఉన్నాయి. దాదాపు లక్షా, నలబై వేల మంది ఈ ప్రాసెస్‌లో భాగస్వామ్యమయినారు. వీళ్లందరి వివరాలు, ఏ హోదాల్లో ఉన్నారో వాటన్నిటిని మేము చెబుతాం అధ్యక్షా. నువ్వు చేసిన వాళ్ల వివరాలు చెబుతావా? నువ్వు own చేసుకుంటావా, సమగ్ర కుటుంబ సర్వే ఏదైతే ఉందో దాన్ని టేబుల్ చేస్తా నేను. Yes, ఇది మేము చేసాం, ఇది కరెక్టు అని చెబుతావా? మాదిగ, మాల ఉప కులాలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నవి 59. ఆ సొక్కమయిన ఆయన లెక్క చేస్తే 82 కులాలు తేలినయి. ఏడి కెల్లి తేవాలి అధ్యక్షా, మిగతా కులాలు? ఎవరు తేవాలి?

అదే విధంగా తెలంగాణ సంస్కృతి అధ్యక్షా. ఎప్పుడైనా తెలంగాణ భాషపట్ల, తెలంగాణ సంస్కృతి పట్ల, తెలంగాణా సాంస్కృతి గురించి ఉద్యమం చేసిన వాళ్ల గురించి ఎప్పుడైనా ఆలోచన చేశారా? మేం చేసినం అధ్యక్షా. అందుకే తెలంగాణ ఉద్యమంలో నమిధలయిన, తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప వ్యక్తులను గుర్తించి, ఆ గొప్ప వ్యక్తులయిన గద్దర్, గూడ అంజయ్య, బండి యాదగిరి, అందెశ్రీ, సుద్దాల అశోక్ తేజ, గోరటి వెంకన్న, పాశం యాదగిరి, టి. జయరాజ్‌లను తామ్ర పత్రం ఇచ్చి, కోటి రూపాయలు, మూడు వందల గజాలు ఇచ్చి, ఒక గుర్తింపు, మేమున్నాం, మిమ్మల్ని గుర్తించాము, ప్రజల కోసం సర్వం త్యాగం చేసిన మిమ్మల్ని తెలంగాణ సమాజం మరువలేదు, ఈ సమాజం ఎప్పటికీ మిమ్మల్ని గుర్తుపెట్టుకుంటుంది అని చెప్పి, ఈ రోజు వాళ్లని గుర్తించాము అధ్యక్షా.

పదేళ్లలో ఒక్కరోజయినా మీకు మనసొచ్చిందా, వీళ్ల పేర్లు ఉచ్చరించడానికైనా? అదే గద్దరన్న ప్రగతి భవన్ ముందు ఎదురూచూస్తూ కూర్చుంటే, గంటల కొద్ది ఎర్రటి ఎండలో కూర్చోబెట్టినవు తప్ప, లోపలికి అనుమతిచ్చినవా? ఇవ్వాళ ఆ గద్దరన్నను తెలంగాణ సమాజం ఉద్దారకుడిగా మేం గుర్తించి, గద్దర్ అవార్డులు ప్రకటించిన మా చరిత్రకు, నీ చరిత్రకు పోలికేంది, పొంతనేంటి అని నేను అడుగుతున్నా అధ్యక్షా. అదే విధంగా ఉద్యమంలో అందెశ్రీ రాసి, పాడిన గేయం జయ జయ హే తెలంగాణ తెలంగాణ ఉద్యమాన్ని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి ఎంత క్రియాశీలక పాత్ర పోషించింది అధ్యక్షా? పది సంవత్సరాల్లో దానిని రాష్ట్రగీతంగా ఎందుకు ఆమోదించలేదు అధ్యక్షా వారు పెద్దలు? తెలంగాణ జాతి పట్ల, తెలంగాణ ప్రజల పట్ల, తెలంగాణ కవులు, కళాకారుల పట్ల మీకు గౌరవమే ఉండుంటే, నిజంగానే తెలంగాణ రక్తం మీలో ప్రవహించి ఉంటే, తెలంగాణ గుండె, తెలంగాణ ప్రజల ప్రతిస్పందన మీ గుండెలో ఉండి ఉంటే,

జయ జయ హే తెలంగాణను ఎందుకు రాష్ట్రగీతంగా నువ్వు తీసుకురాలేదని నేను అడుగుతున్నా. మొదటి సంవత్సరంలోనే జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా తీసుకొచ్చి, అందెశ్రీని గౌరవించిన చరిత్ర మాది. మాకు, నీకు పోలికేంటని అడుగుతున్నా. అదే కాదు అధ్యక్షా, తెలంగాణ తల్లి. తెలుగు తల్లి ఉన్నప్పుడు ఆనాడు చంద్రశేఖరరావు గారు ఏం మాట్లాడారు? ఎవరికి రా ఈ తల్లి? ఈ తెలుగు తల్లి ఎన్నడయినా మాకు అన్నం పెట్టిందా, మా ఆకలి తీర్చిందా, మా కడుపు చూసిందా అని వారు అంటే, ఆ రోజు మాకు గొప్పగా అనిపించింది. చంద్రశేఖరరావు గారు తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసేటట్లే ఉన్నాడు ఇగ చూస్తుంటే, మొత్తం బయల్దేరిండని అనిపించింది. కానీ పది సంవత్సరాల కాలంలో తెలంగాణ తల్లిని తెలంగాణ జాతికి ఎందుకు అంకితం చెయ్యలేదు? ప్రజాపరిపాలన జరిగే సచివాలయంలోకి తెలంగాణ తల్లి ఎందుకు రాలేదు అని నేను అడుగుతున్నా అధ్యక్షా. పదేళ్లు నువ్వు చెయ్యని పనిని ఈ నాడు తెలంగాణ తల్లిని డా. బాబా సాహెబ్ అంబేద్కర్ సచివాలయం లోపల ప్రతిష్టించితే, నీకెందుకు దుఃఖము అని అడుగుతున్నా, నీకు ఎందుకు బాధ?

2.20 మ. ఈ తెలంగాణ ప్రజల్ని ఆశీర్వదించడానికి తెలంగాణ తల్లి ఉండొద్దా? ఒకవేళ ఉండాలనుకుంటే 10 సంవత్సరాలు నువ్వు ఎందుకు చేయలేదు? ఆ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించుకున్న విషయాన్ని గవర్నర్ గారు ప్రస్తావిస్తే, దానినే తప్పు బట్టే ఆలోచన మంచిదా అని నేను అడుగుతున్నాను అధ్యక్షా. వరంగల్‌లోని కాళోజీ కళాక్షేత్రాన్ని మొదలుపెట్టి గాలికొదిలేస్తే, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, కొండా సురేఖ గారు, సీతక్క గారు అడిగితే కూర్చొని ఆ పనిని పూర్తి చేసింది మేము కాదా! 15 నెలల్లో ఇన్ని అంశాల్లో అభివృద్ధిని మేము సాధిస్తే నీకు చెప్పడానికి, వినడానికి ఇష్టం లేకపోతే కొంత కాలం మౌనంగా ఉండు మేము ఏం వద్దనడం లేదు. కానీ, ఈ విధంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని చంద్రశేఖర్ రావు గారి పార్టీని అడుగుతున్నాను. గవర్నర్ గారి ప్రసంగం మా పార్టీ కార్యచరణేనని ఈ సందర్భంగా చెబుతున్నాను. మా ప్రభుత్వ నిర్ణయాలు, అధికారంలో ఉన్న పార్టీ యొక్క ప్రణాళికలు, అభివృద్ధి ఆలోచనలే గవర్నర్ గారి ప్రసంగంలో ఉంటాయి. అందుకే ఏ విషయాలలో భిన్నాభిప్రాయాలు ఉన్నా, గవర్నర్ గారి ప్రసంగం పట్ల భిన్నాభిప్రాయాలు ఉండొద్దని, ఒకవేళ ఉంటే పరిపాలనాపరమైన అంశాలే ఉండాలి తప్ప, గవర్నర్ గారిని కించపరిచే విధంగా ఉండకూడదని, ఇది మంచి సాంప్రదాయం కాదని తెలియజేస్తున్నాను. ప్రధానమైన గవర్నర్ గారిని కలిస్తే తప్పు పడతారు, ప్రధాన మంత్రిని కలిస్తే తప్పు పడతారు, ఢిల్లీకి వెళితే తప్పు పడతారు, భూసేకరణ చేస్తే తప్పు పడతారు, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తే తప్పు పడతారు, కొత్త నగరాన్ని నిర్మించుకుంటే తప్పు పడతారు, మూసీ ప్రక్షాళన చేస్తే తప్పు పడతారు, ప్రజలందరికీ ఈ ప్రభుత్వం మీద కోపం ఉంది, ప్రభుత్వం మీద కోపం ఉంది అంటున్నారు. ఎందుకు కోపం ఉంటది అధ్యక్షా? ఆడబిడ్డలకు ఎందుకు కోపం ఉంటది అధ్యక్షా నా పట్ల? ఈ 15 నెలల్లో ఒక్క రూపాయి కూడా పెట్టకుండా దాదాపు రూ.5 వేల కోట్లను అమ్మవారి ఇంటికి వెళ్లినా, అమ్మోరిని దర్శించుకోవాలన్నా ఆర్టీసీలో బస్సు ప్రయాణం ఉచితంగా కల్పించినందుకు నా పట్ల ఆడబిడ్డలకు కోపం ఉంటదా? 1000 ఆర్టీసీ బస్సులను కొని ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసి వాళ్లను ఆర్థికస్తోమతతో నిలబెట్టినందుకు ఆడబిడ్డలకు నా మీద కోపం ఉంటదా?

అదానీ, అంబానీలు చేసే వ్యాపారమైన సోలార్ పవర్ 1000 మెగావాట్లు ప్రాజెక్టును ఇచ్చినందుకు ఆడబిడ్డలకు నా మీద కోపం ఉంటదా? వాళ్ల పిల్లలు చదువుకుంటున్న పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పెత్తనం వాళ్ల చేతికి ఇచ్చినందుకు ఆడబిడ్డలకు నా మీద కోపం ఉంటదా? 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇచ్చినందుకు నా మీద కోపం ఉంటదా? ఆడబిడ్డలకు ఎందుకు నా మీద కోపం ఉంటది అధ్యక్షా? ఆడబిడ్డలకు పెట్రోలు బంకులు ఇచ్చాను. ఈ విషయం చెప్పడం మర్చిపోయాను. నారాయణపేటలో ప్రతి జిల్లా కేంద్రంలో మొట్టమొదట ఆడబిడ్డలు పెట్రోలు బంకులు పెట్టి నడుపుకునే విధంగా ఆడబిడ్డలను ఆర్థికంగా నిలబెట్టినందుకు నా మీద కోపం ఉంటదా అధ్యక్షా? అదే విధంగా ఇందిరా మహిళా శక్తి పేరు మీద జిల్లాల పరంగా భూమలు ఇచ్చినందుకు ఆడబిడ్డలకు నా మీద కోపం ఉంటదా అధ్యక్షా? ఎందుకు నా మీద కోపం ఉంటదని అడుగుతున్నాను? విద్యార్థులకు, యువకులకు, నిరుద్యోగులకు నా మీద కోపం ఉందని అంటున్నారు.

ఎందుకు ఉంటది అధ్యక్షా? మొదటి సంవత్సరంలోనే 57,924 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చినందుకు యువకులకు నా మీద కోపం ఉంటదా? 15 సంవత్సరాలుగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించకపోతే, నిర్వహించి 563 గ్రూప్-1 అధికారుల పోస్టులు ఇచ్చినందుకు నా మీద కోపం ఉంటదా? గ్రూప్-2 పోస్టులు ఇస్తున్నందుకు నా మీద కోపం ఉంటదా? గ్రూప్-3 పోస్టులు ఇచ్చినందుకు నా మీద కోపం ఉంటదా? డిఎస్సీ ఉద్యోగాలు ఇచ్చినందుకు నా మీద కోపం ఉంటదా? పోలీస్ స్కూల్స్‌ను నిర్వహించినందుకు నా మీద కోపం ఉంటదా? యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను కట్టించినందుకు దళితులకు, గిరిజనులకు, ఆదివాసులకు నా మీద కోపం ఉంటదా? యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని పెట్టినందుకు నా మీద కోపం ఉంటదా? అకాడమీ పెట్టినందుకు నా మీద కోపం ఉంటదా? యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పెట్టినందుకు నా మీద కోపం ఉంటదా? యువకుల కోసం మెస్ ఛార్జీలు 40 శాతం పెంచినందుకు నా మీద కోపం ఉంటదా? 200 శాతం ఆడబిడ్డలకు కాస్మాటిక్ ఛార్జీలు పెంచినందుకు నా ఆడబిడ్డలకు, నా చెల్లెళ్లకు కోపం ఉంటదా? ఎందుకుంటదని నేను అడుగుతున్నాను అధ్యక్షా. తెలంగాణలో ఉండే దాదాపు 30 లక్షల మంది రైతులకు దాదాపు రూ. 20,617 కోట్లను రెండు లక్షల వరకు రుణమాఫీ చేసినందుకు వారికి కోపం ఉంటదా? రైతులు పండించిన సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇచ్చినందుకు నా మీద కోపం ఉంటదా? దేని కోసం నా మీద కోపం ఉంటది? అధ్యక్షా. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను ఒక్కొక్క నియోజకవర్గానికి 3000 ఇండ్లను పేదలకు దాదాపు రూ. 10 వేల కోట్లను ఖర్చు పెడుతున్నందుకు వారికి నా మీద కోపం ఉంటదా అధ్యక్షా? 14 యూనివర్సిటీలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలందరిని వీసీలుగా నియమించినందుకు నా మీద కోపం ఉంటదా? విద్యా కమిషన్‌ను వేసినందుకు నా మీద కోపం ఉంటదా? వ్యవసాయ కమీషన్‌ను వేసినందుకు నా మీద కోపం ఉంటదా? ఎన్నో సంవత్సరాల నుండి రేషన్ కార్డు ఇవ్వకపోతే కొత్త రేషన్ కార్డు ఇచ్చినందుకు నా మీద కోపం ఉంటదా? సిలిండర్లు రూ. 500లకు ఇచ్చినందుకు నా మీద కోపం ఉంటదా? ఎందుకు కోపం ఉంటదని అడుగుతున్నాను అధ్యక్షా? చెప్పండి. కోపం మీకు ఉంటది. మీ కుర్చీని గుంజుకున్నందుకు కోపం ఉంటే అధికారం కోల్పోయిన దుఃఖంలో మీకు కోపం ఉండవచ్చు. నిన్న మొన్న సోషల్ మీడియాలో వేల కోట్ల లక్షల ఎకరాలు కొల్లగొట్టినందుకు ప్రక్షాళన చేసి భూ భారతి తెచ్చినందుకు, పేదల భూములు పేదలకు ఇవ్వాలన్నందుకు నా మీద కోపం ఉంటదా? దేనికి నా మీద కోపం ఉంటది అధ్యక్షా. Paid artist ను పార్టీ ఆఫీసులో పెట్టి వాటిని రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పెడితే, వాళ్ల మీద పోలీసులు కేసులు పెట్టడం వల్ల మీకు దుఃఖం వస్తుంది. అసలు ఈ భాష సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దాన్ని ఒక్కసారి చూడండి.

2014 లో ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసినప్పుడు టీవీ-9, ఏబియన్‌లో ఏదో ఒక వెటకారంగా చిన్న నన్నివేశాన్ని వేస్తే వాటిని సంవత్సరంపైన బ్యాన్ చేసి రవి ప్రకాష్‌ను, కృష్ణ మాదిగను జైలులో పెట్టారు. చాలా మంది జర్నలిస్టులను.., ఈరోజు జైలుకు వెళ్లిన అమ్మాయిని కూడా ఎస్సీ, ఎస్టీ కేసులో ఎస్సీలను అవమానించిందని జైలుకు వెళ్లి వచ్చిన అమ్మాయే. ఈ వేదిక మీద నుండి ఎవరు జర్నలిస్టులని అడగదలుచుకున్నాను. ఐ & పిఆర్ లేకపోతే డిపీపీ ఆమోదించిన పత్రికలు, ప్రసార సాధనాలు వాళ్లు ఇచ్చే ఐడి కార్డు ఉన్నోళ్లు జర్నలిస్టులా? ఎవడు పడితే వాడు ఏదో ఒక యూ-ట్యూబ్ పెట్టుకొని మమ్మల్ని ఇష్టారాజ్యంగా అధ్యక్షా, ప్రజా జీవితంలో ఉన్నాము కాబట్టి, నిజంగా ఓపిక పడుతున్నాము. రక్తం మరుగుతోంది. ఏంది ఆ భాష, కుటుంబ సభ్యులను అంతేసి మాటలు అంటుంటే మీరు మనుషులా అని వాళ్లని అడగదలుచుకున్నాను. మీకు భార్యా, బిడ్డలు లేరా? తల్లిదండ్రులు లేరా? మీ అమ్మనో, నీ చెల్లినో, నీ భార్యనో ఈ రకంగా మాట్లాడితే నువ్వు వింటవా అని ట్విట్టర్‌లో పెట్టిన వారి అరెస్ట్‌ను ఖండించిన వాడిని నేను అడుగుతున్నాను. నా భార్యని, నా బిడ్డని తిడితే నాకు నొప్పి అవుతుంది గానీ, నీకు ఒక ఆడపిల్లను అవమానిస్తుంటే నీకు నొప్పి కాదా? ఏ సంస్కృతిలో ఉన్నారని నేను అడుగుతున్నాను. [1] *** రాజకీయాల ప్రజా జీవితంలో ఉన్న మమ్మల్ని విమర్శించండి,

1.*** Expunged as ordered by the Chair

విశ్లేషించండి. నా గురించి మాట్లాడండి. ఆడబిడ్డల గురించి ఇంటిలో ఉన్న ఆడవాళ్ల గురించి మాట్లాడే సంస్కృతి ఎక్కడి నుండి వచ్చింది? తెలంగాణ సమాజం ఇదేనా? రజాకార్లకు, నిజాములకు, భూస్వాములకు, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్ఫూర్తి రాంజీ గోండు, కొమురంభీం, చాకలి ఐలమ్మ, ఈ ప్రాంతంలో దొడ్డి కొమురయ్య, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రాతినిధ్యం వహించిన ప్రాంతం ఇది. ఒక చైతన్యమైన ప్రాంతం. ఈ చైతన్యమైన ప్రాంతంలో ఎదురించి నిలబడ్డవాడు మొనగాడు. ఆధిపత్యాల కోసం వ్యతిరేకంగా నిలబడి కోట్లాడిన గడ్డ ఇది. ఈ సంస్కృతిని మొత్తం సర్వనాశనం చేసి ఒక విషసంస్కృతిని నోటికొచ్చింది మాట్లాడి వాటిని పోస్టు చేయించడం ఏం పైశాచిక ఆనందమని నేను అడుగుతున్నాను. వారు తిట్టిన తిట్లకు నా పేరు తీసివేసి మీ పేరు రాసుకోండి అక్కడ, మీకు అన్నం తినబుద్ధి అవుతుందేమో నేను చూస్తా. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే బలహీనమైనట్లా అధ్యక్షా? అట్లనుకుంటున్నారా? ఓపికపట్టాను నేను. మర్యాదకు ఉంటున్నా. మీకు ఎంతమంది ఉన్నారో తెల్వదు. నాకు చికాకు వచ్చిందని తెలిస్తే లక్షలాది మంది పిల్లలు రోడ్డు మీదకు వచ్చి [2] *** నేను వద్దంటున్నా కాబట్టి, చట్టాన్ని గౌరవిస్తా కాబట్టి, చట్టాల పట్ల, శాసనాల పట్ల, భారత రాజ్యాంగం పట్ల సంపూర్ణమైన విశ్వాసం, నమ్మకం ఉంది కాబట్టి ఏం అనకుండా ఊరుకుంటున్నాను. చేతకాని తనం కాదు. చంద్రశేఖర్ రావుగారూ మీ పిల్లలకు చెప్పు. ఇది మంచిది కాదు. ఇట్ల చేస్తే మానసికంగా కుంగదీసి, దెబ్బతీసి ప్రయోజనం పొందుదామని నువ్వు ఏమన్నా కలలు కంటున్నావేమో అట్ల కుదరదు చంద్రశేఖర్ రావ్. నేను చెప్పేదేమంటే హద్దు దాటితే, మాట జారితే దాని ఫలితం ఎట్ల ఉంటదో అనుభవిస్తారని నేను చెప్పదలుచుకున్నాను. పదవీ ఎంత కాలం ఉంటదని కాదు, ఎట్ల ఉన్నామని నేను లెక్క కడతాను. ఆత్మగౌరవం చంపుకొని పదవుల కోసం లాలూచి పడి దిగజారుడు రాజకీయాలు నేను చేయను. ఉన్నంతకాలం ఉంటా, నిటారుగా ఉంటా, నికార్సుగా ఉంటా. ఏది పడితే అది మాట్లాడితే ఇక నుంచి ఊరుకోనని చెప్పదల్చుకున్నాను. మీరనుకుంటున్నారేమో ఏది పడితే అది మాట్లాడితే చెల్లిపోద్ది, కోర్టుకు పోతే బెయిల్ వస్తది, లేకపోతే ఈడీకి పోతే అది వస్తది, ఆడికిపోతే ఇది వస్తది, మానసికంగా మనుషుల్ని దెబ్బతీసి ప్రయోజనం పొందాలని అనుకుంటున్నారేమో, అవసరమైతే చట్టాన్ని సవరించే పనిని చేస్తాము. ఏం భాష అధ్యక్షా, ఒక్కసారి చూడండి. ఆడపిల్లలు ఆ రకమైన భాషను వాడి, ఆడపిల్లలు వాళ్ల ప్లాట్‌ఫామ్‌లల్లో పోస్టింగులు చేస్తే ఇది మంచిదా అధ్యక్షా. ఏం సాంప్రదాయం? తెలంగాణలో ఇలాంటి సాంప్రదాయం ఎక్కడన్నా ఉందా? తెలంగాణ ఉద్యమం సందర్భంలో పెద్ద ఎత్తున భావోద్వేగాలు ఉన్నప్పుడు కూడా ఇలాంటి భాషా ప్రయోగం జరగలేదు. ఇదెక్కడి వింత పోకడలు, పైశాచికానందం. వీటిని క్షమించే సమస్యే లేదని నేను స్పష్టంగా చెప్పదలచుకున్నాను. చంద్రశేఖర్ రావు గారు వినండి, మీ పిల్లలకు బుద్ధి చెప్పండి. ఇలాంటి సాంప్రదాయం, సంస్కృతి భవిష్యత్తు తరాలకు ఇవ్వదలుచుకోలేదు. దీనిని ఇక్కడనే పాతర వేయదల్చుకున్నాను. ఉప్పు పాతర వేస్తా. ఇట్లాంటి సంస్కృతిని మీరు ప్రోత్సహిస్తే ఎవ్వరినీ వదలను. ప్రజాస్వామ్యయుతంగా, ప్రతిపక్షంగా మీరు మాట్లాడండి, చెప్పండి, విమర్శించండి. వాటిని సరిదిద్దుకోవడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గౌరవిస్తాము. భారతీయ జనతా పార్టీ కూడా మా ప్రతిపక్ష పార్టీనే. వారు కేంద్రంలో అధికారంలో ఉన్నారు. ఆ అధికారాన్ని మన రాష్ట్రాభివృద్ధికి ఉపయోగించడానికి చూస్తున్నాము.

2.30 మ. అందుకే అధ్యక్షా తమరు కూడా అక్కడి నుండి ఆదేశాలివ్వండి. దీనిపై చర్చ జరగాలి. మీడియా మిత్రులను, మీ సంఘాల నాయకులను కూడా నేను అడుగుతున్నాను. జర్నలిస్టుల పదానికి డెఫినేషన్ ఏమిటో ఇవ్వండి. ఆ లిస్టు ఇవ్వండి. ఆ లిస్టులో ఉన్న వారు తప్పు చేస్తే ఏం శిక్ష వేస్తారో మీరు నిర్ణయించండి. ఆ లిస్టులో లేనోడు జర్నలిస్టు కాడు. జర్నలిస్టు కానివాడిని క్రిమినల్ క్రిందనే చూస్తాము. ఆ క్రిమినల్స్‌కు ఏ విధంగా జవాబు చెప్పాలో ఆ విధంగానే చెప్తాము. ముసుగు వేసుకొని వస్తే, ముసుగు ఊడబీకి, బట్టలు, గుడ్డలు ఊడదీసి కొడతానని చెబుతున్నాను.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

2.*** Expunged as ordered by the Chair

తమాషా చేయవద్దు. నేను కూడా మనిషినే. నాకు చీవు, నెత్తురు ఉంది. తప్పులన్నింటిని బరాయించుకుంటూ, కూర్చిలో ఉన్నాను కాబట్టి ఊరుకుంటానని వేషాలు వేయదలచుకున్నారేమో కానీ, అన్ని చట్టపరంగానే చేస్తాను. చట్టాన్ని, పరిధిని ఏమి దాటను. ప్రతి దానికి ఒక శిక్ష, విధానం ఉంది. ఎందుకంటే, నేను ముఖ్యమంత్రిని కాబట్టి, ఏ పరిధి దాటను. చట్ట పరిధిలోనే అన్ని శిక్షలుంటాయని జర్నలిస్టులకు నేను సూచిస్తున్నాను. ఎవరు జర్నలిస్టో వారి గుర్తింపు కార్డు ఏమిటో మీరు నిర్ణయించండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- (మైక్ లేకుండా) అక్రిడిటేషన్.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి:- అది ఏదో. ఏ లైన్ మీరు చెప్తారో చెప్పండి. వాళ్ళను మినహా ఇస్తాము, మిగతా వారు మాట్లాడే దానిని విశ్లేషిస్తాము. వారందరి గురించి చర్చించుకుందాము. అవసరమైతే తమరు అనుమతిస్తే దానిపై నాకు ఒకరోజు సభలో చర్చ పెట్టాలని ఉంది. సభానాయకుడిగా నా రిక్వెస్ట్ ఒక్కటే. ఈ విస్పృంఖలత్వాన్ని ఆపాలి. ఎక్కడో ఒక దగ్గర దీనికి పరిష్కారం చూపించకపోతే, భవిష్యత్తులో తెలంగాణ సమాజానికి ఇదొక చీడపురుగులాగా ఈ వ్యవస్థను దెబ్బతీసే విధంగా వస్తుంది.

శ్రీధర్ బాబు గారు చెప్పినట్లు చట్ట సభలు ఉన్నవే చట్టాలు చేయడానికి. దానికి చట్టం చేద్దాము. ఒకసారి తమరి నేతృత్వంలో ఆదేశిస్తే, శాసన సభ వ్యవహారాల మంత్రి గారికి, I&PR మినిస్టర్ గారికి నా సూచన. జర్నలిస్టు సంఘాలను పిలిచి, కూర్చోబెట్టి మీరు మాట్లాడి చర్చించండి. దీనిని వదిలేసి ఊరుకుంటే ఎవరినో ఒకరిని అన్నారు అని కాదు. ఎవరిని అన్న మనందరినీ అన్నట్లే. ఇది నా ఒక్కరి ఆవేదన కాదు, అందరి ఆవేదన వినే చెప్పదలచుకుంటున్నాను. ఒక్కరినే ఏదో అన్నారు అని కాదు.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

ఇది ఏ మాత్రం మంచిది కాదు. మీరు చర్చ పెట్టండి, దీనిపై చర్చ జరగాలి, ఒక మంచి సాంప్రదాయానికి తెలంగాణ వేదిక అవ్వాలి. అందరూ సహకరిస్తే సభలో ఉన్న సభ్యులందరం చర్చించుకుందాము. స్వీయ నియంత్రణతో పాటు రాజ్యాంగపరమైన నియంత్రణ కూడా అవసరమే. ఏవరైనా పరిధి దాటినప్పుడు ఏ విధంగా శిక్షించాలో, దానికి అవసరమైన చట్టం చేయడానికి తమరు అనుమతించాల్సిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- క్లారిఫికేషన్.

శ్రీ పాయల్ శంకర్:- ధన్యవాదాలు అధ్యక్షా. నేను ముఖ్యమంత్రి గారి రిప్లైకి ముందే ఆ విషయం గురించి చెప్పాలనుకున్నాను. కానీ, అవకాశం రాలేదు. అయినా ఇది ప్రధానంగా రైతులకు సంబంధించినటువంటి సమస్య. వారు చెప్పిన విషయంలో.., ఎందుకంటే ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాల్లో రైతులకు సంబంధించి మాట్లాడినప్పుడు.., నాకు గత బడ్జెట్ సమావేశంలో అవకాశం రాలేదు. గవర్నర్ గారి ప్రసంగంలో స్పష్టంగా ఆ విషయం పొందుపరుస్తారేమోనని అనుకున్నాను. ఇది రైతులకు సంబంధించినటువంటిది. రైతులు కాలాలు కలిసిరాక, పంటల దిగుబడి రాక చాలా ఇబ్బంది పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకంలో రాష్ట్ర ప్రభుత్వ వాటాతోపాటు రైతు కట్టే వాటాను కూడా ప్రభుత్వమే కడుతుందని గతంలో ముఖ్యమంత్రి గారు చెప్పారు. కాబట్టి, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిపోయింది. ఈ సంవత్సరమైనా రైతులు కట్టే ఫసల్ బీమా పథకంలో నేరుగా మొత్తం వాటాను ప్రభుత్వమే కట్టే విధంగా చర్యలు తీసుకుంటారేమోనని, ముఖ్యమంత్రి గారి రిప్లైలో సమాధానం వస్తుందేమోననే ఆలోచనతో నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేసే ప్రయత్నం చేశాను. అందులో అన్ని విషయాలు పొందుపరిచారు అధ్యక్షా. దాదాపు 3 గంటలసేపు ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తీరు నాకు చాలా సంతోషం అనిపించింది. ఎందుకంటే, కేంద్ర ప్రభుత్వం గొప్పగా సాయం చేస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి గారు స్పష్టంగా రాష్ట్ర ప్రజలకు చెప్పారు. ఇది వాస్తవానికి చెప్పాల్సిందే అధ్యక్షా. ఎందుకంటే నేను కూడా అనేక సందర్భాల్లో ఏదైనా పని కొరకు ముఖ్యమంత్రి గారి దగ్గరికి, మంత్రి గారి దగ్గరికి వెళ్ళినప్పుడు పని జరిగిన తరువాత వారు స్పందించిన తీరు చూస్తే మాది బీజేపీ పార్టీ అని, వారిది కాంగ్రెస్ పార్టీ అని ఆలోచించకుండా నిర్మొహమాటంగా చేసిన పనికి ధన్యవాదాలు తెలుపుతాము. ఈ రోజు ముఖ్యమంత్రి

గారు స్పష్టంగా చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి, రాష్ట్రానికి ఎంత గొప్పగా సహాయం చేస్తున్నదో అన్ని విషయాలు చెప్పినందుకు నేను ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ముఖ్యముంత్రి గారి రిప్లై అయిపోయింది కాబట్టి, తరువాత అయినా ఫసల్ బీమా, పంటల బీమా విషయంలో ప్రత్యేకంగా రైతులు విపరీతంగా ఇబ్బంది పడుతున్నారు. పంట దిగుబడి తక్కువైనా సరే, పంటలకు ఇన్స్యూరెన్స్ ఉంటే.., నష్టపరిహారం వచ్చే అవకాశం ఉన్నది. దీనివల్ల ప్రభుత్వానికికొంత భారం తగ్గుతుంది కాబట్టి, అతిగా వర్షాలు పడినా, పడకపోయినా ఈ విధంగా వారికి ఇబ్బంది ఉన్నప్పుడు ప్రభుత్వం ఈ పంటల బీమా పథకంలో రైతులు కట్టే ప్రీమియంను ప్రభుత్వమే పూర్తిగా కట్టి సాయం చేసే విధంగా ఆదుకోవాలని తమ ద్వారా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. థాంక్యూ అధ్యక్షా.

2.40 మ. | SRI AKBARUDDIN OWAISI (FLOOR LEADER - AIMIM):- Hon'ble Speaker Sir, through you, I would like to seek certain clarifications from the Hon'ble Chief Minister. I had spoken for about 55 minutes to 1 hour and presented several issues. However, with all excuse, apology and with regret, I am compelled to say that only one sentence has been spoken about the Minorities in the Governor's Address. Now, in the Chief Minister's reply, we have not received an effective reply on the minorities' issues from the Chief Minister. I would like to say in particular that Rs.3,003 crores were allocated for the Minorities in the Budget, but till now Rs.1,300 crore only have been released and a major chunk of the amount has been spent on TGMRIES schools i.e. about Rs.700 crores. I had also spoken about the Overseas Scholarships that the students who were selected in the year 2023 and were cleared in the year 2025, there has been a lapse of more than two years. However, I have not received any reply on this. I have also said about the Minorities that the holy month of Ramzan is in progress. If Imams and Muazzins are paid their honorarium, their happiness at the time of the festival would increase. I hope that the Hon'ble Chief Minister would also say something about it. Rents for 9 months have not been paid to the owners of the schools functioning under TGMREIS. I know the financial condition and status of the State. If you can arrange payment of rent for at least 3 months and keep pending the same for 6 months, the owners would get some benefit out of it. I had also spoken about the development of the Old City in my speech and told about the road widening works to be taken up. Today, we see that there are traffic jams everywhere in the city. I had requested to call for a meeting of the City Legislators to discuss the issued relating to the city so as to enable the City Legislators to put forth their views and suggestions. Wherever we want to commute, there is so much of traffic jam. For several hours, we are getting stuck in the traffic. We need to create some alternate roads, parallel roads, underpasses, flyovers, Metro Rail and Bus Rapid Transit System. Moreover, this traffic congestion is also causing lot of pollution. I had also spoken about it in my speech but I have not received any reply for the same. Today, the youth are being spoiled with the drugs menace. Hon'ble Chief Minister had said earlier that this menace would certainly be curbed. In my speech, I had also said that we can have some police outposts in the interior areas such as slums etc. because that is very important. Usually this drug menace, Ganja and all these drugs are consumed in the poorest of the poor localities and in the slums. At least, if we have an police outpost and regular checking, the menace could be curbed. We also need to check and regulate the pan shops existing near the schools. What is happening is that lot of youth are getting spoiled on account of this. I have also spoken and had repeatedly been speaking about this and Hon'ble Chief Minister saheb knows about this. This is an issue regarding the fruit market. I have been telling about this since a long time. Without any hesitation I would say that when I spoke in the Assembly before the recent General Elections, the then Chief Minister, Sri K. Chandrashekar Rao had said: Akbar saheb, we would give the fruit market. He announced that he would give the temporary fruit market there and at the same time, he issued a Government Order and then what he did Sir? He sent the people to the Court. On the one hand,

he used to do some work, and on the other hand, he used to stop the same, as a result of which work of the fruit market could not be done. On the assurance of the then Chief Minister, the fruit vendors collected crores of rupees from among themselves and constructed shops, but nothing had been done.

Hon'ble Speaker Sir, I had also welcomed this Integrated Educational Campus and in that I had proposed to relax the regulation of 25 acres for this integrated educational campus as far as Hyderabad city is concerned. We do not have ample space over here. We cannot take the schools' construction and I had given a good suggestion. I said there are many educational campuses in the city. We can ask the Hyderabad Collector to give a proposal and identify the existing educational campuses with more than 10 acres. Government can take up this and have a plan, and we can take up integrated campuses in these educational campuses. I have also requested for change of land use for Falaknuma Educational Campus. You had given Double Bedroom Houses there. If you can change the land use, an Integrated Educational Campus can come up there also.

Sir, at the same time, I have also requested for the release of the scholarship pending amount whether it is for the SCs/STs/BCs. As the financial year is coming to a close, I hope that some amount would be cleared which will help many educational institutions. I have also spoken about the scholarship and fees reimbursement. Without any hesitation, I would like to say that there are many corrections which are required to be done in this fees reimbursement. Like Sir, I will give you one example. If I am economically backward, I have to give an Economically Backward Certificate with which I will get fees reimbursement. What is happening is that if a student is admitted in a course, 1st year he submits the Economically Backward Certificate and for 2nd year, 3rd year.... But 4th year for Engineering Courses and 5th year for courses like MBBS, they do not submit the Certificate and automatically the scholarship is renewed. It should not be renewed in that way. Every year a student should submit an Economically Backward Certificate stating that this year also I am economically backward. I would like to give an example: For MBBS student, we are supposed to pay stipend. What is the stipend Sir? Rs. 26,000 and 55,000 for Post Graduate. If you calculate the 3 years stipend..... what is the limit for scholarship? If a student is getting Rs.55,000/-, at the end of the year, how much is he getting? One side he takes the stipend and the other side, the fee is reimbursed by the Government. If we have to calculate, a student is gathering lakhs of rupees and just leaving. There are many corrections which need to be done. I have been screaming and shouting for the same.

Hon'ble Speaker Sir, I have also spoken on Aarogyasri. I was expecting the Government to be considerate and thought that the Government would reply on this. It is a very sensitive issue. As Hon'ble Chief Minister saheb says that for the youth drugs is a menace. At the same time, every family is seeing one of their dear ones and close ones suffering from cancer. In Aarogyasri we need to have a few corrections for the cancer patients. Earlier there used to have a Chemotherapy. Now, they are giving Immunotherapy also. In Immunotherapy one injection costs Rs. 2,40,000/-. You know that the Government of India gives some subsidy rates. They give a few injections free of cost. One cancer patient has to go through about 9 sessions or 16 sessions. Sir, imagine in every session if they have to take one injection... I am talking about just one injection which is costing Rs. 2,40,000/-. We know that the said cancer patient is going to die one fine day. We need to help them. We need to correct the Aarogyasri. I have also spoken about the Critical Care Unit. Earlier, on the representation of MIM and my representation, the dialysis patients were provided with a pension. Now the dialysis patients are not being given that pension. Again I would say that a kidney patient continuously suffers and ultimately leaves the world. We need to help them. Sir, I always say that I had lot of regard and respect for the great leader who is no more,

Dr. Y.S. Rajasekhara Reddy because he was the person who initiated this Aarogyasri and I was also a part of it. I feel very proud about it. Right from the day Telangana had been formed, I always remembered Dr. Y.S. Rajasekhara Reddy and I want to come on record and say this, I am not afraid of anybody, Mr. K. Taraka Rama Rao always used to come and tell me: Akbar bhai, you always take the name of Dr.Y.S.Rajasekhara Reddy and remember him. He has caused great loss and destruction to our State. But, I would say that I am always grateful to those great leaders who have done great work for the State, and Aarogyasri is one of the wonderful works that Dr. Y.S. Rajashekara Reddy saheb has done. Please do some corrections in Aarogyasri. This is for the poor people. For Critical care patients we are reimbursing only Rs.10,000/- but the actual No profit, No loss basis, if we see, Rs. 23,000/- a day is spent on ventilator charges, oxygen charges, doctor charges, nursing charges, bed charges and also on the medication. What are we reimbursing? Only Rs. 11,000/-. If the Government takes care of health and education with pension to the old age, I think this will really help the poorest of the poor people.

Sir, about Old City, I had mentioned about the road widening and requested to give Rs.100 crores. I had also spoken about Charminar Pedestrianization Project. Sir, you kindly give Rs.200 crores. I am getting old and weak. I was very young at that time. I was only 26 years old when I got elected as an MLA for the first time. That time I was told that Charminar will change, Charminar will change. Now I am in my 50s, I am changing and growing old but Charminar is not changing. Sir, I would request you to please take up 2 bridges at Nayapul, 1 bridge at Salarjung Museum and 1 bridge at Purana Pul. You may re-locate all the hawkers coming under Charminar Pedestrianization Project and make Charminar Pedestrianization Project beautiful.

I had also spoken about the Tourism Policy. Nothing has been said about Golconda Fort, Seven Tombs, Tram etc. If I scream much, they will say that Akbar saheb is angry and going against the Government. Sir, I am not going against the Government but only wish that the works should be taken up. We want the work to be done. We want old city to change. Everybody has given us wonderful dreams. They showed us lovely dreams. As we say in Hyderabad "*hatheli me jannat dikhaana*" (showing of paradise in the palm). So, everyone repeatedly showed us paradise in our palm and went away but no work has been done. But, I am very thankful that Hon'ble Chief Minster saheb has laid the foundation for Osmania Hospital. I thank him very much Sir. Sir, at the same time, Nizamia Tibbi College Hospital is there. We have asked Rs.90 crores for the same.

2.50 మ. Sir, one small NOC is required from the GHMC for the construction of Nizamia Tibbi Hospital. They are causing us trouble and affliction for issue of the NOC. One NOC is also required for the hospital at SRT Colony, Yakutpura.

Sir, one educational campus is there in Falaknuma. There are also Women Empowerment Centers there. Sir, if you do not pay attention to the issues which I had raised, nothing can be done.

Lastly, I would like to bring to the kind notice of the Hon'ble CM saheb that when Sri Chandrababu Naidu and Dr. Y.S. Rajasekhara Reddy were the Chief Ministers of Andhra Pradesh, in my constituency, I was successful in getting allotment of houses under JNNURM. I thank the then Chief Ministers for having given the said houses under JNNURM. Sir, it has been 20 years. Those buildings are not maintained. Sir, on my representation the erstwhile Government had sanctioned Rs. 100 Crores for the maintenance of those buildings. Sir, in Kukatpally, in Nampally, in Old city, in my Constituency and elsewhere in the city, there are old houses allotted under JNNURM. It has been 20 years and the said houses are in a dilapidated condition. Sir, we should take this initiative of maintaining these houses. Rs.100 Crore have been sanctioned and if you give at least Rs.20

Crore, maintenance work for the said old houses could be taken up in the city.

Secondly, the most important issue is with regard to the Double Bedroom Housing. Sir, in my constituency we were able to construct some houses. Sir, I think that about 2,000 houses are ready for which beneficiaries have already been selected, enquiry has been done and the said houses were allotted to them, but they have not been allowed to take the possession of the said houses. Now, it is being said that the people getting affected under the Musi Rejuvenation Project, those people would be shifted in these houses. Sir, you have selected some persons, their enquiry has been done and their names have appeared in the Collector's list, you kindly give double bedroom houses to such of those people. This is my request to you Sir. Sir, these are the issues of Hyderabad City and also of the Old City of Hyderabad. I had also spoken about the Sports. We have the Quli Qutub Shah Stadium, you please develop it, we have the L.B. Stadium, you also develop it. I had also spoken about the sports facilities. There are swimming pools in the Old City. I had requested the same to be brought under the international norms and to renovate the same. Sir, we are speaking only on the issues and nothing else. I have been repeatedly saying and today also, I would like to come on record and say that not only today, but we would stand along with you, we would extend our co-operation and assistance and will help you in the future. We are confident that you only would get the power the next time and we would make the communal forces lose the elections. We would also not allow the people who have looted the State for years together, to come to power again. I am saying this very clearly that we would not allow them to come to power again. I hope that you will extend your co-operation and assistance with regard to Aarogyasri, sick patients, scholarships, overseas scholarships, MTF, RTF etc. If you can kindly call for a meeting of the City Legislators, we would extend all our co-operation and assistance. We hope that whatever the issues that I have raised would be addressed soon. The fruit market vendors are in distress and trouble since a long time. You please help these poor people. There is the issue of land use change for the educational campuses. I would like to repeat the same. Funds for the minorities may kindly be released.

Sir, I would like to say that at least with regard to Minorities Finance Corporation, Minority schemes, Urdu Academy etc. you please take our advice and consultation and take us into confidence. We would also be able to say as to which schemes would be beneficial for the Muslims.

Sir, with regard to Mahavir Jayanthi, there are several States where it has been declared as a General Holiday. I had also spoken about it yesterday and reqeusted to make the said announcement. It is a very minor issue of declaring it as a General Holiday.

Lastly, I have been repeatedly saying about the expansion of Lal Darwaza temple. At that time, KCR stood up and said: Akbar saheb, you are speaking well on secular lines, we are giving Rs.20 crores for the same. But the said amount had not been released. It is such a big temple of the city. There is one Afzal Market beside the temple. The people getting affected over there may be given alternate land so that we could take up the expansion of the said temple. The people who speak about Hindutva always tell "Hindu, Hindu, Hindu" and make the Hindus and Muslims fight in the name of hatred. They have never spoken about the expansion of Lal Darwaza temple till today. They go there as if they are great protectors of Sanatan Dharm, but they have never spoken about the development of Hindu temples and Endowment lands. They tell us that we only speak about the Muslims. No, we speak about the Muslims, Hindus, Sikhs, Christians and about the people belonging to all religions. Today you see that Bhagwan is taking up the work of the said temple through a Muslim and I am standing here and speaking about it. I hope that the Hon'ble Chief Minister will take the initiative and convene a meeting to discuss the issues pertaining to Lal Darwaza temple and make the said temple beautiful. Thank you very much Sir.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి):- ఫసల్ భీమా గురించి పాయల్ శంకర్ గారు మాట్లాడారు. దీనికి సంబంధించి బడ్జెటులో ప్రస్తావన ఉంటుంది. దాన్ని ఉపముఖ్యమంత్రి గారు చూసుకుంటారు.

(At this juncture, Hon'ble Chief Minister, Sri A.Revanth Reddy spoke in Hindi language. The same has been translated into English as follows:)

My good friend and AIMIM Floor Leader, Sri Akbaruddin Owaisi has raised many issues and presented the issues relating to the Budget now itself. Unlike other Members, he is well aware and having sufficient knowledge with regard to Hyderabad. As he was born in Hyderabad, he is familiar with the lanes and by-lanes of Hyderabad. He is well aware of the requirements of all the communities even in the lanes of Hyderabad. I would like to appreciate him for the same. At the same time, I would like to tell that we have done a large number of works which Sri Akbaruddin Owaisi has forgotten. I have approved Metro Rail from Gowliguda to Chandrayangutta. The flyover work which was pending, has been inaugurated by us. A flyover bridge from the Banglore Highway to P.V.Narasimha Rao Flyover near Mir Alam Tank has been inaugurated and on the suggestions of Sri Akbaruddin Owaisi, we are considering the new drawings. Underground drainage work at Chandrayangutta has also been sanctioned. We have approved Rs. 200 crore for road widening works while Rs.100 crores have already been released. Earlier, the works relating to the Old City were seen only on papers, but I would like to tell here that which I have already told outside this House that this is not the Old City but the Original City which is our dignity. We would not step backward to preserve and protect this dignity. With regard to the allocation for the Minorities in the Budget, we had to face trouble and difficulty in many ways. Bhatti saheb had planned the Budget to a tune of Rs.2,91,000 crore with some hope and expectation. However, this time, not only in India but across the world, financial crisis is being experienced as a result of which there has been some decrease which the Hon'ble Finance Minister would say about it. Akbar saheb, the pending balances with regard to the honorarium of Imams and Muazzins would be totally cleared as this is the festival season. I am issuing orders to the Finance Department to clear the same in this season so that the same would be useful to them in the expenditure of their houses. I am also directing the Finance Secretary to expedite the said work. With regard to the land for the residential schools, I am issuing necessary directions to our Deputy CM and In charge Minister, Mr.Ponnam Prabhakar. Sri Akbaruddin Owaisi has brought some issues to the notice of the Government. This House is a platform to note down the same. I am instructing the Deputy Chief Minister to call for a meeting with all the concerned and arrange clearance of the same. It is the responsibility of the In charge Minister for Hyderabad to co-ordinate and hand over the necessary orders to Sri Akbaruddin Owaisi in the meeting itself, before concluding the meeting as I do not wish to listen to the same demands made by Sri Akbaruddin Owaisi again and again. We are responding positively to the said demands but the work is not being done. If once the Chief Minister says 'Yes', it is a Gazette and a G.O. itself. I am telling 'yes' here in this House and the responsibility with regard to the work of residential schools lies with the In charge Minister.

3.00 సా. With regard to the work of the Fruit Market, I have instructed the Department of Agriculture to give temporary permission to the fruit vendors. Some people have gone to the Court against them. I also know this. The new fruit market which we are constructing at Ibrahimpatnam is a major issue which will take some time for its completion. The Chief Secretary including the other Officers are available here. You will receive the orders before changing the page of the calendar. I am issuing necessary instructions to the Chief Secretary. Till the time works at Ibrahimpatnam Fruit Market are not completed, these orders shall remain in force. Akbaruddin Owaisi, you should also promise this. After the completion of works at Ibrahimpatnam Fruit Market you should not tell that the fruit vendors will carry on their business at both the old and new markets. You should yourselves take

the responsibility to arrange sending of the fruit vendors to the new market as and when the same gets ready. So, I am giving necessary directions to the Department of Agriculture to hand over the necessary orders to you accordingly.

With regard to the road widening works, I have already spoken about it. Sri Akbaruddin Owaisi, you have also raised many issues with regard to Health. Sri Damodar Rajanarsimha is your very good friend. We have sought some financial assistance from the World Bank. We would be getting Rs.4,500 crores which have been approved by the World Bank for funding towards Health. You have also spoken about the Cancer treatment etc. We would be using the above mentioned funds for treatment of patients as well as for improvement of infrastructure. We would also be doing this in the next financial year. I have also given the responsibility to the concerned with regard to the residential schools. With regard to scholarships etc., Deputy CM will talk to you in the meeting. With regard to the issue raised by you regarding the drug menace, earlier action was taken only on the paper, but after my assuming charge, I have made a complete system taking the assistance of about 224 IPS Officers etc. A new Police Station has also been inaugurated. We are trying to curb this drug menace round the clock everywhere. We have also conducted sudden inspections in several Corporate Schools and conducted meetings with the school owners and made them responsible. If any drugs such as ganja or cocaine is found anywhere in their school campus, I have instructed the Officials to book a case against the school management for the same. The school management cannot escape from their responsibility as they are collecting fees from the students to several lakhs of rupees. As there are Teachers for English, Mathematics and Sports, Physiological Teacher is also required to be there. If there is a change in the activity of the students and behavioural differences are witnessed, it is the responsibility of the school management to look after it as they are collecting lakhs of rupees from the students. If something happens in their house or outside, it is a different issue, but the same should not take place in the school premises. Our Police Commissioners of Cyberabad, Hyderabad and Rachakonda held meetings with the managements of the schools and necessary orders have been issued to them. We shall strive our best in future and shall not leave anybody. You might have seen that we have also taken into custody affluent persons consuming drugs in their functions. With regard to the person who died in Dubai, we have called for his post mortem report. If the dead body is buried there itself, this case would not have arisen. In consultation with the Dubai authorities, we have called for the official record with all responsibility which shall be placed in the House in the coming days. Elder people have told us to give Rs.10/- to a good friend and keep him along with us, while we should give Rs.10/- to a bad friend and leave him alone. Elder people have told us the same thing. To hide their wealth in Dubai and elsewhere, these people are making friendship with such sort of people. I am also going to tell all the details.

I have given almost Rs. 250 crores to the Police Department to establish everything and to buy vehicles because they have neither any infrastructure nor they have any structure. I have given them structure and infrastructure and given funds to a tune of nearly about Rs. 250 plus crores to improve this Telangana Anti Narcotics Bureau. I have also given an Officer of the DGP Cadre and supporting staff to it. Akbar saheb, we have been seeing for quite a long time the improvements and changes taking place in the city of Hyderabad. Earlier, when we used to have tea in an Irani Hotel, we thought ourselves to be well off. Today, people are thinking that if they consume cocaine and ganja in their functions, they are well off persons. There is no question of leaving off these kind of persons even though he might be a *tees maar khan* or a great or big person. I would straight away put them behind bars in Cherlapally Jail or Chanchalguda Jail. I shall not leave anybody.

With regard to the traffic in Hyderabad, we all have to consider the same. We are facing some trouble and difficulty in constructing Surface Flyovers, underground passes and providing Metro Rail. We are continuously engaged in consultation with the Government of India for Metro Rail expansion, elevated corridors etc. as a result of which we are frequently required to go to Delhi. We are striving to improve Hyderabad in the coming days but an alarming moment is there in Hyderabad wherein every day 1,600 new vehicles are coming on to the roads. You know that in Singapore, if a persons intends to purchase a new vehicle, he has to either surrender the old vehicle or pay tax to the Government as per the price of the new vehicle or double the price of the new vehicle. But, here in Hyderabad, open ground has been left for the people to purchase new vehicles as a result of which every day 1,600 new vehicles are coming on to the roads. We all are required to sit and ponder over the issue and resolve the issue. I am not telling the people not to purchase new vehicles. If the people purchase new vehicles, we would get tax for the same and take up welfare activities. Multi transport system should be improved to streamline the traffic in Hyderabad. In USA and UK, you know very well that wealthy persons park their vehicles near the Metro Stations and board the Metro Rails. It is also seen that 4 persons travel in a single vehicle. This is also there in the USA which you know. There is a separate Green Channel for them if 4 persons travel in a single vehicle. If only one person is travelling in a vehicle he has to use the general channel along with all people. So, we are also required to consider something like this. Here, if there are 4 persons in a household, all the four persons are travelling in different vehicles. If a friend is there, he is also travelling in a separate vehicle. Multi Transportation System should be appreciated and tried to be promoted by all for which we are striving. I am not telling the people not to purchase new vehicles. If 4 to 5 persons are travelling in a vehicle, there should be a separate and exclusive channel for them and if there is only one person in a vehicle, there should be a general channel for him. We are required to make a way out in a similar fashion. If we discuss about it, in the coming days, we could improve the city of Hyderabad. We have seen the problem of pollution in Delhi which is the capital of India due to which schools, Government offices, Parliament etc. had to be shut down. In Benguluru and Mumbai, roads are stagnated with water in the event of rainfall and everything is coming to a standstill. Now, only Hyderabad is left. We all are responsible to protect it. Hence, we are working for the rejuvenation of the Musi River and taking up Nala works. Rain water without getting stagnated, should flow away towards Nalgonda. We are also striving for the Metro Rail expansion works. There are 3,000 buses within the Outer Ring Road which are all diesel vehicles. I have given instructions to the Minister for Transport to send these 3,000 diesel vehicle to rural areas and purchase all 3,000 electric vehicles to be plied in Hyderabad so as to enable us to control the issue of pollution. Bank loans and zero per cent interest along with incentives would be worked out and given to the poor people who intend to purchase electric autos including those who are driving taxis such as Uber, Ola etc. as we intend to send the petrol and diesel vehicles outside the city. Similarly, the vehicles which are 15 years old, in the coming days, we would not allow them to enter into the city. The said Law is already there in existence but it is not being implemented. To protect the city, each and every person is responsible, particularly more responsibility lies with the elected representatives. If we do not protect our city which is a good city having a history behind it, it may become similar to Delhi, Benguluru and Mumbai etc. Industries are presently functioning within the Outer Ring Road. Earlier there used to be industries in Balanagar, Jeedimetla, Nacharam which are all industrial parks. We intend to construct industrial parks beyond the Outer Ring Road within the Regional Ring Road and re-locate them. In the coming days, a system would be made and an easy policy would be brought in

to convert industrial lands into residential ones. This is what we are thinking about. We would also involve Legislators in this process. I am holding the portfolio of Urban Development. Whenever Government will hold a meeting to discuss the Urban Infrastructure, I will issue necessary orders and standing instructions to the Chief Secretary and Secretary, Urban Development to involve Sri Akbaruddin Owaisi in the meeting because experience is more than anything and he has seen whatever that is happening across the world. He can give his advice about what is necessary for the city of Hyderabad. He know more than all of us. If we make use of his experience, we would not become small. If we take his experience and do good work, we would get a good name that the Government has done well. Then we would also get the votes. If there is good work, we would take its credit, and if there is no good work, we would take the name of Sri Akbaruddin Owaisi. Hence, my only request to my colleages and Officers is that whatever the issues that have been raised by Sri Akbaruddin Owaisi, I shall address all of them. If someone is involved in the drug menace, electricity and water connections of his house would be disconnected as this menace would not be curbed if stringent action is not taken in the matter. There are not only drug consumers but also drug peddlers selling ganja, cocaine etc. Consumers are different while peddlers are different. We do not intend to leave off any of the drug peddlers while we are trying to arrange counseling for the consumers and are also opening a rehabilitation centre for them. Sri C.V.Anand is also available here.

Sri Akbaruddin Owaisi has requested to give General Holiday on account of Mahaveer Jayanti. Our Deputy Chief Minister will talk to Sri Akbaruddin Owaisi about it. CM's Special Development Fund would be spent for expansion of Lal Darwaza temple. Necessary G.O. to a tune of Rs.20 crores would be issued by me today itself. If I give an assurance and go away from here, it would not be implemented. Akbar saheb is making demands, we are listening to the same and forgetting when we go out of this House as new issues are taking place. From here itself, I am issuing instructions to the Chief Secretary to convene a meeting by calling the Incharge Minister, Sri Akbaruddin Owaisi and Deputy Chief Minister to discuss as to how to proceed further and make designs and drawings to develop the temple for which G.O. to a tune of Rs.20 crores under CM's Special Development Fund would be issued by me today itself. We are also taking up construction of the new High Court building and new Osmania Hospital building. In the Old City, there is Mir Alam Tank. Road widening works are also required to be taken up. There is also a history behind Lal Darwaza temple. We do not intend to leave that history as we are having a secular fabric. In the said G.O., it should also be mentioned that the issue has been raised by Sri Akbaruddin Owaisi and because of his demand and request, we are issuing this G.O. This should be there in the reference of the G.O. itself. This will become a precedent in the coming days that Sri Akbaruddin Owaisi has raised an issue and Chief Minister in accordance with his assurance, has released these funds for the expansion of Lal Darwaza temple. Minor issues would be sorted out with the Lal Darwaza temple committee. We would also take Sri Shankar along with us. To carry out the works, it is the responsibility of myself and Sri Akbaruddin Owaisi and the responsibility for Darshan lies with you. Akbar saheb, I am giving the responsibility for the Darshan to him.

3.10 సా. **డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు:** (మైకులేకుండా) సార్, మా మాట కూడా కొంచెం వినండి.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి):- ఎందుకినం సార్! ఏం చెప్పినా చేస్తున్నాం హరీష్. నువ్వు ఆదివాసీల గురించి చెప్పినావు. పోడు భూముల గురించి చెప్పినావు. మిగతా ఇస్యూస్ గురించి కూడా చెప్పినప్పుడు విన్నం, చేసినం. సభ్యులు రీజనబుల్‌గా లేవనెత్తిన విషయాలను పరిష్కరించడానికే నేనిక్కడ ఉన్నది. నాకేం పర్సనల్ అజెండా లేదు. I am telling you, time and again. వాళ్ళు చాలా మాట్లాడితే కూడా నేను చెప్పినా. ప్రైమ్ మినిస్టర్, చీఫ్ మినిస్టర్

రిలేషన్ గురించి చెప్పినా. మిగతా ఇస్యూస్ గురించి కూడా చాలా స్పష్టంగా చెప్పినా. చానా క్లారిటీ ఉంది. నా క్లారిటీ ఎంతుందో, మీకు క్లారిటీ ఇద్దామనే ప్రయత్నమే చేస్తున్నా. ప్రజలకు సంబంధించినంత వరకు నేను రాజకీయాలు చూడను. ప్రజలకు ఉపయోగపడేది ఉంటే, 100% చేస్తా. మీరు ఏదన్నా లేవనెత్తండి, చేస్తే, నాకే మంచి పేరు. ఆదిలాబాద్‌లో శంకర్ ఎయిర్‌పోర్టు గురించి కొట్లాడుతుండు, వరంగల్‌కు తెచ్చినా. రేపు ఆదిలాబాద్‌కు తీసుకొస్తే, శంకర్ కొట్లాడింది ఏడా కనిపియ్యదు, రేవంత్ రెడ్డి తెచ్చిందే కనిపిస్తది. సో, ఆ మంచి పేరు నేనే తీసుకుంటా.

SRI PAYAL SHANKAR:- Sir, what about the proposed Airport in Adilabad Sir?

(The Hon'ble Chief Minister spoke in Hindi and the same has been translated into English which is as follows:)

SRI A.REVANTH REDDY (HON'BLE CHIEF MINISTER):- Shankar ji, we have taken up the Airport work in Warangal. Similarly we would also take up the work of Adilabad Airport. I can understand as to what is there in your mind as I know you very well since a long time. It is my responsibility to bring in the Airport in Adilabad. I have already taken up the work for the Airport in Warangal. In the second round, I would take up the work of the Airport in Adilabad as that is also important. Presently there is only one Airport at Shamshabad in the entire Telangana, while there are several Airports in Andhra Pradesh and Maharashtra. We have never strived in this regard even after the formation of Telangana since last 10 years. Hence, I am frequently visiting New Delhi to take up the issue of pending projects. You have also visited New Delhi and were seen along with the Union Ministers such as Sri Rajnath Singh ji and Sri Ashwini Vaishnav ji in Delhi. When I met an Hon'ble Minister of Karnataka, you were also present there.

శ్రీ పాయల్ శంకర్:- (మైకులేకుండా) మన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు విషయం రాజ్‌నాథ్‌సింగ్ గారు చెప్పిను. మీరు దృష్టిపెడితే దాదాపు రూ.5 వేల కోట్లు డిఫెన్స్ మినిస్ట్రీ నుంచి వాళ్ళివ్వడానికి సిద్ధంగా ఉన్నారు.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి):- తప్పకుండా. దానిమీద నివేదిక తయారుచేయమని అధికారులకిస్తున్నా. శంకర్ సార్ దగ్గరున్న ఇన్ఫర్మేషన్ కూడా తీసుకోండి. ఒక్కసారి మీరు వారిని పిలిచి, వారితో కూర్చొని మాట్లాడండి. దాన్ని తీసుకోండి. ఐ.టి. అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మినిస్టర్ గారితో కూడా మాట్లాడి దాని ప్రపోజల్ ఏముందో చేయండి. తప్పకుండా వెళ్ళి తెచ్చుకుందాం. కేంద్రం నుండి వాళ్ళకున్న పరిచయాలను కూడా మనం వినియోగించుకుందాం. రాష్ట్రానికి ఉపయోగపడే విషయంలో మాకెలాంటి భేషజాలు లేవు.

Akbar saheb, I would like to tell you that we do not get the opportunities frequently. Whenever we get the opportunity, we should make use of the same and try to do the works. In the coming days, what is going to happen, will we be elected for another term, all these things should not be thought of. The responsibility has been given to us by the public with hope and expectation. It is not so easy to become the Chief Minister of Telangana. You and myself started our journey from a particular place and reached till here, the details of which may not be known to many people. The responsibility on you and myself is more. We would fulfil that responsibility by going along with you and we would take Telangana towards good development.

శ్రీ కూనంనేని సాంబశివరావు (కొత్తగూడెం) :- థ్యాంక్యూ సార్. ఎక్కువ సమయం తీసుకోను. కానీ, ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చాలా స్పెసిఫిక్‌గా ఆదిలాబాద్ గురించి చెప్పారు. మా కొత్తగూడెం గురించి మర్చిపోయినట్లున్నారు. యాక్చువల్‌గా, మన తెలంగాణ రాష్ట్రంలో ఫస్ట్ ప్రయారిటీ మొన్నటివరకు కొత్తగూడెం ఉండేది. మరిప్పుడేమయ్యిందో తెలవదు. కేంద్ర ప్రభుత్వం ఎక్కువ ఇన్వాల్వ్‌మెంట్ వల్లనో, ఏమో తెలవదు గానీ, ముఖ్యమంత్రి గారు మాకు కూడా హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

ఆల్రెడీ మీరు ప్రయత్నం చేశారు. ఇప్పటికే, మా కొత్తగూడెం జిల్లాకి చాలా ఇస్తున్నారు. మా ఉప ముఖ్యమంత్రి గారు మా దగ్గరే ఉన్నారు. సీనియర్ తుమ్మల గారున్నారు. రెవిన్యూ మినిస్టరు గారున్నారు. చాలా మంది ఉన్నారు. మా

ప్రాంతానికి కూడా ప్రాధాన్యత, నేను పేపర్‌లో చదివాను అధ్యక్షా, కొత్తగూడెంకు, రామగుండంకు ఏదో కుట్రపన్ని, కుట్రతో విమానాశ్రయం రాకుండా చేస్తున్నారు అని పేపర్లో నేను చదివాను. అది ఎంతమేరకు నిజమో నాకు తెల్వదు. ముఖ్యమంత్రి గారు శ్రద్ధ పెట్టాలని నేను కోరుతున్నాను. మా భట్టీ గారు కూడా శ్రద్ధ పెట్టాలి. సార్, ముఖ్యమంత్రి గారూ, ఒక్క మాట వినండి. నిన్న మా వివేక్ గారి తనయుడు, పార్లమెంటు సభ్యులు ఒక ప్రకటన చేశారు. రామగుండం, కొత్తగూడెంకు విమానాశ్రయాలు రాకుండా కుట్రపన్నుతున్నారు అని. అదే... వెంకటస్వామి గారి మనవడు. అందువలన కొద్దిగా శ్రద్ధ పెట్టమని నేను కోరుతున్నాను.

ఈరోజు ముఖ్యమంత్రిగారిచ్చిన ప్రసంగం, చాలా ఆత్మవిశ్వాసంతో ఇచ్చారు. మీకు అభినందనలు. మిమ్మల్ని ప్రెయిజ్ చేయడానికి కాదు. ఎందువల్లనంటే, ఎవ్వరూ వంద శాతం పనులు చేయలేరు. ఒక ప్రయత్నం. వంద శాతం పనులు చేస్తే ఈపాటికి మొత్తం అంతా బంగారుమయంగా ఉండాల్సింది. కొన్ని చేయలేరు. కానీ, మీరు ఏమి చేస్తునారనేవన్నీ కూడా చెప్పారు. నిన్న నేను మాట్లాడుతూ కూడా మీ తరపున నేను కూడా చెప్పాను. రాని వాళ్ళందరూ ఇలా రోడ్లు ఎక్కే పద్ధతుల్లో ఉండి, భావస్వేచ్ఛ ఉందనే పేరు చెప్పూ, మాకు మాట్లాడే హక్కుందని పేరు చెప్పూ ఈవిధమైన సంస్కృతి ఎక్కడి నుండి వచ్చిందో, నాకైతే అర్థం కావడంలేదు. నిన్న చెప్పాను, ఇవాళ కూడా చెప్తున్నాను. పక్కనున్న ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ సంస్కృతి నేర్చుకున్నారా? లేకపోతే, ఇప్పుడు జైల్లో ఉన్నటువంటి వాళ్ళు పశ్చాత్తాప పడుతున్నారు.

3.20 సా. దీనిని ఎక్కడైనా సరే కంట్రోల్ చేయాలి. ఈ విచ్ఛన్నకరమైనటువంటి, విద్వేషకరమైనటువంటి, విచక్షణారహితంగా మాట్లాడే పద్ధతులు ఎక్కడున్నా సరే కంట్రోల్ చేయాలి. చేయాలంటే, ఇప్పుడున్న చట్టాల్లో చేయగలుగుతామా? ఇంకా కొత్తగా తీసుకురావాలా? ఇది not only it is connected with journalists, it is also connected with politicians. ఎవరికి ఏది పడితే అది మాట్లాడే సంస్కృతి ఈ మధ్య కాలంలో, ఈ పదేండ్ల కాలంలో ముఖ్యంగా తెలంగాణ వచ్చిన తరువాత చూస్తా ఉన్నాం. మాకైతే చాలా ఆశ్చర్యంగా ఉంది. మా ఖమ్మం జిల్లాలో చాలా మిలిటెంట్‌గా మేము మాట్లాడుతాం. కానీ, ఈ భాష ఎప్పుడూ వినలేదు. చాలా బాధ వేస్తుంది. ఇప్పుడు ప్రచారం కోసం, పత్రికల్లో ఏదోక పేరుతో రావాలని, అసెంబ్లీలో కూడా అమ్మ, కొడకా అనే పేరుతో మాట్లాడుకున్న పరిస్థితి కూడా చూశాం. అందుకనీ, it should be included not only journalist, it must be included even politicians also. ఎవరు తప్పు చేసినా, ఎలా చేసినా సరే, దీనిని ఎలా కంట్రోల్ చేయాలనేది మాత్రం definitely, as you suggested, better to hold a separate meeting to discuss all these things and to have a permanent solution, we cant find permanent solution, but to maximum extent you should make every effort through this Hon'ble House. ఇక్కడ ప్రజల కోసం మాట్లాడే వాళ్ళను అర్బన్ నక్సలైట్స్ పేరుతో లోపల వేస్తున్నారు. సమాజం కోసం మాట్లాడే వాళ్ళని లోపల వేస్తున్నారు. అమ్మలు, అక్కలు, బూతులు, అసలు ఎంత అన్యాయం? ముఖ్యమంత్రిగారి స్థాయిలో ఎలా భరిస్తున్నారో నాకు తెలియదు. మా మీద చిన్న విమర్శ పెడితే మేము తట్టుకోలేకపోతున్నాం. అంటే, రాజకీయ నాయకులంటే వీళ్ళు ఎన్ని అన్నా పడ్తారనే ఒక ఆలోచన కొంతమందికి ఉంది. వాళ్ళు కూడా ఒకటి గమనంలోకి తీసుకోవాలి. ఈ స్థాయికి ఒక ఎమ్మెల్యే వచ్చాడంటే, వాడి వెంబడి, వాడికి కూడా కొన్ని వేల మంది అభిమానులుంటారు. ముఖ్యమంత్రి స్థాయికి వచ్చారంటే కొన్ని లక్షల మంది అభిమానులుంటారు. అంటే, వీరు నలుగురో, ఇద్దరో, ముగ్గురో అయితే మీ నోటికి వచ్చినట్లుగా, మీకు చేతికి వచ్చినట్లుగా, మీ పెన్ను ఎలా పెడితే అలా ఉన్నట్లుగా, మాట్లాడుతూ ఉంటే, అది ఎవరూ ఏమీ చేయలేరని భయమా? నాకర్థం కావట్లేదు. తప్పులు చేస్తే, సరైన పద్ధతుల్లో విమర్శ పెట్టండి. ఏది పడితే అది, అక్కడ ఎంత కుంభకోణం జరిగిందో తెలీదు కోట్ల రూపాయలు, లక్షల కోట్లు దండుకున్నారంటారు ఒకరు. లేకపోతే ఇంకొకరు బూతులే తిడతారు. అసలు నిజంగా ఈ సంస్కృతిని మార్చాలి. ఏం చేస్తారో, ఎలా వుండాలో, అన్నీ చట్టాల ప్రకారం మార్చకపోవచ్చు. నిన్న జరిగిన ఇన్సిడెంటు కావచ్చు. ఇక

నుంచి నాకు తెలిసి శాసనసభ్యులు అందరూ కూడా జాగ్రత్తగా ఉంటారని నేను అనుకుంటున్నాను.

అదే పద్ధతిలో social mediaకు సంబంధించి మీరు జర్నలిస్టులను.. నేను కూడా basically I was a journalist. I started my career as journalist only. It doesn't mean...మా గురువుగారు రాఘవాచారి గారు. నేను చాలా నేర్చుకున్నాను. జర్నలిజం అంటే ఎట్లా? జర్నలిజం అంటే సమాజానికిది ఒక దిక్సూచిలాగా ఉండాలి. కానీ అలా జరగట్లేదు. జర్నలిస్టులు ఉండాలి, రాజకీయ నాయకులుండాలి, అందరుండాల్సిందే సమాజం అంతా ఉండాలి. దయచేసి through you Sir, I request our Hon'ble Chief Minister and other his collegues and Government to take a firm action as I said yesterday, in your absence I said the same Sir, ముఖ్యమంత్రిగారు, మీరు ఏదోకంటి ఆలోచించి, by calling a Special Session, one day totally must be allotted for taking up this discussion Sir.

రెండవది, మీరు రైతాంగం మీద ఎక్కువ ఫోకస్ పెడుతున్నారు సంతోషమే. మా భట్టీగారితో కూడా విడిగా నేను చెప్పాను. ఆరోజుల్లో రాజశేఖర్ రెడ్డిగారున్నప్పుడు, చంద్రబాబుగారు ఉన్నప్పుడు, there was a just conversation and controversy with regard to farming community, రైతులను నిర్లక్ష్యం చేశారని. రైతులను తీసుకోండి.

ఈ రాష్ట్రంలో రైతాంగం తోబాటు ఒక రెండు కోట్ల మంది దాదాపు అసంఘటిత రంగంలో ఉన్నారు. పేద, చిన్న జీతాలు రూ. 9000, రూ. 10 వేల లోపు జీతంతో ఉండే వారున్నారు. వాళ్ళ భవిష్యత్తు గూరించి కూడా ఆలోచించమని నేను కోరుతున్నాను. అందులో ఔట్‌సోర్సింగ్ ఉన్నారు, కాంట్రాక్ట్ వర్కర్లున్నారు, ఇక్కడే మన అసెంబ్లీలోనే ఔట్‌సోర్సింగ్ రూ. 10,000, రూ. 12,000 జీతంతో ఉండేవారున్నారు. మీ దగ్గరకు రారు. నేను ఫ్రీగా ఉంటాను కాబట్టి నాతో, నేను వచ్చినప్పుడల్లా ఇక్కడా ఉంటారు, అక్కడ మా ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఉంటారు, అందరు నాతో చెబుతా ఉంటారు. మీరు కమ్యూనిస్టు కదా, మాట్లాడండి సార్ అని. అంటే ఇక్కడ కూడా ఉన్నారు, మన చట్ట సభల్లో ఎక్కడైతే చట్టాలు చేస్తున్నామో, ఏదేమైనా చట్టానికి భిన్నమైన పద్ధతుల్లో ఉంటున్నారు. మీరు దానిని ఎలా సాల్వ్ చేస్తారు? మీ బాధ కూడా నాకు తెలుసు. ఎందుకంటే, మీరిప్పుడు బయటపడలేనంత ఊబిలో ఉన్నారు. మీరు బయటపడాలని నేను కోరుకుంటున్నాను, బయటపడుతూ క్రమేపి వీళ్ళ సమస్యను కూడా పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేయమని కోరుతున్నాను. ముఖ్యంగా నెల నెలా జీతాలిస్తామంటున్నారు. కానీ, చిన్న ఉద్యోగస్తులకు అందట్లేదు. పెద్దవాళ్ళకు అందుతున్నాయి. దానికి ఎలా పరిష్కారం చేయాలి అనేది కూడా మీరు ఆలోచన చేయమని చెప్పి నేను కోరుతున్నాను. ఎందుకంటే, ఇవాళ వాళ్ళందరి అభిమానం మీరు పొందగలిగితే, అందరంటే రైతాంగం అభిమానం వేరు, మీరు వాస్తవంగా 80 శాతం చేశారు, ఇంకా టెక్నికల్ రీజన్స్‌తోనో ఇంకొకటో, కాకపోతే, రెండు లక్షలు అనేది ఒక misconcept , ముందు prevail అయింది. అది రెండు లక్షలంటే ఆ పైది కడితే, సరిపోతుందా లేదా అనేది, so you have given a clarity. అది మీరు అంతకు మించి నేను కూడా I don't want to force you, or I don't want to suggest more and more with regard to ceiling of that two lakhs rupees. కానీ, మిగిలిన అంశాలలో ఏవైనా technicalities ఉంటే అది చేయండి. దానితోబాటు, ప్రధానంగా వీళ్ళకు సంబంధించి పేద వర్గాలకు చేయండి, with minimum cost you can serve more. ఎట్లా చేయాలో మీరు ఆలోచన చేయండి సార్. ఆఖరుగా ఒక్క పాయింట్ చెప్పి ..

శ్రీ పొన్నం ప్రభాకర్:- (మైక్ లేకుండా) బ్యాలెన్స్ అంతా బడ్జెట్‌లో మాట్లాడుదాం..

శ్రీ కూనంనేని సాంబశివరావు:- నో నో ఇప్పుడన్నీ చెప్పట్లేదు నేను. నిన్న చెప్పాను కాబట్టి, గవర్నర్ గారి అడ్రస్ మీదే నిన్న చెప్పాను ప్రభాకర్ గారు. గవర్నర్ అడ్రస్ అంటే it is included everything. దాని గురించే చెబుతున్నాను. Lastly, ఒక్క మాట చెప్పి నేను సెలవు తీసుకుంటాను సార్.

మా రేవంత్ రెడ్డిగారు నాకు మొదటి నుంచి పరిచయమే, ఆయన ఎంత అగ్రెస్సివో, అంత పాజిటీవ్‌గా, అప్రోచబుల్‌గా ఉంటారు. కానీ, ఒక కమ్యూనికేషన్ గ్యాప్ జరుగుతోంది. దయచేస దానిని.. మొన్న గుమ్మడి నర్సయ్యగారు, వారికి చెప్పాను నేను, ఆయన observe చేసి ఉండరు, వారికి కూడా నేను చెప్పాను. ఎందుకంటే, ఆయన మామూలుగా వెళ్ళినా కూడా ఆయన దగ్గరకు వెళితే లేస్తారు, భుజం మీద చేయి వేసి మాట్లాడుతారు, ఎక్కడో గ్యాప్ జరిగిందని చెప్పాను. అటువంటి గ్యాప్ ఎలా వస్తుందో కనీసం మీరు చెప్పలేకపోతున్నట్లున్నారు, ఎవరైనా వచ్చినప్పుడు. దానికి కూడా కొంచెం మీరు కూర్చొని, ఇంత కష్టపడుతున్నారు, నేనెప్పుడు చూస్తున్నా, ఉదయం లేసినకాడ నుండి ఆ మీటింగ్, ఈ మీటింగ్ మీరందరూ కష్టపడుతున్నారు, మిమ్మల్ని కలవడం మాక్కూడా ఇబ్బందే, మేము వస్తే కలవనిస్తారు కానీ ఆ చూడడం నాకే ఇబ్బంది అనిపిస్తోంది, దానికెక్కడో వే ఔట్ కొద్దిగా పెట్టుకుంటే బాగుంటుంది. నర్సయ్యగారి లాంటివాళ్ళు ...ఏమి లేదు, వాస్తవంగా మీరు చేసే శ్రమలో రెండు నిముషాలు ఆయన్ను కలిస్తే.. ఎందుకంటే ఆ ఫీలింగ్ మీకెప్పుడు లేదు, నాకు తెలుసు. అహంభావం కానీ లేదు. ఆవేశం ఉంది, ఆగ్రహం ఉంటది కానీ అహం భావం లేదు. అహం భావం వేరు, ఆవేశం వేరు. అందువల్లన, ఇటువంటివి కొద్దిగ జాగ్రత్తలు తీసుకోండి. మీకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నాం. ఈ ప్రభుత్వానికి మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను. ముఖ్యంగా ఈ పేద వర్గాలకు సంబంధించి బాగా చూడండి. మాకు మాత్రం ఎయిర్‌పోర్టు తీసుకురండి.

(హర్షధ్వానాలు)

అలాగే మా భట్టీగారికి మా నియోజకవర్గంలోని పాల్వంచలో..

(తర్వాత మాట్లాడుదురులెండి .. అంటూ అధికార పార్టీ సభ్యులు సూచించారు)

సరే సార్, మీ ప్రభుత్వం మంచిగా ముందుకు నడవాలని కోరుకుంటూ, అధ్యక్షా మీకు కూడా ధన్యవాదాలు, నమస్కారం.

శ్రీ పాయల్ శంకర్:- (మైక్ లేకుండా) స్పీకర్ సార్, ఒకటే నిమిషం..

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి:- (మైక్ లేకుండా) మళ్ళీ కలుస్తూనే ఉంటాం కదా, మాట్లాడుకుందాం.

మిస్టర్ స్పీకర్:- గౌరవ ముఖ్యమంత్రిగారూ..

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి):- స్పీకర్ సార్, సుదీర్ఘంగా గవర్నర్‌గారి ప్రసంగం మీద సభ్యులందరూ సమస్యల్ని ప్రస్తావించారు. చాలా వరకు వివరించినాం. చాలా విషయాలు మళ్ళీ బడ్జెట్‌లో కూడా మనం మాట్లాడుకోవచ్చు, ఉప ముఖ్యమంత్రిగారు చెబుతారు, మేమున్నాం, మంత్రులు కూడా ఉన్నారు. పద్దుల మీద కూడా చర్చ జరిగేటప్పుడు, నిధులు, కేటాయింపులు, విషయాలన్నింటి మీద కూడా చర్చ చేద్దాం. సాంబశివరావుగారు అడిగినట్లు కొత్తగూడెం ఎయిర్‌పోర్టు గురించి, already చర్చ జరిగింది. విజిట్ చేయడానికి టెక్నికల్ రిపోర్ట్ ఎవాల్యుయేట్ చేయడానికి కూడా కేంద్ర ప్రభుత్వం మీరు డబ్బులు ఇస్తేనే వస్తాం అంటే రాష్ట్ర ప్రభుత్వం already డబ్బులు కట్టి, వాళ్ళు evaluate చేశారు. Feasibility Report మీద ఇప్పుడు నివేదిక అడిగారు. Feasibility Report రాగానే ఏ మాత్రం అవకాశమున్నా వదలదలచుకోలేదు. మనం 5 ఏయిర్‌పోర్టులు అడిగాం. ఒకటి వరంగల్, రెండు కొత్తగూడెం, మూడు నిజామాబాద్ లోని జక్రాన్‌పల్లి, నాలుగు రామగుండం, ఐదు ఆదిలాబాద్. So first phaseలో మనకిది ఇచ్చారు. ఐదింటికి ఐదు కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఒకటొకటి వాళ్ళు step by step feasibility report అదే విధంగా ఇతర సాంకేతిక పరమైన అంశాలు, already అవేమైనా డిఫెన్స్ పరిధిలో ఉన్నాయా? ఏమైనా నిబంధనలు, నియంత్రణలు ఉన్నాయా? వాటన్నింటినీ examine చేస్తున్నాం. Definiteగా తెలంగాణలో next జరగాల్సిన అభివృద్ధి ఎయిర్‌పోర్టులే.

3.30 సా. తెలంగాణలో తరవాత జరగాల్సిన అభివృద్ధి విమానాశ్రయాలదే. విమానాశ్రయాలు ఎక్కడైతే వస్తాయో అక్కడ పెట్టుబడులు వస్తాయి. మేము సౌత్ కొరియా వెళ్ళినపుడు .. వరంగల్‌ది ఎందుకు మనం వెంబడి పడ్డామంటే సౌత్ కొరియాని ఏ పెట్టుబడుల కోసం అడిగినా కానీ వాళ్లు ఎయిర్‌పోర్ట్‌ల గురించి అడుగుతున్నారు. They are known

for textiles. వాళ్ళు బంగ్లాదేశ్, చైనాలో ఉన్న పెట్టుబడులను మన దేశానికి తీసుకురావాలంటే వాళ్ళు డైరెక్టు ఫ్లైట్స్ అడుగుతున్నారు. కాబట్టి దానిమీద ప్రత్యేకమైన దృష్టి పెట్టాము. ఎయిర్‌పోర్టు అన్నది అభివృద్ధిని కూడా తీసుకువస్తుంది. తప్పకుండా విమానాశ్రయాల మీద ప్రత్యేకమైన దృష్టి పెడతాము.

రెండవది, నేను సామాన్యునిగా ఉన్నప్పటినుంచీ మీకు తెలుసు. అప్పటి నుంచి ఇప్పటివరకు 99 శాతం నన్ను ఎవ్వరు కలవడానికి వచ్చినా కానీ కలుస్తాను. గుమ్మడి నర్సయ్య గారి విషయం నాకు తెలియలేదు. సాయంత్రం ఆ వీడియో చూశాను. మా ఇంటికి చాలా దూరంలో రోడ్డుకు అటు ప్రక్క, రోడ్డుకు ఇటు ప్రక్క కాదు, మా ఇంటికి దగ్గర కూడా కాదు. వారు పాపం దూరంగా నిల్చున్నారు. ఒక పిల్లోడు ఎవరో వీడియో తీస్తున్నారు. ఆ వీడియో తీసి ఏదో పోస్టు చేసినట్టున్నారు. వాళ్ళు మా ఇంటి దగ్గరకు కూడా రాలేదు. వెంటనే అదే రోజు సాయంత్రం నేను గుమ్మడి నర్సయ్య గారికి నా పేషీ నుంచి ఫోను చేపించాను. నెక్స్ట్ డే పొద్దున్నే రండి, ముఖ్యమంత్రిగారు కలుస్తారని మా పేషీ నుంచి ఫోను చేశారు. వారు ఫోను మాట్లాడి నేను ఆల్రెడీ ఖమ్మం వచ్చేశాను, మళ్ళీ హైదరాబాదు వచ్చినపుడు నేను వచ్చి కలుస్తాను అన్నారు. వారు చాలా సంవత్సరాలు ప్రజాప్రతినిధిగా పనిచేశారు. రెండవది కమ్యూనిస్టులను కలవడానికి నాకు చాలా ఉత్సాహంగా ఉంటది. ఎందుకంటే సొంత పైరవీలు ఏమీ అడగరు. ఏమైనా పబ్లిక్ ఇస్యూ ఉంటే అడుగుతారు. చేయగలిగింది ఉంటే చేస్తాము, లేనిదుంటే వివరిస్తాం, అర్థం కూడా చేసుకుంటారు కాబట్టి గుమ్మడి నర్సయ్య గారి పట్ల కూడా .. ముఖ్యంగా ప్రజా ప్రతినిధులెవరైనా ఒకప్పుడు వాళ్ళు సభలో చాలా ప్రముఖ క్రియాశీలక పాత్ర పోషించిన వారు, వారిని ఎవ్వరినీ కూడా నేనెప్పుడూ ఇగ్నోర్ చేయను. ఏదైనా అనుకోకుండా చిన్న చిన్నవి జరిగినా వెంబడే సరిదిద్దుకోవడానికి ప్రయత్నిస్తాము.

ఈ సందర్భంగా నా ఆలోచనని కూడా సభ్యులతో పంచుకోదలచుకున్నాను. నేను సెక్రటేరియట్‌లో సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు ప్రజాప్రతినిధులను కలుస్తాను. ఒకరోజు ముందుగానే అపాయింట్‌మెంట్ తీసుకోవాలి. ఒక సిస్టంను ఎస్టాబ్లిష్ చేశాను. ఎవరూ ఆ సిస్టం ను ఫాలో అవుతలేరు. పొద్దున్నే 8 గంటలకు వస్తారు, నేను మీ ఇంటి బయట ఉన్నాను వచ్చి కలవండి అంటారు. కనీసం నేను బ్రష్ చేసుకునే టైం కూడా నాకు ఇవ్వరు, నాకు అర్జంటు పని ఉంది నువ్వు రా అంటారు. సరే అని నేను 8 గంటలకు వచ్చిన ఆయన్ని కలిసి లోపలకు వెళ్ళగానే ఎనిమిదిన్నరకి ఇంకొకాయన నేను బయట వెయిట్ చేస్తున్నా రమ్మంటాడు. మీరు ఒక టైం ప్రకారం కాకుండా వచ్చేసి కలవడంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. నేను కూడా సభ్యులందరికీ ఇప్పుడున్న ప్రజాప్రతినిధులకు గానీ, గతంలో ఉన్న వారికి గానీ నా రిక్వెస్టు.. నాలుగు నుంచి ఆరు గంటల దాకా నేను సమయం పెట్టుకుంటాను. మీరు ఆ ప్రకారం అపాయింట్‌మెంట్ తీసుకుని వస్తే నేను ఎంతమందికి అపాయింట్‌మెంట్ ఇస్తున్నానో మా పేషీలో వాళ్ళకి కూడా ఒక అవగాహన ఉంటది. ఒక గంట కలవాలి అనుకుంటే, ఐదారు నిమిషాలు ఒక్కొక్కరికి ఇచ్చినా ఒక పది మందిని కలవగలుగుతావు. ఒకవేళ మనం 20 మందిని కలవదలచుకుంటే రెండు గంటలు ఇవ్వగలము. కాబట్టి మీరు ఒకరోజు ముందు పేషీలో అపాయింట్‌మెంట్ అడిగితే టైం ఫిక్స్ చేస్తాము, వీలైనంత వరకు మీరు కూడా మిగతా పనులు చూసుకుని నాలుగు గంటలకో ఐదు గంటలకో వస్తే మనం సెక్రటేరియట్‌లో కలవగలుగుతాము. నాకు అక్కడ ఆఫీసు వ్యవస్థ ఉంది, అంటే అక్కడ ఆఫీసర్లు ఉంటారు. ఇంటి దగ్గర నాకు ఆఫీసర్ల వ్యవస్థ ఉండదు, నా పి.ఏలు, నాకు సంబంధించిన వాళ్ళే ఉంటారు. మీరు నన్ను కలిసినా మళ్ళీ నేను ఆఫీసుకు రమ్మనమనో, ఇంకేదో ఉంటది కాబట్టి దయచేసి సంఘాలకు గానీ, ప్రజా సంఘాలకు గానీ లేకపోతే ప్రజాప్రతినిధులకు గానీ మాజీ ప్రజాప్రతినిధులకు గానీ నా రిక్వస్టు ఒక్కటే. మీరు 24 గంటలు లేదా 48 గంటల ముందు అపాయింట్‌మెంట్ అడిగితే నాలుగు నుంచి ఆరు గంటల వరకు సెక్రటేరియట్‌లో కలవడానికి పెట్టుకుంటే ఆఫీసర్లు ఉంటారు, నేను ఏదైనా నిర్ణయం చెప్పడానికి ఉంటుంది, నేను కూడా క్వాలిటీ సమయాన్ని మీకోసం కేటాయించడానికి ఉంటుంది. మిగతా సమయంలో నేను ఏదైనా పనిచేసుకోవడానికి ఉంటుంది. కాబట్టి దీనికి ఎక్కడో ఒక

దగ్గర పరిష్కారం చూపించాల్సిన అవసరముంటది. మిగతా వాళ్ళు కూడా సహకరించాలి. మా సొంత పార్టీ మిత్రులకు, మా ఎం.ఎల్.ఏలకు నా రిక్వెస్టు. నేను 20 సంవత్సరాలు అపోజిషన్‌లో ఉన్నా. వారందరితో కలిసి పనిచేసి వారందరూ సహకరిస్తేనే ఇక్కడకు వచ్చాను. ఆ ఇంటిమసీతో నేను పైన బెడ్‌రూంలో ఉన్నా ఆ ఏముందన్నా నేను వచ్చి మాట్లాడిపోతా అంటాడు. వారికి ఏ ప్రాబ్లం లేదు. నాకు ఎలా చేయడానికే మనసు అటూ ఇటూ అవుతున్నది. దయచేసి మీరు కూడా అర్థం చేసుకోండి. ఉప ముఖ్యమంత్రిగారు కూడా నాలుగు నుంచి ఆరు గంటలు పెట్టుకుందామంటున్నారు. వారంలో ఒక నాలుగు రోజులు అలా పెట్టుకుంటే నాకు కూడా కొంచెం స్పేస్ ఉంటది. ఒక్కోసారి మీటింగులకు వెళతాము, అందరు అధికారులుంటారు, మిగతా ఎవరినో పిలిచి ఉంటాము. నేను లోపలికి వెళ్ళగానే బయట ఒక ఎం.ఎల్.ఎ గారు వచ్చి కూర్చుని వెయిట్ చేస్తుంటారు. లోపల స్లిప్ ఇవ్వడానికి కూడా ఒక్కొసారి వెనకా ముందు చేస్తావుంటారు. ఎంత స్లిప్ ఇచ్చినా లోపల విదేశాల నుంచి వచ్చిన వారితో పెట్టుబడుల విషయమో ఇంకేదో చర్చిస్తుంటాము. వాళ్ళేదో షెడ్యూల్ వేసుకుని వస్తుంటారు. ఆ సమయంలో రెండు గంటలు లోపల అధికారులతో కూర్చుని మమ్మల్ని బయట కూర్చోబెట్టిండు, మేమంతా లేకుండానే ఆయన ముఖ్యమంత్రి అయిండా అని బయట టీ ఇచ్చే వాళ్లతోని చెపుతుంటారు. అంటే వాళ్ళ ఆవేదన కరెక్టే. వాళ్లందరూ ఉంటేనే నేను ముఖ్యమంత్రి అయ్యాను. కానీ నేను ఎవరికన్నా ఆదేశాలు ఇవ్వాలన్నా కూడా సమయం కావాలి కాబట్టి.. ఇప్పుడు మీరు కూడా ఎం.ఎల్.ఏలు అయ్యారు. మీ నియోజకవర్గంలో ఉన్న వాళ్ళు పొద్దున్నే ఐదింటికి, ఆరింటికీ వచ్చి మిమ్మల్ని నిద్ర లేపి రమ్మంటే మీరు మండల స్థాయి నాయకునికో లేదంటే గ్రామ స్థాయి నాయకునికో కలవడానికి ఏ రకమైన ఇబ్బంది ఉంటదో నాకు కూడా కొన్ని ఇబ్బందులు ఉంటాయి. ఫోను ఎత్తలేదని అప్పుడప్పుడు అంటారు. అప్పుడప్పుడు మండల స్థాయి నాయకుల ఫోన్లు మీరు కూడా ఎత్తరు. మీ మీ నియోజకవర్గాల్లో మీకు కొన్ని సమస్యలు ఉంటాయి, రాష్ట్ర స్థాయిలో అవే కొన్ని సమస్యలు నాకూ ఉంటాయి. మనందరం ఒకే వృత్తిలో ఉన్నాము. మన సమస్యలు ఒకేలా ఉంటాయి. కాకపోతే కొందరిది నియోజకవర్గ స్థాయి, కొందరికి జిల్లా స్థాయి, కొందరికి రాష్ట్ర స్థాయి. నాకు అనుకోకుండా రాష్ట్ర స్థాయిలో వచ్చి కొంత పరిపాలనను గాడిలో పెట్టి.. పదేళ్ళు ఆయన డీఫంక్ట్ చేశాడు. మొత్తం వ్యవస్థ అంతా కూడా కుప్పకూలిపోయింది. వర్క్ ఫ్రం హోం అనే విధానాన్ని ఆయన తీసుకువచ్చాడు. ఆఫీసర్ల నుంచి ప్రజాప్రతినిధుల వరకు ఎవరూ వచ్చేవాళ్ళు కాదు. ఇప్పుడు మనం సెక్రటేరియట్ ఓపెన్ చేశాము. సెక్రటేరియట్‌కి వస్తున్నారు. మనం సెక్రటేరియట్‌లో ప్రజలను లిబరల్‌గా వదులుతే దాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. అంతకు ముందు ప్రజాప్రతినిధులను రానియ్యలేదు, జర్నలిస్టులను రానియ్యలేదు సెక్రటేరియట్‌లోకి. మనం వచ్చినాక ఎలా చేస్తున్నాము. వాళ్ళు లోపలికి వచ్చి కూర్చుని ఏది పడితే అది రాస్తున్నారు. ఇవన్నీ నియంత్రించే కాడికి వస్తాయి. నియంత్రించిన తరువాత మీరు బాధ పడి కూడా ప్రయోజనం లేదు. ఎథికల్‌గా మనం కొన్నిటిని మన సొంతంగా స్వీయ నియంత్రణ పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. స్వీయ నియంత్రణ లేకపోతే సమయపాలన జరగదు, సమస్యలకి పరిష్కారం జరగదు. ఏది ఏమైనా పెద్దలు సాంబశివరావు గారు ఏదైతే సూచనలు చేశారో తప్పకుండా ప్రజాప్రతినిధులపై మాకు గౌరవం ఉంటది, సమయం ఇస్తాము, పేషీలల్లో ఉండే అధికారులతోని కొంచెం కో-ఆర్డినేట్ చేసుకోండి. ఇంకా నేను జాగ్రత్తగా పనిచేస్తున్నాను కానీ అది సిస్టమాటిగ్‌గా లేదనే సూచన ఉంది. తప్పకుండా ఆ సూచనలను స్వీకరిస్తాను. ఏది ఏమైనా గవర్నరుగారి ప్రసంగ ధన్యవాద తీర్మానంలో అందరూ పాల్గొని, అభిప్రాయాలు చెప్పి, ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇచ్చిన వాళ్లకు, ప్రభుత్వం పట్ల నిరసన వ్యక్తం చేయడం కూడా ప్రజాస్వామ్యంలో ఒక భాగమని నమ్మే పార్టీ ఈ ప్రభుత్వం. దీన్ని ఏకగ్రీవంగా మీరు ఆమోదించి భవిష్యత్తు కార్యాచరణకు ఇంకా ఆదర్శవంతంగా సభను నిర్వహించవలసిందిగా కోరుతూ, దీనిని ఆమోదించవలసిందిగా తమరి అనుమతి కోరుతున్నాను అధ్యక్షా. ధన్యవాదాలు.

3.40 సా. **MR.SPEAKER:-** Discussion on Motion of Thanks on Address by the Governor and the reply by the Hon'ble Chief Minister is completed. There are no amendments to the Motion of Thanks on Address by the Governor.

The question is:

That the following Motion moved by Sri Aadi Srinivas and seconded by Sri Vemula Veeresham is before the House:

That an Address be presented to the Governor as follows:

" That the Members of Telangana Legislative Assembly assembled at this Fifth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Third Telangana Legislative Assembly on 12-03-2025."

Those who are for the Motion, please say 'Ayes'.

Those who are against, please say 'No'.

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried.

GOVERNMENT BILL

MR.SPEAKER:- Now, I will take-up Government Bill.

THE POTTI SREERAMULU TELUGU UNIVERSITY (AMENDMENT) BILL, 2025.

Now, I request the Minister for Health, Medical & Family Welfare on behalf of the Hon'ble Chief Minister to move the Motion for leave be granted to introduce the Potti Sreeramulu Telugu University (Amendment) Bill, 2025.

SRI C.DAMODAR RAJA NARASIMHA (HON'BLE MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE):- Hon'ble Speaker Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That the leave be granted to introduce the Potti Sreeramulu Telugu University (Amendment) Bill, 2025."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the leave be granted to introduce the Potti Sreeramulu Telugu University (Amendment) Bill, 2025."

Those who are for the Motion, please say 'Ayes'.

Those who are against, please say 'No'.

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried and the Bill is introduced.

షాద్‌నగర్ శాసన సభ్యులు శ్రీ కె. శంకరయ్యగారికి నా తరపున మరియు ఈ సభ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

Now, the House is adjourned to meet again at 10-00 A.M. on Monday, the 17th March, 2025.

(Then, the House adjourned at 3-42 P.M. to meet again at 10-00 A.M. on 17th March, 2025.)

* * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."